ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం  f : fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-11-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 290, పేజీలు : 16 వెల : 6.50

బందీల విడుదలపై హమాస్, ఇజ్రాయెల్ ఒప్పందం? 5లో

చైనా కట్టడికోసం జపాన్‌కు దీర్ఘశ్రేణి క్షిపణులు



ఆదివారం అహ్మదాబాద్ స్టేడియంలో వరల్డ్ కప్ సాధించిన ఆనందంలో ఆసిస్ జట్టు

## 'వరల్డ్ కప్' మళ్లీ ఆసిస్‌దే

### 6 వికెట్ల తేడాతో భారత్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం

### ఉత్కంఠ పోరులో ఆరోసారి కప్ కైవసం

### తక్కువ స్కోర్లకే ఔటయిన భారత్ స్టార్ బ్యాట్స్‌మెన్

### కీలక మ్యాచ్‌లో విఫలమైన శ్రేయస్ అయ్యర్

- వివరాలు 'ఆట'లో



# కాలుష్య నివారణకు గట్టి చర్యలు

### ● నిబంధనలు ఉల్లంఘిస్తే పరిశ్రమలు మూసివేత ● కిడ్నీ వ్యాధుల శాశ్వత పరిష్కారానికి కృషి ● మూత్రపిండాల చికిత్స ఆరోగ్యశ్రీ పరిధిలోకి ● మండల స్థాయిలోను డయాలసిస్ కేంద్రాలు: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** కిడ్ని వ్యాధులు ప్రబలడానికి కారణాలను అన్వేషించి, వాటిని శాశ్వతంగా పరిష్కరించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సిఎం జగన్ అధికార యంత్రానికి ఆదేశాలు జారీ చేసారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను తగిన విధానాలు పాటించకుండా,చెరువుల్లో.నదుల్లో వదులుతున్నారనే అభియోగాలపై కాలుష్యనియంత్ర అధికార యంత్రాంగం తీవ్రంగా స్పందించాల న్నారు. కాలుష్యంకారణంగా కిడ్ని, క్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయనే ప్రజా అభియోగాలను సిఎం జగన్ తీవ్ర విషయంగానే పరిగణించారు. దాంతో ఆయన రాష్ట్ర పోల్యూషన్‌బోర్డు,జిల్లా కలెక్టరులు, క్షేత్రస్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ప్రతి పరిశ్రమకాలుష్యనియంత్రణ పరికరాలు, ఇతర యాంత్రిక ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. ఈ విషయంలో కాలుష్య నియంత్రణ యంత్రాంగం కచ్చితమైన నివేదికలు ఇవ్వాలని,లేని పక్షంలో జరిగే ప్రతి అనర్ధానికి వారిని బాధ్యులను చేస్తామన్నారు. కాలుష్య నియంత్ర చర్యలు తీసుకొకపోవడం, చెరువులు, నదులను కలుషితం చేయడంవంటి దుశ్చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ఆయా పరిశ్రమలను సీజ్, చేయాలని, భారీగా జరిమానా విధించాలని ఆదేశించారు. అధికారులు మానవతాదృక్పథంలో వ్యవహరించాలన్నారు.కిడ్ని తదితర వ్యాధులు ప్రబలకుండా,ఇవి ఎక్కువగా ఉన్న ప్రాంతాల పరిస్థితులపై అధ్యయనం చేయిస్తున్నామన్నారు ఆయన ఆదేశాలకు అనుగుణంగా. అందుకు అవసరమై యంత్రాంగాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నివేదికలు అందించాలని ఆదేశించింది. ఆరోగ్యశ్రీ పరిధిలో మూత్ర పిండాల వ్యాధుల చికిత్స, శస్త్రచికిత్సలను పరిమితం లేకుండా సర్వీసులు అందిస్తోంది.భారీ మొత్తంలో బిల్లుల చెల్లింపులకు చర్యలు తీసుకుంది.

ఉత్తరాంధ్ర ప్రాంతాల్లో మూత్ర పిండాల వ్యాధుల నియంత్ర ణకు ప్రత్యేక వైద్యశాలను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో వేగవంతంగా కార్యాచరణ చేపట్టింది. మండలాల స్థాయిలోను డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. రాష్ట్రంలో మూత్రపిండాల వ్యాధిగ్రస్తుల సమస్యలను పరిష్కరించే దిశలో ప్రభుత్వం చేపట్టిన కార్యచరణ ప్రణాళిక సత్వరం అమలులోకి రావాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఉత్తరాంధ్రలోని కొన్ని జిల్లాల్లో ఈ వ్యాధి నియంత్రణకు చేపట్టిన అన్ని కార్యక్రమాలు నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయాలన్నారు.ఉద్దానం ప్రాంతంలో మూత్ర పిండాల వ్యాధికి శాశ్వతపరిష్కారం చేసేందుకు చేపడుతున్న 50 పడకల ఆస్పత్రిని పూర్తి స్థాయి సదుపాయాలతో అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. కిడ్ని సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులకు శాశ్వత ప్రతిపాదికన చికిత్సను అందించేందుకు అన్నిచర్యలను చేపట్టినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఉద్దానం ≫2

# కురుబల ఉత్సవాలు రసాభాస

### అట్టహాసంగా జరిగినా మధ్యలోనే గందరగోళం

### తోపులాట మధ్య సభనుంచి వెళ్లిపోయిన మంత్రి ఉషాచరణ్

### నేతల ప్రసంగాలు పూర్తికాకుండానే సభ ముగింపు



వేదికపై కురుబ సంఘం నాయకులు వాదులాడకుంటున్న దృశ్యం

**అనంతపురం, నవంబరు 19 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా కేంద్రంలో ఆదివారం అట్టహాసంగా జరిగిన కురుబల గుడికట్ల ఉత్సవాల సభలో తోపులాట, నేతల వాదోపవాదాల మధ్య అర్థాంతరంగా ముగిశాయి. నేతలు ప్రసంగాలు పూర్తిగా కాకుండానే సభను ముగించారు. తోపులాట మధ్య రాష్ట్ర మంత్రి ఉషాచరణ్ సభ నుంచి నిష్క్రమించారు. ఈ పరిస్థితిలో వివాదం సర్దుమణిగేందుకు జిల్లా కురుబ సంఘం నేతలు జై కురుబా జై కురుబ అంటూ నినాదాలు చేస్తూ నేతలు ఒకరినొకరు వాగు విదానం చేయకుండా వేదికపై నుంచి కిందికి పంపారు. కొందరు పోలీసులు అధికారులు కూడా వేదిక పైకెక్కి సర్ది చెప్పాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే జిల్లా కురుబ సంఘం, రాష్ట్ర కురుబ సంఘం నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కేంద్రమైన అనంతపురం జిల్లా కేంద్రంలో ఆదివారం గుడికట్ల ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించారు. ఆ మేరకు అనంతపురం, సత్యసాయి జిల్లాల నుంచి పార్టీలకు అతీతంగా కురుబ సామాజిక వర్గం వారిని తరలించేందుకు యత్నించారు.

వైఎస్ఆర్‌సిపి, తెలుగుదేశం పార్టీలో వివిధ పదవుల్లో ఉన్న కురుబ సామాజిక వర్గం నేతలు జన సమీకరణలో కీలకంగా వ్యవహరించారు. ఈ మేరకు అనంతపురం నగరానికి జనం బాగా తరలివచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బీరప్ప దేవుళ్ల ప్రతిమలను తీసుకొచ్చారు. అంగరంగ వైభవంగా నగరంలో ఊరేగించారు. ఊరేగింపు తర్వాత ప్రభుత్వ జూనియర్ క ళాశాల ప్రాంగణంలో సభనిర్వహించారు.

సభలో పాల్గొన్న వేలాది మంది జనంపై హెలికాప్టర్ ద్వారా పూల వర్షంకు రిపించారు. దీంతో సభకులు ఆనందానికి గురయ్యారు. గుడికట్ల ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. అయితే ఉత్సవాల చివరల్లో జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు తదితరులుమాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ≫2



ఇందిరమ్మ జయంతి నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

## ఇందిరమ్మ రాజ్యం దేశానికి ఆదర్శం

### పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు

**విజయవాడ, నవంబరు 19, ప్రభాతవార్త :** ఇందిరాగాంధి ప్రధానిగా దేశానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని, ఇందిరమ్మ మనదేశానికే కాక ప్రపంచదేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచారని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కొనియాడారు. విజయవాడ ఆంధ్రరత్న భవన్లో ఆదివారం జరిగిన ఇందిరాగాంధి జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మళ్లీ ఇందిరమ్మ రాజ్యం రాబోతోందన్నారు. గరిబి హటావో, బ్యాంకుల జాతీయకరణ వంటి నినాదాలను చేపట్టి పేద ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించారన్నారు. ఇందిరాగాంధి స్ఫూర్తితో పార్టీ విజయ పథం వైపు నడిపించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ఇందిరాగాంధి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన ≫2



## విశ్వ సుందరిగా నికారాగువా భామ

### షెన్నిస్‌కు మిస్ యూనివర్స్ కిరీటం

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** విశ్వ సుందరిగా నికరగ్వా భామ ఎంపికైంది. ప్రపంచ వ్యాప్తంగా అందాల పోటీల్లో ఎంతో ప్రాముఖ్యత సొంతం చేసుకున్న మిస్ యూనివర్స్ కిరీటం ఈ ఏడాది నికరగ్వా దేశం వశమైంది. మిస్ యూనివర్స్-2023 టైటిల్‌ను ఆదేశానికి చెందిన షెన్నిస్ పలాసియోస్ దక్కించుకుంది. శాన్ సాల్వడార్ వేదికగా జరిగిన మిస్ యూనివర్స్ అందాల పోటీల్లో 90 దేశాలకు చెందిన అందాల భామలు పోటీ పడ్డారు. ఇందులో భాగంగా నిర్వహించిన నేషనల్ కాస్ట్యూమ్ షోలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న శ్వేతా శార్ధా పాల్గొన్నారు. అయితే విశ్వ సుందరిగా షెన్నిస్ ఎంపిక కావడంతో మాజీ విశ్వ సుందరి ఆర్ బానీ గాబ్రియేల్ మిస్ యూనివర్స్ కిరీటాన్ని ఆమెకు అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు విశ్వ సుందరికి నెటిజన్లు, సినీ ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు. కాగా భారత్ తరపున పాల్గొన్న శ్వేతా శార్ధా ఆర్మర్డ్ గాడెస్ అనే థీమ్‌తో రూపొందించిన కాస్ట్యూమ్ ధరించి ఆకట్టుకుంది. భారత్ జాతీయ పుష్పం కమలం ఆకారంలో ఉన్న కిరీటంధరించి, జాతీయపక్షి నెమలిని ప్రతిబింబించేలా రూపొందించిన కస్ట్యూమ్‌లో మెరిసింది.

## ప్రైవేటు స్కూళ్ల అనుమతులకు గడువు పెంపు

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రైవేటు పాఠశాలలకు, అదనపు తరగతులు, ఆఫ్‌లైను ప్రతిపాదనలను సమర్పించేందుకు ప్రభుత్వం సానుకూలతను వ్యక్తం చేసింది. అంతేకాకుండా ఈ అంశంలో తక్షణం అమలయ్యే విధంగా ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల గుర్తింపుకు సంబంధించి ఇప్పటి వరకు మూడేళ్ల కాలవ్యవధిని అమలు చేస్తూ వచ్చింది.

గతంలో సిఎం జగన్ దృష్టికి ఈ విషయాన్ని ప్రైవేటు పాఠశాలలు తీసుకుని వెళ్లాయి.ఆయన వారికి తగిన రీతిలో న్యాయం చేస్తామని స్పష్టం చేసారు. ప్రభుత్వం తాజాగా వెల్లడి చేసిన ఉత్తర్వులను అనుసరించి ఇప్పటికూ మూడు ఏళ్ల అనుమతులు పొందిన వాటిని ఎనిమి దేళ్లకు పొడిగించినట్లు స్పష్టం చేసింది.ఆన్‌లైన్ ప్రకటనకు ముందు సీఎఫ్ఎంఎస్ ద్వారా చెల్లించిన తనిఖీ ఫీజులను పరిగణలోకి తీసుకుంటుంది. 2024-25 విద్యాసంవత్సరానికి కొత్త పాఠశాలలు ఏర్పాటు, ఉన్నతీకరణకు ఎలాంటి జరిమానా లేకుండా డిసెంబరు 31 వరకు అవకాశం కల్పిం చింది.

2024లో పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థులకు అదనపు సెక్షన్లుకు ఆఫ్‌లైన్ దరఖాస్తులు తీసుకోనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# రాష్ట్రంలో 'కప్' సందడి

### మ్యాచ్ చూడటానికి విజయవాడ, విశాఖలలో భారీ స్క్రీన్‌లు ఏర్పాటు

### బహిరంగంగానే బెట్టింగ్‌లు, పట్టించుకోని పోలీసులు




**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్వవిజేతగా భారత్ నిలవడానికి అత్యధిక అవకాశాలున్న ప్రపంచ కప్‌ఫైనల్‌ను చూసేందుకు క్రికెట్ అభిమానులు అత్యంత ఆసక్తిని చూపించారు. ఇంట్లో టీవీల ఎదుట, హోం థియెటర్ల ఎదుట ఆదివారం కావడంతో పనులన్నింటికి స్వస్తిచెప్పి క్రికెట్ అభిమానులు ఇండియా ఆస్ట్రేలియా జట్లు నడుమ ఫైనల్స్‌ను చేసేందుకే ప్రాధాన్యత నిచ్చారు. భారత్ ట్యాస్ గెలవకపోయిన, బ్యాటింగ్‌లో తడబడి మూడు వికెట్లు కోల్పోయినా నిలదొక్కని ముందుకు దూసుకుని పోతుండటంతో వీక్షకుల్లో ఆట పట్ల ఉత్కంఠ పెరిగింది.ఇక క్రికెట్ అభిమానులకు నేరుగా ఆటను చేసామన్న అనుభూతిని కల్పిస్తూ ఆంధ్ర క్రికెట్ అసోషియేషన్ (ఎసీఏ) విశాఖపట్టణం, విజయవాడ సహా పలు చోట్లు భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసింది.మ్యాచ్‌ను తిలకించేందుకు పెద్ద ఎత్తున యవతీ, యువకులు ఇక్కడకు చేరకున్నారు. విశాఖ పట్టణం రామకృష్ణాబీచ్, విజయవాడలోని ఇందిరాగాంధీ నగరపాలక సంస్ద క్రీడా మైదానంలో భారీ స్క్రీనులు ఏర్పాటు చేసారు.మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారానికి అవకాశం కల్పించారు.విజయవాడ క్రీడా మైదానంలో సుమారు 30వేల మందికి మ్యాచ్ చూసేందుకు ఏర్పాట్లు చేసారు.అయితే అంతమించి క్రీడాభిమానులు అక్కడికి చేరుకున్నారు.ఇక క్రీడా మైదానంలో తినుబండారు తక్కువ ధరలతో ≫2

## కొత్తగా జాతీయ ఫార్మసీ కమిషన్ 5లో

### నడకదారి భక్తుల భద్రతకు

## సాంకేతికత వినియోగం

### రూ.3.50 కోట్లతో డిజిటల్ కెమెరాలు





**పభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలం అటవీ ప్రాంతం.... సప్తగిరులు విస్తరించిన తిరుమలకు కాలినడకన వస్తున్న భక్తుల భద్రతే ప్రథమ ధ్యేయంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధునిక సాంకేతికత వినియోగం దిశగా కార్యాచరణ అమలు చేస్తోంది. తిరుమలకు ప్రధాన నడకమార్గాలైన తిరుపతి అలిపిరి కాలినడక మార్గంతో బాటు శ్రీనివాస మంగాపురం శ్రీవారిమెట్టు కాలినడక మార్గాలు దట్టమైన అటవీప్రాంతం మధ్యలోఉన్నాయి. అనాది కాలం నుండి కూడా ఈ నడకమార్గాల్లోనే ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు గోవింద నామస్మరణలతో కొండకు చేరుకుంటున్నారు. గత దశాబ్ధ కాలంగా నడక మార్గాలు, అనుబంధంగా ఉన్న ఘాట్‌రోడ్ల ప్రాంతాల్లో తరచూ చిరుతపులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు సంచరిస్తూ భక్తులకు ప్రమాదం తలపెడుతున్నాయి.గతంలో పలువురు నడకభక్తులపై చిరుతలుదాడిచేసి తీవ్రంగా గాయపరిచిన సందర్భాలు కోకొల్లలు.

ఇటీవల నాలుగునెలల క్రిందట అలిపిరి నడక మార్గంలో గాలిగోపురం మార్గం మెట్లనుండి ఏడవమైలు లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు ఉన్న నడకదారిలో చిరుతపులి దాడిచేసి ఏకంగా నెల్లూరుకు చెందిన లక్షిత అనే ఆరేళ్ల బాలికను దారుణంగా చంపితినింది. కర్నూలుజిల్లాకు చెందిన కౌశిక్ అనే బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనలు తెలిసిందే. ఈఘటనలతో టిటిడి అధికారులు కూడా ఒకింత కలతచెందారు. దీంతో నడకమార్గాల్లో భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకున్నారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడిఇఒ ఏవి ధర్మారెడ్డి, ≫2

20-11Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:51 AM Page 1





ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆదివారం న్యూఢిల్లీలో శక్తిస్థల్ వద్ద నివాళులర్పిస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే, సోనియా తదితరులు

# అండమాన్ సముద్రంలో భూకంపం

**పోర్ట్‌బ్లెయిర్, నవంబరు19:** అండమాన్ నికోబార్ దీవులకు సమీపంలోని అండమాన్ సముద్రంలో భూకంపం సంభవించింది. ఆదివారం సాయంత్రం రిక్టర్ స్కేల్‌పై 4.5 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ రోజు రాత్రి 7.36 గంటలకు 120 కిలోమీటర్ల లోతులో భూకంపం వచ్చిందని వెల్లడించింది. దీనికి ముందు గురువారం జమ్మూకశ్మీర్‌లోని దోడాలో 3.9 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఇండియాలో హిమాలయలతో పాటు ఈశాన్య రాష్ట్రాలు, అండమాన్ నికోబార్ దీవులు అధిక భూకంప తీవ్రత కలిగిన ప్రాంతాల్లో ఉన్నాయి. జోన్ 5లో ఈ ప్రాంతాలు ఉన్నాయి. హిమాలయ ప్రాంతాల్లో భారత టెక్టానిక్ ప్లేట్, ఆసియా టెక్టానిక్ ప్లేట్‌ని ముందుకు నెట్టడం ఈ ప్రాంతంలో భూకంపాలకు కారణమవుతోంది. ఇక అండమాన్ నికోబార్ ప్రాంతంలో ఇండియన్ టెక్టానిక్ ప్లేట్, బర్మీస్ టెక్టానిక్ ప్లేట్ సర్దుబాటు ఈ ప్రాంతంలో భూకంపాలకు కారణంగా ఉంది.

# కాలుష్య నివారణకు గట్టి చర్యలు

≫ ప్రాంతంలో దశాబ్దాల తరబడి వేధిస్తున్న మూత్రపిండాల వ్యాధి సమస్యను పరిష్కరిస్తామని వాగ్దానం చేసామన్నారు. ఉద్దానంగా పిలవబడే ఇచ్చాపురం, పలాస నియోజకవర్గాల పరిధిలోని రెండు మున్సిపాలిటీలతో పాటు ఏడు మండలాల పరిధిలోని 809 నివాసిత ప్రాంతాలకు హిరమండలం రిజర్వాయర్ నుంచి పైపులైన్ ద్వారా నదీ జలాలను తరలించేందుకు రూ.700 కోట్లతో మంచినీటి పథకానికి తమ ప్రభుత్వం ఇప్పటికే పనులను ప్రారంభించిన దశలో అవి వేగవంతంగా జరగాలన్నారు. రోజుకు 84 మిలియన్ల లీటర్ల తాగు నీటిని సరఫరా చేసేందుకు వీలుగా మెళియాపుట్టి ప్రాంతంలో నీటి పిల్టర్ బెడ్‌ల రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో వివిధ గ్రామాల్లో మొత్తం 571 ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించాలని నిర్ణయిచినట్లు సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. అందులో 369 ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు ఆరంభమయ్యాయి. హిరమండలం రిజర్వాయర్ నుంచి గ్రావిటీ ద్వారా కాకుండానే 124 కిలోమీటర్ల మేర పైపులైన్ ద్వారా నీటిని తరలించాల్సి ఉంది. ఈ మేరకు పైపులైన్ నిర్మాణానికి సర్వే ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. 19 ప్రదేశాల్లో పైపులైన్ ఏర్పాటుకు రైల్వే, అటవీ, ఆర్ అండ్ బి అధికారుల నుండి అనుమతి తీసుకునే ప్రక్రియను ఇప్పటికే ఆరంభించారు. ఉద్దానం ప్రాంత కిడ్నీ సమస్యంటే.. కంచిలి, ఇచ్చాపురం, కవిటి, సోంపేట, పలాస, వజ్రపు కొత్తూరు, మందస మండలాల్లోని 7,82,707 మంది ప్రజల సమస్య, ఇక్కడి ప్రజలందరికి ఒక్కొక్కరికి రోజుకు వంద లీటర్ల చొప్పున ఏడాది పొడవునా వచ్చే 30ఏళ్ల కాలం మంచినీటిని సరఫరా చేసేలా ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది. భవిష్యత్‌లో శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పరిధిలో 170 నివాసిత ప్రాంతాలకు కూడా ఈ పైపులైన్ ద్వారా తాగునీరు అందించేలా ఈ పథకాన్ని చేపట్టారు. ఉద్దానం ప్రాంతంలో బుదా, మహేంద్రా తనయ నదులు వేసవి సమయంలో ఎండిపోతున్నాయి. ఆ సమయంలో ప్రజలు బోరు నీటిని తాగక తప్పడం లేదు. దీంతో వారు వ్యాధి బారిన పడుతున్నారు. హిరమండలం రిజర్వాయర్‌లో ఏటా 19.5 టిఎంసిల నీరు అందుబాటులో ఉంటుందని, అందులో 1.12 టిఎంసిల నీటిని ఉద్దానం ప్రాంత ప్రజల కోసం కేటాయిస్తామని అధికారులు సిఎం జగన్ తెలిపారు. ఆరోగ్యశ్రీ పరిధిలో మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు వైద్యసేవలను అందిస్తున్నట్లు వివరించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం నెలకు రూ.10వేల వరకు పెన్షన్‌ను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రతి జిల్లా, ప్రాంతీయ. సామాజిక వైద్య కేంద్రాల్లో డయాలిసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు., ప్రజా సంకల్పయాత్ర సందర్భంలోను, ఎన్నికల ప్రచారయాత్ర సందర్భంలోను ఇచ్చిన ఈమాట ప్రకారం కిడ్నీ వా ్యధులు అత్యధికంగా విస్తరిస్తున్న శ్రీకాకుళం జిల్లాల్లోని ఉద్దానంగా వ్యవహారింపబడే ఆ పరిధిలోని, కంచిలి, కవిటి, సోంపేట, వజ్రపూర్‌లతో కలిపి, పలాసా, ఇచ్చాపురం పురపాలక సంఘాలతో పాటుగా 107 గ్రామాల్లో విస్తరించిన 1.3లక్షల మందిలో 14000 మంది కిడ్నీ రోగులున్నట్లు సర్వే నివేదికలు, ప్రజలు అందించిన సమాచారాన్ని అనుసరించి తెలుసుకున్నారు. ఈ దిశలో వాటర్‌గ్రిడ్ ప్లాంటుతో పాటుగా ప్రణాళికాయుతంగా చేపట్టిన కార్యక్రమాలన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.



పుట్టపర్తిలో మహాసమాధి వద్ద సత్యసాయి చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

# స్వశక్తితో మహిళలు ఎదగాలి

## కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రి శోభాకరండ్లజే

**పుట్టపర్తిరూరల్, నవంబరు 19. ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో ఆత్మస్థైర్యంతో ముందు కెళ్లి రాణించాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శోభాకరండ్లజే పేర్కొన్నారు. ఆదివారం ప్రశాంతి నిలయం సాయికుల్వంత్ సభామందిరంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమెతో పాటు హెచ్.రాజమాత ప్రమోదాదేవి వడియార్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఉదయమే సత్యసాయి విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున సభావేదిక వద్దకు బ్రాస్‌బ్యాండ్‌తో ర్యాలీగా చేరుకున్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ, ఈ యేడాది మహిళా దినోత్సవానికి తాను ఇక్కడకు రావడం ఆనందంగా ఉందన్నారు. సత్యసాయి మహిళా సమానత్వంగా ఉండాలని కోరుకునే వారన్నారు. నేటి యుగంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలు చాలా గొప్పవ న్నారు. సత్యసాయి తన ఆధ్యాత్మిక బోధనలలో కూడా మహిళపాత్ర గొప్పదని చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆధ్యాత్మికతతోపాటు స్వశక్తితో మహిళలు ఎదగాలని, పురాణాల్లో సైతం మహిళలకు అగ్రస్థానం లభించిందన్నారు.

రాజమాత ప్రమోదాదేవి మాట్లాడుతూ, 1990లో తాను మొదటి సారిగా ప్రశాంతి నిలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. సత్యసాయి మైసూర్ ప్యాలెస్‌కు వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలపడానికి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు గొప్పవన్నారు. తదుపరి యూరోపియన్ దేశాల సలహాదారు పెట్రాకాలినోవీస్కీ మాట్లాడుతూ, సత్యసాయిని అనుసరించిన మహిళలు ట్రస్ట్ కార్యకలాపాల్లో వారి పాత్ర గొప్పదని, యేటామహిళా దినోత్సవం జరుపకుంటూ మహిళల శక్తిని సమాజంలో మహిళల పాత్ర గురించి చర్చించుకోవడం మంచి సంప్రదాయమన్నారు. అనంతరం విద్యార్థులు భక్తిగీతాలు ఆలపించారు. ట్రస్ట్ వర్గాలు అతిథులకు బాబా చిత్రపటాలు అందించి సత్కరించారు.

# ఉగ్రదాడులతో భారత్‌లోకి 29 మంది మయన్మార్ సైనికులు

**ఐజ్వాల్, నవంబరు 19:** ఉగ్రవాద దాడుల నుంచి తప్పించుకునేందుకు మిజోరాం సరిహద్దుల నుంచి భారత్‌లోకి ప్రవేశించిన 29 మంది మయన్మార్ సైనికులను తిరిగి వారి దేశానికి పంపినట్లు మిజోరం ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. దీంతో భారత్ నుంచి వెనక్కు పంపిన మయన్మార్ సైనికుల సంఖ్య 74కి చేరింది. గత కొద్ది రోజులుగా మయన్మార్ సైన్యానికి, పీపుల్స్‌డిఫెన్స్ ఫోర్స్‌కు మధ్య కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ప్రాణాలు కాపాడుకునేందుకు సాధారణ పౌరులతోపాటు పలువురు సైనిక సిబ్బంది భారత్‌లోకి ప్రవేశిస్తున్నారు. ఈ నెల 16న చిన్ రాష్ట్రంలోని సైనిక క్యాంపుపై పిడిఎఫ్ మద్దతు కలిగిన స్థానిక ఉగ్రవాద గ్రూపు దాడి చేసింది. దీంతో 29 మంది మయన్మార్ సైనికులు మిజోరాంలోని చాంపై జిల్లాలో ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల గుండా భారత్‌లోకి ప్రవేశించారు. స్థానిక పోలీసులు, అస్సాం రైఫిల్స్ సిబ్బంది వారిని గుర్తించి మణిపుర్‌లోని మోరేకు వాయు మార్గంలో తరలించారు. వారంతా అక్కడి నుంచి మణిపుర్ సరిహద్దుల్లో ఉన్న మయన్మార్ నగరానికి చేరుకున్నారు అని సదరు అధికారి తెలిపారు. అంతకుముందు 45 మంది మయన్మార్ సైనికులు మిజోరం సరిహద్దుల గుండా భారత్‌లోకి ప్రవేశించగా, వారిని వెనక్కు పంపినట్లు తెలిపారు. ప్రస్తుతం భారత్, మయన్మార్ సరిహద్దుల్లో పరిస్థితి అదుపులోనే ఉందని వెల్లడించారు. మయన్మార్‌లో ఘర్షణల కారణంగా ఇప్పటి వరకు సుమారు అయిదువేల మంది సాధారణ పౌరులు భారత్‌లోకి ప్రవేశించగా వారిలో చాలా మందిని తిరిగి మయన్మార్‌కు పంపినట్లు స్థానిక పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఫిబ్రవరి 2021 నుంచి ఇప్పటి వరకు సుమారు 31,000 మంది మయన్మార్ వాసులకు మిజోరాంలో ఆశ్రయం కల్పించారు.

# దేశానికి ఆదర్శం

≫ నివాళులర్పించారు. అనంతరంరక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. తదుపరి చల్లపల్లి బంగ్లా వద్ద వున్న ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్కరాజు రామారావు, జనరల్ సెక్రటరీ కుర్షిదా షేక్ నాగూర్, పివై కిరణ్, ఉపాధ్యక్షులు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు పీటర్ జోసెఫ్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కొలనుకొండ శివాజీ, మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు లాం తాంతియా కుమారి, ధనేకుల మురళి, ఖాజు మొహిద్దిన్, బైపూడి నాగేశ్వరరావు, ప్రమీలా గాంధి, జనరల్ సెక్రటరీలు ఏసుదాస్, షేక్ నాగూర్ ఖుర్షిదా, గౌస్, సిటి కాంగ్రెస్ అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 'కప్' సందడి

≫అందుబాటులోఉండేలా ఫుడ్‌స్టాల్స్‌ను ఏర్పాటు చేసారు. గ్రామాలు, పట్టణాలు, నగరాల వరకు క్రికెట్ అసోషియేషన్ ఏర్పాటు చేసిన ప్రత్యేక స్క్రీన్‌లు కాక, క్రికెట్ అభిమానులు ఏర్పాటు చేసుకున్నారు. విజయవాడ నగరంలో ఇండియా విజేత కావాలని కోరుతూ తమ ఇష్ట దైవాలకు, పూజలు ప్రార్ధనలు చేసారు. కొందరు అభిమానులు నగర వీధుల్లో భారీ జాతీయ పతాకాన్ని ఊరేగించారు. గుంటూరు, తిరుపతి, కాకినాడ, రాజమండ్రి, భీమవరం. ఏలూరు, మచిలీపట్టణం, శ్రీకాకుళం, విజయనగరం తదితర నగరాల్లో క్రీడాభిమానులు ఫైనల్ వీక్షణం కోసం భారీ స్క్రీన్‌లు ఏర్పాటు చేసారరు. విజయవాడ అంతర్జాతీయ (మూలపాడు) వద్ద ప్రపంచ కప్ ఫైనల్స్ చూడటానికి ప్రత్యేక ఏర్పాటు చేసారు. ఈమ్యాచ్ సందర్భంగా రూ.కోట్ల మొత్తంలో ఆన్‌లైన్, ఇతరత్రా బెట్టింగ్ జరిగాయి. వారిపై దృష్టి పెట్టినట్లు పోలీసు ప్రకటించింది. అయితే భారీ స్క్రీన్‌లపై మ్యాచ్ చూడటానికి వచ్చిన క్రీడాభిమానులు బహిరంగంగానే బెట్టింగ్‌లకు పాల్పడటంవిశేషం. క్రీడాభిమానులు పలు సినిమా హాళ్లలో ఆయా చిత్రాల ప్రదర్శనలు రద్దు చేసారు. వాటికి బదులుగా క్రికెట్ ఫైనల్స్‌ను మ్యాక్స్ థియెటర్‌ల్లోను ఉచితంగా చూపారు. ఆశించిన రీతిలో ఇండియా బ్యాటింగ్‌లో స్కోర్ చేయలేదు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:19/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 378775
2nd Prize Rs.7000/- 03743
3rd Prize Rs.3500/-
00560 35722 36133 54253 54549
58744 81039 89169 90392 94700
4th Prize Rs.200/-
1471 1521 1617 1827 2612 3167 5262
6549 8438 9043
5th Prize Rs.100/-
4230 4929 5370 5431 6630 7414 7727
8131 9149 9176
6th Prize Rs.50/-
0219 1701 2949 4393 6224 7505 9463
0319 1723 3017 4432 6358 7509 9491
0379 1835 3085 4521 6424 7567 9522
0403 2002 3093 4584 6436 7775 9645
0577 2022 3382 4675 6711 8180 9814
0596 2137 3417 4785 6746 8370 9823
0845 2270 3582 4818 6863 8487 9929
0883 2321 3628 4820 7166 8583 9950
0903 2346 3707 5485 7169 8855 9954
0906 2415 3907 5608 7206 8887 9994
0988 2423 4056 5687 7287 8952
1182 2644 4109 5758 7415 9020
1456 2660 4172 5946 7429 9190
1467 2700 4222 5998 7432 9253
1548 2862 4274 6167 7454 9299

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 131738
2nd Prize Rs.7000/- 07702
3rd Prize Rs.3500/-
00474 16346 36598 51556 58924
61853 65151 70324 84483 90587
4th Prize Rs.200/-
0480 0916 2185 2596 3108 4114 4267
7265 8139 8553
5th Prize Rs.100/-
0871 1527 2086 2455 3708 4805 4890
6129 8109 9249
6th Prize Rs.50/-
0035 1321 2374 3635 5142 6531 9161
0099 1371 2443 3741 5506 6590 9175
0167 1425 2588 3815 5589 6591 9197
0234 1485 2828 3900 5594 6608 9295
0261 1548 2882 4140 5622 6983 9334
0350 1675 2962 4156 5690 7228 9343
0447 1723 3041 4194 5849 7308 9716
0468 1740 3187 4341 5865 7463 9765
0688 1785 3241 4422 5883 7631 9793
0742 1877 3272 4706 5893 7926 9873
0765 2037 3370 4797 5992 8143
0849 2048 3425 4803 6096 8251
0884 2124 3462 4818 6098 8615
1197 2181 3514 4832 6438 8919
1243 2269 3515 4931 6469 8928

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:19/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 481956
2nd Prize Rs.7000/- 97940
3rd Prize Rs.3500/-
07847 09419 11478 13002 17399
33166 36031 59604 68425 74921
4th Prize Rs.200/-
0822 4517 5974 7561 8690 8707 8780
8833 8865 9918
5th Prize Rs.100/-
0030 1032 1236 1709 2080 5605 6295
7537 7928 8801
6th Prize Rs.50/-
0035 2130 3348 4426 5685 7401 8887
0259 2150 3376 4465 5835 7530 8934
0398 2163 3494 4477 6048 7595 9039
0466 2200 3706 4513 6055 7629 9304
0619 2332 3756 4748 6220 7637 9430
0637 2354 3811 4903 6382 7721 9599
0802 2463 3841 5074 6424 7793 9627
1106 2705 3868 5186 6480 7830 9694
1350 2792 3901 5233 6610 8073 9730
1370 2848 3908 5286 6676 8178 9779
1602 2850 3962 5362 6694 8304
1673 2983 4057 5373 6748 8349
1724 2998 4100 5375 6854 8802
1883 3020 4308 5590 6889 8866
1982 3306 4384 5661 7188 8867

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 679284
2nd Prize Rs.7000/- 19675
3rd Prize Rs.3500/-
20700 32772 45873 47115 67375
82569 83997 88656 93454 93607
4th Prize Rs.200/-
0293 1283 1366 3168 5492 5944 6205
7463 7948 9550
5th Prize Rs.100/-
0050 0626 1046 2883 3923 4126 4137
5529 5647 7814
6th Prize Rs.50/-
0040 1757 3559 4896 6291 8015 9162
0094 1995 3712 5015 6372 8284 9247
0129 2015 3822 5034 6408 8333 9286
0423 2033 3965 5204 6416 8388 9317
0451 2203 4069 5222 6467 8445 9427
0564 2263 4160 5302 6513 8649 9507
0579 2351 4169 5459 6700 8758 9529
0634 2440 4271 5524 6922 8778 9777
0650 2525 4340 5666 6966 8834 9796
0797 2533 4476 5801 7146 8893 9935
0926 2619 4507 6056 7353 8897
0930 2653 4588 6086 7472 9007
1121 2764 4741 6124 7511 9047
1363 3101 4823 6204 7553 9124
1677 3531 4828 6264 7595 9130

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:19/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 736759
2nd Prize Rs.7000/- 43804
3rd Prize Rs.3500/-
14033 15212 17088 20523 34067
55796 60465 69024 88110 98388
4th Prize Rs.200/-
0002 1027 1262 1714 4377 8091 8784
9034 9385 9898
5th Prize Rs.100/-
1596 3620 3632 4905 6264 6775 7111
7262 7517 8186
6th Prize Rs.50/-
0107 1976 3479 5008 6400 7786 9315
0264 2027 3491 5017 6477 7838 9372
0470 2028 3553 5252 6509 8158 9422
0476 2087 3724 5448 6551 8192 9449
0716 2144 3751 5700 6850 8405 9626
0751 2594 3766 5701 7035 8475 9679
0916 2653 3925 5779 7169 8587 9690
0971 2798 4088 5843 7355 8667 9731
1115 2883 4212 5857 7359 8837 9821
1136 2948 4487 5965 7401 8855 9986
1376 3000 4546 6054 7440 9152
1470 3078 4603 6158 7558 9164
1518 3120 4690 6307 7564 9181
1556 3139 4856 6308 7593 9221
1634 3240 4921 6387 7628 9252

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 494942
2nd Prize Rs.7000/- 52327
3rd Prize Rs.3500/-
02771 03808 09539 19558 21075
37003 63720 74676 84520 90432
4th Prize Rs.200/-
0142 0423 2570 3352 3596 3811 4097
7020 7398 7450
5th Prize Rs.100/-
0263 2584 6322 6442 7496 8133 8527
8976 9018 9037
6th Prize Rs.50/-
0011 2510 3457 4800 6450 7560 8497
0035 2641 3609 4848 6541 7565 8532
0623 2643 3692 4941 6591 7638 8879
0813 2725 3722 5039 6661 7698 9162
0984 2783 3774 5074 6675 7749 9276
1002 2813 3844 5251 6785 7772 9315
1018 2927 3911 5393 6819 7777 9410
1136 2931 3950 5566 6917 7806 9508
1342 3020 4170 5849 6925 7885 9692
1354 3062 4187 5855 6934 7962 9765
1395 3280 4196 5856 7022 8067
1977 3285 4335 5884 7100 8198
2058 3366 4547 5955 7447 8200
2091 3428 4748 6180 7448 8224
2245 3441 4768 6294 7541 8492

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:19/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 465436
2nd Prize Rs.7000/- 26558
3rd Prize Rs.3500/-
01034 03972 13786 13876 19735
33176 37759 40760 81397 94847
4th Prize Rs.200/-
0212 0603 0779 1935 3001 6621 7376
9105 9187 9382
5th Prize Rs.100/-
0687 1174 3137 3188 6465 7272 7475
8184 8982 9125
6th Prize Rs.50/-
0005 1546 2671 4467 6196 7732 8774
0202 1554 2685 4582 6284 7740 9050
0426 1559 2911 4609 6402 7772 9089
0460 1608 3286 4658 6476 7822 9168
0493 1637 3514 5240 6737 8000 9312
0824 1674 3516 5290 6963 8045 9562
0882 1679 3599 5304 7237 8119 9587
0942 1830 3610 5500 7247 8235 9728
1037 1890 3628 5563 7358 8445 9760
1126 1959 3814 5580 7463 8630 9973
1201 2088 3848 5585 7558 8666
1321 2118 3853 5702 7623 8672
1336 2392 4028 5870 7652 8680
1386 2408 4107 5950 7653 8689
1497 2523 4252 6093 7673 8714

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 583444
2nd Prize Rs.7000/- 96801
3rd Prize Rs.3500/-
09659 11221 13333 13906 15248
47164 52172 60535 76529 83810
4th Prize Rs.200/-
0346 0481 1587 1742 2952 3560 7163
7317 8577 8599
5th Prize Rs.100/-
0950 0998 2183 2222 2969 3641 5997
7362 8513 9037
6th Prize Rs.50/-
0005 2009 4608 5676 6983 8100 9280
0035 2060 4625 5693 7313 8109 9405
0138 2395 4651 5753 7360 8164 9560
0160 2463 4691 5795 7493 8314 9605
0316 2466 4831 5830 7517 8408 9663
0358 2524 4923 6052 7688 8548 9749
0680 2957 4936 6195 7733 8560 9872
0837 3028 4977 6202 7742 8592 9911
0866 3102 5002 6217 7788 8648 9932
1075 3320 5041 6237 7789 8673 9994
1167 3481 5097 6279 7849 8828
1243 3685 5327 6476 7853 8842
1509 4163 5430 6580 7899 8965
1646 4258 5474 6658 7919 9004
1962 4535 5629 6831 8070 9029

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:19/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 234824
2nd Prize Rs.7000/- 33342
3rd Prize Rs.3500/-
00347 00645 27899 43076 45571
55614 77534 81074 86936 92511
4th Prize Rs.200/-
0716 1563 2387 3723 4193 4892 6949
8209 8449 8759
5th Prize Rs.100/-
0003 1180 4168 5545 5881 7377 8235
8992 9139 9902
6th Prize Rs.50/-
0037 1893 3542 5326 6352 7705 9040
0086 2113 3577 5414 6548 7959 9091
0367 2229 3683 5426 6630 8036 9197
0377 2322 3695 5433 6734 8213 9219
0392 2378 3843 5461 6780 8216 9392
0418 2392 3903 5525 6901 8261 9521
0549 2490 3988 5639 6966 8284 9530
0556 2824 4186 5665 7107 8306 9734
0677 2948 4277 5804 7214 8322 9780
0813 2960 4328 5818 7308 8348 9867
0962 3007 4422 5897 7362 8536
1187 3279 4436 5969 7367 8642
1348 3315 4648 6043 7440 8689
1507 3330 5037 6098 7448 8739
1605 3500 5183 6325 7574 8843

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 946281
2nd Prize Rs.7000/- 67119
3rd Prize Rs.3500/-
13533 38924 39456 40284 44209
53298 70062 80052 82304 91155
4th Prize Rs.200/-
0148 2912 3609 3929 5502 5792 6244
6298 8066 8398
5th Prize Rs.100/-
0556 0968 1178 1801 3339 3643 4168
6576 7406 8722
6th Prize Rs.50/-
0101 1192 3676 5247 6260 7394 8895
0238 1798 3772 5260 6274 7423 9152
0293 2464 3909 5287 6347 7693 9268
0390 2591 3917 5302 6524 7716 9390
0489 2606 4152 5400 6818 7734 9473
0505 2647 4296 5586 6882 7735 9522
0704 2709 4478 5620 6902 7984 9573
0753 2754 4513 5753 6994 8058 9590
0799 3172 4563 5787 7014 8261 9766
0810 3205 4612 5817 7111 8373 9991
0900 3256 4863 5954 7122 8773
1008 3274 4868 6011 7288 8799
1033 3512 4926 6189 7298 8817
1077 3595 5023 6202 7311 8866
1164 3631 5120 6235 7393 8890

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:19/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 315536
2nd Prize Rs.7000/- 49625
3rd Prize Rs.3500/-
12530 19508 26852 35856 47474
55878 67961 81276 83465 96872
4th Prize Rs.200/-
0047 1149 1173 1185 2451 2742 4542
4707 6575 9530
5th Prize Rs.100/-
1382 1828 1851 1909 2041 2599 2944
4379 5392 9750
6th Prize Rs.50/-
0030 1401 3571 5229 6728 8016 9299
0031 1500 3632 5244 6779 8035 9343
0146 1935 3810 5377 6860 8118 9382
0202 1955 3870 5385 6898 8328 9535
0403 2108 4075 5470 6977 8356 9553
0812 2136 4436 5651 6980 8444 9623
0825 2142 4650 5653 7016 8523 9721
0837 2173 4705 5811 7124 8556 9893
1087 2273 4735 5965 7138 8756 9926
1162 2345 4793 6219 7548 8834 9996
1181 2633 4840 6382 7555 8878
1193 2946 4921 6440 7837 9030
1217 3000 4963 6462 7838 9032
1321 3455 5059 6593 7907 9101
1356 3528 5168 6678 7953 9244

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 126874
2nd Prize Rs.7000/- 83962
3rd Prize Rs.3500/-
14343 25785 34685 35758 46789
56323 68064 68953 79962 85654
4th Prize Rs.200/-
2282 4892 5448 5450 5969 6217 6283
6953 7269 9261
5th Prize Rs.100/-
0703 1712 2629 3167 5086 6723 7980
7981 8048 8568
6th Prize Rs.50/-
0058 1131 3243 4656 6242 7878 9007
0248 1319 3292 4774 6250 7893 9240
0268 1503 3326 4862 6356 7942 9252
0357 1598 3348 4908 6372 8120 9270
0362 1890 3682 5028 6576 8122 9323
0586 1914 3711 5160 6745 8221 9390
0611 2111 3867 5308 6931 8291 9430
0635 2165 3950 5379 7152 8449 9727
0700 2433 4101 5555 7184 8464 9730
0715 2627 4288 5591 7191 8684 9832
0784 2654 4361 5642 7274 8759
0844 2672 4363 5899 7363 8765
0913 2786 4445 6112 7554 8789
0923 3122 4542 6158 7640 8840
1025 3197 4647 6230 7679 8971

# ఉత్సవాలు రసాభాస

≫ కురుబలు ఐక్యంగా ముందుకెళ్లాలని, అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఈ సమయంలో హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ.. కురుబల ఐక్యంగా ఉండాలని, వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అయితే నాయకులే కొందరు బాలేరని వ్యాఖ్యానించారు. ఈ సమయంలో పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి సభలో ప్రసంగాలే లేవని చెప్పి మళ్లీ మాట్లాడిస్తున్నారే అన్నట్లు తెలిసింది.

దీనిపై తనదైన శైలిలో ఎంపి గోరంట్ల మాధవ్ సభలో బికె పార్థసారది వైపు చేతులు ఇవ్వడం కనిపించింది. ఆ తర్వాత ఒకరినొకరు మాట్లాడుకోవడం, తోపులాట జరిగింది. దీంతో వేదిక కింది భాగంలో ముందర ఉన్నవారు కేకలు వేయడంతో వేదికపై కురుబ సంఘం నాయకులు తోపులాడుకున్నారు. ఎంపి గోరంట్ల మాధవ్‌కి సర్దిచెప్పేందుకు సిపిఐ నేత జగదీష్, జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు తదితరులు యత్నించారు. ఆ తర్వాత అర్థాంతరంగా సభ ముగించారు. కార్యక్రమం బాగా జరిగింది. చివర్లో తోపులాట జరగడం పట్ల సామాన్య కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేశారు.

గతంలో కూడా జూనియర్ కాలేజీలో జరిగిన కురుబ సంఘం జిల్లా సమావేశంలో నేతలు వాదులాడుకోవడం వల్ల అప్పట్లో ముఖ్య అతిథిగా వచ్చిన కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సభ నుంచి అర్థాంతరంగా వెళ్లిపోయినట్లు కొందరు గుర్తు చేస్తున్నారు. జిల్లా గుడికట్ల ఉత్సవాల్లో జిల్లా కురువ సంఘం అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, కురుబ ఎన్నికల కమిటీ అధ్యక్షులు నెమలి వరం ఈశ్వరయ్య, అసోషియేట్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, జిల్లా మంత్రి ఉషాశ్రీ చరణ్, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, ఎంపి గోరంట్ల మాధవ్, కురుబ కార్పోరేషన్ ప్రెసిడెంట్ కోటి సూర్యప్రకాష్, టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షులు పార్థసారధి, మాజీ మేయర్ పరుశు రామ్, టిడిపి నాయకులు శివబాల, నాగరాజు, మల్లికార్జున, ప్రజలు పాల్గొన్నారు.

# సాంకేతికత వినియోగం

≫ సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుమల అదనపు ఎస్పీ మునిరామయ్య, అటవీశాఖ డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ప్రభుత్వ అటవీశాఖ అధికారుల బృందం నిశితంగా అధ్యయనం చేసింది. రిజర్వు ఫారెస్టుప్రాంతంలో కాలినడక మార్గాల్లో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిల నిర్మాణమే శరణ్యమని నివేదిక తయారుచేశారు. అయితే దీనికంటే ముందే కాలినడకన వస్తున్న వేలాదిమంది భక్తులు, చిన్నపిల్లలు, వృద్ధుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే చేతికర్రలు పంపిణీచేసి రక్షణకల్పిస్తున్నారు. తరచూ కాలినడక మార్గాలు ఆనుకుని ఉన్న అటవీప్రాంతంలో చిరుతలు, ఎలుగుబంట్లు సంచరిస్తున్నట్లు గుర్తిస్తున్నారు. అయితే ఎప్పుడు ఎలా వచ్చి భక్తులపై దాడిచేస్తాయో తెలియని ఆందోళన లేకపోలేదు. ఇప్పటికే ఆరువరకు చిరుతలను బంధించి నాలుగింటిని తిరుపతి జూకు తరలించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే తాత్కాలికంగా 300పైగా సిసి కెమెరాలను శేషాచలం అటవీప్రాంతంలో నడకమార్గాలకు సమీపంలో ఏర్పాటుచేసి గమనిస్తున్నారు. మళ్ళీ పదిరోజుల క్రిందట చిరుతపులి సంచారం ఉన్నట్లు గుర్తించిన అటవీశాఖ ఇక శాశ్వతంగా కాలినడక భక్తులకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. తిరుపతి అలిపిరినుండి తిరుమలకు కాలినడక మార్గం సుమారు 9కిలో మీటర్లు, శ్రీవారిమెట్టుమార్గం 2.5కిలోమీటర్లు. పూర్తిగా దట్టమైన అటవీప్రాంతంలోనే ఉంది. ఇప్పుడు చిరుతపులుల సంచారం కూడా ఎక్కువగానే ఉండటంతో కాలినడక భక్తులు దివ్యదర్శనం టోకెన్లు తీసుకున్న తరువాత వాహనాల్లోనూ తిరుమలకు చేరుకునేలా విధానాలు సుగమం చేశారు. ఇప్పటి పరిస్థితుల్లో 24గంటలూ కాలినడక మార్గాల్లో పర్యవేక్షణ తప్పదనే నిర్ణయానికి టిటిడి, అటవీ, పోలీసు, విజిలెన్స్ వర్గాలు వచ్చాయి. ఈ దశలో ఎంతో భక్తితో, విశ్వాసంతో తమ మొక్కుబడుల్లో భాగంగా ప్రతిరోజూ కాలినడక మార్గాల్లో 20వేలమంది వరకు భక్తులు వస్తుండగా ప్రత్యేక పర్వదినాలు, వారాంతపు రోజుల్లో ఈ సంఖ్య 30వేలకు చేరుకుంటోంది.

భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని తిరుమలకు వచ్చే కాలినడక భక్తుల భద్రత కోసం శేషాచలంలో డిజిటల్ కెమెరా ట్రాప్‌లు, వన్యమృగాల మానిటరింగ్ విభాగం, కంట్రోల్‌రూమ్ ఏర్పాటు దిశగా కార్యాచరణ రూపొందించారు. ఇందుకు 3.50కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఇటీవల టిటిడి బోర్డులో ఆమోదం తెలిపారు. ఇవన్నీ ఏర్పాటయితే నడకదారి భక్తులు 24గంటలూ నిఘానీడలో వుంటారని అధికారులఅభిప్రాయం. అదీగాక భద్రత సిబ్బంది కూడా మరింత అప్రమత్తంగా వ్యవహరించే వీలుకలుగుతుంది. మరీ రానున్న 2024 జనవరినెలలోపు ఈ ఆధునిక సాంకేతికత పని చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 20-11-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
అష్టమి రా.3.16, ధనిష్ఠరా.9.26
వ.తె.4.12-5.43, దు.మ.12.15-1.00
2) మ.2.30-3.16
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం మ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** అంతగా ప్రాధాన్యతలేనటువంటి బాధ్యతను స్వీకరించవలసి వస్తుంది.

**వృషభం :** వ్యక్తిగత అవసరాలను దృష్టిలో ఉంచుకొని తదనుగుణంగా నడచుకుంటారు.

**మిథునం :** విందు, వినోద కార్యక్రమాలకు దూరంగా ఉంటారు. అనుకూలమైన సమాచారం అందుకుంటారు.

**కర్కాటకం:** సమస్యలు శ్రుతిని మించి రాగాన పడకుండా జాగ్రత్తలు వహిస్తాం

**సింహం :** క్లిష్టమైన సమస్యలకు కూడా కొన్ని పరిష్కారమార్గాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**కన్య :** న్యాయపరమైన అంశాలను సానుకూల పరచుకోగలుగుతారు. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** ఉద్యోగాభివృద్ధిని సాధించుకోవడానికి గాను క్రొంగొత్త మార్గాలను అవలంబిస్తారు.

**వృశ్చికం :** అపోహలను రూపు మాపుకునే ప్రయత్నాలను చేస్తారు. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది.

**ధనుస్సు :** దూరప్రాంతాలలోని ఆత్మీయ వర్గంతో సంభాషణలు సాగిస్తారు. గ్రంథపఠనం చేస్తారు.

**మకరం :** విదేశీ ప్రయాణాలు అందుకు సంబంధించిన వ్యవహారాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి.

**కుంభం :** ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేస్తారు. స్తంభించిన అమ్మకాలలో కదలిక ఏర్పడుతుంది.

**మీనం :** మానసిక ప్రశాంతతకు గాను వినోద కార్యక్రమాలపైన దృష్టిని సారిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

20-11Pg3exHMNWJQEBPRCK:Layout 1 1/1/02 5:47 AM Page 1





## విజయసాయికి అయ్యన్నపాత్రుడు స్ట్రాంగ్ కౌంటర్

**అమరావతి, నవంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత సిహెచ్ అయ్యన్నపాత్రుడు వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి ట్విట్టర్‌లో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.. 'ఉదయం లేస్తే ఇంట్లో ఆడవాళ్లపై పడి ఏడుస్తావ్ ఏంటి సాయిరెడ్డి. భువనేశ్వరి , పురందేశ్వరి గురించి ఏడవటం మానేయ్' అంటూ పేర్కొన్నారు.. ధైర్యం ఉంటే విజయలక్ష్మి, షర్మిల ఎక్కడ? బాబాయ్ వివేకా ఎక్కడ అని జగన్‌ని అడుగు కసాయిరెడి..' అంటూ అయ్యన్నపాత్రుడు పోస్ట్ చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.



రేసింగ్‌లో వున్న కారు ఢీకొనడంతో ధ్వంసమైన స్కూటీలు

## విజయవాడలో జాతీయ రహదారిపై అర్ధరాత్రి దాటాక కార్లరేసు

### అదుపు తప్పి ఓ కారు ఢీకొని రెండు స్కూటీలు ధ్వంసం, నలుగురికి గాయాలు

**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఆదివారం తొలిగంటలు(శనివారం అర్ధరాత్రి 12దాటిన తరువాత) జాతీయ రహదారిపై కొందరు యువకులు కార్ల రేసింగ్‌ను నిర్వ హించారు. బెంజ్, ఫార్చ్యూనర్ కార్లతో యువతీ,యువకులు రేస్‌లు నిర్వహించారు. నిర్దేశిత వేగపరిమితిని మించిన వేగంతో ఈ కార్లు పోటీలో చేజింగ్ చేస్తూ ముందుకు దూసుకుని పోయాయి,ఆ సమయంలోను ఏలూరు రోడ్డు రద్దీగా ఉంటుంది.

పాదచారులు, ద్విచక్రవాహ నదారులు ఎంత వారిస్తున్నా, పోలీసులకు ఫిర్యాదు చేసిన ఎవ్వరు స్పందించని పరిస్థితి. ఈ క్రమంలో రామవరప్పాడు వైపు వెళ్తున్న రెండు స్కూటీలను పోటీలో ఉన్న ఓ పార్చ్యూనర్ కారు ఢీకొట్టింది. ప్రమాదంలో నలుగురు యువకులు గాల్లో ఎగిరిరోడ్డుపై పడ్డారు. తీవ్ర గాయాలపాలైన వీరిని స్థానికులు వెంటనే సమీప ఆస్పత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ నలుగురి పేర్లు,ప్రాంతం వివరాలు తెలియవలసి ఉంది.

ఈ ఘటనలో ప్రమాదానికి గురైన స్కూటీలు రెండు ముక్కలయ్యాయి. కారు ముందు భాగం ధ్వంసమైంది. ప్రమాదానికి కారణమైన ఫార్చునర్ కారులోని యువతి, యువకుడు మరో కారులో పరారయ్యారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ పరిస్థితి కొంత కాలం నుంచి ఏలూరు రోడ్డు, బందురు రోడ్లు, ఫ్లైవోవరులపై విచ్చలవిడిగా సాగుతుం దంటున్నారు. పోలీసులు పూర్తి అలసత్వంతో కంట్రోలు రూమ్‌లోని సీసీ ఫ్యూటేజీని గమనించకపోవడం, గమనించినా పట్టించుకొనందున ఇది జరుగుతుందని ప్రజలు బహిరంగం ఆరోపిస్తున్నారు. కనకదుర్గ ఫ్లైవోరుపై అర్ధరాత్రి దాటితే యువతీయువకులు మద్యం సేవిస్తూ చేతులు వదిలి. ఫుట్‌స్టాండ(బోర్డు)లపై నిలిచి వేగంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారనే అభియోగాలు ఉన్నాయి.

# టిడిపికి ఎపి బిజెపి చీఫ్ బి టీమ్

### మాజీ మంత్రి కొడాలి నాని



**విజయవాడ,నవంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ ఏపీ బిజెపి చీఫ్ బీ టీమ్ అని మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) అభివర్ణించారు. ఎన్టీఆర్‌కు ద్రోహం చేసిన వారిలో దగ్గుపాటి పురందేశ్వరి కీలక పాత్ర వహించారన్నారు. ఆదివారం ఆయన మీడియితో మాట్లాడుతూ ఎన్టీఆర్ కుటుంబంలో ఆయనకు వ్యతిరేకంగా పదవుల కోసం చంద్రబాబుతో కలిసి పురందేశ్వరి చేసిన రాజకీయ ఎత్తుగడలు జనం మరచిపోలేదన్నారు. చంద్రబాబు ఎన్టీఆర్‌కు చేసిన అన్యాయంలో ప్రతి అణువు పురందేశ్వరికి ఉందన్నారు. చంద్రబాబుతో కలిసి ఆయన సీఎం అవటంలో కీలకపాత్ర పోషించిందన్నారు. ఆమె భర్తను చంద్రబాబు దారుణం మోసం చేసాడన్నారు. ఆ విషయం గుర్తుందా అని ప్రశ్నించారు. చంద్రబాబుతో కలిసి తండ్రిరెండవ పెళ్ళి చేసుకున్నాడన్న అసంతృప్తిని కుటుంబ సభ్యుల్లో కలిగించి ఆయనను అధికారంలోంచి పదద్రోసిందన్నారు. చంద్రబాబు చేసిన ప్రతి అవినీతిలో ఆవిడ వాటా ఆమెకు వెళ్తుందన్నారు. అందుకే చంద్రబాబు హయంలో అక్రమాలు జరిగినా, అన్యాయం జరిగినా అమరావతి పేరుతో భూ కుంభకోణాలు జరిగినా పురందేశ్వరి స్పందించలేదన్నారు. చంద్రబాబు ఇసుక దోపిడిని ఆమె గమనించలేదా, ఆమెకు వాటాలాందాయా అన్నారు. ఇసుకపై నయా పైసా ఆదాయం ప్రభుత్వానికి చంద్రబాబు చూపలేదన్నారు. ఆదాయం అంతా బొక్కాడన్నారు. జగన్ సీఎం అయ్యాకా రూ.4000కోట్లు ఆదాయం ఇసుకపై ప్రభుత్వానికి వచ్చిందన్నారు. పురందేశ్వరి కుట్ర రాజకీయాలు గుర్తించినందునే 2014,2019 ఎన్నికల్లో ఆమె ఎంపీగా పోటీ చేసినా గెలవలేదన్నారు. నిన్నటి వరకు అసెంబ్లీలోను, పబ్లిక్ లోను చంద్రబాబు బహుబలి డైలాగులు చెప్పాడన్నారు. ఇప్పుడేమో గుండెకు చిల్లుపడింది. శరీరంపై కాయలు పోయాయి అంటూ బెయిల్ కోసం ఆయన డ్రామాల అడుతున్నాడన్నారు. చంద్రబాబు జీవితమంతా అవినీతి బొక్కలన్నారు. చంద్రబాబు అవినీతిపై పురందేశ్వరి భర్త దగ్గుపాటి వెంకటేశ్వరరావు ఓ పుస్తకమే రాసాడన్నారు. పురందేశ్వరి ప్రజలకు చంద్రబాబు ఏమీ మంచి చేసాడో వివరించాలన్నారు.

# ఎ2 విజయసాయి అవినీతిపై మాట్లాడటమా?

### విశాఖలో రూ.2వేల కోట్ల విలువైన భూములు బినామీలతో దోపిడీ

### '108' అంబులెన్స్ కొనుగోళ్లలో అల్లుడితో కలిసి రూ.307 కోట్ల ప్రజాధనం లూటీ

### లోకేష్, భువనేశ్వరి గురించి మాట్లాడే అర్హత ఆయనకు లేదు

### టిడిపి ఎంపి రామ్మోహన్ నాయుడు ఆగ్రహం



**అమరావతి, నవంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపాలో విజయసాయిరెడ్డి స్థానం కనుమరుగవుతోందని, దాన్ని భర్తీ చేసుకునేందుకు ఇష్టానురీతిన ఆయన నోరు పారేసుకుంటున్నారని ఎంపి రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్‌రెడ్డి దోచుకున్న అక్రమ సొమ్ములో ఆయన పాత్ర ఏంటో అందరికీ తెలుసుఅని అన్నారు. విధానపరమైన విమర్శలు చేయటం రాని ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉండి, వ్యక్తిగత విమర్శలు చేయటం సిగ్గుచేటని రామ్మోహన్‌నాయుడు ఎద్దేవా చేశారు. ఉత్తరాంధ్రలో భూకబ్జాల బాగోతం నుంచి ఢిల్లీ లిక్కర్ స్కామ్ వరకూ ఆయన వాటా ఎంతో తెలుసునని, చంద్రబాబును కలిసేందుకు ఆయన అనుమతి కోసం పిల్లిలా తిరిగిన వ్యక్తి ఇపుడు విమర్శలు చేయటమా? అని ప్రశ్నించారు.. లోకేష్, భువనేశ్వరిపై విమర్శలు చేసే అర్హత విజయసాయిరెడ్డికి లేదన్నారు. లోకేష్, భువనేశ్వరి చేపట్టే సేవా కార్యక్రమాల్లో ఒక్క శాతమైనా విజయసాయిరెడ్డి చేయగలరా? అని నిలదీశారు. కార్యకర్తల కుటుంబాలను ఆదుకున్న గొప్ప మనసున్న వ్యక్తి లోకేష్ అని, తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ విపత్తుఉన్నా సేవా క్యాక్రమాలు నిర్వహించే మాతృమూర్తి భువనేశ్వరి అన్నారు. విశాఖ నడిబొడ్డున ఉన్న రూ.2వేల కోట్ల విలువైన దసపల్లాభూముల్ని బినామీలతో దోచుకున్నారని దుయ్యబట్టారు. 108 అంబులెన్స్‌ల కొనుగోళ్లలో అల్లుడితో కలిసి రూ.307 కోట్ల ప్రజలసొమ్ము దిగమింగారని విమర్శించారు. కేసులకోసం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, పార్టీని తాకట్టుపెట్టుకున్న విజయసాయిరెడ్డికి టిడిపి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. అక్రమాస్తుల కేసులో ఏ1 జగన్‌రెడ్డితో పాటు, ఏ2గా ఉన్న విజయసాయిరెడ్డి ఇపుడు అవినీతి అంటూ మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, తప్పుదారి పట్టిస్తూ పదేళ్లుగా బెయిల్‌పై ఊగిసలాడే విజయసాయిరెడ్డి చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించే అర్హత లేదన్నారు. షరతులతో బెయిల్‌పై ఉన్న విజయసాయి అనేక ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఉత్తరాంధ్ర వైకాపా నేతలు తంతే ప్రకాశం జిల్లాలో పడ్డారని, అక్కడి వాసులు తంతే రేపు ఎక్కడ పడతారోఅని అన్నారు. గజ దొంగల ముఠాకు మేస్త్రీగా ఉన్న విజయసాయి ఎపిలో పుట్టటం ప్రజల దౌర్భాగ్యం అన్నారు. విజయసాయి స్థానం, గమ్యం ఎప్పటికైనా కటకటాలే అని అన్నారు. ఢిల్లీలో కాళ్ల పటుకుంటూ, ఎపిలో డాంభికాలు పలకటమే విజయసాయి చరిత్ర అన్నారు. ప్రజలు ఇచ్చిన గౌరవస్థానాన్ని వారికి మంచి చేయటానికి ఉపయోగించాలని, లేదంటే ప్రజల్లో ఆయన మనుగడ కష్టమే అని రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు.

# ప్రజల ప్రాణాలతో జగన్‌రెడ్డి చెలగాటం

### వైఎస్సార్సీ పాలనలో భ్రష్టుపట్టిన వైద్యరంగం

### నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్‌లో ఎపిని 10వ స్థానంలో పడేశారు

### టిడిపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి ధ్వజం



**అమరావతి, నవంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలప్రాణాలతో సిఎం జగన్‌రెడ్డి చెలగాటమాడుతున్నారని టిడిపి ఎమ్మెల్యే దోలా బాలవీరాంజనేయస్వామి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ వైద్యానికి 15వ ఆర్థిక సంఘం విడుదల చేసిన రూ.514కోట్ల నిధులను దారిమళ్లించారని దుయ్యబట్టారు. సోషల్ ప్రోగ్రెస్ ఇండెక్స్ ప్రకారం పేదలకు ప్రాథమిక వైద్యం అందించటంలో దేశవ్యాప్తంగా ఎపిని 23వ స్థానానికి దిగజార్చా రన్నారు. నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్‌లో వైద్యరంగాన్ని 10వ స్థానానికి పడేశారని అన్నారు. 2019 మార్చి నాటికి ఒక వ్యక్తి ఆరోగ్యం కోసం చేసే ఖర్చు రూ.950 కాగా, ఈ నాలుగున్నరేళ్లలో ఆ ఖర్చు రూ.4,000కు పెంచారన్నారు. ప్రభుత్వాసుపత్రులకు సర్జికల్, మందులు సరఫరా చేసే సంస్థలకు కోట్లలో బిల్లులు బకాయి పెట్టడంతో ఏఐఎంఇడి ఏకంగా ఏపికి రెడ్ నోటీసు ఇచ్చిందన్నారు. విజయవాడ హెల్త్ వర్సిటీ నిధులు రూ.400 కోట్లు దారి మళ్లించి ఖజానా ఖాళీ చేశారన్నారు. వైకాపా మంత్రులు, ఎంపిలు వైద్యం కోసం పొరుగు రాష్ట్రానికి క్యూ కడుతుండటం రాష్ట్రంలో వైద్యరంగ దుస్థితికి అద్దం పడుతోందన్నారు

**ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చిన ప్రభుత్వం:** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా ప్రభుత్వం మార్చేసిందన్నారు.. రూ.1000 దాటిచే ఉచిత వైద్యం పేదలకు ఎక్కడా అందటం లేదన్నారు.. నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.వెయ్యి కోట్ల బకాయిలు పెట్టారని, ఆరోగ్యశ్రీ చికిత్సలకు ప్యాకేజీలు పెంచటం లేదని వీరాంజనేయస్వామి ఆరోపించారు.

**ఐప్యాక్ కనుసన్నల్లో పథకాన్ని పబ్లిసిటీ స్టంగ్‌గా మార్చేశారు:** రాష్ట్రంలో ఐప్యాక్ కనుసన్నల్లో ఆరోగ్య పథకాన్ని పబ్లిసిటీ స్టంగ్‌గా మార్చేశారని ఆయన దుయ్యబట్టారు. వైద్య శిబిరాల నిర్వహణకు వైద్యశాఖ నుంచి పైసా కేటాయించకుండా పంచాయతీలపైనే ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు.

**పేదలకు చంద్రన్న ఆరోగ్య భాగ్యం:** పేదల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరిచేందుకు 33 కొత్త పథకాలను నాడు చంద్రబాబు అమలు చేశారని గుర్తుచేశారు. 2017-18 లో నీతి ఆయోగ్ హెల్త్ ఇండెక్స్ ర్యాంకింగ్స్‌లో వైద్యరంగం అభివృద్ధిలో ఎపి 4వ స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. 2014 నాటికి ఎపిలో ఆరోగ్యం కోసం ఒక వ్యక్తి సగటున చేసే ఖర్చు రూ.5వేలు కాగా, చంద్రబాబు తీసుకున్న చర్యల కారణంగా రూ.950కి తగ్గించారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా పిహెచ్‌సిలు పనిచేశాయన్నారు. మాతా శిశువులకు ఉపయోగకరమైన తల్లి బిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్ వంటి పథకాలను వైకాపా ప్రభుత్వం అటకెక్కించిందన్నారు.

## తిరుమల సమాచారం



### పురుషోత్తమునికి వేడుకగా పుష్పయాగం

#### శ్రవణానక్షత్రాన శోభాయమానంగా ఉత్సవర్లు అభయం

**తిరుమల,నవంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవర్లకు పుష్పయాగ మహోత్సవం వేడుకగా నిర్వహించారు. సువాసనలు వెదజల్లే 17 రకాల పుష్పాలు, 6రకాల పత్రాలతో ఉత్సవర్లకు పుష్పార్చన వేదమంత్రాలతో పుష్పార్చన చేశారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామిఅమ్మవార్లు వైభవం మరింత ఇనుమడించింది. శ్రీనివాసుడికి ఈ ఏడాది జరిగిన సాలకట్ల వార్షిక, నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో అర్చకుల వల్లగానీ, పరిచారకులు, భక్తుల వల్ల ఏదేని జరిగిన దోషాల నివారణకు పుష్పయాగం నిర్వహించడం సంప్రదాయం. ఉదయం సంపంగిప్రాకారంలోని కల్యాణమండపంలో ఉత్సవమూర్తులకు విశేష స్నపనతిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం 1గంట నుండి సాయంత్రం 5గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పట్టువస్త్రాభరణాలతో అలంకరించారు. చామంతి, వృక్షి, సంపంగి, సెంటు జాజులు, పొగడ, రోజా, గన్నేరు, మల్లె, మొల్లెలు, కనకాంబరం, తామర, నిత్యమల్లి, మనోరంజితం, పారిజాతం పుష్పాలు, తులసి, మరువం, దవణం, బిల్వం, పన్నీరు, కదిరిపచ్చ పత్రాలను స్వామిఅమ్మవార్లను అర్చించారు. పండితులు రుగ్వేదం, శుక్లయజుర్వేదం, కృష్ణయజుర్వేదం, సామవేదం, ఆధర్వణవేదం పఠించారు. పుల్లుడు ఆవాహం చేసి ఏడుకొండల దేవుడికి 20 సార్లు వివిధరకాల పుష్పాలతో అర్చించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదాభార్గవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు. అంతకుముందు తిరుమలలోని ఉద్యానవనం నుండి ఆలయానికి పుష్పాలను భక్తితో సాంప్రదాయంగా ఊరేగింపుగా తీసుకొచ్చారు.



### పద్మావతి దేవేరికి పుష్పయాగం

**తిరుపతి,నవంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మలగన్నఅమ్మ తిరుచానూరు అలిమేలుమంగమ్మ ఆలయంలో ఆదివారం సాయంత్రం పాంచరాత్ర ఆగమోక్తంగా పుష్పయాగం నిర్వహించారు. ఆలయంలో ఇటీవల అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ బ్రహ్మోత్సవ రోజుల్లో అమ్మవారికి అర్చకులవల్ల, పరిచారకులు, భక్తుల వల్ల తెలిసీతెలియక జరిగిన దోషాల నివృత్తికోసం పుష్పయాగం చేపట్టారు. మధ్యాహ్నం వేదోక్తంగా ఆలయ అర్చకులు ఈ సువాసనలపుష్పాలను అమ్మవారిఉత్సవమూర్తి పాదాలకు అభిషేకించారు. పుష్పాలతో పద్మావతి అమ్మవారు పులకించారు. భక్తులను కటాక్షించారు. ఈకార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మందంపతులు, ఆలయడిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఈఈ నరసింహమూర్తి, డిప్యూటీ ఈఈ రామ్మూర్తి, విజిఒ బాలిరెడ్డి, సూప రింటెండెంట్ వాణి, ఆలయ అధికారులు, భక్తులుపాల్గొన్నారు. అంతకుముందు మధ్యాహ్నం అమ్మవారికి విశేష స్నపన తిరుమంజనం నిర్వహించారు.



### కార్తీక దీపోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

#### నేడు తిరుపతిలో, 27న కర్నూలులో, డిసెంబర్ 11న విశాఖలో

**తిరుమల,నవంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో పవిత్రమైన కార్తీకమాస సోమవారాలు పురస్కరించుకుని సామూహిక కార్తీకదీపోత్సవాలు నిర్వహిస్తోంది. ఈ దీపోత్సవాలను ఆయా సోమవారాల్లో విజయవంతంగా చేపట్టేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, చర్యలుపై ఆదివారం టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, విఎస్ఒ బాలిరెడ్డి, ధార్మికప్రాజెక్ట ప్రోగ్రామ్‌ల అధికారి రాజగోపాల్, ఎస్వీసంగీత నృత్యకళాశాల ప్రిన్సిపాల్ ఉమాముద్దుబాల, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు కలసి తిరుపతిలో టిటిడి పరిపాలన భవనంలో ఏర్పాట్లు పరిశీలించారు. 2021వ సంవత్సరం నుండి టిటిడి కార్తీకదీపోత్సవాలు నిర్వహిస్తుంది. అవసరమైన ఆధ్మాత్మిక, సాంస్కృతిక భక్తి కార్యక్రమాలు ఏర్పాట్లు, దీపాల సరళి, రంగ వల్లుల తీర్చిదిద్దడంపై స్పష్టమైన ఆదేశాలిచ్చారు. పవిత్రమైన కార్తీకమాసంలో భక్తితో నిర్వహించే దీపోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రపంచవ్యాప్తంగా ఉన్నభక్తుల కోసం ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తుందన్నారు. ఆయా రోజుల్లో సాయంత్రం 5.30గంటలకు స్వస్తితో దీపోత్సవం ప్రారంభమవుతుందని, అనంతరం దీపప్రశస్తి, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, విష్ణుసహస్రనామ పారాయణం, మహాలక్ష్మి పూజ, దీపలక్ష్మి నృత్యరూపకం, చివరగా కుంభహారతితో రాత్రి 8.30 గంటలకు దీపోత్సవం ముగుస్తుందని వివరించారు.

# ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లోని తడలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం

### రేపు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన, తిరుపతి జిల్లా ఎస్పీతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



మత్స్యకార దినోత్సవం సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి, తదితరులు

**తడ, నవంబర్ 19 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 21న తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గంలోని తడ మండలంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవంలో పాల్గొంటున్నారు. ఇందుకు సంబంధించి మండలంలోని మాంబట్టు వద్ద ఉన్న అపాచి షూ తయారీ కేంద్రం దగ్గర బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. సూళ్లూరుపేట ప్రాంతానికి ముఖ్యమంత్రి హోదాలో వైఎస్ జగన్ రావడం ఇదే ప్రథమం కావడం విశేషం. తిరుపతి జిల్లాలో కోస్తా తీరప్రాంతం కలిసిన తర్వాత ఒక్క తడ మండలంలోనే సుమారు 12వేల మంది మత్స్యకారులు ఈ జిల్లాలో కలిశారు. ముఖ్యంగా తడ మండలంలో పులికాట్ సరస్సు ఒడ్డున 16 కుప్పాలలో జాలర్లు నివసిస్తున్నారు. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దు పరిధిలో 600 కిలోమీటర్ల చదరపు విస్తీర్ణంలో ఉన్న ఈ ఉప్పునీటి సరస్సులో విస్తారమైన మత్స్య సంపద లభిస్తోంది. పర్యాటక రంగంలోనూ పులికాట్ సరస్సులో విహరించే వలస పక్షుల కారణంగా విశేష ప్రాధాన్యత ఏర్పడింది. అయితే వర్షాలు కురిసినప్పుడు ఈ సరస్సు నిండుతోంది. వేసవి కాలంలో సరస్సు ఎండిపోతోంది. దీనితో మత్స్యకారులు కొంత కాలంగా తమ వృత్తిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మత్స్యసంపద దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నోసార్లు విన్నవించుకున్నారు. ఎట్టకేలకు సరస్సు బంగాళాఖాతం కలిసేచోట డ్రెజ్జింగ్ పెట్టి పూడిక తీయాలని నిర్ణయించారు. రూ.130 కోట్లకు పైగా ఇందుకోసం వెచ్చించినట్లు ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రకటించింది. ఇంతలో నవంబర్ 21న ప్రపంచ మత్స్యకార దినోత్సవం కూడా తోడవడంతో అదేరోజు ముఖ్యమంత్రి సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు వస్తున్నారు.

**చిన్నపాటి లోటుపాట్లు కూడా లేకుండా..** ముఖ్యమంత్రి పర్యటనలో చిన్నపాటి లోటుపాట్లు కూడా లేకుండా విధులు నిర్వహించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి పలు శాఖల అధికారులకు సూచించారు. ముందస్తు భద్రత లైజన్ (ఎఎస్ఎల్)లో భాగంగా ఆదివారం ఆయన పలు శాఖల అధికారులతో జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డితో సమీక్ష జరిపారు. ఈ నెల 21న ఉదయం 9.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని అక్కడి నుంచి 10.20 గంటలకు తడ మండలం మాంబట్టు సెజ్‌లోని హెలిప్యాడ్‌కు చేరుకుంటారని జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి 10.45 గంటలకు బహిరంగ సభా ప్రాంగణానికి చేరుకొని ఫొటో ఎగ్జిబిషన్ సందర్శన, మత్స్యశాఖ, ఆర్అండ్‌బి, ఇరిగేషన్ శాఖల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు. 12.40 గంటలకు హెలిప్యాడ్ వద్ద ప్రజాప్రతినిధులతో స్థానికులతో మాట్లాడి మధ్యాహ్నం 1.45 గంటలకు హెలిప్యాడ్ నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని, 2.15 గంటలకు గన్నవరం తిరుగు ప్రయాణం కానున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, బహిరంగసభ ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లను సూళ్లూరుపేట, గూడూరు ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, వరప్రసాద్‌ల తో కలిసి పరిశీలించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, గూడూరు ఆర్డీఓలు రవిశంకరరెడ్డి, చంద్రముని, కిరణ్‌కుమార్, ఎఎస్పీలు కులశేఖర్, విమలకుమారి, వెంకటరావు, డిఎం అండ్‌హెచ్‌ఓ శ్రీహరి, జిల్లా ఆర్అండ్‌బి అధికారి సుధాకర్‌రెడ్డి, నెల్లూరు ఎపిఎస్పిడిసిఎల్ ఎస్ఇ విజయన్, ఫైర్ అధికారి రమణయ్య, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష జరిపారు.

### ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు నైనారు కుటుంబం విరాళం

**తిరుమల,నవంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు కుటుంబం టిటిడి ఎస్వీ అన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాలిచ్చారు. ఆదివారం ఉదయం తిరుమలలో నైనారుశ్రీనివాసులు, తండ్రి నైనారు గురువు కలసి 11,11,111రూపాయలు చెక్కు రూపంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. టిటిడి ఎంతో రుచిగా, శుచిగా అక్షయపాత్రలా నిత్యం లక్షలాదిమంది భక్తులకు ఆకలి అని తెలియకుండా అన్నప్రసాదాలు తయారుచేసి అందిస్తోంది. ఈ పథకం నిరంతరాయంగా కొనసాగించేందుకు దాతలు తమవంతుగా విరాళాలందిస్తున్నారు. ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు విరాళాలిచ్చిన దాత నైనారు శ్రీనివాసులు కుటుంబాన్ని ఇఒ ధర్మారెడ్డి అభినందించారు.




**KAKINADA MUNICIPAL CORPORATION**

**'e' PROCUREMENT NOTIFICATION**

**Roc No. 31030/2023/E2,** **Dated:-18.11.2023**

Tenders invited through ap e procurement platform for 58 works with an estimated contrat value of **Rs.6,60,53,077/-** from the eligible contractors in the following manner.

**Fifty Five Works for an amount of Rs.4,57,52,844/-**

Last date and time for downloading bid documents:
**01.12.2023 upto 02-00 PM**

Last date and time for submission of bids:
**01.12.2023 upto 02-30 PM**

**Three Works for an amount of Rs.2,03,00,233/-**

Last date and time for downloading bid documents:
**05.12.2023 upto 02-00 PM**

Last date and time for submission of bids:
**05.12.2023 upto 02-30 PM**

Tender inviting Authority: **Commissioner, Municipal Corporation, Kakinada,** Mail: Call Centre Phone:0884-2357722

Further details can be seen at 'e' procurement market place @ www.apeprocurement.gov.in

Sd/- **Ch.Naga Narasimha Rao (FAC), Commissioner Municipal Corporation Kakindad**

20-11Pg4 :Layout 1 1/1/02 5:50 AM Page 1



వార్త

మనల్ని అభినందించే అబద్ధాన్ని ఆశతో అమాంతంగా స్వీకరిస్తాం కాని, మనకు చేదు కలిగించే నిజాన్ని మాత్రం నెమ్మదిగా తీసుకుంటాం.

-డెనిస్‌డై డెరాట్

# బోగస్ ఓటర్ల బెడద

పేదరికం, వ్యాధులు, ధనం వస్తుంటాయి, పోతుంటాయి. కానీ కీర్తి,జ్ఞానం, విద్య వస్తేపోవు. కాలం, యవ్వనం, పరువు పోతే రావు. ఇక పాపం,పుణ్యం నీడలా వెంట వస్తాయని పెద్దలు అంటారు.అందుకే ప్రజాసేవ చేయాలనుకునేవారు గతంలో ఎంతో నీతి నియమబద్ధంగా తమ ప్రవర్తనను, వ్యవహారశైలి, నడవడిక, క్రమశిక్షణే కాదు వేషభాషల్లో కూడా ఎంతో జాగ్రత్త తీసుకునేవారు. తమ నడవడిక, వ్యవహారశైలిని ప్రతినిత్యం వెయ్యికళ్లు గమనిస్తుంటాయని జంకు,భయం వారిలో ఉండేది. అందుకే రాజకీయాల్లో ప్రవేశించి మరింత ఎత్తుకు ఎదగాలనుకునే వారు ప్రతిఅడుగు ఆచితూచి వేసేవారు.ఆశ్రితపక్షపాతం, వీటన్నింటిని మించిన ప్రవర్తన పట్ల ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవారు. గ్రామసర్పంచులుగా రాజకీయ ప్రవేశం చేసినవారు అంచలంచెలుగా ఎదిగి శాసనసభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా, రాష్ట్రమంత్రులుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఎదిగినవారెందరో ఉన్నారు. కానీ ఇప్పుడు మారిన పరిస్థితుల్లో అన్నిరంగాలతోపాటు రాజకీయరంగం కూడా కలుషితమైపోయింది. ఎన్నికైన మరుసటిరోజు నుంచే మళ్లీ రాబోయే ఎన్నికల కోసం ప్రణాళికలు వేసుకొనే దురదృష్టపు పరిస్థితులు నెలకొన్నాయి. అందుకోసం చేయరాని, చేయకూడని పనులు కూడా చేయడానికి ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదు. మద్యాన్ని ఏరులాపారిస్తూ డబ్బును నీళ్లలా వెదజల్లుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ముందు పెట్టుబడి, తిరిగి రాబడి, తర్వాత పెట్టుబడి మళ్లీ రాబడి ఇలా రాజకీయం ఒక విషవలయంగా మారిపోయింది. పార్టీలు కూడా ప్రజాసేవ, వ్యక్తిగత ప్రవర్తన, గత చరిత్ర లాంటివి పక్కన పెట్టి ఎంత ఖర్చుపెట్టుకుంటారు?పార్టీకి ఎంత ఇస్తారు? కులబలం ఏమిటి? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని టిక్కెట్లు కేటాయిస్తున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు దాదాపు అన్ని పార్టీలు అదే బాటలో నడుస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్థులను ఏమి చేసిఅయినా గెలిపించుకోవాలనే ఆరాటంలో నైతిక విలువలకు తిలోదకాలు ఇస్తున్నారు. ఈ ఆరాటపోరాటంలో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. ఎన్ని చట్టాలు చేసినా, మరెంత పకడ్బందీగా ఏర్పాట్లు చేసినా అవకతవకలను నిలువరించలేకపోతున్నారు. ఇప్పుడు కొత్తగా ఎన్నికలు ఎంతో దూరంలో ఉండగానే తమ అనుకూల ఓట్లను పెద్ద ఎత్తున చేర్పించడం, వ్యతిరేకుల ఓట్లను తొలగించే కార్యక్రమం ముమ్మరమైంది. ఒకపక్క బోగస్ ఓటర్లను తొలగిస్తున్నా మరొకపక్క ఏదోఒక రూపంలో జాబితాల్లోకి చొప్పించగలుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మరో ఐదు నెలల తర్వాత జరగబోయే ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో లక్షలాది బోగస్ ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందాయి. విచిత్రమేమిటంటే అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండూ ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాయి. ఆ ఫిర్యాదు మేరకు కొన్ని నియోజకవర్గాల్లో బోగస్ ఓటర్లను తొలగించారు. ఇంకా ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. తెలంగాణలో పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా,రాష్ట్రవ్యాప్తంగా గత రెండేళ్ల వ్యవధిలో దాదాపు ఇరవైరెండు లక్షలపైగా ఓట్లు తొలగించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పన్నెండు లక్షలకుపైగా బోగస్ ఓట్లు ఉన్నట్లు సమాచారం. ఇటీవల చేపట్టిన ప్రత్యేక సవరణ సమయంలో దాదాపు మూడు లక్షలకుపైగా ఓట్లను తీసివేశారు. అయితే ఈ ఓట్ల తొలగింపు కార్యక్రమంలో ఎందరో నిజమైన ఓటర్ల పేర్లు కూడా గల్లంతవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 2014,2018 ఎన్నికల్లో పెద్దసంఖ్యలో ఓటర్లను తొలగించడంతో దుమారం చెలరేగింది. కొందరు అధికారులపై కూడా చర్యలు తీసుకున్నారు. అయితే క్షేత్ర స్థాయిలో ఉన్నసిబ్బంది తమకు అందిన దరఖాస్తునుపరిశీలించడం మినహా ఇంటింటికి వెళ్లి ఆ ఇంట్లో గతంలో ఉన్న ఓటర్లువాస్తవంగా ఉన్నారా లేదా ప్రత్యక్షంగా తనిఖీ చేసే కార్యక్రమం చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రాబోయే ఎన్నికలకు సంబంధించి గతనెల నాలుగోతేదీన తుదిఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో కూడా తప్పులు పునరావృతం అయినట్లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు గుర్తించారు. మృతిచెందినవారి ఓట్లను కూడా సైతం తొలగించకపోవడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేస్తూ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. తుది ఓటర్ల జాబితాను ప్రకటించే ముందు అన్ని నియోజకవర్గాల్లోని అధికారులు ముసాయిదానుపరిశీలించి ఎలాంటి తప్పులులేవని నిర్ధారించుకున్న తర్వాతనే ఎన్నికల సంఘానికి పంపుతారు.కానీ ఈసారి అలాంటి కసరత్తు ఎంతమేరకు జరిగిందనేది అనుమానంగా మారింది. రెండు చోట్ల ఉన్నవారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఇలా తప్పుల తడకలతో ఓటర్ల జాబితా విడుదల అయిందనే విమర్శలతోపాటు ఇందులో కొందరిరాజకీయ నాయకుల లోపాయికారీ ఉందని ఆరోపణలున్నాయి. బోగస్ ఓటర్ల బెడద రానురాను పెరిగిపోతుండడం ఆందోళనకలి గించే అంశం. ప్రజాస్వామ్యమనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి అనేదికాదనలేని వాస్తవం. ఆఎన్నికలకు ఎన్నికల కమిషనే ఊపిరి.అందుకే భవిష్యత్తును దృష్టిలోఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్రఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేశారు.ఈ బోగస్ ఓటర్లకు ఏమాత్రం అవకాశం లేకుండా స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియమావళిని రూపొందించారు.ఆ నియమావళిని కూడా అతిక్రమించేందుకు కొందరు నేతలు వెనుకాడడంలేదు. ఎందుకో ఏమో కానీ ఎన్నికల కమిషన్ ప్రాముఖ్యత, ప్రాధాన్యత రానురాను తగ్గిపోతున్నది. పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకంగా మారకతప్పదు.

# ప్రశ్నార్థకమవుతున్న బాలల భద్రత!

**భావిపౌరులు మానసిక వికాసంతో స్వేచ్ఛగా, ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించే పరిస్థితులను కల్పించాలి. ప్రపంచ దేశాల దృక్పథంలో మార్పురావాలి. ప్రపంచదేశాల ఆదాయంలో అధిక మొత్తం బాలల సంక్షేమం కోసం వినియోగించాలి. బాలలపై కొనసా గుతున్న అరాచకాలను అరికట్టాలి. బాధిత బాలప్రపంచాన్ని ఆదుకోవడానికి యునిసెఫ్ మరింత చొరవ తీసుకుని వినూత్న కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ప్రపంచ భవిష్యత్తు నేటి బాలల చేతుల్లోఉంది. బాలల భద్రత పట్ల, భవిష్యత్తు పట్ల ప్రపంచ దేశాలు పటిష్టమైన యంత్రాంగాన్ని నెలకొల్పాలి.**



సుంకవల్లి సత్తిరాజు

బాలల గురించి, బాలల భవితవ్యం గురించి ఎంతో మంది ప్రముఖులు, విద్యావేత్తలు రచయితలు, మేధావులు ఎంతో గొప్పగా తమ ఆలోచనా విధానాన్ని విశదీకరిస్తున్నారు. మేధోమథనం జరిపి పలు సూచనలు, సలహాలు అందిస్తున్నారు. అయినప్పటికీ బాలల భవితపై ముసురుకున్న కారు మేఘాలు పూర్తిగా తొలగిపోలేదు. బాలల సమస్యలు ప్రపంచ వ్యాప్తంగా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అనుకున్న లక్ష్యాల సాధన సాధ్యంకాక చతికిలపడడం, ఆలోచనలు, ప్రణాళికలు క్రియారూపం దాల్చకుండా కేవలం కాగితాలకే పరిమితం కావడం, ఆచరణలో అడ్డంకులు ఎదురుకావడం, నిధుల కొరత వంటి సమస్యలు ఇందుకు కొన్ని కారణాలైతే, చిత్తశుద్ధి లేకపోవడం, కేవలం ప్రచారం కోసం ప్రాకులాడడం, బాలల సమస్యల పట్ల ఉదాసీన వైఖరి అవలంబించడం, నిర్లిప్తత, నిర్లక్ష్యం, బాధ్యతాయుతమైన భావన లేకపోవడం బాలల ప్రపంచంలో నేటికీ కొనసాగుతున్న సమస్యలకు మరికొన్ని కారణాలుగా భావించవచ్చు. బాలలందరికీ విద్య ఈనాటికీ నెరవేరని కలగానే మిగిలిపోయింది. బాలకార్మిక వ్యవస్థ ఇంకా కొనసాగుతూనే ఉంది. బాలల ఆరోగ్య, సంరక్షణ, పోషకాహారం విషయంలో ప్రపంచ సమాజం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించాలి. ప్రపంచంలో 14 సంవత్సరాలలోపు బాలలసంఖ్య రెండు బిలియన్లు. వివిధ సామాజిక, ఆర్థిక కారణాల వలన పాఠశాలలకు దూరంగా ఉన్న బాలల సంఖ్య ప్రపంచవ్యాప్తంగా 250 మిలియన్లు. సబ్‌సహారన్ ఆఫ్రికాలో 98 మిలియన్లకుపైగా బాలలు చదువుకు దూరంగా ఉన్నారని యునెస్కో అంచనా. నైజీరియాలో 20 మిలియన్లు, ఇథియోపియాలో 10 మిలియన్ల మందికిపైగా, కాంగోలో ఆరు మిలియన్లు, కెన్యాలో సుమారు రెండు మిలియన్ల మంది బాలలు, యువకులు విద్యకునోచుకోక వెనుకబడి ఉన్నారు. అఫ్ఘానిస్థాన్‌లో 8 మిలియన్ల మంది విద్యకు దూరంగా ఉన్నారు. ప్రపంచంలో 16శాతం మంది బాలలు పాఠశాలలకు దూరంగా ఉన్నారు. ఇదిలా ఉండగా బాలల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపకపోవడం వలన అనారోగ్య కారణాలతో చాలామంది బాలలు చదువును కొనసాగించలేకపోతున్నారు. కొంతమంది ఆర్థిక ఒడిదుడుకుల వలన చదువుకు స్వస్తి వాక్యం చెబుతున్నారు. కొన్ని దేశాల్లో పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన బాలలతల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించడం లేదు.పలు కారణాల వలన బాల్యం విద్యావికాసం లేక వెలవెలబోతున్నది. బాల్యం అనారోగ్యభరితమై, అర్థాంతరంగా ముగియడం ఒకశాపంగా భావించకతప్పదు. బాలలు ఎదుర్కొంటున్న ప్రమాదకరమైన వ్యాధులకు తగిన చికిత సత్వరమే అందించగలగాలి. బాలల్లో రోగ నిరోధక శక్తిపెంపుదల కోసం పౌష్టికాహార లోపం, నిరోధించడానికి అంతర్జాతీయ బాలలవేదికలు తగిన కృషిచేయాలి.బాలలకు వైద్యం ముఖ్యంగా టీకాల విషయంలో తల్లిదండ్రులు, ప్రభుత్వాలు తగిన జాగరూకత వహించాలి. అనారోగ్యం, ఆకలి కేకలు, ఆర్థిక అంతరాలు బాలల జీవితాలను శాసిస్తుంటే, బాలల ప్రగతి ఎలా సాధ్యం? బాలలకు కనీసం పాఠశాల విద్య అందించడంలో కూడా కొన్ని దేశాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో 2030నాటికి అందరికీ నాణ్యమైన విద్య అనే యునెస్కో లక్ష్యసాధన సాధ్యమేనా? 15 సంవత్సరాలలోపు వయసు గల బాలల్లో ప్రతియేటా సుమారు ఆరుమిలియన్ల మంది వివిధ కారణాలతో అర్థాంతరంగా మరణిస్తున్నారు.బాలల్లో ప్రతి పదిసెకన్లకు ఒకరు ఆకలి చావుకు గురవుతున్నారు. పౌష్టికాహార లోపం వలన ఆహార లేమి వలన ప్రతి సంవత్సరం ప్రపంచంలో3.1 మిలియన్ల మంది బాలలు మృత్యువాత పడుతున్నారు. ప్రపంచంలో నేటికీ 160 మిలియన్ల బాలలు బాలకార్మిక వ్యవస్థలో మగ్గిపోతున్నారు. ఏడు దక్షిణాసియా దేశాల్లో 17మిలియన్ల బాలలు బాలకార్మికులుగా బతుకీడ్చుతున్నారు. 50 మిలియన్ల మంది బాలలు విద్యకు దూరంగా ఉన్నారు. బాల ప్రపంచం ఇంతటి క్లిష్టమైన పరిస్థితుల



మధ్య దిక్కుతోచక దయనీయంగా రోధిస్తున్నది. బాల్యం ఈసురోమని విలపిస్తుంటే ప్రపంచం అపసవ్యదిశలో పయనించకతప్పదు. ఇందుకు తగిన పరిష్కార మార్గాలు అన్వేషించాలి. బాల్యం సక్రమంగా సాగితేనే యవ్వన దశ కూడా సజావుగా సాగుతుంది. ఎక్కడ పోగొట్టుకుంటే అక్కడే వెదకాలి. యవ్వనదశలో తీసుకునే తప్పుడు నిర్ణయాలకు, తప్పటడుగులకు మానసిక పరిపక్వత లోపించడమే కారణం. ఒకసారి చెడిపోయి తిరిగి బాగుపడాలంటే కష్టసాధ్యం. అలాంటి సందర్భాలు కూడా బహుస్వల్పం. బాల్యం తప్పుదారిపడితే యవ్వన దశ సవాలక్ష అవలక్షణాలతో అస్తవ్యస్తం కాకతప్పదు. చిరుప్రాయంలో అలవడే సద్గుణాలే యుక్త వయస్సు సజావుగా సాగడానికి ఆలంబనగా నిలుస్తాయి.కాబట్టి బాల్యంవాడిపోకూడదు. బాల్యాన్ని వికసింపనీయాలి.బాల్య దశలో మానసిక ఎదుగుదలకు, వికాసానికి ఎదురయ్యే అడ్డంకులను అధిగమించడానికి సమాజంలోని పెద్దలు, మేధావులు తగిన బాధ్యత స్వీకరించి. మార్గనిర్దేశకులుగా వ్యవహరించాలి. ఆర్థిక, సామాజిక పరిస్థితుల వలన బాలికలు పలు విషయాల్లో వెనుకంజ వేస్తున్నారు. 5-14 సంవత్సరాల మధ్యగల బాలికల్లో అధికశాతంమంది ఇంటి పనులకే పరిమితమైపోతున్నారు. చిన్న వయసులోనే లైంగిక హింసకు, వేధింపులకు బలైపోతున్నారు. తినడానికి సరైన తిండి లేక, ఆర్థిక స్థితిగతులు సరిగా లేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. బాలల విద్య కోసం ఎంతోమంది కృషి చేస్తున్నారు. యునెస్కో, ఇతర అంతర్జాతీయ సంస్థలు బాలల విద్యకోసం తీవ్రమైన కృషి చేస్తున్నాయి. పాకిస్థాన్‌కు చెందిన మలాలా యూసఫ్ జాయ్ ఉగ్రవాదుల బెదిరింపులకు సైతం లొంగక పాక్‌లో బాలికల విద్యకోసం విశేషంగా కృషి చేసి బాల్య దశలోనే నోబెల్ బహుమతి పొంది, చరిత్రకెక్కిన విషయం గమనార్హం.విద్య, వైద్య ఆరోగ్య సంబంధిత విషయాల్లో అడుగడుగునా బాలికల పట్లచూపుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టి,బాలికల విద్యపట్ల సానుకూల దృక్పథం ప్రదర్శించగలగాలి. పాఠశాలల్లో బాలికలు చదవడానికి అనుకూలమైన పరిస్థితులు లేకపోవడం వలనబాలికల విద్య అడుగంటుతున్నది. బాలల హక్కులను కాలరాసే చీకటివ్యవస్థలు ప్రపంచమంతా తిష్టవేశాయి. కుటుంబ ఆర్థికపరిస్థితుల నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించకుండా పనులకు పంపించడం వలన బాలలు తమ బంగారు భవితవ్యాన్ని కోల్పోతున్నారు. విద్యాబుద్ధులు లేకపోవడంతో ఇతరుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి అసాంఘిక శక్తులుగా మారుతున్నారు. ప్రపంచమంతా ఆధునికత్వం సంతరించుకుంది. ఈ ఆధునిక యుగంలో కూడా బాలలు నిర్లక్ష్యానికి, అణచివేతకు గురై, మానసిక వికాసానికి దూరమై అత్యంత దారుణమైన పరిస్థితుల్లోకి నెట్టబడుతున్నారు. అనేక మంది బాలికలు అత్యాచార బాధితులుగా మిగిలిపోతున్నారు. చట్టాలెన్ని చేసినా, యునెస్కో, ప్రపంచ కార్మికసంస్థ ఎన్నికల నియమాలు రూపొందించినా అవి పూర్తిస్థాయిలో ఆచరణ రూపం ధరించడం లేదు. సుస్థిరమైన అభివృద్ధిని సాధించి 2025 నాటికి బాలకార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచంలోని పలు దేశాలకు చెందిన ప్రభుత్వాలు చట్టాలను రూపొందించాయి. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన, చైతన్యం కలిగించే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రతి సంవత్సరం నవంబర్ 20వ తేదీని విశ్వబాలల దినోత్సవంగా జరపాలని తీర్మానించింది. ప్రపంచంలో చాలా దేశాల్లో బాలల చదువుకు అనేక ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి.ఆకలి,దరిద్రం, అజ్ఞానం, నిరక్షరాస్యత వంటి అనేకకారణాల వలన బాలప్రపంచం ఇంకా విలపిస్తూనే ఉంది.బాలల విద్యకు సరైన పరిస్థితులు ప్రపంచంలో ఈనాటికీ లేవు. రెండవ ప్రపంచ యుద్ధం వలన ఏర్పడిన పరిస్థితుల నుండి బాలల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వర్ధమాన దేశాల్లో బాలల స్థితిగతులను మెరుగుపరచడానికి యునిసెఫ్ ప్రయత్నిస్తున్నది. 150 దేశాల్లో విస్తృతమైన నెట్‌వర్క్ యునిసెఫ్ బాలలసమస్యల పరిష్కారంకోసం,వారిభద్రత,ఆరోగ్యం కోసం, విద్యాసౌకర్యాల మెరుగుదల కోసం, బాలల హక్కుల పరిరక్షణ కోసం మరింత పటిష్టవంతమైన ప్రణాళికతో ముందుకు సాగాలి. ప్రపంచం అనేకరంగాల్లో ముందుకు దూసుకుపోతున్నది. సాంకేతిక పరిజ్ఞానం సకల రంగాలను శాసిస్తున్నది. విజ్ఞానం ఎంతగా పెరిగినా ప్రపంచంలో ఈనాటికీ పలువురు బాలలకు తినడానికి తిండి లేదు. తాగడానికి సరైన నీరు లేదు. విద్యావకాశాలులేవు. పారిశుద్య సౌకర్యాలు లేవు. ఇలాంటి అస్తవ్యస్త పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచం ఎలా పురోభివృద్ధి చెందుతుంది? భావిపౌరులు మానసిక వికాసంతో స్వేచ్ఛగా, ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించే పరిస్థితులను కల్పించాలి. ప్రపంచ దేశాల దృక్పథంలో మార్పురావాలి. ప్రపంచదేశాల ఆదాయంలో అధిక మొత్తం బాలలసంక్షేమం కోసం వినియోగించాలి. బాలలపై కొనసాగుతున్న అరాచకాలను అరికట్టాలి. బాధిత బాల ప్రపంచాన్ని ఆదుకోవడానికి యునిసెఫ్ మరింత చొరవ తీసుకుని వినూత్న కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ప్రపంచ భవిష్యత్తు నేటి బాలల చేతుల్లోఉంది. బాలల భద్రత పట్ల, భవిష్యత్తు పట్ల ప్రపంచ దేశాలు పటిష్టమైన యంత్రాంగాన్ని నెలకొల్పాలి. అప్పుడే విశ్వబాలల దినోత్సవానికి విలువ చేకూరుతుంది. ●

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ హ్యారిసన్

కోపావేశంలో ఉన్న శక్తిమంతుని కన్నా, మౌనంగా ఉన్న చిన్నారి హృదయం ఇచ్చే శాపం తీవ్రమైనది.



ఎలిజబెత్ బారెట్ బ్రౌనింగ్

# తక్షణ న్యాయానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులే శరణ్యం!

బి.మధుసూదనరెడ్డి

ఏ విషయంలోనైనా ప్రజలకు ఇతరుల నుంచి అన్యాయం జరిగినప్పుడు, పరిష్కారం కాలేని సమస్య ఎదురైనప్పుడు సాధారణంగా మన పెద్దల దగ్గర పంచాయతీ ద్వారానో, లేక పోలీసు స్టేషన్‌లోనో బాధితులు తమకు న్యాయం జరిగేందుకు వెళుతూ ఉంటారు. అయితే ఆ రెండుదారులలో బాధితులకు న్యాయం జరగకపోతే చేసేదేమీలేక అనివార్యంగా కోర్టులను ఆశ్రయిస్తూ ఉంటారు. అయితే ఎందుకనో కొన్ని కేసుల విషయంలో బాధితుల పక్షాన న్యాయం ఉన్నప్పటికీ కోర్టు తీర్పులు సంవత్సరాల తరబడి వాయిదాలు పడటం మూలాన అంతవరకు విచారణ రూపంలో కోర్టు ఖర్చులు తడిసి మోపెడు అవుతుండటం, న్యాయం జరగడంలో భరించలేని, ఎనలేని జాప్యం జరుగుతుండడం అనేది పరిణామం. నిజంగా వారికి అత్యంత బాధాకరమైన విషయం. ఇది ఎలాంటే కోర్టుకు వెళ్లిన ఒకటే, కాశీకి వెళ్లినా ఒకటే అనే సామెత ఇప్పటికీ దాదాపు అందరి మెదళ్లలో నానుతూనే ఉన్న పచ్చినిజం కూడా. అయితే బాధితులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా వారికి త్వరగా తీర్పులు వెలువడాలంటే మాత్రం ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల అవసరత ఎంతైనా ఉంది. ఎందుకంటే బాధితులకు న్యాయస్థానంలో తీర్పు వెలువడేందుకు ఏళ్లతరబడి కాలం హరించుకుపోతే, అంతలో బాధితుడు కాలం అయిపోతే పరిస్థితి ఏమిటి అనేది ఒక అగమ్యగోచరమైన విషయం. కాబట్టి ఈ ప్రశ్నలన్నింటికి సమాధానం ఒక్క ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల వల్లే సాధ్యం. ఎందుకంటే బాధితులు తమకు త్వరగా న్యాయం జరుగుతుందని గంపెడు ఆశతో ఖర్చులకు వెనుకంజ వేయకుండా కోర్టుల తలుపులు తడుతూ ఉంటారు. అయితే తీర్పులు వెలువడటంలో అత్యంత జాప్యం జరిగితే మాత్రం వారి ఆశలు అడియాశలు అవుతాయి. తీర్పు కోసం వారి ఎదురు చూపులు ఒక ఎండమావిలా సైతం మారే అవకాశం ఉంది. ఏదిఏమైనా ఈ విషయంలో న్యాయస్థానం వారు, కేంద్ర ప్రభుత్వం ఒక్కసారి మానవతా దృక్పథంతో, మానవీయ కోణంలో ఆలోచించి బాధితుల సౌకర్యార్థం వారికి సత్వరమే న్యాయం జరి గేందుకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు మరిన్ని యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసేలా గట్టి చర్యలు తీసుకుంటే అలాంటి నిర్ణయం బాధితులకు ఒక వరంలా మారడం తథ్యం. ఏమైనా బాధితులకు న్యాయం అనేది అందని ద్రాక్షలా కాకుండా అందేద్రాక్షలా న్యాయస్థానం తీర్పులకు పూర్తిగా,సంపూర్ణంగా వారు సంతృప్తిపడేలా, తీర్పులు అనేవి ఎలాంటి కాలయాపనకు తావులేకుండా వీలైనంత త్వరగా ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల రూపంలో న్యాయం అనేది త్వరితగతిన వారి దరిచేరేలా, న్యాయస్థానాలపట్ల వారి గౌరవ మర్యాదలు మరింత ఇనుమడించేలా, న్యాయస్థానాలు అంటేనే నీతి,న్యాయానికి, ధర్మానికి పట్టం కట్టేలా వారి మనస్సుల్లో, హృదయాల్లో శాశ్వతంగా నాటుకుపోయేలా నిలిచిపోయేలా న్యాయస్థానం వారు తమ తీర్పులను నా భూతో న భవిష్యత్ అన్న విధంగా ఇవ్వగలిగితే నిరాశ, నిస్పృహలతో కొట్టుకు పోతున్న బాధితుల జీవితాలు సుఖసంతోషాలకు నిలయంగా నిలువడం తథ్యం. ●

# ప్రజావాక్కు



## అభ్యర్థుల చిట్టా ఓటర్ల ముందుంచాలి?

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్, బిజెపి, బిఎస్పీ, బిఆర్ఎస్, డిఎస్పీ, జనసేన, ఇతర పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అందులో వారి ఆదాయ, ఆస్తుల,ఆర్థిక,సామాజిక, నేర చరిత్రను పేర్కొన్నారు. ఈనెల 13న నామినేషన్ల పరిశీలన, 15న ఉపసంహరణే ఇక తరువాయి. అనంతరం అభ్యర్థుల తుది జాబితా విడుదల కానుంది. ఇప్పటి నుంచి పోలింగ్‌కు దాదాపు పక్షం రోజుల వ్యవధి ఉంది. పోటీలో నిలబడే అభ్యర్థుల చిట్టా గురించి ప్రజలు, ఓటర్లు విద్యార్థులు, యువతకు తెలుసుకునే హక్కు బాధ్యత ఉంది. అందులో భాగంగా అభ్యర్థుల పూర్తి సమాచారాన్ని తెలియచేయాలి. అందుకు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో వాళ్ల పూర్తి వివరాలు, సమాచారం పొందుపరచి అందుబాటులో ఉంచాలి. తద్వారా ఆయా అభ్యర్థుల గురించి వెబ్‌సైట్‌లో చూసుకునే అవకాశం ఉంటుంది.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## సమర్థులని నియమించాలి

ప్రభుత్వం జులై నెలలో ముగ్గురు సమాచార హక్కు చట్ట కమిషనర్ల నియామకం కోసం అర్హుల నుంచి దరఖాస్తులు కోరింది. ఇప్పటికే వేలాదిగా అప్పీలు, ఫిర్యాదులు రాష్ట్ర సమాచారకమిషన్‌లో అపరిష్కృతంగా ఉన్నందునఎంపిక, సిఫార్సు కమిటీ ఛైర్మన్ అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, సభ్యులైన మంత్రివర్యులు, ప్రతిపక్ష నాయకులు సమర్థులను ఎంపిక చేసి సమాచార కమిషనర్‌గా నియమించి సమాచార హక్కు చట్టలక్ష్యాలను పరిరక్షించి యువతకుఅవకాశం ఇవ్వాలి.

-టేకి సురేష్ కుమార్, విజయనగరం జిల్లా

## పెరుగుతున్న సైబర్ నేరాలు

సైబర్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని వారిని మోసం చేస్తున్నారు. వారి అకౌంట్‌లోఉన్న డబ్బులను కాజేస్తున్నారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ సైబర్ నేరగాళ్లు ఆ సాంకేతికతను సైబర్ మోసాలకు వాడటం చాలా బాధాకరం. ఇలాంటి మోసాలు జరగకుండా ప్రభుత్వ అధికారులు సాంకేతికాభివృద్ధిపై అందరికి అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి. పోలీసు శాఖ వారు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలి. అప్రమత్తంగా ఉండాలి. అప్రమత్తతే శ్రీరామ రక్ష.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేట జిల్లా

## మంచి-చెడు

కొందరి మొహాల్లో అసలు నవ్వే ఉండదు. నవ్వటం అంటే ఏంటో తెలియని వీరిలో ఎప్పుడూమోహం మార్చుకుని ఉంటారు. ఇంకొందరు తమ మొహంలో కోపాన్ని కనబరుస్తున్న దగ్గరకి వెళితే కొడతారేమోనన్నట్టుగా ఉంటారు. మరికొందరు భారీ శరీరం గడ్డం మీసాలతో కఠినమైన చూపులతో రౌడీలు, గూండాల్లా కనిపిస్తూ ఒక చేత్తో పది మందిని వేసేసే వారిలా ఉంటారు. ఇలాంటి వారే కాక చూడ్డానికి అందంగా, మంచి వారిలాగా మొహంపైచక్కని చిరునవ్వుతో సంస్కారవంతులుగా కనిపించేవారూ ఉంటారు. వివిధ రాజకీయ పార్టీలకి చెందిన నాయకుల మొహాలను ప్రతిరోజూ దినపత్రికల్లో కనబడుతుంటాయి. అయితే వీరి మొహాలను ఆ మొహాలలోని భావాలను, ఆకారాలను చూసివారు మంచివారో చెడ్డవారో అనుకోకూడదు. ప్రజానాయకులని అపార్థం చేసుకోకూడదు. ఓటు వేయడానికి ఇవేవీకాదు అనర్హం.సమర్థవంతమైన నాయకున్నే ఎన్నుకోవాలి.

-మిథునం, హైదరాబాద్

## వృద్ధాశ్రమాలు నెలకొల్పాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధాశ్రమాలు నెలకొల్పాలి. చాలా మంది పిల్లలు వారి తల్లిదండ్రులు భారమనిపించి రోడ్లపై వదిలేస్తున్నారు. మరి కొందరు ఆస్తులు రాయించుకుని వీధుల్లో వదిలేస్తున్నారు. పింఛను లేని వృద్ధుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది.అయిన వారికి దూరమై బతుకు భారమై ఆకలితోనూ, వ్యాధులతోనూ వృద్ధులు దిక్కుమాలిన మరణాన్ని పొందితే వారి కళేబరాన్ని ఏ మున్సిపాలిటీ వాళ్లో లేక స్వచ్ఛంద సంస్థ వాళ్లో ఖననం చేస్తున్నారు. ఒకప్పుడు వాళ్లు ఓటర్లు కారా? దేశానికి తమవంతు సేవ చేసిన వాళ్లే. ప్రభుత్వాలు తక్షణం వృద్ధాశ్రమాలు నెలకొల్పాలి.

-విమలకుమారి, విశాఖజిల్లా

## సీరియళ్లను నిషేధించాలి

ఇటీవల కాలంలో మనదేశంలో హింసావాదం పెరుగుతుంది. దీనికి కారణం సినిమాలు,టి.వీసీరియళ్ల యూట్యూబ్‌లు. మనిషిని చంపడం మహాపాపం.సినిమాలు, టి.వీసీరియళ్లు కాలక్షేపం కొరకే.వాటిలో చూసేవి నిజజీవితంలో పనికిరావు. టీవీ సీరియళ్లలోచూసి ఒకరినొకరుచంపుకుంటున్నారు.ఎక్కడి నుంచి అయిన మంచిని నేర్చుకోవాలనే గానీ చెడును కాదు. మనిషిలో పాపభీతి,దైవభక్తి కరవైపోతుంది. ఇందువలన సమాజం ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదు. ప్రభుత్వాలు హింసలను ప్రోత్సహించే సినిమాలు, టి.వీసీరియళ్లు నిషేధించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సవాల్‌గా మారుతున్న ఎన్నికల హింస!



డాక్టర్ నీలం సంపత్

ప్రజాస్వామ్య వ్యవస్థకు తొలి మెట్టయిన చట్టసభలనునిర్మించడానికి భారత రాజ్యాంగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓ స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన రాజ్యాంగ సంస్థ భారత ఎన్నికల కమిషన్. ఐదేళ్లకోసారి అనివార్యంగా జరిగే ఆయా రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతోపాటు దేశపార్లమెంట్ ఎన్నికల్లో ఆ సమయంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని నడిపిస్తున్న పార్టీతోపాటు మిగతా అన్ని ప్రతిపక్ష పార్టీలలో ఏ రాజకీయ పార్టీ పట్లఎలాంటి పక్షపాతాన్ని ప్రదర్శించకుండా నిక్కచ్చిగా నిష్పక్షపాతంగా ఎన్నికల నియమావళిని త్రికరణశుద్ధిగా ఆచరణలో పెడుతూ క్రీడా పోటీల్లో రిఫరీలాగా న్యాయవ్యవస్థలో న్యాయమూర్తిలాగా తన గురుతర బాధ్యతను నిర్వహించాల్సి ఉంది.ఎన్నికల కమిషన్ నియమాల ప్రకారం నోటిఫికేషన్ జారీ అయిన క్షణంనుండే ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల నిర్వహణ యంత్రాంగంగా మారి ఎన్నికల కమిషన్ ఆధీనంలోకి వెళ్లడం రాజ్యాంగబద్ధమైన చర్యగా పరిగణించక తప్పదు. అందులో భాగంగా ఫ్రీ అండ్ ఫేర్ పోల్ కోసం ఆయా ప్రాంతాలలో సుదీర్ఘకాలం నుండి పనిచేస్తున్న జిల్లాపాలన,పోలీసు,రెవెన్యూ శాఖల అధికారులతోపాటు బ్యూరోక్రసీలో భాగమైన ఇతర అనేక ప్రభుత్వశాఖల అధికారులు ఆయా ప్రాంతాలప్రజలతో సుదీర్ఘకాలం పాటు తమకు ఏర్పడిన బంధంతో పరోక్షంగా, అనుచితంగా క్షేత్ర స్థాయిలో ఓటర్లను ప్రభావితం చేసే అవకాశాలుండవచ్చనే భావనతో ముందస్తుగానే ఎన్నికల నిర్వహణలో పాలుపంచుకోబోయే అధికారులను ఇతర ప్రాంతాలకు బదలీ చేస్తారు. అయితే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఈ నియమాన్ని సైతం అనుచితంగా ఉపయోగించుకోవడం ద్వారా అధికారపార్టీ తమకు అనులకూమైన అధికారులను అవసరమైన ప్రాంతాలకు బదలీ చేయడం ద్వారా తమ పార్టీతరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపుకోసం సదరు అధికారులను ఉపయోగించుకుంటారనే ఆరోపణలు కొత్తమీ కాదని చెప్పకతప్పదు. ఈ ఆరోపణలను ధృవీకరించే విధంగా రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత పెద్దమొత్తంలో ఐ.ఎ.ఎస్, ఐపియస్ అధికారులను బదలీ చేయడం అధికారులుగా వారితోపాటు వారిని అలా చేయడానికి పురిగొల్పిన ప్రభుత్వ ప్రతిష్టకు మచ్చతెచ్చేవేననే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. ఎన్నికల కురుక్షేత్రంలోగెలుపు కోసం పోటీ పడే ఆయా రాజకీయ పార్టీలు వాటి ప్రతినిధులు ఎన్నికల్లో గెలవడం ద్వారా వారి గెలుపు కోసం వాహకాలుగా పనిచేసే ఓటర్లుగావ్యవహరించే ప్రజలు,వారి కుటుంబాల సమాహారమైన సమాజాన్ని సకలసౌకర్యాలను సమకూరుస్తూ ఓ ఆదర్శ,శాంతియుత సమాజంగా తీర్చిదిద్దుతామని వాగ్దానాలు చేయడం పరిపాటే. వారి వాగ్దానాలు చిత్తశుద్ధితో కూడినవి అయినప్పుడు దుబ్బాకలో, ఇబ్రహీంపట్నంలో, అచ్చంపేట, సిర్‌పూర్‌లో ఎన్నికల ప్రచార పర్వంలో హింస ఎందుకు ప్రజ్వరిల్లుతోందనే ప్రశ్న యక్షప్రశ్నగానే మిగిలిపోతుంది. నిజానికి అన్ని రాజకీయ పార్టీలు తమతమ కార్యకర్తలను సంయమనంలో ఉంచగలిగినప్పుడు వారు హింసకు పాల్పడే అవకాశమే లేదు. మరోవైపు ఎన్నికల ప్రచారంలో అడపాదడపా ఎక్కడైనా హింసాయుత సంఘటనలు జరిగినప్పుడు ఎన్నికల కమిషన్‌కు జవాబుదారీగా పనిచేసే పోలీ సువ్యవస్థ, నిఘా సంస్థలు తక్షణమే స్పందించి సదరుహింసాత్మక ఘటనల మూలాలను శోధించి దానికి పాల్పడిన వ్యక్తులను, పార్టీలను ఎన్నికల కమిషన్ నియమాలను అనుసరించి కఠినంగా శిక్షించాలి. ప్రతిచర్యగా అధికార పార్టీ తమ ఎన్నికల వ్యూహకర్తల పకడ్బందీ ప్రణాళికలో భాగంగానే ఇలాంటిడ్రామాలతో గతంలో ఇతర రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో అమాయకులైన కార్యకర్తలను ఎన్నికల హింసకు బలి చేసి కొన్నిరాజకీయ పార్టీలు సింపతీ రూపంలో పొందినరాజకీయ లబ్ధే ప్రేరణగా నేటి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో అలాంటి వ్యూహాత్మక కుట్రలకు తెరదీస్తుందని ఆరోపిస్తున్నాయి. నిజానికి ఓ విశాలమైన ప్రజావేదికపై లేదా ప్రచార,ప్రసార సాధనాల మాధ్యమంద్వారా ఆయా రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం కోసం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తాము,తమ పార్టీలు గతంలో చేసిన, ప్రస్తుతం చేస్తున్న భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలను సోదాహరణంగా ఏకరువు పెడుతూ ప్రజల మనస్సులను గెలవడం ద్వారా ఓట్ల రూపంలో వారి అభిమతాన్ని కోరే ప్రయత్నాలు చేయాలి.అలాచేయకుండా తమ రాజకీయ ప్రత్యర్థులు అనేక ఆర్థిక నేరాలు, కుంభకోణాలలో పాలుపంచుకునే క్రమంలో రాష్ట్రాభివృద్ధికి ఆటంకంగా మారుతున్నారంటూ ఉచ్చరించడానికి, వినడానికి సైతం అసహ్యం కలిగే భాషలో పరస్పరం నిందించుకుంటూ తమ కార్యకర్తలతోపాటు ప్రజలను రెచ్చగొడుతున్న వైనం బాధాకరమే. యధారాజా తథాప్రజా అన్నట్లు అలాంటి రాజకీయ పార్టీల,నాయకుల నేతృత్వంలో ఎన్నికల హింస ప్రజ్వరిల్లుతోందనీ, ఆ హింసకు ఉద్యోగధర్మంలో భాగంగా ఆయా పార్టీల కార్యకర్తలతోపాటు పోలీసులు సైతం గురవుతున్న వైనం విషాదంగా భావించకతప్పదు. మరోవైపు పోలీసులు అధికార పార్టీ తాబేదార్లుగా వ్యవహరిస్తున్నారని అలాంటి అధికారుల పేర్లు ఎర్రడైరీలో రాస్తున్నామనీ, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మిత్తితోసహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరికలు చేయడం దురదృష్టకరమే. ఏదేమైనప్పటికీ ఎన్నికల హింసకు కార్యకర్తల రూపంలో మధ్యతరగతి, అట్టడుగు బడుగుబలహీనవర్గాలకు చెందిన ప్రజలే సమిధలవుతున్నారు. రాజకీయ నాయకులు తాము అందలమెక్కడం కోసం కార్యకర్తలను అగాధంలోకి నెట్టడం శోచనీయమే. ఎన్నికల నేరాల్లో పాలుపంచుకుంటున్న యువత తమ ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవడంతోపాటు పోలీసుకేసుల్లో ఇరుక్కొంటూ ప్రభుత్వ ఉద్యోగాలకు దూరమయ్యే ప్రమాదాన్ని కొని తెచ్చుకుంటూ తమ భవిష్యత్‌నూ తమ కుటుంబాల భవిష్యత్‌నూ అంధకారంలోకి నెట్టివేసుకుంటున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. రాజ్యాంగ చట్టాలప్రకారం అస్థిత్వంలోకి వచ్చిన రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తమతమ పార్టీల నియమావళితోపాటు ఎన్నికల నియమావళిలో నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఇతర పార్టీలను నిందించడం, తమ ప్రత్యర్థి రాజకీయ పార్టీల నాయకులను అసభ్యపదజాలంతో దూషించడం, కుల,మత, విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్రేకపూరిత ప్రసంగాలు చేయకుండా సంయమనం పాటించాల్సి ఉంది. ఎన్నికల మార్గదర్శకాలను త్రికరణశుద్ధిగా అమలు పరచాల్సిన ఎన్నికల యంత్రాంగం బహిరంగ సభలూ,ఊరేగింపుల సందర్భంగా సౌండ్ సిస్టమ్‌లూ,మైక్‌ల నిర్వహణతోపాటు ఆయా పార్టీల క్రౌడ్ రూడ్ బిహేవియర్‌ను అదుపులో ఉంచడానికి అవసరమైన పాలనా పరమైన చర్యలుతీసుకునే క్రమంలో రెవెన్యూ,పోలీసు శాఖలు అధికార విపక్ష పార్టీల మధ్య ఎలాంటి వివక్షను ప్రదర్శించరాదు. ప్రజలెప్పుడూ శాంతికాముకులే.రాజకీయ నాయకులేతమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వారి మధ్యవిద్వేషపు విషబీజాల్ని నాటుతూ ప్రజాజీవనాన్ని విచ్ఛిన్నం చేస్తారనే పాలన,ఎన్నికల సంస్కరణల నిపుణుల అభిప్రాయం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటున్న వేళ నేడురాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికలహింసకూ, అవినీతికి,అన్నిరకాల ప్రలోభాలకూ అతీతంగా ఎంతో సజావుగా ఎన్నికలను నిర్వహించాలి. ●

20-11Pg5fVS:Layout 1 1/1/02 6:48 AM Page 1



# బందీల విడుదలపై హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం?

**జెరూసలేం, నవంబరు 19:** గాజాలో తాత్కాలిక కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు 'ది వాషింగ్టన్ పోస్టు' కథనం ప్రచురించింది. ఈ సమయంలో బందీలను విడుదల చేసేందుకు హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరినట్లు పేర్కొంది. హమాస్‌ను పూర్తిగా అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ గాజాపై విరుచుకుపడుతోంది. ఈ దాడుల కారణంగా అక్కడి ప్రజల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. హమాస్ చేతిలో బందీలను విడిపించేందుకు ఇజ్రాయెల్ తీవ్రంగా యత్నిస్తోంది. ఈ క్రమంలోనే కీలక పరిణామం చోటుచేసు కొంటున్నట్లు అమెరికా పత్రికలు చెబుతున్నాయి. కాల్పులవిరమణకు హమాస్-ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కుదిరినట్లు 'ది వాషింగ్టన్ పోస్టు' కథనం ప్రచురించింది. తమ వద్ద బందీలుగా ఉన్న అమెరికా పౌరులుసహా 50 మందిని దశలవారీగా విడుదల చేసేందుకు హమాస్ అంగీకరించినట్లు ఆ పత్రిక పేర్కొంది. దీంతో కొన్ని వారాలుగా కొనసాగుతున్న యుద్ధానికి ఇజ్రాయెల్ విరామంఇచ్చేఅవకాశం ఉందని ప్రచారం జరుగు తోంది. అమెరికా, ఖతార్ మధ్యవర్తిత్వంలో దోహాలో జరిగిన చర్చల్లో హమాస్-ఇజ్రాయెల్‌కు మధ్య ఆరు పేజీల ఒప్పందం కుదిరినట్లు కథనంలో పేర్కొంది.



ఒప్పందం ప్రకారం.. పౌరులకు ఎలాంటి హాని కలగకుండా ఉండేందుకు ఐదు రోజులపాటు కాల్పుల విరమణ అమలుచేసే అవకాశం ఉందని వెల్లడించింది. వాషింగ్టన్ పోస్టు ప్రకారం.. మరికొన్ని రోజుల్లో కాల్పుల విరమణ ప్రారంభం కానుంది. అయితే వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయ ప్రతినిధి బందీల పరిస్థితి, ఒప్పందంపై మాట్లాడేందుకు నిరాకరించినట్లు కథనంలో పేర్కొంది.

ఇజ్రాయెల్-హమాస్‌లు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని అంగీకరించినట్లు వస్తున్న వార్తలను వైట్‌హౌస్ తోసిపుచ్చింది. 'ఇరువైపులా కాల్పుల విరమణకు మేము తీవ్రంగా కృషి చేస్తున్నాం. కానీ, ఇప్పటివరకు ఎలాంటి ఒప్పందం కుదరలేదు' అని వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి ప్రతినిధి అడ్రియన్ వాట్సన్ ఓ ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై జరిగిన మెరుపు దాడిలో 1200 మంది చనిపోగా.. 240 మంది పౌరులను హమాస్ బందీలుగా చేసుకొంది. వీరిలో అమెరికా పౌరులు కూడా ఉన్నారు.

Ref.D/298/2022, dt. 18-11-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**ఫారమ్ నెం. VII**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్-25, సబ్ రూల్(1) ననుసరించి)

**రూఢి ప్రకటన**

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తంఅల్లూరి సీతారామరాజు జిల్లా వి. ఆర్.పురం మండలం రామవరం గ్రామంనకు సంబంధించిన కట్టడములు మరియు చెట్లు అవసరమైనవని స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు భావించినందున, 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగంననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా భూములను ప్రజాప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్లను సమకూర్చినారు. ఈ క్రింది రూఢి ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి చేయబడినది.

**రూఢి ప్రకటన**

స్పెషల్ కలెక్టరు(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 30వ చట్టంలోని 19(1) విభాగంననుసరించి ఈ దిగువనుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు మరియు చెట్లు ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ ముంపునకు గురయ్యే నిమిత్తం అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

**షెడ్యూల్**

జిల్లా : **అల్లూరి సీతారామరాజు** మండలం : **వి.ఆర్.పురం** గ్రామం : రామవరం

| వ.సం. | సర్వే నం. | భూ వివరములు | డోర్.నం. | స్ట్రక్చర్ నం. | పట్టాదారుని యొక్క పేరు | ఇంటి స్వాభవం | సరిహద్దులు తూ | ప | ఉ | ద | చెట్లు వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | రామవరంపాడు గ్రామం | | | | | | | | | | |
| 1 | 70/5 | పట్టా భూమి | 6-56 | 1 | మానే నాగమణి భర్త రామకృష్ణ | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల కిరాణా షాపు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సిసి రోడ్ | కుంజా రామారావు | జిన్నె భూషణం | ఆర్ అండ్ బి రోడ్ | తాటి-1 |
| 2 | 70/5 | పట్టా భూమి | 6-63 | 2 | జిన్నె భూషణం తండ్రి రంగయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సిసి రోడ్ | ఖాళీస్థలం | సోలా నరసింహారావు | మానే నాగమణి | చింత-1<br>సీతాఫలం-1<br>వేప-1<br>కుంకుడు-1 |
| 3 | 70/5 | పట్టా భూమి | 6-62 | 3 | సోలా నరసింహారావు తండ్రి సీతారామయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సిసి రోడ్ | ఖాళీస్థలం | సోలా బుల్లెమ్మ | జిన్నె భూషణం | సీతాఫలం-1 |
| 4 | 70/5 | పట్టా భూమి | 6-61 | 4 | సోలా బుల్లెమ్మ భర్త సీతారామయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>బాత్‌రూమ్ | సిసి రోడ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సోలా నరసింహారావు | సీతాఫలం-3<br>నిమ్మ-1 |
| 5 | 70/5 | పట్టా భూమి | 6-48 | 5 | పెట్టి ముత్తమ్మ భర్త నాగయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పశువుల షెడ్<br>పందిరి | కుంజా లక్ష్మయ్య | సిసి రోడ్ | ఖాళీస్థలం | పెట్టి బుజ్జి | తాటి-3<br>కుంకుడు-1 |
| 6 | 70/5 | పట్టా భూమి | 6-49 | 6 | పెట్టి బుజ్జి తండ్రి నాగయ్య | తాటాకుల ఇల్లు | కుంజా లక్ష్మయ్య | సిసి రోడ్ | పెట్టి ముత్తమ్మ | కుంజా నాగయ్య | |
| 7 | 70/5 | పట్టా భూమి | 6-44 | 7 | కుంజా నాగయ్య తండ్రి వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్ | ఖాళీస్థలం | సిసి రోడ్ | పెట్టి బుజ్జి | కుంజా ముత్తయ్య | చింత-1<br>సీతాఫలం-5<br>కుంకుడు-1 |
| 8 | 70/5 | పట్టా భూమి | 1-66 | 8 | కుంజా ముత్తయ్య తండ్రి నాగయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పాక | ఖాళీస్థలం | సిసి రోడ్ | కుంజా నాగయ్య | కుంజా రమేష్ | కొబ్బరి-1<br>నిమ్మ-1 |
| 9 | 70/5 | పట్టా భూమి | 6-45 | 9 | కుంజా రమేష్ తండ్రి నాగయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>పందిరి, బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | కుంజా ముత్తయ్య | ఖాళీస్థలం | |
| 10 | 70/5 | పట్టా భూమి | 6-14 | 10 | కుంజా చిన ముత్తయ్య తండ్రి వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పశువుల షెడ్ | ఖాళీస్థలం | సిసి రోడ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మామిడి-1<br>రేగు-1 |
| 11 | 70/5 | పట్టా భూమి | 6-43 | 11 | సరియం సీతమ్మ భర్త లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటపాక | పెరుమల్ల దుర్గారావు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | జామ-1 |
| 12 | 70/5 | పట్టా భూమి | 6-42 | 12 | పెరుమల్ల దుర్గారావు తండ్రి రామకృష్ణ | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | సరియం సీతమ్మ | బత్తుల పార్వతి | ఆర్ అండ్ బి రోడ్ | వేప-1<br>కుంకుడు-1 |
| 13 | 70/5 | పట్టా భూమి | 6-40 | 13 | ఇంటి వెల్లమ్మ భర్త రాములు | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | సరియం సీతమ్మ | పెరుమల్ల దుర్గారావు | ఆర్ అండ్ బి రోడ్ | |
| 14 | 70/5 | పట్టా భూమి | 6-41 | 14 | బత్తుల పార్వతి భర్త రాములు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్ | ఖాళీస్థలం | సరియం సీతమ్మ | కుంజా రమేష్ | పెరుమల్ల దుర్గారావు | |
| 15 | 70/5 | పట్టా భూమి | 6-18 | 15 | కుంజా బుచ్చిరాజు తండ్రి వెంకయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పశువుల షెడ్ | కుంజా కార్తీక్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | జామ-1<br>సీతాఫలం-1<br>తాటి-15<br>చింత-1 |
| 16 | 70/5 | పట్టా భూమి | 6-19 | 16 | కుంజా కార్తీక్ తండ్రి బుచ్చిరాజు | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>తాటాకుల పందిరి<br>మోటర్ | మాడి బాబూరావు | కుంజా బుచ్చిరాజు | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | దానిమ్మ-1<br>తాటి-1<br>జామ-2<br>నిమ్మ-1<br>అరటి-1<br>చింత-1 |
| 17 | 70/5 | పట్టా భూమి | 6-21 | 17 | మాడి ముత్యాలరావు తండ్రి బాబూరావు | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>తాటాకుల పందిరి | మాడి వీరన్న | కుంజా కార్తీక్ | | ఆర్ అండ్ బి రోడ్ | సీతాఫలం-1<br>చింత-1<br>టేకు-1 |
| 18 | 70/5 | పట్టా భూమి | 6-20 | 18 | మాడి బాబూరావు తండ్రి రాములు | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మాడి వీరన్న | కుంజా కార్తీక్ | ఖాళీస్థలం | మాడి ముత్యాలరావు | నిమ్మ-2<br>తాటి-1 |
| 19 | 69/1 | పట్టా భూమి | 6-22 | 19 | మాడి వీరన్న తండ్రి రాములు | తాటాకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పశువుల షెడ్<br>తాటాకుల చికెన్ షాపు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | కుంజా వీరమ్మ | మాడి బాబూరావు | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | నిమ్మ-1<br>సీతాఫలం-1 |
| 20 | 69/1 | పట్టా భూమి | 6-27 | 20 | కుంజా వీరమ్మ తండ్రి రాముడు | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మాడి సంజీవ రావు | మాడి వీరన్న | మానే వెంకటయ్య | ఆర్ అండ్ బి రోడ్ | మామిడి-1 |
| 21 | 69/1 | పట్టా భూమి | 6-29 | 21 | సోలా రాంబాబు తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు | కుంజా తమ్మయ్య | కుంజా వీరమ్మ | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | |
| 22 | 69/1 | పట్టా భూమి | 6-28 | 22 | మాడి సంజీవరావు తండ్రి చిన్నయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్ | కుంజా తమ్మయ్య | కుంజా వీరమ్మ | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | మామిడి-1<br>నిమ్మ-2<br>సీతాఫలం-4<br>వేప-1 |
| 23 | 69/1 | పట్టా భూమి | 6-30 | 23 | కుంజా తమ్మయ్య తండ్రి జోగయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పందిరి<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>బోర్‌మోటర్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | నిమ్మ-1<br>సీతాఫలం-2<br>నేరేడు-1<br>వేప-1 |
| 24 | 69/1 | పట్టా భూమి | 6-39 | 24 | జిన్నె చిట్టెమ్మ భర్త వీరన్న | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సరియం కన్నయ్య | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | సీతాఫలం-3<br>చింత-2<br>మామిడి-2 |
| 25 | 69/1 | పట్టా భూమి | 6-38 | 25 | సోయం కన్నయ్య తండ్రి మూకయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | కుంజా వీరయ్య | జిన్నె చిట్టెమ్మ | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | చింత-1<br>తాటి-1 |
| 26 | 69/1 | పట్టా భూమి | 6-37 | 26 | కుంజా వీరయ్య తండ్రి రామిశెట్టి | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పైడా సీతయ్య | సోయం కన్నయ్య | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | వేప-2 |
| 27 | 69/1 | పట్టా భూమి | 6-35 | 27 | పైడా సీతయ్య తండ్రి సుబ్బయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | సున్నం తమ్మయ్య | కుంజా వీరయ్య | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | చింత-1<br>వేప-2 |
| 28 | 69/1 | పట్టా భూమి | 7-1 | 28 | సున్నం తమ్మయ్య తండ్రి సుబ్బయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పశువుల షెడ్స్-2 | సున్నం వెంకమ్మ | పైడా సీతయ్య | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | సీతాఫలం-2 |
| 29 | 69/1 | పట్టా భూమి | 7-2 | 29 | సున్నం వెంకమ్మ తండ్రి సుబ్బయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | [illegible] | సున్నం తమ్మయ్య | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | సీతాఫలం-2<br>తాటి-10 |
| 30 | 69/1 | పట్టా భూమి | 6-50 | 30 | మానే రాములు తండ్రి వీరయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | సిసి రోడ్ | ఖాళీస్థలం | పెట్టి ముత్తమ్మ | |
| 31 | 69/1 | పట్టా భూమి | 6-46 | 31 | కుంజా లక్ష్మయ్య తండ్రి రాములు | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | కుంజా ప్రసాద్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | జామ-1<br>జామాయిల్-1<br>టేకు-1 |
| 32 | 69/1 | పట్టా భూమి | 6-47 | 32 | కుంజా ప్రసాద్ తండ్రి లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పందిరి<br>తాటాకుల మేకల షెడ్ | పులి నాగేశ్వరరావు+[illegible] | పెట్టి ముత్తమ్మ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సీతాఫలం-2 |
| 33 | 68/2 | ప్రభుత్వ భూమి | 6-51 | 33 | పులి నాగేశ్వరరావు తండ్రి శంకురు | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సిసి రోడ్ | ఖాళీస్థలం | పులి రత్తయ్య | ఖాళీస్థలం | సీతాఫలం-1<br>జామ-1 |
| 34 | 68/2 | ప్రభుత్వ భూమి | 6-52 | 34 | పులి రత్తయ్య తండ్రి వీరయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి<br>బోర్‌మోటర్ | సిసి రోడ్ | పులి రాజమ్మ | పులి నాగేశ్వరరావు | సిసి రోడ్ | జామ-1<br>నిమ్మ-1 |
| 35 | 68/2 | ప్రభుత్వ భూమి | 6-53 | 35 | పులి రాజమ్మ తండ్రి మూకయ్య | మంగలూరు పెంకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పులి రత్తయ్య | పులి రామకృష్ణ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | |
| 36 | 68/2 | ప్రభుత్వ భూమి | 6-54 | 36 | పులి రామకృష్ణ తండ్రి చంద్రయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పందిరి<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>బోర్‌మోటర్ | పులి రాజమ్మ | పులి చంద్రయ్య | ఖాళీస్థలం | ఖాళీస్థలం | |
| 37 | 68/2 | ప్రభుత్వ భూమి | 6-55 | 37 | పులి చంద్రయ్య తండ్రి నాగయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | పులి రామకృష్ణ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | దారి | |
| 38 | 68/2 | ప్రభుత్వ భూమి | 6-59 | 38 | కూరా బ్రహ్మయ్య తండ్రి లక్ష్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పశువుల షెడ్<br>తాటాకుల పందిరి<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | కూరా రోసమ్మ | నిమ్మ-1 |
| 39 | 68/2 | ప్రభుత్వ భూమి | 6-57 | 39 | కూరా రోసమ్మ భర్త లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | కూరా బ్రహ్మయ్య | మానే నాగయ్య | నిమ్మ-1 |
| 40 | 68/2 | ప్రభుత్వ భూమి | 6-67 | 40 | మానే నాగయ్య తండ్రి లక్ష్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>బోర్‌వెల్ | ఖాళీస్థలం | కుంజా తమ్మయ్య | ఖాళీస్థలం | ఖాళీస్థలం | రేగు-1<br>టేకు-4 |
| 41 | 68/2 | ప్రభుత్వ భూమి | 6-68 | 41 | కుంజా తమ్మయ్య తండ్రి లక్ష్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పందిరి<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మానే నాగయ్య | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | జామ-2<br>తాటి-6 |
| 42 | 68/3 | పట్టా భూమి | 6-65 | 42 | కుంజా ప్రసాద్ తండ్రి పుల్లయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | కుంజా పుల్లయ్య | సీతాఫలం-1 |
| 43 | 68/3 | పట్టా భూమి | 6-66 | 43 | కుంజా పుల్లయ్య తండ్రి లక్ష్మయ్య | మంగలూరు పెంకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | కుంజా రాములమ్మ | పాండ్రుం వెంకటేశ్వర్లు | కుంజా ప్రసాద్ | ఆర్ అండ్ బి రోడ్ | |
| 44 | 68/3 | పట్టా భూమి | 6-64 | 44 | కుంజా రాములమ్మ భర్త పొద్దయ్య | ఆర్‌సిసి బిల్డింగ్<br>సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పందిరి<br>సిమెంటు రేకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | కుంజా పుల్లయ్య | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | చింత-1<br>దానిమ్మ-1 |
| 45 | 68/3 | పట్టా భూమి | 6-69 | 45 | పాండ్రుం వెంకటేశ్వర్లు తండ్రి ముత్తయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | కుంజా పుల్లయ్య | కుంజా ముత్తమ్మ | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | |
| 46 | 68/3 | పట్టా భూమి | 6-70 | 46 | కూరా ముత్తమ్మ భర్త ధర్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పాండ్రుం వెంకటేశ్వర్లు | కుంజా చంద్రరావు | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | |
| 47 | 68/3 | పట్టా భూమి | 6-95 | 47 | కుంజా చంద్రరావు తండ్రి పుల్లయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | కూరా ముత్తమ్మ | [illegible] | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | |
| 48 | 68/3 | పట్టా భూమి | 6-2 | 48 | కుంజా జానకమ్మ భర్త పొట్టి | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | కుంజా చంద్రరావు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | |
| 49 | 68/2 | ప్రభుత్వ భూమి | 6-58 | 49 | కూరా ధర్మయ్య తండ్రి లక్ష్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | పులి చంద్రయ్య | ఖాళీస్థలం | చింత-1 |
| 50 | 69/3 | పట్టా భూమి | 6-118 | 50 | మానే విజయ భర్త సుబ్బారావు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల షెడ్ | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | [illegible] | [illegible] | |
| 51 | 66/1 | పట్టా భూమి | 6-117 | 51 | పులి నారాయణ తండ్రి దాలయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పందిరి | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సీతాఫలం-1<br>జామ-1<br>నిమ్మ-2<br>టేకు-6 |
| 52 | 66/1 | పట్టా భూమి | 6-116 | 52 | పులి రమేష్ తండ్రి మల్లయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పందిరి<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సీతాఫలం-1<br>చింత-1<br>టేకు-3 |
| | రెండవ లిస్టు | | | | | | | | | | |
| 53 | 77 | పట్టా భూమి | 6-77 | 14/ఎ | రవ్వా దూలయ్య తండ్రి సన్యాసి | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | |

# చైనా కట్టడికోసం జపాన్‌కు దీర్ఘశ్రేణి క్షిపణులు సరఫరా

## అమెరికా కీలక నిర్ణయం

**వాషింగ్టన్, నవంబరు 19:** జపాన్ తన రక్షణ రంగాన్ని బలోపేతం చేసుకొంటోంది. తాజాగా అమెరికా నుంచి భారీ సంఖ్యలో క్షిపణులను కొనుగోలు చేస్తోంది. చైనా నుంచి ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో ఈ కొనుగోళ్లు చేయడం విశేషం. చైనాను కట్టడి చేసేందుకు అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. జపాన్‌కు సుమారు 400 తోమహాక్ క్షిపణులను సరఫరా చేసేందుకు అమెరికా విదేశాంగ శాఖ అనుమతులు మంజూరు చేసింది. ఓ వైపు చైనాతో చర్చలు జరుపుతూనే మరోవైపు రక్షణ రంగాన్ని బలోపేతం చేసుకొనే ప్రయత్నంలో భాగంగా జపాన్ వీటిని కొనుగోలు చేస్తోంది. ఈ ఒప్పందం విలువ సుమారు 2.35 బిలియన్ డాలర్లు. ఈ విక్రయంపై అమెరికా విదేశాంగ శాఖ స్పందిస్తూ.. 'మా ప్రధాన మిత్రదేశం భద్రతను మెరుగు పరిస్తే అది ఇండోపసిఫిక్ ప్రాంతంలో రాజకీయ సుస్థిరత, ఆర్థిక పురోగతికి కారణమవుతుంది. ప్రస్తుత, భవిష్యత్తులను ప్రమాదాలను ఎదుర్కోవడానికి ఈ విక్రయం జపాన్‌కు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉపరితలంపై నుంచి ఉపరితలం పైకి ప్రయోగించే సంప్రదాయ ఆయుధాలతో పెరుగుతున్న ముప్పును నివారించవచ్చు' అని ఒక ప్రకటనలో పేర్కొంది.

ఈ యేడాది ఫిబ్రవరిలోనే జపాన్ ప్రధాని ఫూమియో కిషిద మాట్లాడుతూ తాము 400 క్షిపణులు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. మరోవైపు ఉత్తర కొరియా భారీగా క్షిపణుల తయారీపై దృష్టి పెట్టింది. వీటిని వేగంగా ప్రయోగించవచ్చు, ఉత్తర కొరియా వద్దనున్న మధ్యశ్రేణి క్షిపణులలోహ్వాసాంగ్-12 క్షిపణి... పసిఫిక్ మహాసముద్రంలో అమెరికా ఆధీనంలోని గ్వామ్ దీవిని తాకగలవు. ఇటీవల ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ రష్యా వెళ్లినపుడు ఆ దేశ సాంకేతిక కోసం ప్రయత్నించి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో చైనా నుంచి ఈ దేశానికి బలమైన మద్దతు లభిస్తోంది.



# కొత్తగా జాతీయ ఫార్మసీ కమిషన్

## కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ ముసాయిదా బిల్లు విడుదల

**న్యూఢిల్లీ, నవంబరు 19:** దేశంలో ఫార్మా విద్య నియంత్ర కోసం కొత్తగా జాతీయ ఫార్మసీ కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన ముసాయిదా బిల్లును ప్రజాభిప్రాయం కోసం విడుదల చేసింది. ఇప్పుడున్న ఫార్మసీ యాక్ట్-1948ను రద్దుచేసి, ప్రస్తుతం మనుగడలో ఉన్న ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో జాతీయ ఫార్మసీ కమిషన్‌ను తీసుకురానుంది. ఫార్మసీ విద్య ప్రమాణాలను పెంచడం, దేశవ్యాప్తంగా అత్యంత నాణ్యమైన ఫార్మసీ నిపుణులు లభ్యమయ్యేలా చూడడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశాలని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. దేశవ్యాప్తంగా అందరికీ సమానస్థాయిలో వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చి జాతీయ ఆరోగ్య లక్ష్యాలను చేరుకోవడం కోసం ఈ మార్పు చేస్తున్నట్లు తెలిపింది. ఆధునిక పరిశోధనల దిశగా ఫార్మసీ వృత్తి నిపుణులను ప్రోత్సహించేందుకు ఈ కొత్త బిల్లు బాటలు వేస్తుందని పేర్కొంది.

**కమిషన్ ఏం చేస్తుందంటే..**

కొత్తగా ఏర్పడే జాతీయ ఫార్మసీ కమిషన్.. ఫార్మసీ విద్యా సంస్థలను క్రమం తప్పకుండా పరిశీలించి పారదర్శకంగా వాటి పనితీరు అంచనా వేస్తుంది. ఫార్మసీ రిజిష్టర్ నిర్వహించేలా నిబంధన విధిస్తారు. ఫార్మసీ సేవల్లో నైతిక ప్రమాణాలను పెంపొందిస్తారు. ఫిర్యాదుల పరిష్కారంకోసం పటిష్ట వ్యవస్థను నెలకొల్పుతారు. కమిషన్ ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంటుంది. దీనికి ఒక ఛైర్మన్, 13మంది ఎక్స్‌అఫీషియో సభ్యులు, 14 మంది పార్ట్ టైమ్ సభ్యులు ఉంటారు.

# కొలీజియం సిఫార్సులలో జాప్యంపై సుప్రీంకోర్టు విచారణ నేడే

**న్యూఢిల్లీ, నవంబరు 19:** న్యాయమూర్తుల నియామకాలు, బదలీలకు సంబంధించి కొలీజియం చేసిన సిఫార్సుల విషయంలో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపిస్తూ దాఖలైన రెండు పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరపనుంది. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాంశు ధూలియా, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ కేసులో వాదనలు విననుంది. కొలీజియం సూచించిన పేర్లలో ప్రభుత్వం కొన్నింటికే ఆమోదం తెలుపుతూ, మరికొన్నింటిపై జాప్యం చేయడం ఇబ్బందికరంగా మారుతుందని ఈ నెల 7న విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు తెలిపింది. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు అటార్నీ జనరల్ సర్వోన్నత న్యాయస్థానానికి వివరించారు. కొలీజియం పంపిన వాటిలో 14 సిఫార్సులపై ప్రభుత్వ స్పందన ఇంకా రాలేదని సుప్రీంకోర్టు పేర్కొంది. రెండోసారి సిఫార్సు చేసిన పేర్లలోనూ మరో ఐదు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపింది. ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ మరికొంత సమయం కోరడంతో కేసు విచారణ వాయిదా పడింది.

(తరువాయి 6వ పేజిలో)

# నిండు గర్భిణి.. మహిళా న్యాయవాదికి ఊరట

## సొంత ఊరులోనే జ్యుడీషియల్ పరీక్ష రాసేందుకు కర్ణాటక హైకోర్టు అనుమతి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** నిండు గర్భిణీ అయిన మహిళా న్యాయవాదికి కర్నాటక హైకోర్టులో ఊరట లభించింది. జ్యూడీషియల్ ఎగ్జామ్‌ను తన సొంత పట్టణం మంగళూరులోనే రాసేందుకు ఉన్నత న్యాయస్థానం అనుమతిం చింది. వివరాలు ఇలా ఉన్నాయి. 57 జిల్లా సివిల్ జడ్జ్ పోస్టుల భర్తీకి కర్నాటక హైకోర్టు నోటిఫికేషన్ జారీ చేసింది. మంగళూరుకు చెందిన నేత్రావతి న్యాయవాది. గర్భిణీ అయిన నేత్రావతి జ్యూడిషియల్ ఎగ్జామ్ రాస్తున్నారు. జూలైలో ప్రిలిమినరీ పరీక్ష పాసయ్యారు. ఈ నెల 18,19 తేదీలలో జరిగే మెయిన్ పరీక్ష రాయాల్సి ఉంది. ఈ తేదీలలో ఆమె ఎనిమి దిన్నర నెలల నిండు గర్భిణీ అవుతుంది. కదలటానికి వీలు పడదు. అందువల్ల సొంత ఊరులోనే పరీక్ష రాసేందుకు అనుమ తించాలని నేత్రావతి హైకోర్టును ఆశ్రయించారు. ఆమె పిటిషన్ విచారణకు చీఫ్‌జస్టిస్ ప్రసన్న బి వరేలి 5 మంది న్యాయ మూర్తులు జస్టిస్ పిఎస్ దినేష్‌కుమార్, జస్టిస్ కె సోమశేఖర్, జస్టిస్ ఎస్ సునీల్‌దత్ యాదవ్, జస్టిస్ అశోక్ ఎస్ కనాగీ, జస్టిస్ ఎం నాగప్రసన్నతో కూడిన కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కమిటి విచారించి న్యాయవాది నేత్రావతి సొంత ఊరిలోనే పరీక్ష రాసేందుకు అనుమతి ఇవ్వడం సమంజసంగా ఉం టుందిని సీజేకు నివేదిక సమర్పించింది. కమిటి నివేదికను సీజే ఆమోదించి ఆమె సొంత ఊరిలోనే పరిక్ష రాసేందుకు ఈ నెల 17 న అనుమతి మంజూరు చేశారు. కర్నాటక హైకోర్టు జారీ చేసిన ఈ ఉత్తర్వులు ఇకపై దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు రూలింగ్‌గా ఉపయోగపడే అవకాశముంది.

(5వ పేజి తరువాయి)

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 54 | 76 | పట్టా భూమి | 6-81 | 18 | పంద్రం కన్నయ్య<br>తండ్రి పెద వెంకటేశ్వర్లు | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చింత-2<br>మామిడి-1 |
| 55 | 76 | పట్టా భూమి | 6-82 | 19 | పాండ్రుం బాలరాజు<br>తండ్రి చిన వెంకటేశ్వర్లు | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల కోళ్ల షెడ్<br>బోర్‌మోటర్ | గ్రావెల్ రోడ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | |
| 56 | 77 | పట్టా భూమి | 6-73 | 20 | మాని భాయమ్మ<br>భర్త లేటు వెంకటయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మాని సీతారామయ్య | |
| 57 | 77 | పట్టా భూమి | 6-74 | 21 | మాని సీతారామయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్<br>తాటాకుల పశువుల షెడ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మాని భాయమ్మ | పూసం సత్తెమ్మ | మామిడి-1<br>నిమ్మ-1 |
| 58 | 77 | పట్టా భూమి | 6-75 | 22 | పూసం సత్తెమ్మ<br>భర్త లేటు భద్రయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మాని సీతారామయ్య | ఖాళీస్థలం | |
| 59 | 77 | పట్టా భూమి | 6-76 | 23 | మాని బుల్లెమ్మ<br>భర్త లేటు వెంకటయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల మేకల షెడ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | జామ-1 |
| 60 | 77 | పట్టా భూమి | 1-17 | 24 | మాని బొజ్జి<br>తండ్రి వెంకటయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల షెడ్ | కారం దారయ్య | ఖాళీస్థలం | రాజు మాలయ్య | ఖాళీస్థలం | జామ-1<br>దానిమ్మ-1 |
| 61 | 77 | పట్టా భూమి | 6-78 | 25 | కారం దారయ్య<br>తండ్రి రామిశెట్టి | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | మాని బుజ్జి | ఖాళీస్థలం | గ్రావెల్ రోడ్ | మామిడి-2<br>పనస-1 |
| 62 | 76 | పట్టా భూమి | 6-79 | 26 | మాని రాజయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సీతాఫలం-1<br>కుంకుడు-1 |
| | మూడవ లిస్టు – రామవరం గ్రామం | | | | | | | | | | |
| 63 | 92/2 | పట్టా భూమి | 5-32 | 1 | గొర్రి ముత్తయ్య<br>తండ్రి వెంకయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | ఖాళీస్థలం | ఎలుగంటి భూషణం | చింత-3<br>మామిడి-1<br>జామ-1 |
| 64 | 92/2 | పట్టా భూమి | 5-33 | 2 | ఎలుగంటి భూషణం<br>తండ్రి సీతారామయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటపాక | ఎలుగంటి చంద్రశేఖర్ | ఆర్ అండ్ బి రోడ్ | గొర్రి ముత్తయ్య | గొర్రి రామారావు | తాటి-4 |
| 65 | 92/2 | పట్టా భూమి | | 3 | ఎలుగంటి చంద్రశేఖర్ | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | గొర్రి ముత్తయ్య | గొర్రి రామారావు | జామ-3<br>చింత-1 |
| 66 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-34 | 4 | గొర్రి రామారావు<br>తండ్రి పాపయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల షెడ్<br>సిమెంటు రేకుల షెడ్<br>సిమెంటు రేకుల టెంట్ హౌస్ షెడ్, ప్రహరీగోడ | కూరా వెంకటరామయ్య | ఆర్ అండ్ బి రోడ్ | ఎలుగంటి భూషణం | గ్రావెల్ రోడ్ | సీతాఫలం-1<br>మునగ-1<br>నిమ్మ-1<br>దానిమ్మ-1 |
| 67 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-35 | 5 | కూరా ముత్తమ్మ<br>భర్త రాజు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | గంట్ల దరి | ఆర్ అండ్ బి రోడ్ | గ్రావెల్ రోడ్ | గంట్ల బాబూరావు | మామిడి-1<br>జామ-1<br>సీతాఫలం-1 |
| 68 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-38 | 6 | కూరా వెంకటరామయ్య<br>తండ్రి వెంకటయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల షెడ్ | ఖాళీస్థలం | గొర్రి రామారావు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | చింత-1<br>నిమ్మ-1<br>సీతాఫలం-1<br>వేప-2<br>ఇప్ప-1 |
| 69 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-37 | 7 | కూరా భద్రమ్మ | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | గొర్రి రామారావు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | |
| 70 | 92/2 | పట్టా భూమి | 5-62 | 8 | బొగ్గా లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల షెడ్<br>తాటాకుల పశువుల షెడ్<br>తాటాకుల పశువుల షెడ్-2<br>తాటాకుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | : | సీతాఫలం-1<br>మామిడి-1<br>టేకు-3<br>తాటి-4 |
| 71 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-60 | 9 | గొర్రి పెదబొజ్జి<br>తండ్రి బజారు | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల షెడ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | కాలిబాట | ఖాళీస్థలం | కొబ్బరి-1<br>మామిడి-1<br>టేకు-2<br>తాటి-5 |
| 72 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-61 | 10 | కూరా అర్జునరావు<br>తండ్రి వెంకటయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి<br>మేకల షెడ్ | ఖాళీస్థలం | కాలిబాట | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సీతాఫలం-3 |
| 73 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-59 | 11 | గొర్రి వీరమ్మ<br>భర్త లేటు చిన బుజ్జి | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పశువుల షెడ్<br>తాటాకుల షెడ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మామిడి-1<br>జామ-1 |
| 74 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-57 | 12 | దారా శ్రీను<br>తండ్రి సాయిబాబు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | : | ఖాళీస్థలం | ఖాళీస్థలం | తాటి-1 |
| 75 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-56 | 13 | గంట్ల కన్నమ్మ<br>భర్త బాబూరావు | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్ | ఖాళీస్థలం | గంట్ల ముత్యాలు | దారి | దారి | |
| 76 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-40 | 14 | గంట్ల మల్లమ్మ<br>భర్త బుచ్చయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | గంట్ల కన్నమ్మ | గంట్ల బాబూరావు | గంట్ల కన్నమ్మ (బి) | గంట్ల [illegible] | సీతాఫలం-7 |
| 77 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-41 | 15 | కలువ వెంకటరమణ<br>తండ్రి రాజు | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటపాక | ఖాళీస్థలం | ఖాళీస్థలం | గంట్ల మల్లమ్మ | కాలిబాట | |
| 78 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-39 | 16 | గంట్ల ముత్యాలు<br>భర్త బాబూరావు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటపాక | గంట్ల మల్లమ్మ | ఖాళీస్థలం | కూరా ముత్తమ్మ | కలువ వెంకటరమణ | వేప-1<br>తాటి-1 |
| 79 | 93/3 | ప్రభుత్వ భూమి | | 17 | అంగన్‌వాడి కేంద్రం, రామవరం (గొమ్ము) | ఆర్‌సిసి బిల్డింగ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల వంటషెడ్ | కాలిబాట | ఆర్ అండ్ బి రోడ్ | కలువ వెంకటరమణ | కాలిబాట | |
| 80 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-42 | 18 | గొర్రి చినభిక్షం | మంగలూరు పెంకుల ఇల్లు<br>సిమెంటు రేకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల టెంట్<br>సిమెంటు రేకుల ట్రాక్టర్ షెడ్<br>జి ఐ షీట్ రూఫ్ ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల కార్ పార్కింగ్ షెడ్<br>బోర్‌వెల్ | కూరా రాజమ్మ | ఆర్ అండ్ బి రోడ్ | అంగన్‌వాడి కేంద్రం | కూరా సునీత | నిమ్మ-2<br>మామిడి-1<br>కొబ్బరి-2<br>సీతాఫలం-3<br>జామ-3<br>నేరేడు-1<br>దానిమ్మ-2<br>ఉసిరి-1<br>మునగ-1 |
| 81 | 101/1 | పట్టా భూమి | 5-43 | 19 | కూరా సునీత | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | సోలా నాగభూషణం | ఆర్ అండ్ బి రోడ్ | గొర్రి భిక్షం | గ్రావెల్ రోడ్ | సీతాఫలం-2<br>జామ-1<br>కొబ్బరి-1 |
| 82 | 101/1 | పట్టా భూమి | 5-44 | 20 | సోలా నాగభూషణం<br>తండ్రి వీరయ్య | తాటాకుల ఇల్లు | గొర్రి పెదభిక్షం | కూరా సునీత | గొర్రి చినభిక్షం | గ్రావెల్ రోడ్ | |
| 83 | 101/1 | పట్టా భూమి | 5-96 | 21 | గొర్రి పెదభిక్షం<br>తండ్రి పెదబొజ్జి | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటపాక<br>తాటాకుల పందిరి<br>తాటాకుల మేకల షెడ్<br>కోళ్లపాక, పశువుల షెడ్ | గొర్రి రాజయ్య | సోలా నాగభూషణం | కూరా రాజమ్మ | గ్రావెల్ రోడ్ | జామ-1<br>సీతాఫలం-1<br>నిమ్మ-2<br>దానిమ్మ-1 |
| 84 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-47 | 22 | కూరా నాగేశ్వరరావు<br>తండ్రి మల్లయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంట షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>పశువుల షెడ్ | గొర్రి సీతయ్య | బండరాళ్లు | ఖాళీస్థలం | కూరా రాజమ్మ | మామిడి-1<br>నిమ్మ-2 |
| 85 | 101/1 | పట్టా భూమి | 5-46 | 23 | కూరా రాజమ్మ<br>భర్త మల్లయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>వంటపాక<br>పశువుల షెడ్<br>మేకల షెడ్ | : | : | కూరా నాగేశ్వరరావు | గొర్రి పెదభిక్షం | మామిడి-2<br>నిమ్మ-1<br>నారింజ-1 |
| 86 | 101/2 | ప్రభుత్వ భూమి | 5-48 | 24 | గొర్రి రాజయ్య<br>తండ్రి బుచ్చయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటపాక<br>తాటాకుల పందిరి | : | గొర్రి పెదభిక్షం | గొర్రి శేఖర్ | గ్రావెల్ రోడ్ | టేకు-1 |
| 87 | 101/2 | ప్రభుత్వ భూమి | 5-89 | 25 | గొర్రి శేఖర్<br>తండ్రి రాజయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పందిరి | : | గొర్రి పెదభిక్షం | గొర్రి సీతయ్య | గొర్రి రాజయ్య | |
| 88 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-49 | 26 | గొర్రి సీతయ్య<br>తండ్రి దూలయ్య | తాటాకుల పాక<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | కూరా నాగేశ్వరరావు | గంట్ల వినోద్ | గొర్రి శేఖర్ | మామిడి-2<br>నిమ్మ-1<br>టేకు-2 |
| 89 | 101/2 | ప్రభుత్వ భూమి | 5-51 | 27 | రావి ముత్తమ్మ<br>భర్త పూర్ణయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మిడియం ముత్తయ్య | దారి | గొర్రి అప్పమ్మ | గ్రావెల్ రోడ్ | చింత-1<br>తాటి-4 |
| 90 | 101/2 | ప్రభుత్వ భూమి | 5-52 | 28 | గొర్రి అప్పమ్మ<br>భర్త సుబ్బయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల వంటషెడ్<br>తాటాకుల పందిరి<br>తాటాకుల ట్రాక్టర్ షెడ్<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల మేకల షెడ్ | గ్రావెల్ రోడ్ | గొర్రి శేఖర్ | ఖాళీస్థలం | మిడియం ముత్తయ్య | జామ-1<br>మామిడి-1<br>సీతాఫలం-3 |
| 91 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-53 | 29 | గొర్రి లక్ష్మయ్య<br>తండ్రి పాపయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | గ్రావెల్ రోడ్ | ఖాళీస్థలం | బొగ్గ రామయ్య | : | చింత-1<br>మామిడి-1 |
| 92 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-54 | 30 | బొగ్గా రామయ్య<br>తండ్రి కన్నయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | ఖాళీస్థలం | బొగ్గ చిన్నబ్బి | గొర్రి వీరమ్మ | ఖాళీస్థలం | |
| 93 | 93/3 | ప్రభుత్వ భూమి | 5-55 | 31 | బొగ్గా చిన్నబ్బి<br>తండ్రి చంద్రయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | బొగ్గ రామయ్య | గంట్ల వినోద్ | గొర్రి వీరమ్మ | | |
| 94 | 93/3 | ప్రభుత్వ భూమి | .. | 32 | గంట్ల వినోద్<br>తండ్రి బాబూరావు | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటపాక | బొగ్గ చిన్నబ్బి | ఖాళీస్థలం | దారా శ్రీను | గొర్రి సీతయ్య | నిమ్మ-1<br>సీతాఫలం-2<br>చింత-1 |
| 95 | 101/3 | పట్టా భూమి | 5-65 | 33 | గొర్రి రాములమ్మ<br>తండ్రి పెదబుజ్జి | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | గొర్రి చిన భిక్షం | గ్రావెల్ రోడ్ | ఖాళీస్థలం | గొర్రి కృష్ణ | నిమ్మ-1 |
| 96 | 101/3 | పట్టా భూమి | 5-66 | 34 | గొర్రి చినభిక్షం<br>తండ్రి పెద్దబొజ్జి | తాటాకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పశువుల షడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పశువుల షెడ్-2<br>తాటాకుల పందిరి | ఖాళీస్థలం | గొర్రి రాములమ్మ | గొర్రి మాలయ్య | ఖాళీస్థలం | |
| 97 | 101/3 | పట్టా భూమి | 5-63 | 35 | గొర్రి మల్లయ్య<br>తండ్రి పాపయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పశువుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల మేకల షెడ్<br>తాటాకుల పందిరి | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | గొర్రి చినభిక్షం | సీతాఫలం-2<br>జామ-1<br>తాటి-1 |
| 98 | 101/3 | పట్టా భూమి | 5-67 | 36 | గొర్రి కృష్ణయ్య<br>తండ్రి బుచ్చయ్య | మంగలూరు పెంకుల ఇల్లుతో కలిపి ప్రహరీగోడ, తాటాకుల వంటషెడ్, తాటాకుల ట్రాక్టర్ షెడ్, సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పశువుల షెడ్<br>తాటాకుల పందిరి | ఖాళీస్థలం | దారి | గొర్రి రాములమ్మ | గొర్రి సారమ్మ | మామిడి-1<br>సీతాఫలం-2<br>నిమ్మ-1<br>టేకు-1<br>బొప్పాయి-3<br>అరటి-2 |
| 99 | 101/3 | పట్టా భూమి | 5-68 | 37 | గొర్రి సారమ్మ<br>భర్త లక్ష్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | దారి | గొర్రి కృష్ణయ్య | బొగ్గ చంద్రయ్య | నిమ్మ-1<br>సీతాఫలం-1<br>చింత-1<br>వేప-1 |
| 100 | 101/2 | ప్రభుత్వ భూమి | 5-50 | 38 | మిడియం మోహన్‌రావు<br>(యమ్.ముత్తయ్య గారి మనవడు) | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | రావి ముత్తమ్మ | గొర్రి అప్పమ్మ | రోడ్ | |
| 101 | 101/2 | ప్రభుత్వ భూమి | 5-88 | 39 | కూరా కామేశ్వరరావు<br>తండ్రి ముత్తయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పందిరి<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | మేడి నాగమణి | కూరా [illegible] | గొర్రి [illegible] | సీతాఫలం-1<br>నిమ్మ-1 |
| 102 | 101/3 | పట్టా భూమి | 5-69 | 50 | బుగ్గా చంద్రయ్య<br>తండ్రి చిన్నయ్య | తాటాకుల ఇల్లు | కూరా సీతమ్మ | ఖాళీస్థలం | బుగ్గ [illegible] | కాలిబాట | నిమ్మ-1<br>సీతాఫలం-1 |
| 103 | 101/3 | పట్టా భూమి | 5-70 | 51 | కూరా సీతమ్మ<br>భర్త తమ్మయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | బుగ్గ చంద్రయ్య | బుగ్గ [illegible] | ఖాళీస్థలం | వేప-1 |
| 104 | 101/1 | పట్టా భూమి | 5-96 | 63 | గొర్రి పెదభిక్షం<br>తండ్రి చినబొజ్జి | మంగలూరు పెంకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల షెడ్ | ఖాళీస్థలం | ఆర్ అండ్ బి రోడ్ | గ్రావెల్ రోడ్ | గొర్రి [illegible] | జామ-3<br>మామిడి-1<br>సీతాఫలం-2<br>నిమ్మ-1<br>ఉసిరి-1<br>చింత-2 |
| 105 | 101/2 | ప్రభుత్వ భూమి | 5-91 | 67 | మేడి వెంకటేశ్వర్లు<br>తండ్రి బాబూరావు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మేడి నాగమణి | [illegible] చంద్రమ్మ | రోడ్ | [illegible] చంద్రమ్మ | సీతాఫలం-2<br>నిమ్మ-1<br>వేప-1 |
| 106 | 101/2 | ప్రభుత్వ భూమి | 5-90 | 68 | మేడి నాగమణి<br>భర్త బాబూరావు | తాటాకుల ఇల్లు | కూరా [illegible] | మేడి వెంకటేశ్వర్లు | రోడ్ | [illegible] చంద్రమ్మ | |
| | నాల్గవ లిస్టు | | | | | | | | | | |
| 107 | 45 | పట్టా | 5-12 | 1 | సోలా ప్రవీణ్<br>తండ్రి రామిరెడ్డి | తాటాకుల ఇల్లు | [illegible] | ఖాళీస్థలం | ఖాళీస్థలం | [illegible] | సీతాఫలం-1 |
| 108 | 45 | పట్టా | 5-11 | 2 | సోలా పోషమ్మ<br>భర్త లేటు రామిరెడ్డి | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పందిరి<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్ | గొర్రి బుచ్చిరాజు | సోలా ప్రవీణ్ | దారి | సీతాఫలం-1<br>జామ-1 |

# 'జగనన్న దోపిడీ గ్యారెంటీ పథకం'

### అయినవారికి దోచిపెట్టటానికి రూల్స్‌కు విరుద్ధంగా 'గ్యారెంటీ' లెటర్లు

### సంస్థలు, వ్యక్తులకు ఎలా ఇస్తున్నారో ఆర్థిక మంత్రి 'బుగ్గన' సమాధానం చెప్పాలి

### మీడియా సమావేశంలో టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్



**అమరావతి, నవంబర్ 19, ప్రభాత వార్త ప్రతినిధి:** ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ జగన్‌రెడ్డి సరికొత్త పథకాలను ప్రకటి స్తున్నారని, తాజాగా ఆ కోవలో 'జగనన్న దోపిడీ గ్యాంరెటీ' పథకానికి తెరతీశారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. అస్మదీయులకు అంటే తనకు నచ్చిన కాంట్రాక్టర్లకు అడ్డగోలుగా ప్రజలసొమ్ము దోచిపెట్టటానికి జగన్‌రెడ్డి రెడీ అయ్యారన్నారు. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో పట్టాభి మీడియాతో మాట్లాడారు. పనులు చేసినా, చేయకపోయినా మెగా ఇంజనీరింగ్ ,పుంగనూరు మంత్రి పెద్దిరెడ్డి కంపెనీ పిఎల్‌ఆర్ లాంటి వాటికి దోచిపెట్టేందుకు ఏకంగా ప్రభుత్వ గ్యారెంటీలు ఇస్తూ దోపిడీ గ్యారెంటీ స్కీమ్‌కు సిఎం తెరతీశారన్నారు. ప్రభుత్వ కాంట్రాక్టులు పొందినవారికి భవిష్యత్‌లో (వచ్చే ఆర్థికసంవత్సరం) ఏ రోజుఎంత చెల్లిస్తామో వివరిస్తూ జగన్‌రెడ్డి సర్కార్‌ముందుగానే గ్యారెంటీ లెటర్స్ ఇస్తోందన్నారు. అలాంటి లెటర్స్ తీసుకున్న కాంట్రాక్టు సంస్థలు, వ్యక్తులు నేరుగా బ్యాంకుల్ని కలిసి, తమకు ఫలానా రోజు ప్రభుత్వం నుంచి ఇంత మొత్తం వస్తుందని చెప్పి రుణాలు తీసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికే పోలవరం పనుల కాంట్రాక్టు పొందిన మెగా ఇంజనీరింగ్ సంస్థకు దోచిపెట్టటానికి జగన్‌రెడ్డి సర్కారు ఏకంగా 7 గ్యారెంటీ లెటర్లు ఇచ్చేసిందన్నారు. **ఏ నిబంధల ప్రకారం మెగా ఇంజనీరింగ్ సంస్థలకు 7 గ్యారెంటీ లెటర్లు ఇచ్చారు?:** మే,8 2024న రూ.56 కోట్ల చెల్లింపునకు సంబంధించి గ్యారెంటీ లెటర్ ఇచ్చారని, అలాగే మే15 2024న మరో రూ.34 కోట్లకు అదేరోజున మరో రూ.66 కోట్లకు, మే 22, 2024న రూ.30,31,34,738లకు గ్యారెంటీ లెటర్ ఇచ్చారన్నారు. అలాగే మే 29న రూ.31 కోట్లకు, ఆగస్టు 28,2024న మరో రూ.35కోట్లకు లెటర్లు ఇచ్చారని పట్టాభి తెలిపారు.. ఈ లెటర్లు తీసుకుని మెగా ఇంజనీరింగ్ సంస్థ నేరుగా రుణాలు ఇవ్వాలని కోరుతూ కెనరా బ్యాంకును సంప్రదించిందని, పైకి కన్పిస్తున్న ఈ 7లెటర్లే అని, ఇంకా తెలియకుండా ఎన్ని ఇచ్చారే తెలియాల్సి ఉందన్నారు. దీనిపై ఆర్థిక మంత్రి బుగ్గన ఏం సమాధానం చెబుతారని తాము అడుగుతున్నామన్నారు. పేదల ఆరోగ్యానికి గ్యారెంటీ ఇవ్వటం లేదని, రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోతున్నా రూ.వెయ్యికోట్లబకాయిలను జగన్ ప్రభుత్వం చెల్లించటం లేదన్నారు. ఈవిధంగా గ్యారెంటీ లెటర్స్ ఇవ్వటం జగనన్న దోపిడీ పథకం కాక మరేమిటి? అని అన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 19, ప్రభాతవార్త:** భారతదేశ మొట్ట మొదటి మహిళా ప్రధాని, స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు అమలాపురం పట్టణంలో ఘనంగా జరిగింది. స్థానిక గోపాల్ బిస్కెట్ కంపెనీ వద్ద పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు పాలొ ్గని ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కామన మాట్లాడుతూ ఇందిరమ్మగా అభివర్ణిస్తూ స్త్రీలు అబలలు కాదు, సబలలు అని నిరూపిస్తూ రాజకీయాల్లో స్త్రీల యొక్క పాత్ర చాలా ప్రాముఖ్యమని దేశానికి ఎన్నో చిరస్థాయి పథకాలను రూపొందించారన్నారు. ఎన్నో విశిష్ట పథకాలను, ఎమర్జెన్సీ పేరుతో అత్యవసర వ్యవహారాలను చేయగలనటువంటి ఏకైక దేశ ప్రధానిగా కొనియాడారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచి జయంతి కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి నెంబర్ యార్లగడ్డ రవీంద్ర, పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ అయితాబత్తుల సుభాషిణి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కుడిపూడి శ్రీనివాస్, రాయుడు వెంకటరమణ, రెడ్డి బాబు, మహబూబ్ షకీలా, జోగి అర్జున్‌రావు, దేవరపల్లి రాజేంద్రబాబు, తోపెల్ల సుబ్రహ్మాణ్యం తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో 13 ఆదివారాలుగా పేదలకు ఉచిన నాన్‌వెజ్ భోజనం



**జగ్గయ్యపేట, నవంబర్ 19, ప్రభాతవార్త :**నిరుపేద కుటుంబాలకు, రెక్కాడితేగాని డొక్కాడని కుటుంబాలకు ఆదివారం నాన్‌వెజ్ భోజనం రుచి చూడాలనే కోరిక ఉంటుందని, వారి కోసం ప్రతి ఆదివారం రకరకాలైన మాంసాహారాన్ని ఉచితంగా ఏర్పాటుచేస్తున్నామని మాజీమున్సిపల్ చైర్మన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) తెలిపారు. గత 12 ఆదివారాలపాటు కొనసాగించిన విధంగానే ఈ 13వ ఆదివారం కూడా టమాటా చికెన్, బిర్యాణీని పేదలకు పంపిణీచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలోనే ఈకార్యక్రమాన్ని చిన్నా కొనసాగిస్తున్నారు. శబరిమల శ్రీఅయ్యప్పస్వామి దీక్షలో వున్నా నిరుపేదల కోసం ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన సేవలు అందించారు.

## మంగళగిరిలో బిసివై కేంద్ర కార్యాలయం

**మంగళగిరి,నవంబర్ 19,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద,బలహీన వర్గాల అభివృద్ధికి ప్రత్యామ్నాయ పార్టీగా బిసివై పార్టీ ఈ ఏడాది జూలై 23వ తేదిన ఆవిర్భావించిందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ అనా న్నరు.ఆదివారం గుంటూరు జిల్లా మంగళగిరి నగరంలో ఏర్పాటుచేసిన బిసివై రాష్ట్ర కార్యాలయాన్ని రామచంద్రయాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగు మాసాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు.

(మిగతా 7వ పేజీలో)

# ఎన్నికల ప్రచారంలో క్రికెట్ ఫీవర్!

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ప్రధాన పార్టీల నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులు వ్యూహ ప్రతి వ్యూహాలతో దూసుకు పోతున్నారు. అభ్యర్థుల మధ్య ప్రచార పోరు నువ్వా నేనా అనే రీతిలో సాగుతోంది. పోలింగ్ తేదీకి సమయం ఇంకా పది రోజులే ఉండటంతో రాజకీయ పార్టీలన్నీ ప్రచారంలో దూకుడు పెంచాయి. ఓ వైపు జోరుగా ఎన్నికల ప్రచారం నడుస్తున్న వేళ మరోవైపు క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఫీవర్ కూడా గట్టిగానే సాగింది. ఆదివారం సెలవు దినం కావడంతో ప్రజలంతా ఇళ్లకే పరిమితమయ్యారు. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అభ్యర్థులు అపార్ట్‌మెంట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నేతలు, కార్యకర్తలు ఓ వైపు ప్రచారంలో పాల్గొంటూనే మరోవైపు క్రికెట్ పైనా ఆసక్తిని కనబరిచారు. అటు అభ్యర్థులు కూడా ప్రచారాన్ని నిర్వహిస్తూనే మధ్య మధ్యలో తమకెంతో ఇష్టమైన క్రికెట్ మ్యాచ్‌ను కూడా వీక్షించారు. అయితే, అటు కార్యకర్తలు ఇటు ఓటర్లలో కూడా క్రికెట్ అభిమానులు ఉండటంతో ప్రచార కార్యక్రమాలకు కూడా క్రికెట్ ఫీవర్ అంటుకుంది. అసలే వరల్డ్ కప్ అందులోనూ భారత్ ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ మ్యాచ్ కావడంతో సమయం ఎప్పుడు దొరికితే అప్పుడు వీక్షిస్తూ ఎంజాయ్ చేశారు. ప్రచారంలో ఏమాత్రం సమయందొరికినా తమ మొబైల్స్‌లో మ్యాచ్‌ను వీక్షించారు.

(6వ పేజీ తరువాయి)

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 109 | 45 | పట్టా | 5-10 | 3 | గొర్రి బుచ్చిరాజు<br>తండ్రి పాపయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | ఖాళీస్థలం | కూరా చలపతిరావు | బొగ్గా నారాయణ | మామిడి-1<br>సీతాఫలం-3 |
| 110 | 45 | పట్టా | 5-117 | 4 | బొగ్గా నారాయణ<br>తండ్రి చిన్నబ్బి | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల షెడ్<br>తాటాకుల పందిరి<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | ఖాళీస్థలం | గొర్రి బుచ్చిరాజు | ఖాళీస్థలం | నిమ్మ-1<br>మామిడి-1<br>మునగ-1 |
| 111 | 45 | పట్టా | 5-8 | 5 | సోలా పాపమ్మ<br>భర్త లేటు భిక్షమయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>ఓపెన్ షెడ్ | రోడ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ప్రసాద్ యాదవ్ | సీతాఫలం-4<br>మామిడి-1<br>రేగు-1<br>టేకు-1<br>కుంకుడు-1<br>తాటి-2 |
| 112 | 45 | పట్టా | 5-9 | 6 | సోలా ప్రసాద్ యాదవ్<br>తండ్రి భిక్షమయ్య | సిమెంటు రేకుల ఇల్లు | దారి | ఖాళీస్థలం | ప్రసాద్ యాదవ్ | ఖాళీస్థలం | సీతాఫలం-1<br>నిమ్మ-1 |
| 113 | 48 | పట్టా | 5-27 | 12 | మానే బుచ్చమ్మ<br>భర్త లేటు గంగరాజు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | ఖాళీస్థలం | గొర్రి ప్రసాద్ | దారిమార్గం | ఖాళీస్థలం | |
| 114 | 45 | పట్టా | 5-14 | 22 | కూరా చలపతిరావు<br>తండ్రి బుచ్చయ్య | మంగలూరు పెంకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల రూమ్<br>సిమెంటు రేకుల షెడ్<br>ప్రహరీగోడ, బోర్‌వెల్, సిమెంటు రేకుల ఇల్లు | దారిమార్గం | కూరా లచ్చమ్మ | దారిమార్గం | గొర్రి బుచ్చిరాజు | మామిడి-2<br>కొబ్బరి-1<br>జామ-1<br>నిమ్మ-1<br>రేగు-2 |
| 115 | 45 | పట్టా | 5-15 | 24 | కూరా లచ్చమ్మ<br>భర్త బుచ్చయ్య | సిమెంటు రేకుల ఇల్లు | కూరా చలపతిరావు | ఖాళీస్థలం | దారిమార్గం | గొర్రి బుచ్చిరాజు | |
| 116 | 48 | పట్టా | 5-22 | 25 | గొర్రి లక్ష్మయ్య<br>తండ్రి దేశయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>పందిరి | రోడ్ దారి | మానే రామకృష్ణ | ఖాళీస్థలం | దారి | జామ-1<br>తాటి-1 |
| 117 | 48 | పట్టా | 5-29 | 26 | మానే ముత్తయ్య<br>తండ్రి రామకృష్ణ | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పందిరి<br>పశువుల షెడ్ | దారి | ఖాళీస్థలం | ఖాళీస్థలం | మానే రామకృష్ణ | సీతాఫలం-1 |
| 118 | 48 | పట్టా | 5-28 | 27 | మానే రామకృష్ణ<br>తండ్రి ముత్తయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పందిరి<br>తాటాకుల పశువుల షెడ్<br>మేకల పాక | దారి | ఖాళీస్థలం | ముత్తయ్య | మానే బుచ్చమ్మ | |
| 119 | 48 | పట్టా | 5-24 | 28 | నాగుల కన్నారావు<br>తండ్రి లేటు చిన్నయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | కాలిబాట | మానే రామకృష్ణ | మానే జోగయ్య | |
| 120 | 48 | పట్టా | 5-23 | 29 | మానే జోగారావు<br>తండ్రి రాజయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>పందిరి | దారి | ఖాళీస్థలం | నాగుల కన్నారావు | కూరా భిక్షం | జామ-1<br>నిమ్మ-1<br>మామిడి-1<br>దానిమ్మ-1<br>సీతాఫలం-3<br>వేప-1 |
| 121 | 48 | పట్టా | 5-25 | 30 | బొగ్గా సీతారామయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల షెడ్<br>తాటాకుల వంటషెడ్ | రోడ్ | మానే జోగయ్య | ఖాళీస్థలం | గొర్రి కన్నయ్య | చింత-1<br>మామిడి-1<br>జామ-1<br>టేకు-2<br>జామాయిల్-2 |
| 122 | 48 | పట్టా | 5-31 | 31 | గొర్రి కన్నయ్య<br>తండ్రి దేవయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల షెడ్<br>తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువులషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | దారి | కూరా భిక్షం | గొర్రి రంగమ్మ | ఖాళీస్థలం | తాటి-1 |
| 123 | 48 | పట్టా | 5-30 | 32 | గొర్రి రంగమ్మ<br>భర్త దేశయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల పందిరి | ఆర్ అండ్ బి రోడ్ | పశువుల పాక | ఖాళీస్థలం | ఖాళీస్థలం | తాటి-3 |
| 124 | 48 | పట్టా | 5-20 | 33 | కూరా సీతమ్మ<br>భర్త నారాయణ | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటపాక | దారి | ఖాళీస్థలం | మానే జోగయ్య | ఖాళీస్థలం | జామ-1<br>మామిడి-2<br>తాటి-3 |
| 125 | 48 | పట్టా | 5-21 | 34 | కూరా భిక్షం<br>తండ్రి నారాయణ | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పాక<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | ఖాళీస్థలం | కూరా సీతమ్మ | రోడ్ | తాటి-3 |
| 126 | | | | 35 | బస్ స్టాండ్ (డిజెర్టడ్) | ఆర్‌సిసి బిల్డింగ్ | | | | | |
| 127 | | | | 36 | కమ్యూనిటి హాల్ | సిమెంటు రేకుల ఇల్లు | | | | | |
| 128 | 45 | పట్టా | | 37 | చర్చ్<br>(గొర్రి నాగమ్మ<br>భర్త మాలయ్య) | సిమెంటు రేకుల ఇల్లు | రోడ్ | ఖాళీస్థలం | కమ్యూనిటీ హాల్ | ఖాళీస్థలం | సీతాఫలం-1<br>సిమలి చెట్టు-1<br>వేప-1 |
| 129 | 45 | పట్టా | 5-19 | 38 | మిడియం మల్లయ్య<br>తండ్రి ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి<br>తాటాకుల ఇల్లు | దారిమార్గం | ఖాళీస్థలం | ఖాళీస్థలం | ఉయికా మాలయ్య | మామిడి-1<br>మునగ-1<br>దానిమ్మ-1 |
| 130 | 45 | పట్టా | 5-18 | 39 | సార్లంక రమణమ్మ<br>భర్త రంగయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్ | ముత్యాల పద్మ | దారిమార్గం | ఖాళీస్థలం | |
| 131 | 45 | పట్టా | 5-17 | 40 | ముత్యాల పద్మ<br>భర్త కృష్ణ | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పందిరి | రో | మిడియం మాలయ్య | ఖాళీస్థలం | దారి | జామ-2<br>నిమ్మ-2<br>మునగ-2<br>మామిడి-2 |
| 132 | 45 | పట్టా | 5-16 | 41 | ఉయికా మల్లయ్య<br>తండ్రి లచ్చయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | దారి | ఖాళీస్థలం | మిడియం మాలయ్య | కూరా చలపతిరావు | మామిడి-1<br>జామ-1<br>తాటి-1 |
| 133 | 45 | పట్టా | 5-13 | 42 | నాగుల రమణమ్మ<br>భర్త సీతారామయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | రోడ్ | కూరా చలపతిరావు | దారి | సోలా ప్రసాద్ | |
| | రామవరంపాడు గ్రామం | | | | | | | | | | |
| 134 | 81/<br>1 | పట్టా<br>భూమి | 5-118 | 43 | పులి బొజ్జి<br>తండ్రి చంద్రయ్య | సిమెంటు రేకుల ఇల్లు-1<br>సిమెంటు రేకుల ఇల్లు-2<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల షెడ్<br>బోర్‌వెల్ | ఖాళీస్థలం | రోడ్ | పులి దూలయ్య | ఖాళీస్థలం | జామ-1 |
| 135 | 71/<br>3 | పట్టా<br>భూమి | 6-72 | 44 | పులి దూలయ్య<br>తండ్రి మూకయ్య | జి. ఐ షీట్ ఇల్లు -1 తో కలిపి ప్రహరీగోడ<br>జి ఐ షీట్ ఇల్లు-2<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>బోర్‌వెల్ | చర్చ్ | రోడ్ | ఖాళీస్థలం | పులి బొజ్జి | |
| 136 | 71/<br>3 | పట్టా<br>భూమి | | 46 | పులి దూలయ్య<br>తండ్రి మూకయ్య | సిమెంటు రేకుల ఇల్లు | పంటభూమి | రోడ్ | పులి కన్నయ్య | ఖాళీస్థలం | |
| 137 | 71/<br>3 | పట్టా<br>భూమి | 6-71 | 47 | పులి కన్నయ్య<br>తండ్రి చంద్రయ్య | సిమెంటు రేకుల ఇల్లుతో కలిపి ప్రహరీగోడ<br>సిమెంటు రేకుల షెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | పంటభూమి | రోడ్ | పులి భైరాగి | చర్చ్ | |
| 138 | 71/<br>3 | పట్టా<br>భూమి | 6-3 | 48 | పులి భైరాగి<br>తండ్రి శంకురు | తాటాకుల ఇల్లు<br>తాటాకుల ధాన్యంపాక<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | రోడ్ | ఖాళీస్థలం | పులి కన్నయ్య | జామ-1<br>వేప-1<br>తాటి-1 |
| 139 | 71/<br>3 | పట్టా<br>భూమి | 6-4 | 49 | వారా శ్రీనుబాబు<br>తండ్రి బాబూరావు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాతరూమ్ | ఖాళీస్థలం | రోడ్ | ఖాళీస్థలం | పులి భైరాగి | |
| 140 | 71/<br>3 | పట్టా<br>భూమి | 6-5 | 50 | శ్యామల వెంకటేశ్వర్లు<br>తండ్రి పుల్లయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకులబాత్‌రూమ్ | ఖాళీస్థలం | సోలా పార్వతమ్మ | శ్యామల శేషారావు | ఖాళీస్థలం | తాటి-2 |
| 141 | 71/<br>1 | ప్రభుత్వ<br>భూమి | 6-6 | 51 | సోలా పార్వతమ్మ<br>భర్త కొండయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | శ్యామల వెంకటేశ్వర్లు | మేకల పాక | శ్యామల జానకమ్మ | ఖాళీస్థలం | జామ-1<br>సీతాఫలం-1<br>రేగు-1 |
| 142 | 71/<br>1 | ప్రభుత్వ<br>భూమి | 6-7 | 52 | శ్యామల జానకమ్మ<br>భర్త పుల్లయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | శ్యామల వెంకటేశ్వర్లు | రోడ్ | శ్యామల శేషారావు | సోలా పార్వతమ్మ | రేగు-1<br>సీతాఫలం-2<br>కుంకుడు-1 |
| 143 | 71/<br>1 | ప్రభుత్వ<br>భూమి | 6-8 | 53 | మేకల గోపాలరావు<br>తండ్రి సత్యం | మంగలూరు పెంకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పశువుల షెడ్ | శ్యామల శేషారావు | రోడ్ | శ్యామల లక్ష్మి | శ్యామల జానకమ్మ | సీతాఫలం-1 |
| 144 | 71/<br>1 | ప్రభుత్వ<br>భూమి | 6-9 | 54 | శ్యామల శేషారావు<br>తండ్రి కన్నయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందరి | శ్యామల వెంకటేశ్వర్లు | మేకల గోపాలరావు | ఖాళీస్థలం | శ్యామల జానకమ్మ | |
| 145 | 71/<br>1 | ప్రభుత్వ<br>భూమి | 6-9 | 55 | గోపాల పైదమ్మ<br>భర్త కోటేష్ | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పశువుల షెడ్ | ఖాళీస్థలం | శ్యామల శేషారావు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | రేగు-1<br>జామ-1<br>నిమ్మ-1<br>ఫిగ్-1<br>జామాయిల్-1<br>కుంకుడు-1 |
| 146 | 71/<br>1 | ప్రభుత్వ<br>భూమి | 6-12 | 56 | శ్యామల లక్ష్మమ్మ<br>భర్త ముత్తయ్య | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్ | కుంజా నగేష్ | మేకల గోపాలరావు | కుంకుడు-1 |
| 147 | 71/<br>1 | ప్రభుత్వ<br>భూమి | 6-10 | 57 | శ్యామల గంగరాజు<br>తండ్రి ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | శ్యామల సంధ్యారాణి | శ్యామల లక్ష్మమ్మ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | నిమ్మ-1<br>చింత-1 |
| 148 | 71/<br>1 | ప్రభుత్వ<br>భూమి | 6-11 | 58 | శ్యామల సంధ్యారాణి<br>భర్త లేటు కృష్ణ | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | శ్యామల గంగరాజు | ఖాళీస్థలం | ఖాళీస్థలం | సీతాఫలం-1<br>తాటి-9 |
| 149 | 70/<br>5 | పట్టా<br>భూమి | 6-13 | 59 | కుంజా నాగేశ్వరరావు<br>తండ్రి ముత్తయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | ఖాళీస్థలం | రోడ్ | సరియం కృష్ణ | శ్యామల లక్ష్మమ్మ | చింత-1<br>నిమ్మ-1<br>సీతాఫలం-1<br>రేగు-1<br>మామిడి-1 |
| 150 | 70/<br>5 | పట్టా<br>భూమి | 6-16 | 60 | సరియం కృష్ణ<br>తండ్రి లక్ష్మయ్య | తాటాకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | నాగుల సతీష్ | రోడ్ | స్కూల్ | దారి | సీతాఫలం-2<br>నిమ్మ-1 |
| 151 | 70/<br>5 | పట్టా<br>భూమి | 6-15 | 61 | నాగుల సతీష్<br>తండ్రి కన్నారావు | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>రేకుల పందిరి | ఖాళీస్థలం | దారిమార్గం | స్కూల్ | ఖాళీస్థలం | మామిడి-1<br>జామ-1<br>కొబ్బరి-1 |
| 152 | 70/<br>5 | పట్టా<br>భూమి | | 62 | అంగన్‌వాడి రేషన్ షాపు<br>(జి.పి.యస్. స్కూల్) | ఆర్‌సిసి బిల్డింగ్స్-3<br>సిమెంటు రేకుల షెడ్స్-2 | ఖాళీస్థలం | రోడ్ | కుంజా రాముడు | సరియం కృష్ణ | మామిడి-2<br>జామ-6<br>నేరేడు-1<br>దానిమ్మ-1<br>రేగు-2 |
| 153 | 70/<br>5 | పట్టా<br>భూమి | 6-17 | 63 | కుంజా చినరాముడు<br>తండ్రి కన్నయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల పందిరి<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>పెంకులషెడ్<br>తాటాకుల వంటషెడ్ | ఖాళీస్థలం | రోడ్ | ఖాళీస్థలం | స్కూల్ | జామ-1<br>దానిమ్మ-2<br>చింత-1<br>సీతాఫలం-3<br>నిమ్మ-2<br>జామాయిల్-4<br>టేకు-2<br>తాటి-10 |
| 154 | 70/<br>5 | పట్టా<br>భూమి | 6-23 | 64 | సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి<br>తండ్రి సుబ్బారెడ్డి | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల షెడ్<br>సిమెంటు రేకుల రైస్‌మిల్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | రోడ్ | మానే బాబూరావు | కుంజా రాముడు | |
| 155 | 70/<br>5 | పట్టా<br>భూమి | 6-24 | 65 | సోలా మల్లిఖార్జునరావు<br>తండ్రి పెంకన్న | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మానే సునీల్ | రోడ్ | దారిమార్గం | సోలా శేషమ్మ | సీతాఫలం-1 |
| 156 | 70/<br>5 | పట్టా<br>భూమి | 6-25 | 66 | సోలా శేషమ్మ<br>భర్త పెంకన్న | తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్ | మల్లిఖార్జున్ | ఖాళీస్థలం | |
| 157 | 70/<br>5 | పట్టా<br>భూమి | 6-31 | 91 | మానే సునీల్<br>తండ్రి లక్ష్మయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>తాటాకుల వంటషెడ్<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | మానే వెంకటయ్య | సోలా మల్లిఖార్జున్ | దారిమార్గం | ఖాళీస్థలం | |
| 158 | 70/<br>5 | పట్టా<br>భూమి | 6-26 | 92 | మానే చినవెంకటయ్య<br>తండ్రి పుల్లయ్య | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్<br>తాటాకుల ఇల్లు | ఖాళీస్థలం | మానే సునీల్ | దారిమార్గం | ఖాళీస్థలం | |
| 159 | 70/<br>2 | పట్టా<br>భూమి | 6-32 | 93 | జిన్నె పుల్లమ్మ<br>భర్త లేటు గంగరాజు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల పందిరి | ఖాళీస్థలం | దారిమార్గం | జిన్నె నరసింహా రావు | దారిమార్గం | |
| 160 | 70/<br>2 | పట్టా<br>భూమి | 6-33 | 94 | జిన్నె నరసింహారావు<br>తండ్రి గంగరాజు | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | దారిమార్గం | ఖాళీస్థలం | జిన్నె పుల్లమ్మ | |
| 161 | 70/<br>2 | పట్టా<br>భూమి | 6-60 | 95 | సున్నం చిన్నక్క<br>భర్త బాబూరావు | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | రోడ్ | దారిమార్గం | దారిమార్గం | |
| 162 | 70/<br>2 | పట్టా<br>భూమి | 6-36 | 96 | పైదా చంద్రమ్మ<br>తండ్రి సుబ్బయ్య | సిమెంటు రేకుల ఇల్లు | ఖాళీస్థలం | రోడ్ | ఖాళీస్థలం | దారిమార్గం | |
| 163 | 70/<br>2 | పట్టా<br>భూమి | 6-34 | 97 | చెంబు నరసింహారావు<br>తండ్రి సత్యం | సిమెంటు రేకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>తాటాకుల వంటషెడ్ | ఖాళీస్థలం | రోడ్ | సోలా రామారావు | ఖాళీస్థలం | |
| 164 | 70/<br>2 | పట్టా<br>భూమి | 7-155 | 98 | మానే రామకృష్ణ<br>తండ్రి లాలయ్య | మంగలూరు పెంకుల ఇల్లు<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్<br>సిమెంటు రేకుల షెడ్ | ఖాళీస్థలం | రోడ్ | జిన్నె నాగేశ్వరరావు | రోడ్ | సపోట-1<br>ఉసిరి-1<br>సీతాఫలం-3<br>నిమ్మ-1 |
| 165 | 75 | పట్టా<br>భూమి | .. | 101 | సున్నం పెంకయ్య<br>తండ్రి రామిశెట్టి | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పాక | నాగేశ్వరరావు | ఖాళీస్థలం | రోడ్ | ఖాళీస్థలం | |
| 166 | 72 | పట్టా<br>భూమి | 6-114 | 102 | మడకం ఉంగయ్య<br>తండ్రి రామయ్య | తాటాకుల ఇల్లు<br>తాటాకుల పాక<br>సిమెంటు రేకుల బాత్‌రూమ్ | ఖాళీస్థలం | ఖాళీస్థలం | జామాయిల్ తోట | రోడ్ | నిమ్మ-1<br>చింత-1<br>కొబ్బరి-1 |

పైన తెలిపిన రూఢీ ప్రకటన నిమిత్తం వచ్చిన అభ్యంతరములు అన్నియూ పరిశీలించిన పిదప 2013 వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ,పునరావసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టం 30/2013.

బొగ్గుగనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరుభూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వట గాని తొలగించుట గాని చేయివలెను.

పునరావాస మరియు పునఃస్థాపన ప్రతిపాదన ఉత్తర్వులు దీనికి జతపరచడమైనది.

ఈ భూముల ప్లాన్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, వి. ఆర్. పురం యూనిట్, చింతూరు నందు ఉంచడమైనది. దానిని ఈ కార్యాలయపు పనివేళలలో ఏ సమయంలోనైనా తనిఖీ చేసుకోవచ్చును.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

# హైదరాబాద్‌లో రూ.97.30 లక్షల హవాలా నగదు పట్టివేత




టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడిన హవాలా డబ్బుతో నిందితులు

**హైదరాబాద్, నవంబర్ 19, ప్రభాతవార్త:**రాష్ట్రంలో ఎన్నికల వేళ హవాలా నగదు, అక్రమ నగదు తరలింపు ఆగడం లేదు. పోలీసులు వరుసగా దాడులు చేస్తూ పదుల కోట్ల రూపాయల నగదును పట్టుకుంటున్నా మరికొందరు భారీ నగదుతో దొరికిపోతూనే వున్నారు. ఈ క్రమంలో ఆదివారం నాడు పంజగుట్ట వద్ద ఇన్నోవా కారులో 97.30 లక్షల రూపాయల హవాలా నగదును తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డి సిపి నికితా పంత్ మీడియాకు వెల్లడించారు. వరంగల్‌కు చెందిన మండ అనిల్ గౌడ్ (31), శివార్లలోని బోడుప్పల్‌లో వుంటూ హైదరాబాద్‌కు చెందిన సివిల్ కాంట్రాక్టర్ రాజు వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనితో పాటు మహబూబాబాద్‌కు చెందిన ఆర్పుల రవి (35) అనే వ్యక్తి కూడా డ్రైవర్‌గా వున్నాడు. తన యజమాని ఆదేశాల మేరకు అనిల్ గౌడ్, రవిలు ఆదివారం ఉదయం సోమాజిగూడలో గల తిరుమల్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన కార్యాలయం నుంచి 97.30 లక్షల రూపాయలను తీసుకుని, దానిని ఇన్నోవా కారు (నంబర్ ఎపి 28 సిఎ 1189)లో భద్రంగా దాచివుంచారు. అనంతరం ఈ నగదును హనుమకొండలోని తిరుమల్ రెడ్డి కార్యాలయానికి తరలి స్తుండగా పంజాగుట్ట వద్ద ఉదయం పది గంటల సమయంలో ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి నేతృత్వంలోని పోలీసులు వాహనాల తనిఖీ చేస్తు ఒడగా అనిల్ గౌడ్, రవిలు ప్రయాణిస్తున్న కారు వేగంగా వెళ్లడం గమనించారు. అనంతరం ఈ కారును ఆపి సోదా చేయగా 97.30 లక్షల రూపాయల నగదు వుంది. ఈ నగదుకు సంబంధించి అనిల్ గౌడ్, రవి ఎలాంటి సమాధానం చెప్పలేక పోయారు. పత్రాలు కూడా చూపలేక పోయారు. తాము ఎవరి దగ్గర పనిచేస్తున్నామనే విషయాన్ని చెప్పడంతో పాటు ఈ నగదు ఎక్కడ తీసుకుంది...? ఎక్కడకు తరలిస్తు న్నదీ... వివరించారు. అయితే ఈ నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు లేక పోవడ ంతో హవాలా నగదుగా పోలీసులు తేల్చి దానిని జప్తు చేశారు. పట్టుబడ్డ నగదును ఐటి శాఖకు అప్పగించి. ఈ కేసు తదుపరి విచారణ కోసం నిందితులను,కారును పంజాగుట్ట పోలీసులకు అప్పగించారు.

# విద్యుత్ సరఫరా ఒప్పందాలు పొడిగింపు

## పాత జెన్‌కోలకే మరోసారి అవకాశం

## దీర్ఘకాలిక అగ్రిమెంట్ల గడువు 11 నెలల పెంపు

## ఇండియన్ ఎనర్జి ఎక్ఛేంజ్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త** విద్యుత్ సరఫరా చేసే విషయంలో పాత కంపెనీలకే ఇండియన్ ఎనర్జీ ఎక్స్చేంజ్ ప్రాధాన్యతనిచ్చింది. దేశంలోని మూడు విద్యుత్ ఎక్స్చేంజీలలో ఒకటైన ఇండియన్ ఎనర్జీ ఎక్స్చేంజ్ వచ్చే ఏడాది నుండి ప్రస్తుతం ఒప్పందాలు చేసుకుంటున్న విధంగా మూడు నెలలకు బదులుగా 11 నెలల వరకూ దీర్ఘకాలిక ఒప్పందాలను (ఎల్‌డిసిలు) అందించాలని యోచిస్తోంది. ఇందుకు గాను విద్యుత్ పంపిణీ కోసం ఆటోమేటెడ్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌ను అందించేందుకు ఉద్దేశించిన ప్రముఖ శక్తి మార్పిడి సంస్థ ఇండియన్ ఎనర్జీ ఎక్స్చేంజ్ కీలక నిర్ణయం తీసుకుంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (సిఇఆర్‌సి) ఆమోదానికి లోబడి 2024 జనవరి నాటికి 11 నెలల వరకూ దీర్ఘకాలిక ఒప్పందాలను ప్రారంభించనుంది. ఇప్పటికే చేసుకున్న దీర్ఘకాలిక ఒప్పందాల గడువును పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త కాంట్రాక్టులకు సంబంధించి ప్రస్తుతం మూడు నెలల కాంట్రాక్టుల మాదిరిగా కాకుండా పాత పంపిణీ సంస్థల ఒప్పందాలను పొడిగించడం ద్వారా విద్యుత్ ఉత్పత్తిని సమర్థవంతంగా నిర్వహించడం, అందుకు అనుగుణంగా ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్లేందుకు సహాయపడతాయని భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే కరెంట్ సరఫరా చేసే విషయమై విద్యుత్ ఉత్పత్తి సంస్థలతో (జెన్‌కోలు) చేసిన అగ్రిమెంట్ల కాలపరిమితిని మరో 11 నెలల పాటు పొడిగిస్తూ తాజాగా ఇండియన్ ఎనర్జీ ఎక్స్చేంజ్ పొడిగించింది. ఈ పొడిగింపు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కమ్‌లు) వారి కాలానుగుణంగా స్థాని కంగా కరెంటుకు ఉన్న డిమాండ్‌ను తీర్చడానికి అనుగుణంగా విద్యుత్ సేకరణను సమర్థ వంతంగా చేసే వీలుం టుందని ఈ సంద ర్భంగా వెల్లడించింది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ప్రమాణాల ప్రకారం ఒక సంవత్సరం వరకూ ఉండే ఒప్పందాలను స్వల్పకాలికంగా పరిగణించ బడతాయని పేర్కొంది. అయితే నిబంధనలకు ముందు ఇటువంటి ఒప్పందాలు 90 రోజులకూ అనుమతించబడ్డాయి. ఇది స్వల్పకాలిక మార్కెట్ నుండి ఎక్కువ కాలం పాటు విద్యుత్ సేకరణను పరిమితం చేస్తుందని ఇండియన్ ఎనర్జీ ఎక్స్చేంజ్ తెలిపింది. గత ఏడాది జూన్ 27వ తేదీ నుండి 90 రోజుల ఒప్పందాలను ఇండియన్ ఎనర్జీ ఎక్స్చేంజీ ప్రారంభించగా, మరో రెండు ఎక్స్చేంజ్‌లు హిందుస్థాన్ పవర్ ఎక్స్చేంజ్, పవర్ ఎక్స్చేంజ్ ఇండియా లిమిటెడ్ కూడా ఇలాంటి ఒప్పందాలను అందించడం మొదలు పెట్టాయి. అయితే అధిక బొగ్గు ధరల కారణంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలు తాము చేసుకున్న ఒప్పందాల ప్రకారం కరెంటు సరఫరా చేయడంలో విఫలమయ్యాయి. అలాగే ద్వైపాక్షిక ఒప్పందాలుగా పిలవబడే ఇలాంటి కాంట్రాక్టులు, డిస్కంల ద్వారా స్వల్పకాలిక విద్యుత్ సేకరణకు వేదిక అయిన ప్రభుత్వ డిస్కవరీ ఆఫ్ ఎఫిషియెంట్ ఎలక్ట్రిసిటీప్రైస్(డీఈపీ)పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. దాదాపు 50బిలియన్ యూనిట్ల (బియు) కాంట్రాక్టులు ఈ పోర్టల్‌లో అందుబాటులో ఉంచాయి. అయితే సాధారణంగా చల్లని వాతావరణం నెలకొనే సెప్టెంబరు, అక్టోబరులో దేశ వ్యాప్తంగా విద్యుత్ వినియోగం పెరగడంతో ఏక్స్చేంజ్‌లలో దీర్ఘకాలిక ఒప్పందాలకు డిమాండ్‌బాగాపెరిగింది. ఈ నేపథ్యం లో జెన్‌కోల ఒప్పందాలను 11 నెలలకు పొడిగిస్తూ సెంట్రల్ ఎలక్ట్రిసిటీఎక్స్చేంజ్ ఈనిర్ణయాన్ని తీసుకున్నట్లు వెల్లడించింది.

# అమ్మవారి దర్శినానికి పోటెత్తిన భక్తులు



## ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదం

పాడేరు, నవంబర్19, ప్రభాతవార్త: పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం ప్రాంగణం ఆలయంలోపట భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ప్రసాదాన్ని పంపిణీ చేసారు. అలాగే మధ్యాహ్నం అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు మణికంఠ అన్నదాన ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి శ్రీనివాస్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు ముకు ంధరావు, సిద్దినాతి కొండలరావు, కారందేముడు అన్న ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో సభ్యులు కొట్టగుల్లి రామారావు, ఉప్పల వెంకటరత్నం, సిద్దినాతి కొండలరావు తదితరులు భక్తులకు ఏర్పాట్లు చేసారు.

# అమ్మవారిని దర్శించుకున్న మైనార్టీసెల్ జిల్లాఅధ్యక్షులు

## ఎండిఖాన్, క్లస్టర్ఇన్‌చార్జి హరి



పాడేరు, నవంబర్ 19, ప్రభాతవార్త: ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొం దమ్మఅమ్మవారిని తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం.డి.ఖాన్, కాకినాడ రూరల్ టిడిపి సమన్వయకర్త సరిదే నాగ హరినాథ్(హరి) ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారి పేరిట ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి తీర్ధ ప్రసాదాన్ని అందజేసారు. అనంతరం ఇటీవల కత్తిపూడి జాతీయ రహదారిపై మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి కారు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడటంతో కుమ్మరి పుట్టులో ఉన్న ఈశ్వరి నివాసానికి వెళ్లి పరామర్శించి ప్రమాదం జరిగిన తీరును అడిగితెలుసుకున్నారు.

# అల్లూరి జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్‌కు కార్యాలయం కేటాయింపు

## కార్యాలయం కేటాయించిన జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ - హర్షం వ్యక్తం చేసిన రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్



పాడేరు, నవంబర్ 19, ప్రభాతవార్త: అల్లూరిసీతారామరాజు జిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ కు జిల్లా కార్యా లయం కేటాయిం చడం పట్ల జిల్లా కలెక్టర్ సుమిత్‌కు మార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు చిన్నికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వంజంగి త్రినాధనాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. తిరుపతిలో జరుగుతునన్న రాష్ట్రరె వెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ కార్యవర్గ సమావేశంలో జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా సంగమం నిర్వహణకు భూమిపూజ



జగదాంబ, నవంబర్ 19, ప్రభాతవార్త

శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్టు, శ్రీ అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ సం యుక్త నిర్వహణలో ఈనెల 24,25,26 తేదీల్లో మద్దిలపాలెం ఎయు గ్రౌండ్‌లో జరగనున్న 'అయ్యప్ప మహా సంగమం'కార్యక్రమం నిర్వహ ణకు ఆదివారం భూమి పూజ జరిగింది. పూర్ణ పుష్కల అయ్యప్ప సేవా ట్రస్టు చైర్మన్ డా.పైలా ఆదిమోహన్‌రెడ్డి అయ్యప్ప మహా సంగమం కోర్‌కమిటి చైర్మన్ ఎం.కృష్ణయ్య, ట్రస్టు ప్రెసిడెం ట్ బి. నాగేశ్వరరావు, ఇతర కోర్‌కమిటి సభ్యులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎయు గ్రౌండ్‌లో శబరిమలను తలపించేలా సెట్టింగ్‌లు ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు, హోమాలు, ఆధ్యాత్మిక కార్యక్ర మాలు నిర్వహించనున్నారు. వేలాదిగా వచ్చే అయ్యప్ప భక్తులకు ఇబ్బందికలగకుఉండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# నూకాలమ్మ దేవతకు చీరను బహుకరించిన మాజీ యంపి

రాజవొమ్మంగి, నవంబరు 19, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి గ్రామంలో గల నూకాలమ్మ తల్లికి అరకు మాజీ యంపి కొత్తపల్లి గీత చీరను ఆదివారం బహుకరించినట్లు ఆలయకమిటీవారు తెలిపారు.

# రాజవొమ్మంగి జెడ్‌పిటిసిని పరామర్శించి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు



రాజవొమ్మంగి, నవంబరు 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి ఇటీవల శస్త్రచికిత్స ను చేయించుకుని ఆసుపత్రిని నుండి వచ్చి జెడ్డంగిలో ఇంటి వద్ధే ఉన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలు 18 తేదీన పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గొము వెంకటలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, తోట రాజేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ పాల్గొన్నారు.

వార్త
రిపోర్టర్లు కావలెను
విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.
అభ్యర్థులకు కావలసిన అర్హతలు
— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన
రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు
అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం, వై.రామవరం, మారేడుమిల్లి
అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.
'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

# భారత రత్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 105వ జయంతి

## నివాలలు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కశింకోట, నవంబరు 19 ప్రభాతవార్త

ఆదివారం కశింకోట గ్రామంలో జిల్లా కార్యదర్శి కత్తెర శ్రీధర్ ఆధ్వర్యంలో మార్కెట్ దగ్గర ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి అనంతరం ఇందిరా గాంధీ దేశానికి చెందిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మలపు రెడ్డి కోటేశ్వర రావు, కాళ్ళ సత్యనారాయణ, సత్యనారాయణ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సేనాపతి ఈశ్వర్ రావు(రాజు) జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కట్టమూరి నూక అప్పారావు, కశింకోట మండల బీసీ సెల్ నాయకులు మాడేపు నాయుడు, వాయిబోయిన రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రందాలయ వారోత్సవాల్లో మహిల దిరోత్సవం



కశింకోట, నవంబరు 19 ప్రభాతవార్త

కాళ్లపాలెం శాఖ గ్రంధాలయం నందు 56వ గ్రందజాలయ వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు వారోత్సవాల్లో మహిళా దినోత్సవ సందర్భంగా ముందుగా అంబేద్కర్ గురుకులు పాఠశాల ప్రిన్సిపల్ జి.గ్రేసి మరియు అంబేద్కర్ గురుకుల పాఠశాల గ్రంధాలయ అధికారిని ఎం భారతి ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమా లలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సీనియర్స్ జూనియర్స్ విభాగంలో బాలికులకు మ్యూజికల్ చైర్స్ మరియు ముగ్గుల పోటీలు మరియు డాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుమ్మడి రమేష్ కుమార్, ఎం.హరినాదజ్, చిన్ని భాస్కర్ రావు మరియు పాఠకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంతయు గ్రందజాలయ అధికారి కె.జగన్నాదజం ఆధ్వర్యంలో జరిగింది.

# తాళ్లపాలెంలో టీడాపి జనసేన గుంతల రెడ్లపై నిరసన



కశింకోట, నవంబరు 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో రోడ్లపై గంతలు పూడ్చలేని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేష్ ను దేశంలోనే ప్రథమ స్థానంలో నిల బెట్టామని చెప్పడం హాస్యాస్పదం అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపి ఇంచార్జి జనసేన ఇంచార్జి పరుచూరి భాస్కరరావు ఎద్దేవా చేశారు. ఈ రోజు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు కశింకోట మండలం తాళ్ళపాలెం గ్రామంలో తాళ్లపాలెం నిర్సీ పట్నం రోడ్డుపై వారు బైఠాయించారు. గుంతలు పడిన రోడ్లులో నల్ల కళ్లద్దాలు పెట్టుకొని మంత్రి గుడివాడ అమర్నాదజ్ దొంగలు లాగా తిరుగుతున్నారు అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాయల మురళి, ఉగ్గిన రమణమూర్తి, వేగి కృష్ణా, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, ఒమ్మి సత్తిబాబు, మజ్జి నిరంజన్ కుమార్, పచ్చికూర రాము, ఎంపీటీసి లు నాయుడు, షేక్ దరా, నైనం శెట్టి రమణ రావు, రమేష్, సీరం వెంకట లక్ష్మి ఎమ్.ఎస్.ఎన్, జనసేన నాయకులు పావాడ కామరాజు, మంగా ఈశ్వర్, బుద్ది రెడ్డి మోహన్, కర్రి గోవిందు, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూలగ్రామాల్లో 'బాబుషూరిటి..భవిష్యత్‌గ్యారంటి'

కొయ్యూరు, నవంబర్19, ప్రభాతవార్త

ఆదివారం మండలంలోని మారు మూల బూదరాళ్ల పంచాయితీ కుసు కూరు, పోకల పాలెం, గరిమండ గ్రామాల్లో మాజీఎమ్మెల్యే, పాడేరు టిడిపి ఇన్‌ఛార్జి గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు టిడిపినేతలు 'బాబు షూరిటి.. భవిష్యత్ గ్యారంటి' కార్య క్రమం నిర్వహించారు. అలాగే స్థానిక సమస్యలను అడిగితెలు సుకున్న నేతలు టిడిపి అధికారంలోనికి వస్తే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీఇచ్చారు. అలాగే టిడిపి అధికారంలోనికి వస్తే అమలుచేయబోయే మేనిఫెస్టోను ఇంటింటికివెళ్లి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపినేత తొటదొరబాబు, కూనిశెట్టిచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# బిగ్‌స్క్రీన్..ఎక్కడచూసినా ఇదే'సీన్'..!



## మండలంలోని వరల్డ్‌కప్ సందడే సందడి

కొయ్యూరు, నవంబర్19, ప్రభాతవార్త

ఆదివారం మండలంలో ఏ గ్రామంలోచూసినా వరల్డ్‌కప్ సందడి కనిపించింది. యువత బిగ్‌స్క్రీన్‌లు ఏర్పాటుచేసు కునిమరీ క్రికెట్‌ను వీక్షించారు. భారత్, ఆస్ట్రేలియాలో ఎవరు విజేతగా నిలుస్తారోనంటూ క్రికెట్ అభిమానులేకాక సాధారణప్రజలు కూడా ఆసక్తిగా చర్చించుకోవడం జరిగింది. కొంతమంది అభిమానులు ముందురోజునుండే స్క్రీన్‌ల ఏర్పాటుతో సందడిసందడిగా కనిపించారు. మండలంలోని బాలారంలో ఎఎస్ఆర్ చిల్డ్రన్స్ పార్కువద్ద అప్పన ఆనంద్, గాదిరాజులక్ష్మీరాజ్ తదితరులు బిగ్‌స్క్రీన్ ఏర్పాటుచేసి, క్రికెట్ సమయం వరకు వాలీబాల్‌పోటీలు నిర్వహించి సందడిచేసారు. అలాగే మండలకేంద్రమైన రాజేంద్రపాలెం సూపర్‌బజార్‌వద్ద, శింగవరంలోనూ, తదితర గ్రామాల్లో క్రికెట్‌అభిమానులు బిగ్‌స్క్రీన్‌లు ఏర్పాటుచేసి ఫైనల్‌ను వీక్షించారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో ఆరోరోజు మహిళ దినోత్సవం



చోడవరం, నవంబరు 19, ప్రభాతవార్త

చోడవరం శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం మహిళ దినోత్స వం సందర భంగా గ్రంథాలయంలో ఎంఈవో జయలక్ష్మి, ఎంపీపీ గాడి కాసులమ్మ మరియు మహాత్మా జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గుకుల పాఠశాల ఉపాధ్యా యులు ఇంగ్లీష్ టీచర్ విచ్చేసి ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి ఊలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం విద్యార్థిని లను ఉద్దేశించి ఎంఈవో, ఎంపీపీ ఇంగ్లీస్ టీచర్ సరోజ తమ అమూ ల్యమైన సందేశాన్ని వినిపించారు. నేటి సమాజంలో ఆడపిల్లలు ఎంత జాగ్రత్తగా వుండాలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కోసం చెప్పారు. కార్యక్రమంలో గ్రంథాలయం పాఠకులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ నెల 20న ముగింపు వేడుకులను అందరూ ఆహ్వానితులేనని గ్రంథాలయాధికారిణి జి.తిరుమల కుమారి తెలిపారు.

# చీడికాడ గ్రంథాలయంలో ఘనంగా మహిళ దినోత్సవం



చోడవరం, నవంబరు 19, ప్రభాతవార్త

చోడవరం మండలం చీడికాడ గ్రంథాలయంలో కూడా 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మహిళ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీర్గీయ ఇందిరగాంధీ జయంతి సందర్భంగా వారి జీవిత విశేషాలు మహిళలకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు పాటల పోటీ, డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాంచ్ పోస్టుమాష్టర్ పీ.అనూష, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో వరల్డ్‌కప్ క్రికెట్ వీక్షణలో యువకులు



రాజవొమ్మంగి, నవంబరు 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆదివారం ఆస్ట్రేలియా భారత్ మద్య జరిగిన వరల్డ్‌కప్ క్రికెట్ పోటీ వీక్షణలో యువకులు నిమగ్నమైనారు. రాజవొమ్మంగి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణలో మండల జనసేన అద్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు ఆద్వర్యంలో బారీ స్కీన్‌ను ఏర్పాటు చేసారు.

# బడదనాంపల్లి యువకులు క్రీడా సామాగ్రిని అందించిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే



రాజవొమ్మంగి, నవంబరు 19, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీలో 18 తేదీన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, రంపచోడ వరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిలు బడదనాంపల్లి, చినరెల్లంగిపాడు గ్రామ యువకులకు వాలీబాల్ కిట్లు, క్రికెట్ బ్యాట్లను అందించారు. క్రీడలు వలన ఆరోగ్యంతో బాటు అనేక ఉద్యోగాల్లో ఎంపికకు క్రీడాప్రతిభ దోహదపడుతుందని ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్ అన్నారు, ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, యంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మి, కనిగిరి గంగదుర్గ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, ఆగూరి శుభలక్ష్మి, తొంటా ఆదిరాజు, చీడి శివ, వైసిపి నాయకులు అధికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, చీడిపల్లి అప్పారావు, చీడిపల్లి శాంతకుమారి, కమిలి నాగశేషు, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్, సప్పా ప్రసాద్, వెల్లం రాంబాబు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# వివేకానందలో వీరవనిత ఝాన్సీలక్ష్మిబాయి జయంతి వేడుకలు



జగదాంబ, నవంబర్ 19, ప్రభాతవార్త

భ్రారతదేశ స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న వీరవనిత ఝాన్సీ లక్ష్మిభాయి జయంతి వేడుకలు వివేకా నంద సంస్థలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్ జహీర్ అహ్మద్ హాజరై ఝాన్సీ లక్ష్మిభాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. 1857లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వతంత్ర పోరాటంలోపాల్గొన్న ముఖ్యులలో వీరవనిత ఝా న్సీలక్ష్మిభాయి ఒకరని కొనియాడారు. వీరవనిత జీవిత విశేషాలను భావితరాలకు తెలియచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేవల్ డాక్‌యార్డ్ లో 3డీ ప్రింటింగ్ ప్రారంభం



విశాఖసిటీ నవంబర్ 19, ప్రభాతవార్త

నేవల్ డాక్‌యార్డులో లేజర్ బెడ్ ఫ్యూజన్ టెక్నాలజీతో కూడిన అత్యాధునిక 3 డీ ప్రింటింగ్ ను ఎఫ్ఎమ్ జగదీష్ ప్రారంభించారు. ఆర్ఏడీఎమ్, ఆర్.విజయ్‌శేఖర్ , ఎన్ఎమ్,ఏఎస్‌డీ సమక్ష ంలో కొత్త ప్రింటింగ్ సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఈ ప్రింటర్‌లో 22 విభిన్న మెటాలిక్ భాగాలను ప్రింట్ చేయగలదు.

# భారత నౌకాదళం ఆధ్వర్యంలో వైద్య శిబిరం



విశాఖసిటీ నవంబర్ 19, ప్రభాతవార్త

నేవీ డే ఉత్సవాలలో భాగంగా చేపల ఉప్పాడ గ్రామంలో హెచ్‌క్యూ ఈఎన్‌సి ఆధ్వర్యంలో ఐఎన్‌హె చ్ఎస్ కళ్యాణి మల్టీ స్పెషాలిటీ మెడికల్ క్యాంపును నిర్వహించింది. సర్గ్ సీడీఆర్ ఊమెన్ నైనాన్ నేతృత్వంలోని శిబిరంలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వృద్ధాశ్రమంలో వైద్యాధికారులు ,మెడిసిన్ సర్జరీ, గైనకాలజీ , పిడీయాట్రిక్స్, ఈఎన్‌టి, ఐ, స్కిన్, డెంటల్ స్పెషలిస్ట్ లు 316 మంది పాల్గొన్నారు. ఐఎన్‌హెచ్ఎస్ కళ్యాణి , ఎస్‌హెచ్‌ఓ వైజాగ్ కు చెందిన నిపుణులైన ఓఆర్‌టి ,హెల్త్ ఇన్‌స్పెక్టర్ లు పాఠశాల పిల్లలు పెద్దలకు శిక్షణ స్థానిక వ్యాధులపై అవగాహన కల్పించారు.

# ఐఎన్ఎస్ డేగాను సందర్శించిన విద్యార్థులు



విశాఖసిటీ నవంబర్ 19, ప్రభాతవార్త

నేవీ డే వేడుకల్లో భాగంగా నగరంలో పలుపాఠశాలలు నుంఇ 250 మంది విద్యార్థులు నావల్ ఎయిర్ స్టేషన్ ఐఎన్ఎస్ డేగాను సందర్శం చారు. ఏరియల్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషను ప్రదర్శించి వారికి నావల్ సిబ్బంది వివరించారు.చేతక్ హెలికాప్టర్ యొక్క ప్రదర్శన కు పిల్లలకు మరెంత ఉత్సాహాన్ని ఇచ్చింది.

# బాబు షూరిటీ ... భవిష్యత్ గ్యారెంటీ...

## -టీడీపీ నాయకులు



విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం 85వ వార్డులో వార్డు అధ్యక్షులు కర్రి దేశేంద్ర ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహిం చిన కార్యక్రమమునకు ముఖ్యఅతిథులుగా గాజువాక తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా మాజీలను 85వ వార్డు లో ఇంటింటికి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేస్తూ ఓటర్ రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈసందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ ప్రజలను చైతన్యపరిచి పథకాలను వివరించాలని అధికార పార్టీ చేస్తున్న దోపిడీని ఎండగట్టాలని దీంతోపాటు ఓటర్ లు వెరిఫికేషన్ ప్రతి కార్యకర్త చేయాలన్నారు. ఈకార్యక్రమంలో 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ గంతకోరు అప్పారావు ప్రధాన కార్యదర్శి విందుల రాజు, కరణం సత్యారావు గుర్రం నూకరాజు, బలిరెడ్డి సత్యనారాయణ దొక్కా రమేష్ కత్తి తిలక్ మేడిశెట్టి వెంకటేశ్వరరావు కొర్రా యి నాగార్జున అమర సిన్ని కొండలరావు గజ్జల నూకరాజు, శీరంశెట్టి బాబ్జి, మొల్లేటి ఈగల పోలి నాయుడు గురుమూర్తి కడవల రమణ, బంధం ధనాబాబు అండిబోయిన మంగరాజు, ఉరుకూటి రామనాయుడు మాడిశ వెంకటరావు బొబ్బరి సూర్య, సింగిడి సింహాచలం సుబ్బారావు, గొల్లవిల్లి కనక భవాని, గీత మీన రేఖ, గొల్లవిల్లి నూకరాజు, కోసువల్లి శ్రీనివాసరావు, బండారు చందు రమేష్ వలక అచ్యుత్ యలమంచిలి వీరపాపారావు, ఉరిటి బోయిన్న యలమంచిలి వీరప్పారావు, ఉరిటి బోయిన్న యలమంచిలి రమణ కురందాసు, దుర్గారావు గుదే శంకర్రావు కరణం అప్పారావు పాల్గొన్నారు.

# క్రీడలపట్ల ఆసక్తి ని పెంపొందించుకోవాలి

## -నగర మేయర్ గొలగాని





విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని రాణించాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. ఆదివారం ఆమె వోడా పార్కులో ఎవిఎస్ రోలర్ స్కేట్స్ ్ర్పన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన స్కేటింగ్ పోటీల్లో పాల్గొని విజేతలు నిలిచిన చిన్నారులను మెడల్స్ ను అందించారు. ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని వాటిలో రాణించాలని అందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం ఉండాలన్నారు. ఎవిఎస్ రోలర్ స్కేట్స్ అసోసియేషన్ కోచ్ సత్య ఆధ్వర్యంలో స్కేటింగ్ పోటీల్లో చిన్నారులకు మంచి తర్ఫీదు ఇవ్వడంతో పాటు వారు నేషనల్ స్టేట్ డిస్ట్రిక్ లెవెల్లో రాణిస్తున్నారని తెలిపారు. మెడల్స్ స్టేట్ లెవెల్ లో 12 మెడల్స్ డిస్ట్రిక్ లెవెల్లో 32మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారికి మెడల్స్ ను అందించారు. ఇక్కడ రాణించిన విద్యార్థులనేషనల్ ఆడేందుకు వండర్ వెళ్లారని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి క్రీడలకు ప్రాధాన్యం ఇస్తున్నారని ప్రతి పాఠశాలలలోక్రీడల కొరకు ప్రత్యేక కోచ్ తోపాటు ఆటలాడుకునే పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే విశాఖ నగరం నుంచి ఎంతోమంది క్రీడాకారులునేషనల్ , ఇంటర్నేషనల్ స్థాయిలో ఆడారని తెలిపారు.

# తామర వ్యాధి ఎందుకు ముప్పుగా మారుతోంది?

## -యాంటీ ఫంగల్, స్టెరాయిడ్ కలిపి తయారుచేసిన మందులను నిషేధించాలి

విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

తామరను చర్మవ్యాధి నిపుణులు రింగ్ వార్మ్ అని పిలుస్తారు చర్మ ఉపరితలానికి సోకిన ఇన్ఫెక్షన్ అని చర్మవ్యాధి నిపుణులు హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ చెప్పారు. ఇది రోగి జట్టు, గోళ్లపై- కూడా ప్రభావం చూపుతుందన్నారు.ఇది తీవ్రమైన దురదతో కూడి ఉంటుందని ఇది పిల్లలకు కూడా సోకే ప్రమాదం ఉందన్నారు. కొన్ని సార్లు కుక్క, పిల్లి నుంచి మనుషులకు వ్యాప్తి చెందవచ్చు. అయితే రోజురోజుకి దీనికి చికిత్స కష్టమవుతోంది. ఎందుకంటే చాలామంది రోగులు యాంటీఫంగల్ క్రీము తమైన స్టెరాయిడ్ కలిసియున్న మందులు ఓవర్ ది కౌంటర్ అంటే షాపులలో కొనుక్కొని వాడేస్తున్నారు. దీని వలన వచ్చిన వాటిపైన ఉన్న వ్యాధి తగినట్లు కనిపించినా తరువాత రింగ్ వార్మ్ రెండవ సారి మరింత తీవ్రమవుతుందన్నారు. ఇప్పటికే చాలా రింగ్ వార్మ్ చికిత్సలు వాటి ప్రభావాన్ని కోల్పోతున్నాయి న్నారు.మందుల షాపులలో చర్మవ్యాధి నిపుణుల సిఫార్సు లేనిదే మందులను విక్రయించాల్సిన అవసరం ఉందని స్టెరాయిడ్స్ యాంటీ ఫంగల్ కలిసి ఉన్న మందులను నిషేధించవలసిన అవసరం ఉంది ఇలా చేయడంద ఒడిశాలోని రాయగడ జిల్లాలో హెల్త్ కేర్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఫైట్ డ్రైవ్ నెట్వర్క్ ప్రారంభించింది. ఈ ఫైలట్ ప్రోగ్రామ్ ఒడిశాలోని రాయగడ జిల్లాలోని ఏకాంత ప్రాంతాలకు ఔషధం , వైద్య పరికరాలను విమానంలో పంపిణీ చేయడానికి డెర్కింగ్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ డ్రోన్‌ను ఉపయోగిస్తుంది. గిరిజన జిల్లా ఆరోగ్య సంరక్షణ సేవలను పొందడంలో గణనీయమైన సవాళ్ళను ఎదుర్కొంటోంది జిల్లాలోని 3,234 గ్రామాలలో 800కంటే ఎక్కువ గ్రామాలకు చేరుకోవడం కష్టంగా ఉంది. 160కంటే ఎక్కువ సీజనల్ కట్ ఆఫ్గను ఎదుర్కొంటుంది.

# నేడు దామా చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రోజెక్ట్ స్మూత్ వాక్ ఉచిత వైద్య శిభిరం



గాజువాక నవంబర్ 19, ప్రభాతవార్త

కూర్మన్న పాలెం మాతృశ్రీనగర్ శ్రీశ్రీశ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సమేత శ్రీ విశ్వేశ్వర దేవాలయ ప్రాం గణంలో శ్రీ శోభకృత్ నామ సంవత్స రం కార్తీక మాస ప్రత్యేక పూజలు సంధర్భంగా మొదటి కార్తీక సోమవారం రోజున దామా చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రోజెక్ట్ స్మూత్ వాక్ ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించను న్నట్లు విశాఖజిల్లా వైకాపా ఉపాధ్యక్షులు, 86వ వార్డు వైకాపా ఇంచార్జ్, ఆలయ ధర్మకర్త దామాసుబ్బా రావు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు, స్థానికులకోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎముక ఖనిజ సాంద్రత, రక్తపోటు, కంటి పరీక్షలు డాక్టర్ కన్సల్టేషన్ ఫీజులేకుండా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారని తెలిపారు. ఉదయం 9గం.నుంచి సాయంత్రం 5వరకు ఈ కార్యక్రమం ఉంటుందని, దీనిని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వనభోజనాలో కె కె రాజు



విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

కార్తీకమాసం సందర్భంగా శివాజీపార్కులో జై వాసవిమాత ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన వనభోజన కార్యక్రమంలో మాధవధార తోటలో శిష్టకరణం సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన వనభోజన కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో 42వ వార్డు కారొ ్పరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు డైరెక్టర్ నూకరాజు, సంఘం పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్నికుల క్షత్రియ కార్తీక వన సమారాధనలో ఆడారి



విశాఖపట్నం నవంబర్ 19, ప్రభాతవార్త

బిహెచ్‌పివి దర్గరలో గల గొకుల్ థియెటర్ ఎదురుగా క్లస్టర్ మండల అధ్యక్షులు అంగ రాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన విశాఖ జిల్లా అగ్నికుల క్షత్రియ కార్తీక వన సమారాధనలో వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ మేరకు ఆయనకు అగ్నికుల క్షత్రియ సభ్యులు స్వాగతం పలికి సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అందరూ ఐక్యమ త్యంతో ఉన్నప్పుడే ఏదైనా సాధించుకోగలమని అన్నారు. భవిష్యత్తులో తమకు ఎటువంటి సహాయ సహకారుల కావాలన్నా తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈసం దర్భంగా అగ్నికుల క్షత్రియ సభ్యులు కొన్ని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆడారి ఆనంద్‌కుమార్ కి వినతి ప్రతం అందజే శారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ సభ్యులు వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

# 58వ వార్డులో పాన్‌షాపు దగ్ధం

## -ప్రభుత్వ సాయం అందేలా చర్యలు తీసుకుంటాను - పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

58వ వార్డులో అగ్ని ప్రమాదానికి గురైే పాన్ షాపు దగ్ధమైన సంఘటనకు సంబంధించిన బాధితులను వైఎస్ఆర్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదివారం పరామర్శించారు. గత 15సంవత్సరాలుగా గంగారావు, ప్రమీల భార్య భర్తలు ములగాడగ ప్రాంతంలో రహదారి పక్కన పాన్ షాపు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు అయితే మంగళవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో పాన్‌షాప్ తో సహా పాన్ షాప్‌లో ఉన్న గృహోపు కరణ వస్తువులు నిత్యావసర సరుకులు ఎలక్ట్రానిక్ వస్తువులు మొత్తం దగ్ధమయ్యాయి. ఈనేపథ్యంలో సమాచారం తెలుసుకున్న ఆడారి ఆనంద్ కుమార్ బాధితులను పరామర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడి తక్షణమే సాయం అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు. ఈ కార ్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుంగ్లాం వైపు ఉన్న బిహెచ్‌పివి ప్రధాన గేటు నిరంతంర తెరిచి ఉంచాలి


## -అందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే నాగిరరెడ్డికి కార్పోరేటర్ గోవిందరెడ్డి, తుంగ్లాం గ్రామపెద్దలు వినతి



గాజువాక నవంబర్ 19, ప్రభాతవార్త

తుంగ్లాం గ్రామం వైపు ఉన్న బిహెచ్ పివి ప్రధాన ద్వారం నిరంతరం తెరిచి ఉంచాలని, అందుకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కృషి చేయాలని కోరుతూ జీవీయంసీ 69వ వార్డు కార్పొరేటర్ కాకిగో విందరెడ్డి ఆధ్వర్యంలో తుంగ్లాం గ్రామ కమిటీ, పెద్దలు వినతి పత్రాన్ని అందజేసారు. ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డిని కలిసి తుంగ్లాం సమస్యను వివరించారు. ఈ సందర్భంగా జీవీయంసీ 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి మాట్లాడుతూ తుంగ్లాం వైపు ఉన్న బిహెచ్‌పివి గేటు తెరవక తుంగ్లాం గ్రామ ప్రజలు ఎన్నోఏళ్ళుగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, నిత్యం నగరానికి రాకపోకలు చేయడానికి ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని, ప్రధాన గేటు నిరంతరం తెరిచి ఉంచడం వలన ఈ సమస్య పరిష్కారారం అవుతుందని అన్నారు. తెరిచి ఉంచేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరుతూ వినతి పత్రాన్ని ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి సానుకూలంగా స్పందించారని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని అందించిన వారిలో గ్రామ కమిటీ, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిస్టిక్ పెయిరన్ స్కేటింగ్‌లో సిల్వర్ మీడియా గెలుచుకున్న శివకోటి క్షేత్ర



జగదాంబ, నవంబర్ 19,ప్రభాతవార్త

19వ ఏషియన్ రోలర్ స్కేటింగ్‌చాంపియన్‌షిప్ గతనెల 18 నుంచి 28వరకు జరిగింది. బిదైహి జిల్లాలో , కిన్‌హంగ్‌దో సిటీ,హెబాచ్ ప్రావిన్స్, చైనా, రియు రెండు రోజుల క్రతంచైనా నుండి తిరిగి వచ్చారు. నా కూతురు శివకోటి క్షేత్ర (12) క్యాడెట్ విభాగంలో ఆర్టిస్టిక్ పెయిరన్ స్కేటింగ్‌లో సిల్వర్ మీడియాను గెలుచుకుంది. ఆమె జాతీయకోచ్‌ల స్కేటింగ్ కోచ్ ఎంఆర్ ఆధ్వర్యంలో గత 8 సంవత్సరాలుగా శిక్షణ పొందుతుంది. శివాజీ పార్క్ స్కేటింగ్ అసోసియేషన్ , ఎంవిపి కాలనీకి చెందిన సత్యం, చిట్టిబాబు గతంలో 13 రాష్ట్రస్థాయి పతకాలు, 10 జాతీయస్థాయి పతకాలు గెలుచుకున్నారు. ఎంవిపి కాలనీలోని లిటిల్‌ఏంజెల్స్ పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది.





డిఎల్‌బి గ్రౌండ్ లో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ మీద క్రికెట్ అభిమానులతో మ్యాచ్ వీక్షిస్తున్న కె కె రాజు

విశాఖపట్నం, ప్రభాతవార్త

# బుద్దునిమార్గం ప్రపంచ శాంతి శరణ్యం

## -వెనరలబుల్ ఆయూ పాలబంతేజీ బర్మా (మయన్మార్)బౌద్ధబిక్షుకు



జగదాంబ, నవంబర్ 19, ప్రభాతవార్త

విశాఖనగరంలో గల సీతమ్మపేట 'ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఎపిబిఎస్ఐ) రాష్ట్ర కార్యాల యంలో బుద్ద వందనం, పూజ ప్రవచనంలు ఆదివారంఉదయం పది గంలకు రాష్ట్ర కార్యదర్శి వివి దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా బర్మా(మయన్మార్) బౌద్ధ భిక్షువు వెనరబుల్ ఆయూ పాల బంతేజీ బుద్ద వందనం,పూజ, ధమ్మ ప్రవచనంచేసారు. భగవాన్ బుద్దునిమార్గం ప్రపంచ శాంతికి శరణ్యమన్నారు.

# రోడ్ల నిర్మాణం చేయడంలో జిల్లా మంత్రులు విఫలం

## -టీడీపీ నాయకులు బుద్ధనాగజగదీష్



అగనంపూడి, నవంబర్ 19, ప్రభాతవార్త

జగన్‌రెడ్డి 2019లో ముఖ్యమంత్రి తర్వాత ఈ నాలుగున్నర సంవత్సరాలు కాలంలో 10,97,000లక్షల కోట్ల అప్పులు చేసి జగన్‌రెడ్డి నవరత్నాలు కోసం 2,31,000 లక్షల కోట్లు పేదలకు పంచామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ మిగిలిన అప్పులు చేసిన సోమ్ముతో రాజధాని నిర్మాణం చేయలేదు. అనకాపల్లి జిల్లాలో ఉన్న రోడ్లను నిర్మాణం చేయలేదని సాక్షాత్తు ముఖ్యమంత్రి 2022 జూన్ నాటికి రోడ్ల నిర్మాణం లు పూర్తి చేయాలని 2200కోట్లు అర్ అండ బి కి నిధుల విడుదల చేశామని చెప్పి నేటికి రోడ్లు ఎక్కడ నిర్మాణం జరగలేదని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు.మునగపాక మండలం నాగులపల్లి జంక్షన్ నుంచి అచ్యుతాపురం మండలం పూడిమడక వెళ్లే రహదారి అంతా గత 4సంవత్సరాల నుంచి పెద్ద పెద్ద గొయ్యిలతో గుంతలు ఏర్పడి రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు గురవుతున్నాయని అచ్చుతాపురం సెజ్ లో ఉన్న పరిశ్రమల సహకారంతో అప్పుడప్పుడు గుంతలు కప్పడం జరుగుతుందని తరువాత కాలంలో మరల గుంతలు ఏర్పడడం జరుగుతుందని వర్షాలు పడితే రోడ్డు ఎక్కడ ఉందో తెలియలేని పరిస్థితి ఉందని ఆ సమయంలో భారీ వాహనాల సైతం ప్రనమాదాలు జరిగి చనిపోతున్నారని ఇట్టి విపత్కర పరిస్థితుల్లో కూడా జిల్లా మంత్రులు గుడివాడ అమర్నాధ్ , గాని బూడి ముత్యాలనాయుడు గాని అధికార యంత్రాంగం గాని తొంగి చూడడం లేదని పైగా ఇది వంద అడుగులు విస్తిరణ జరుగుతుందని నిధులు మంజూరు అయ్యాయని గొప్పలు చెప్పుకుంటున్నారని అలాగే అనకాపల్లి చోడవరం వెళ్ళే రహదారి కూడా పూర్తిగా చెడిపోయి ఉన్నదని అలాగే కోటపాడు నుంచి వారాడ దేవరపల్లి రహదారి కూడా ఇదే పరిస్థితుల్లో ఉన్నాయని మైన్స్ సౌండ్ గ్రావెల్ నుంచి వచ్చే పన్నులు కూడా ప్రభుత్వం లాక్కొని అభివృద్ధి నిరోధకలుగా తయారయ్యారని మండిపడ్డారు. జిల్లా పరిశ్రమల మంత్రి అమర్నాధ్ పేరుకే మంత్రిగా ఉన్నారు. తప్పఒక్క రూపాయి నిధులు తీసుకురాలేకపోతున్నారని పరిశ్రమల నుంచి వచ్చే టాక్స్ వసూలు చేసుకుంటున్నారు. ముడుపులు తీసుకుంటున్నారు. తప్ప ప్రజలకు ఉపయోగపడే రోడ్ల నిర్మాణాల చేయడం లేదని ముఖ్యమంత్రి ప్రకటనలకు విలువలేదని ఆర్ అండ బి రోడ్లు గుంతలు కూడా కప్పలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉన్నదని నాగజగదీష్ ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గృహ అవసరాలకు వినియోగించే నల్ల కంకర గ్రావెలపై కొత్తగా మైనింగ్ టాక్స్ విధిచారని నల్ల కంకర గ్రావెల్ లారీకి 4000వేలు ఎర్ర కంకర లారీ రూ. 2వేలు మైనింగ్ టాక్స్ వసూలు చేస్తున్నారని దీంతో గ్రావెల్ కంకర లారీలకు అదనపు భారం గృహ నిర్మాణాల వారిపై భారం పడుతుందని ఇన్ని రకాలుగా పన్నులు వసూలు చేసుకుంటున్నా గ్రామాల్లో ఉన్న రోడ్ల నిర్మాణాలు జరగడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజలకు మేలు జరిగే విధంగా ప్రభుత్వం ఆలోచించాలి గాని ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో రెట్టింపు సొమ్ము ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారని ఒక్క అవకాశం ఇవ్వండి నేను ఉద్ధరిస్తానున మీకు మేలు చేస్తాను అంటే ప్రజలు నమ్మి అవకాశం ఇచ్చినందుకు అదే ప్రజలకు శాపంగా మారిందని ఇప్పుడు ప్రజలు చూస్తున్నారని ఎప్పుడు అవకాశం వస్తుందా ఈ ప్రభుత్వానికి స్వస్తి పలికి గద్దె దింపే రోజులుఎప్పుడు వస్తాయో అని ఎదురు చూస్తున్నారని, వైసీపీ ని బంగాళాఖాతంలోకి విసిరి వేయడానికి ప్రజలు ఎదురుచుస్తున్నారని అన్నారు. విలేకరుల సమావేశం జిల్లా అధికార ప్రతనిధి కడీమి శెట్టి నరసింహరావు, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు కమిటీ సభ్యులు బర్నికాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆంధ్ర కవాలీపోటీ, రేపు జాలారీ భోగోతం, భారీ అన్నసంతర్పణ

## -ముఖ్యఅతిధి ఎంపి ఎంవివి సత్యనారాయణ -వేలాదిగా తరలిరానున్న మత్స్యకారులు



జగదాంబ,నవంబర్19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక ఆచార సంప్రదా యాలను ప్రతిబింబించేలా ఉండే 'జాలారి భాగోతం' అనే నృత్యరూపకంను ఈనెల 21వ తేదీ ఉదయం పది గంటల నుండి మొదలై మధ్యాహ్నాం 12 గంటలకు సుమారు 6000 నుంచి 7వేలు మందికి అన్నదాన కార్యక్రమం జరగనుందని,20వ తేదీన ఆంధ్రకవాలీపోటీలు ఉంటాయని ఆంధ్రప్రదేశ మత్స్యకారుల అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం ఫౌండర్ అండ్ ఎపిస్టేట్ చైర్మన్ అల్లిపల్లి ఎల్లాజీ తెలిపారు.శనివారం ఉదయం బీచ్‌రోడ్డులో గల కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాటా ్లడుతూ 21వ తేదీ ఉదయం పది గంటల నుండి మత్స్యకారుల ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండే జాలారి భోతం అనే నృత్యరూ పకంతో ప్రారంభమై ఇడతలు, తప్పెటగుల్ళు తదితర సాంస్కృతిక కార ్య క్రమాలుంటాయన్నారు.21వ తేదీ మధ్యాహ్నాం 3 గంటలనుండి స్టేజి ప్రోగ్రామ్స్ రేలారే రేలారే మురళీ కోలాటం చిన్నారి బాలికలచేత భరతనా ట్యం,కూచిపూడి నృత్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఏడు గంటలకు రెండు వేల మంది మహిళలకు చారలు, వెయ్యిమందికి దుప్పట్లు పంపిణిని ఎంపి ఎంవివి సత్యనారాయణ, జివిఎంసి మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్,భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాస్, విశాఖసిటి వైఎస్సార్‌పార్టీ అధ్యక్షుడు కోలాగురువులు భీమునిపట్నం ఎంపిపి దంతులూరివాసి రాజు, విశాఖ ఫిష్సి ంగ్ హార్బర్ ప్రెసిడెంట్ వాసుపల్లి జానకీరామ్, విశాఖ జివిఎంసి మాజీ కార్పొరేటర్ చింతపల్లి పోతరాజు, తదితర రాజకీయ నాయకులు చేతుల మీదుగా పంపిణి కార ్యక్రమం జరగనుందని అల్లిపల్లి ఎల్లాజీ తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే మా మత్స్యకార నాయ కులు హాజరై ప్రసింగిస్తారని తెలిపారు.చాలా కాలం నుండి మమ్మల్ని వెనుకబడిన కులాలు, వెనుకబడిన తెగలు ఎస్సీఎస్టీ జాబితాలో చేరుస్తామని రాజకీయ నాయకులు హామీలిచ్చినా అవి హామీలుగానే మిగిలాయన్నారు. తుఫానులు, ప్రకృతివైపరీత్యాల్లో నష్టపోయిన, మునిగిపోయిన బోట్లు మునిగిపోయిన సందర్బాలు చాలా ఉన్నాయని, అందుకోసం కొన్ని చోట్ల మినీ జెట్టీలు కట్టించాలని ప్రభుత్వాని డిమాండ్‌చేస్తున్నామని తదితర డిమాండ్లపై విజ్ఞప్తిచేసారు.

# అసోసియేషన్ సభ్యుల సంక్షేమానికి కృషిచేయాలి



జగదాంబ, నవంబర్ 19, ప్రభాతవార్త

విశాఖ జిల్లా ఎస్సీ,ఎస్టీ అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం డాబా గార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది.ఈ సమావేశా నికిఎపి స్టేట్ బార్‌కౌన్సిల్ మెంబర్ బైపా అరుణ్‌కుమార్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ ద్వారా సభ్యుల సంక్షేమానికి, న్యాయవాదుల రిజర్వేష న్లకోసం ఇతర విషయాలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో 2023-205 అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా వై.వసంతకుమారి, జనరల్‌సెక్రటరీ అడ్వకేట్ రాయిశ్రీనివాసరావు, ట్రెజరర్ అడ్వకేట్ పి.ఆనంద్‌కుమార్, జాయింట్ సెక్రటరీ అడ్వకేట్లు వి.జాన్‌డేవిడ్‌రాజు, నీలిమ, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.విజయ్ పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా ఇప్పటి వరకు అసోసి యేషన్ చేపట్టిన వివిధ కార్య క్రమాలు, చేయ బోయే కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్ర మంలో న్యాయవాదులు వి.చిన్నారావు, పాకా సత్యనారాయణ, నాగకుమారి న్యాయవాదులు పాల్గొన్నా రు.

# కుసుమహరనాథ ఆశ్రమంలో భక్తిజ్ఞాన సంకీర్తన యజ్ఞం



జగదాంబ, నవంబర్ 19, ప్రభాతవార్త

మహానగర విశాఖలో రాజీవ్ నగర్ కుసుమహ రనాథ ఆశ్రమంలో ఆశ్రమ కమిటి వారి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక సమారాధన పేరిట భక్తిజ్ఞాన సంకీర్తనయజ ్ఞం జరిగింది.సత్యరాజ్ సంగీతాలయం వ్యవస్థాపకులు,ఎయు సంగీత విభాగానికి చెందిన డాక్టర్ వై.బాలగణేష్ మృదంగ భక్తిసంకీర్తనలు మధురంగా ఆలపిం చారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ ఆధ్యా త్మిక ప్రసంగం చేసారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగిస్తుభగవన్నామ సంకీర్తనతోనే మానసికంగా ఆధ్యాత్మిక చైత న్యం కల్గుతుందన్నారు. గత జన్మలో చేసుకున్న కర్మను బట్టే ఈ జన్మ నడుస్తుందని కర్మని తొలగించడంలో నామస్మరణకు మించిన తరునోపాయం ఈ సృష్టిలో మరేదిలేద న్నారు. అందువలన ప్రతి ఒక ఆధ్యాత్మిక చింతనతో జీవిస్తూ శాంతి సౌఖ్యాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కమిటి అధ్యక్షులు బివి బాబాజీ, ఆశ్రమ కార్యదర్శి ఆర్వీఎస్ రమేష్, ఆశ్రమ సంయుక్త కార్యదర్శి కె. మంగరాజు, ఆశ్రమ కోశాధి కారి ఎస్ అనా ్జీరావు, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు.


ప్రభాత వార్త రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటున్నాం. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్యుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె. కోట పాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, విలేకరుల యంత్రాంగాన్ని విస్తరించాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ల లోపు వయస్సు
– ఇంటర్ లేదా డిగ్రీ
– స్థానికంగా నివాసం
– ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
ఎన్ఆర్‌ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993



CLASSIFIEDS

CHANGE OF NAME

★ CHANGE OF NAME I,RUPALI BANSODE(OLD NAME), W/o Shrikant Abhimaneu Bansode, Z-2, Nirman Park, Opp Skoda, Kancharapalam, Vizag - 530007, am changing my name from Rupali Bansode(old name) to Rupali Shrikant Bansode(new name) Shall henceforth I am being called as RUPALI SHRIKANT BANSODE (NEW NAME) for all purposes

(Ro.No.36281)

★ I, JANAPANA SAMBHAMURTHY S/o Janapana Dandasi R/O 1-6, Reddikapeta, Bhavanapadu, Srikakulam, changing my name from Janapana Sambhamurthy to Janapana Sambhamurty S/o Janapana Dandasi henceforth being called as JANAPANA SAMBHAMURTY for all purposes.

(Ro.No.36325)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## అచ్యుత్తాపురం పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

### నైపుణ్యాభివృద్ధి అధికారి టీ.చాముండేశ్వర రావు

అనకాపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా అచ్యుతాపురం ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల నందు ఈనెల 21న పరవాడలో గల రిఫ్రా టెక్నిక్ కంపెనీతో మినీ జాబ్ మేళా నిర్వహిస్తునట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు ఐ.టి.(ఫిట్టర్,వెల్డర్, మెకానికల్, ఎలక్ట్రికల్) చదువుకొని 18 నుండి 25సం.ల వయస్సు గల యువత పాల్గొనవచ్చని వివరాలకు 7036363272లో సంప్రదించాలన్నారు.

## కుంతల రాజ్యం కాదు గుంతల రాజ్యం



ఎస్.రాయవరం, నవంబరు 19, ప్రభాతవార్త

బాహుబలిలో కుంతలరాజ్యం ఉంటే జగనన్న రాష్ట్రంలో గుంతల రాజ్యం ఉందని మాజీ ఎమ్మెల్యే, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం ఉదయం జనసేన తెదేపా సంయుక్తంగా చేపట్టిన గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తెదేపా మండల శాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనసేన పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జ్ గెద్దం బుజ్జి, రాష్ట్ర కార్యదర్శి శివదత్, మాజీ ఎమ్మెల్సీ శివకుమారి తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు దార్లపూడి బంక్ నుండి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో గెద్దం బుజ్జి, శివదత్ శివకుమారిలు రాష్ట్రంలో రోడ్ల దుస్థితి, ప్రజల అగచాట్లుతో పాటు జగన్ పరిపాలనా విధానంపై విమర్శల వర్షం గుప్పించారు. రాబోయే రోజుల్లో తెదేపా జనసేన కూటమిలో చేపట్టే కార్యక్రమాల్లో అంతా కలసికట్టుగా పనిచేసి జగన్ పాలనకు చరమగీతం పలకాలని సూచించారు. అనంతరం మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే అనిత రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే ముందున్నామంటున్న ముఖ్యమంత్రికి ప్రజల జీవన విధానం ఎంత కష్టంగా మారిందో తెలియడం లేదన్నారు. గతంలోనే ఇందేశమ్మవాక నుండి అడ్డురోడ్డు వరకు రోడ్డుగురించి పాదయాత్ర చేసినా, ఈ ఎమ్మెల్యేకు చీమకుట్టినట్టు కూడా లేదని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాల లబ్ధితో ప్రజలు ఆనందంగా ఉన్నారంటున్న ముఖ్యమంత్రి దమ్ముంటే పాయకరావుపేట నియోజకవర్గంలో పరదాలు లేకుండా, పోలీసుల అండ లేకుండా ఈ రోడ్డులో ప్రయాణించాలని సవాలు విసిరారు. అనంతరం జనసేన నియోజకవర్గ ఇంచార్జి గెద్దం బుజ్జి మాట్లాడుతూ ఈ అవినీతి ముఖ్యమంత్రి కుడి చేత్తో వందరూపాయలు ఇచ్చి ఎడమచేత్తో వేలరూపాయలు పిండేస్తున్నాడని ఎద్దేవా చేశారు. సైకిలు మీద వెళ్ళినా హెల్మెట్ పెట్టుకుని వెళ్ళాలని ప్రక్క రాష్ట్రం మంత్రులు సెటైర్లు వేస్తున్నా కనీసం మంత్రివర్గం ఏ ఒక్కరూ స్పందించని దుస్థితి ఉందన్నారు. ప్రజల సొమ్ముతో విలాసాలు అనుభవిస్తున్న సిగ్గులేని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, నియోజకవర్గంలో వంద కిలోమీటర్లు రోడ్లు వేసిన ఘనత తెదేపా ప్రభుత్వానిదయితే, ప్రజల కోసం పాదయిపోయిన గుంతల రోడ్లను స్వంత నిధులతో వేసిన ఘనత జనసేనకు చెందుతుందన్నారు. తెదేపా నాలుగు మండలాల అధ్యక్షులు, జనసేన నాయకులు ఇరు పార్టీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



గొలుగొండ, నవంబర్ 19, ప్రభాతవార్త

స్థానిక స్థానిక గ్రంథాలయంలో కొనసాగుతున్నాయి. విద్యార్థులకు పుస్తక పఠనంతో పాటు రంగవల్లుల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా అధికారి గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ గ్రంథాలయాలు పుస్తక పఠనముకు నిలయాలుగా ఉన్నాయని అన్నారు. అనంతరం మహిళా దినోత్సవ సందర్భంగా ఇందిరాగాంధీ, మదర్ తెరిసా చిత్రపటాలకు పూలమాలలు వేసి స్మరించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ వరలక్ష్మి పాల్గొని దిశాచట్టంపై అవగాహన కలిగించారు. కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు ప్రశాంతి పాల్గొని గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం రంగవల్లుల పోటీల విజేతలను ప్రకటించారు.

## ఘనంగా ప్రారంభమైన సత్యసాయి జన్మదిన వేడుకలు....

### అట్టహాసంగా మహిళా దినోత్సవం



నక్కపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త

సత్య సాయి బాబా మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం బాబా మందిర ప్రాంగణంలో భజన మండల ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభించారు. ఈ నెల 23 వరకు వివిధ సేవా కార్యక్రమాలు భజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని భజన సభ్యులు తెలిపారు .మొదటి రోజు ఆదివారం 98వ జయంతి వేడుకలు సందర్భంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. సత్య సాయి భజన మండలి (సాయిరాం భగవాన్) గృహం వద్ద జరిగిన కార్యక్రమంలో మహిళలచే లలితా సహస్రం పారాయణము మణిద్వీప వర్ణన హనుమాన్ చాలీస గోవింద నామాలు పారాయణము నిర్వహించారు. ఈ మేరకు స్వామి హారతి అనంతరం 98 పేద మహిళా నారాయణులకు వస్త్ర (చీరలు) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జి.గాయత్రి దేవితోపాటు గ్రామంలో ఉన్న మహిళలు అడ్డరోడ్డు గ్రామ మహిళలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి



నర్సీపట్నం, నవంబర్ 19,ప్రభాతవార్త

నర్సీపట్నం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నంగిన రమణ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక రామారావుపేటలో ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మీసాల సుబ్బన్న మాట్లాడుతూ రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, గరీబీహటావో నినాదాలతో ఈ దేశాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్లారని ఆమె తుదిశ్వాస వరకు ఈ దేశ సమైక్యత, సమగ్రతల కోసం పోరాడరని ఈ దేశానికి ఏకైక మహిళా ప్రధానిగా సుమారు 16 సంవత్సరాలు పేదరిక నిర్మూలన కోసం కృషి చేసారన్నారు.

## గ్రంథాలయంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు




నర్సీపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖా గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల భాగంగా ఆదివారంగ్రంథాలయాధికారి దమయంతి ఆధ్వర్యంలో దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, దిశ చట్టంపై అవగహన సదస్సు జరిగింది. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం వార్డెన్ విజయరాజ్యలక్ష్మీ, సచివాలయం వార్డ్ పోలీస్ సిహెచ్.భవాని హాజరై మహిళా సాధికారితపై అవగాహన కల్పించారు. యోగ టీచర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ఇందిరాగాంధీ స్వాతంత్ర పోరాటంలో ఏ విధంగా కృషి చేశారో వివరించారు. అనంతరం విద్యార్థులకు రంగవల్లి పోటీని నిర్యాహించారు. ఈ కార్యక్రమంలో 60 మంది విద్యార్థులతో పాటు విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు పి.ప్రభాకరరావు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఆర్యవైశ్యుల కార్తీక వనసమారాధన

నర్సీపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త



నర్సీపట్నం ఉత్తరవాహిని శ్రీసత్య నారాయణ స్వామి దేవాలయం వద్ద ఆదివారం ఆర్యవైశ్యుల వన సమారాధనలో కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సత్య నారాయణ స్వామికి సామూహిక వ్రతాలు వాసవి మాత అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆర్యవైశ్యులు చేస్తున్న సేవలపై పలువురు ప్రసంగించారు. ప్రముఖ వ్యాపారవేత్త వెలగ నారాయణరావు మాట్లాడుతూ కార్తీక వన సమారాధనలు సమైక్యతకు దోహదపడతాయన్నారు. ఆత్మీయులందరు ఒకచోట చేరడం వలన బంధాలు, బాంధవ్యాలు బలపడతాయని, ఒకరికొకరు అన్న సందేశం చేరి మనోధైర్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో రోడ్ల అధ్వానం వల్ల జరిగిన ప్రమాదాలన్నీ జగన్ సర్కారు చేసిన హత్యలే...?

### తెదేపా.... జనసేన... నేతలు పల్లా...కోన...విమర్శలు



గాజువాక, నవంబర్19, ప్రభాతవార్త

రాష్ట్రంలో రహదారుల అధ్వానం వల్ల జరిగిన ప్రమాదాలన్నీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హత్యలేనని మాజీ ఎమ్మెల్యే, విశాఖ జిల్లా పార్లమెంటరీ తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జనసేన పిఎసి సభ్యులు, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త కొన తాతారావులు ఆరోపణలను వ్యక్తం చేశారు. చిన్న గంట్యాడ జగ్గు జంక్షన్ వద్ద ప్రధాన రహదారిపై ఉన్న గోతుల్లో మొక్కలు నాటి వినూత్నమైన నిరసన కార్యక్రమం తెలుగుదేశం, జనసేన పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు, కోన తాతారావులు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనలు అన్నీ హెలిక్యాప్టర్లోనే అని రోడ్లు మీద తిరిగితే అధ్వానమైన రాష్ట్ర రోడ్లు దుస్థితి కళ్ళకు కనిపిస్తాయని అన్నారు. ప్రభుత్వం రహదారుల నిర్వహణలో వైఫల్యం వలన అవి నరకానికి నకళ్లుగా మారిన తీరుని ఎండగట్టారు. ప్రమాదాలకు వేదికగాఉన్న బీసీ రోడ్డుని,కణితి రోడ్డుని జీవీఎంసీ అధికారులు యుద్ధ ప్రాతిపదిక నిర్మాణం చేపట్టాలని,లేనియెడల జోనల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. పరిపాలన రాజధాని పేరుతో ప్రజలకు అరిచేతులోనే వైకుంఠాన్ని చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రాజకీయ సమాధి కట్టడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జనసేన,తెలుగుదేశం పార్టీల ఐక్య పోరాటముతో ప్రజా కోర్టులో జగన్మోహన్ రెడ్డిని దోషిగా నిలుపుతామని అన్నారు. గాజువాక నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ జనసేన రాష్ట్ర పార్టీ కార్యదర్శి గడసల అప్పారావు,జనసేన రాష్ట్ర నాయకులు తిప్పల రమణారెడ్డి, జీవీఎంసీ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు,జనసేన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవింద రెడ్డి, జనసేన నాయకుల గంధం వెంకటరావు, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధ అనంత లక్ష్మి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయకుమార్, జనసైనికురాలు స్వర్ణ, నాయకులు కరణం కనకారావు, వి.పూర్ణచంద్రరావు, రౌతు గోవిందరావు, సింగూరి అనంత, నియోజవర్గ జనసేన టిడిపి సభ్యులు నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## వాకర్స్ ఉద్యమ చరిత్రలో డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉప్పలపాటి శుభ ది గ్రేట్

### వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డా.ఎస్పి రవీంద్ర



విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

37 సం.ల వాకర్స్ ఉద్యమ చరిత్రలో డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా అనేక విశిష్ట సేవలను అందించి,టాపర్ గా నిలిచిన ఉప్పలపాటి శుభ ది గ్రేట్ అని ఇంటర్నేషనల్ అధ్యక్షులు డాక్టర్ ఎస్.పి రవీంద్ర, ఎస్. విజయా రవీంద్ర కొనియాడారు. ఎంవిపి కాలనీ, ఐఐఎం ఆడిటోరియంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 101 వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ శుభ అధ్యక్షతన జరిగిన ఈ సభలో వాకర్స్ ఇంటర్నేషనల్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డిడి నాయుడు, కార్యదర్శి కె.ద్వారకానాద్, పి.ఆర్.ఓకమల్ బైడ్, సంస్థ అధినేతలు ఎఎస్ఎన్ ప్రసాద్, ఎహెచ్ఎన్ వెంకటరావు, ఆర్ విశ్వనాదం, ఐజాక్ తదితరులు పాల్గొని ఆల్ రౌండ్ రికార్డ్స్ సాధించిన ఉత్తమ క్యాబినెట్ కార్యదర్శి సిహెచ్.జ్యోతి, కోశాధికారి మహాలక్ష్మి, బులెట్ ఎడిటర్ చదువుల పద్మావతిలను తమ అభినందనలతో ముంచెత్తి, దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. అద్యంతము అత్యంత ఘనంగా జరిగిన ఈ సభలో 350 మంది వాకర్స్ క్లబ్స్ ప్రతినిధులు పాల్గొనగా డిస్ట్రిక్ట్ 101 వాకర్స్ క్లబ్స్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులను పలు విశిష్ట సేవా పురస్కార అవార్డులతో సత్కరించి ఉప్పలపాటి శుభ అందరి మన్ననలను అందుకున్నారు.

## పర్యాటకులతో కిక్కిరిసిన పర్యాటక కేంద్రాలు



పాడేరు,నవంబర్19,ప్రభాతవార్త

వీకెండ్ ఆదివారం కావడంతో పాడేరు ఏజెన్సీ ప్రముఖ పర్యాటక కేంద్రాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులతో కిక్కిరిసి పోయాయి. దీంతో పర్యాటక ప్రదేశాలన్నీ వాహనాలతో రద్దీగా మారాయి. బొర్రా గుహలు, అరకు, పద్మాపురం, చాపరాయి జలపాత, రణజిల్లేడ వాటర్ ఫాల్స్, వంజంగి హిల్స్, కొత్తపల్లి జలపాతం, లంబసింగి, తాజంగి, చేరువులవెనం తాడిట్ పర్యాటక ప్రదేశాలు తిలకించడానికి పర్యాటకులు అధిక సంఖ్యలో తరలిరావడంతో పర్యాటకులతో సందడిగా మారింది.

## అన్నవరం దేవస్థానం నూతన ఈవోను కలిసిన ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ దోమాడ సుందర్ రావు



పాయకరావుపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నూతన కార్యనిర్వహనాధికారిగా బాధ్యతలు చేపట్టిన రామచంద్ర మోహన్‌ను ఆ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు దోమాడ సుందర్రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛంతో అభినందించారు. ఆదివారం ఆయన దేవస్థానం ఈవో కార్యాలయంలో ఉన్న చంద్రమోహన్ కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈవో రామచంద్ర మోహన్‌తో భేటీ అయిన ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సుందర్రావు ఆలయ అభివృద్ధికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక అంశాల గురించి చర్చించారు.

## చినదొడ్డిగల్లు గ్రంథాలయంలో ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం



నక్కపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయాధికారి కె. జనార్ధన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి గ్రామ సచివాలయం ఉద్యోగి డి. నూకరాజు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ ఇందిరాగాంధీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ ఎ.అప్పలరాజు, సిబ్బంది వి.రమణమ్మ, యూత్ సభ్యులు పి.నాగేశ్వరరావు, సచివాలయం ఉద్యోగి సిహెచ్ భాస్కరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఇందిరా గాంధీ సేవలు అజరామరం

### పిసిసి ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాసరావు

### -గ్రంథాలయ వారోత్సవాల్లో స్వర్గీయ ఇందిరమ్మ జయంతి వేడుకలు

పాయకరావుపేట నవంబర్ 19, ప్రభాతవార్త



భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ సేవలు ఎన్నటికీ మరువ జాలమని పిసిసి ప్రధాన కార్యదర్శి జగతా శ్రీనివాసరావు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలాలో భాగంగా ఇన్చార్జి గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు (శ్రీను) ఆధ్వర్యంలో పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ వారోత్సవాలలో పాల్గొన్న పలువురు అతిథులు దేశం మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగతా శ్రీనివాసరావు, గ్రంథాలయ ఇన్చార్జ్ అధికారి లక్ష్మణరావు సహా అతిథులు పలువురు స్వర్గీయ ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చిన్న పిల్లలు సహా మహిళలకు, ముగ్గుల పోటీ నిర్యహించారు. ఈ కార్యాక్రమంలో గ్రంథాలయం కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, ఆర్.వి.రత్నం, ఏ.సీతారామయ్య, వై.అచ్చుతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎన్ఆర్ లైబ్రెరీలో గ్రంథాలయ వారోత్సవాలు



మాధవధార, నవంబర్ 19, ప్రభాతవార్త

పుస్తకాలు పఠనంతో విజ్ఞానం వస్తుందని ఎంఎన్ఆర్ లైబ్రెరీ అధ్యక్షులు అన్నెపు నారాయణరావు అన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఎంఎన్ఆర్ లైబ్రెరీలో మాస్టారు వి. రాజశేఖర్ ఆధ్వర్యంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్కు అధ్యక్షులతో పాటు కమిటీ మెంబర్లు ఎస్ఎస్ రావు, వై.నూకరాజు, పి.చంద్రశేఖర్, బి.శ్రీను, జివిఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఊరంతా పండుగగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

### సుమారు 1.25 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభించిన ప్రజాప్రతినిధులు -గౌతమ బుద్ధుడు, అంబేద్కర్, వైఎస్సార్ విగ్రహాల ఆవిష్కరణ



మాడుగుల, నవంబర్19, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలంలోని మామిడిపల్లి గ్రామం కొండంత అభివృద్ధితో మురిసిపోయింది. ఊరంతా పండగ చేసుకుంది. సకల సౌకర్యాలు గ్రామ నడిబొడ్డున ఏర్పడడంతో పచ్చని మామిడి తోరణంలా నిగనిగలాడింది. అభివృద్ధి భవనాలు, మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ కోలాహలంగా కోలాట నృత్యాల నడుమ అట్టహాసంగా సాగింది. జెడ్పిటిసి కర్రీ సత్యం స్వగ్రామంలో మామిడిపల్లిలో అభివృధి భవనాల ప్రారంభోత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడు, ఎంపీ సత్యవతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్, మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు అప్పారావు, జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు భాస్కరరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ మంత్రి ముత్యాలనాయుడుకి గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. తొలుత మర్లమాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇంటింటింటికి కుళాయి నిర్మాణంలో భాగంగా 60 లక్షల రూపాయలతో నిర్మించిన మంచి నీటి ట్యాంక్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా వారికీ మెరుగైన వైద్య సదుపాయాలు గ్రామస్థాయిలోనే అందించేందుకు 20.80 లక్షల రూపాయలతో నిర్మితమైన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఎంపీ సత్యవతి ప్రారంభించారు. ప్రజలకు సుపరిపాలన సౌలభ్యం మరింత చేరువ చేయడంలో భాగంగా 43.60 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గ్రామానికి అందించిన అభివృధి,సంక్షేమ పథకాల ద్వారా 12.83 కోట్ల రూపాయలు అందించామని ప్రజలకు విపులంగా అర్థమయ్యే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామీణ యువతకు అనువైన పౌర గ్రంథాలయ శాఖ భవనాన్ని జిల్లా గ్రంథాలయ చైర్ పర్సన్ కొండా రమాదేవి ప్రారంభించారు.

### మహనీయుల విగ్రహావిష్కరణ

సచివాలయం ఆవరణలో గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని, పౌర గ్రంథాలయ శాఖ భవనం ఆవరణలో చదువు ప్రాముఖ్యత చాటిన రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని, గ్రామం నడిబొడ్డులో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ప్రజా ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ రాజేశ్వరి భాస్కరరావు, వైసిపి పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, యువవిభాగం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ కర్రీ సూరినాయుడు. మాడుగుల నియోజకవర్గం నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నేడు అందుబాటులో ఉండని డిప్యూటీ సీఎం

మాడుగుల, నవంబర్ 19, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు నవంబర్, 20న సామాజిక సాధికార యాత్ర కార్యక్రమం సందర్భంగా ప్రజలకు తారువ కార్యాలయంలో అందుబాటులో ఉండరు. కాబట్టి మాడుగుల నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు గమనించాలని ఉప ముఖ్యమంత్రి కార్యాలయం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపింది.

## ఇందిరమ్మ జయంతి వేడుకల్లో మహిళా ప్రతినిధులకు ఘన సన్మానం



పాయకరావుపేట నవంబర్ 19, ప్రభాతవార్త

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా దేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకల సందర్భంగా స్థానిక గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు (శ్రీను) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో పలు రంగాల్లో ప్రావీణ్యత పొందిన మహిళా ప్రతినిధులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జగత శ్రీనివాస్ సహా అతిథులు పలువురు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ వారోత్సవాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాదవి,ఎంపీటీసీ గుల్ల దివ్య నాగరాజు,తెలుగు ఉపాధ్యాయలు ఎం.శ్యామల, సచివాలయ మహిళా పోలీస్ తోట వెంకట సాయి శరిష్మా, డ్వాక్రా సంఘాల ప్రతినిధి దేవరపు మల్లేశ్వరి తదితర మహిళా ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యాక్రమంలో గ్రంథాలయం కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, ఆర్వి రత్నం, ఏ.సీతారామయ్య, వై.అచ్చుతారావు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

### రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగతా శ్రీనివాసరావు

### -పేటలో ఘనంగా స్వర్గీయ ఇందిరమ్మ జయంతి వేడుకలు

పాయకరావుపేట,నవంబర్ 19, ప్రభాతవార్త



భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జగతా శ్రీనివాసరావు అన్నారు. ఇందిరమ్మ జయంతి వేడుకల్లో భాగంగా ఆదివారం ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలో గల ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నేత శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత ఇందిరమ్మ త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారత దేశ ప్రగతికి దిశ, దశ మార్గదర్శకంగా నిలిచిన ఇందిరా గాంధీ ఆశయ సాధనకు అంతా కృషి చేయాలని పిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మోర్త సింహాచలం, పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పలరాజు, గారా సూర్యారావు, బర్రె జగన్నాథం, గ్రంథాలయ అధికారి వామాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల ఓబిఈ పబ్లిక్ ఎగ్జామినేషన్

నక్కపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త

ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ అమరావతి వారి ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల ఓబిఈ పబ్లిక్ ఎగ్జామినేషన్ జీవీఎంసీ టౌన్ గర్ల్స్ హైస్కూల్లో జరిగింది, ఉదయం జరిగిన పరీక్షలకు మొత్తం 57 మందికి గాను 49 మంది హాజరయ్యారు, 8 మంది హాజరు కాలేదని మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 49 మందికి గాను 42 మంది హాజరయ్యారు. 7గురు హాజరు కాలేదని జిల్లా విద్యాశాఖ అధికారిని పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి తెలియచేశారు. అదేవిధంగా ఏపీ ఓపెన్ స్కూల్ ప్రవేశాలు అపరాధ రుసుము లేకుండా 26 నవంబర్ వరకు పొడిగించారని రూ.200 అపరాధ రుసుముతో నవంబర్ 27 నుంచి 30 వరకు ఉందని తెలిపారు.

## యల్లాయపాలెంలో అత్యంత ప్రాచీన గ్రంథాలయం....

విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

ఎపిక్ ఆఫ్ గిల్‌గమేష్‌ను కలిగివున్న మట్టిపలక, ఇది ప్రస్తుతం బ్రిటీష్ మ్యూజియంలో ఉంది. యల్లాయపాళెం అనే గ్రామంలో గ్రంథాలయం లోపల అక్షరదీప కార్యక్రమం అత్యంత ప్రాచీనమైన గ్రంథాలయాల్లో అసుర్‌బనిపాల్ గ్రంథాలయం ముఖ్యమైంది. క్రీ.పూ.668-627ల మధ్యకాలంలో అస్సీరియన్ సామ్రాజ్యాన్ని ఏలిన అసుర్‌బనిపాల్ ఈ గ్రంథాలయాన్ని నిర్మించారు. అసుర్‌బనిపాల్ కాలంలో అతని సామ్రాజ్యం గొప్ప వైభవంతో విలసిల్లింది. విజ్ఞాన సముపార్జన, సంరక్షణ కోసం తన సామ్రాజ్యంలోని నినెవ్ అనే ప్రాంతం (నేటి ఉత్తర ఇరాక్)లో గ్రంథాలయం నిర్మించారు. చిత్రలిపిలో రాయబడే మట్టిపలకల రూపంలో గ్రంథాలు ఉండేవి. మతం, రాజ్యపరిపాలన, విజ్ఞానం, కవిత్వం, వైద్యం, పౌరాణికగాథలు వంటివి ఆయా గ్రంథాల్లో రచించారు. అటువంటి వేలాది మట్టిపలకల గ్రంథాలను ఈ గ్రంథాలయంలో భద్రపరిచారు. ఈ గ్రంథాల్లో నాల్గు వేలయేళ్ల పూర్వపుదైన గిల్‌గమేష్ అనే సుమేరియన్ ఇతిహాస ప్రతి కూడా ఉంది. అసుర్‌బనిపాల్ రాజ్యానంతరం కొన్ని శతాబ్దాల తరబడి నిలిచిన ఈ గ్రంథాలయం కాలక్రమంలో వేలయేళ్ల తరువాత శిథిలమైపోయింది.

### జాతీయ గ్రంథాలయాలు..

సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జాతీయ గ్రంథాలయం కలకత్తాలో ఉంది. దీనిని 1860లో స్థాపించారు. 17,18వ శతాబ్దాలలో ప్రచురించిన పుస్తకాలు దీనిలో ఉన్నాయి. 24 లక్షలకు పైగా పుస్తకాలు (2010 నాటికి) ఉన్నాయి. వీటిని డిజిటల్ రూపంలోకి మార్చి అందరికి అందుబాటులో వుంచే పని జరుగుతున్నది. అలాగే భారత డిజిటల్ లైబ్రరీ కూడా, వివిధ పుస్తకాలను కంప్యూటర్‌లో భద్రపరచి అందరికి అందుబాటులోకి తెస్తుంది. కొన్ని నకలుహక్కుల వివాదం తరువాత ఇది మూతబడింది. అయితే దీనిలోని పుస్తకాలు ఆర్కీవ్, ఆర్గ్‌లో చేర్చబడ్డాయి.

### ఆంధ్రప్రదేశ్‌లో గ్రంథాలయాలు..చరిత్ర

ఆధునిక పద్ధతుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటైన తొలి గ్రంథాలయం విశాఖపట్నంలో ఏర్పాటు చేశారని పరిశోధకులు భావిస్తున్నారు. 1886లో విశాఖపట్నంలో మంతిన సూర్యనారాయణమూర్తి ఈ పౌరగ్రంథాలయాన్ని నెలకొల్పారు. ఆంగ్లభాషా సంస్కృతుల ప్రభావం, ఇతర దేశాల్లోని గ్రంథాలయాల గురించిన సమాచారం ఆంధ్రప్రజలకు లేకపోయినా సొంత ప్రేరణపై ఆయన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఇలా ఆసక్తి, ఉత్సాహంతో ఆంధ్రదేశమంతటా (బళ్ళారితో కలుపుకుని) 1905 నాటికి 20 గ్రంథాలయాలు స్థాపించబడినట్టు లెక్కకువచ్చాయి. పలు ఉద్యమాలు, సాహిత్య సృష్టి వంటి కారణాలతో 1913 నాటికి వీటి సంఖ్య 123కు పెరిగింది. ఆపైన గ్రంథాలయోద్యమం ప్రారంభమై ఇతర ఉద్యమాలకు చేయూతనివ్వడమే కాక పలు రంగాల్లో తెలుగువారి చైతన్యానికి చేయూతనిచ్చింది.

## కాపు కళ్యాణ మండపం పనులు పరిశీలించిన ఆడారి

విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 92వ వార్డు ఎస్సీబీసీ కాలనీలో రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న కాపు కళ్యాణ మండపం పనులను ఆదివారం పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పరిశీలించారు. పనులు ఏ విధంగా జరుగుతున్నాయో సిబ్బందిని , కాపు సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణ మండపానికి సంబందించి నిర్మాణ విషయమే ఎప్పటికప్పుడు నాకు సమాచారం అందించాలని సంఘ సభ్యులకు సూచించారు. కళ్యాణ మండపం నిర్మిణంలో నాణ్యత విషయంలో దగ్గరుండి చూసుకొని పనులు చేయించుకోవాల్సిన బాధ్యత మీదనేని కాపు సంఘ నాయకులకు సూచించారు. జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్‌రావు , కాపు సంఘ నాయకులు, కంపర సత్తిబాబు, కంపర కోటేశ్వరరావు, కంచి పట్టు నాగరాజు, సాలాపు రమణ, కంచి పట్టు అప్పారావు కంచరపు గణ, కంపరపు అప్పలరాజు, సాలాపు సంతోష్ గంగ్రెడ్డి పెదబాబు, జి సుబ్రమణ్యం , మేడిది రాజశేఖర్ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం ఎంతో విలువైనది

విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

వాహన చోదకులకు సమయంతో పాటు ప్రాణం కూడా విలువైనదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. నగర్ పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ ఆధ్వర్యంలో ఆంధ్రయూనివర్సీటీలోని వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో ఆదివారం వరల్డ్ ఆఫ్ రిమంబరన్స్ పేరిట రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి నివాళలర్పించిడంతో పాటు వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేసి వారికి అండగా ఉంటాం అన్న ధైర్యం కల్పించే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ వాహన చోదకులు నిరంతరం అప్రమత్తతో ఉండాలని, వారు నడిపే వాహనంతో పాటు ఎదురుగా, వెనుకనుంచి వస్తున్న వాహానాల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. రోడ్డు ప్రమాథంలో అకస్మాత్తుగా చనిపోయిన వారి కుటుంబాలు పడుతున్న బాధ వర్ణనాతీతం అని చెబుతూ ప్రమాదాలలో ఎక్కువడా మగవారే చనిపోతున్నారన్నారు. వాహన చోదకులు తమపై తమ కుటుంబ సభ్యులు కూడా ఆధారపడి ఉన్నారన్న విషయాన్ని నిరంతరం గుర్తుంచుకొని వాహానాలు నడపాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రమాదాల నివారణకు అవసరమైన హెల్మెట్ సీట్ బెల్ట్ వంటివి కచ్చితంగా ధరించాలని విజ్ఞప్తి చేశారు. మొబైల్ ఫోన్లో మాట్లాడుతూ వాహానాలు నడపడం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని దీనిని మానుకో పోతే భారీ మూల్యాన్ని చెల్లించుకోవలసి వస్తుందని ఆయన అన్నారు. ప్రపంచడంలో ప్రతి 24సెంకట్లకు రోడ్డు ప్రమాదంలో ఒకరు చనిపోతున్నారని రోడ్డు ప్రమాదంలో మన దేశం ఎనిమిదవ స్థానంలో ఉందని తెలియజేశారు. అలాగే మద్యం తాగి వాహానాలు నడుపుతూ ప్రమాదాలు చేస్తూ ప్రమాదాలను గురవుతున్నా పరిస్థితులను ఎక్కువగా చూస్తున్నామని వారు చేసిన తప్పుకి అవతలివారు బలైపోతు న్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం తాగి వాహనం నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వారిని వదిలేయమని తాను సిఫార్సు చేయబోనని తన ఆఫీస్ నుంచి కూడా ఎవరు సిఫార్సు చేసిన దానిని పరిగణంలోకి తీసుకవద్దని మంత్రి స్పష్టం చేశారు. ట్రాఫిక్‌పై అవగాహన కల్పించేందుకు 8,9 తరగతి నుంచి విద్యార్థులకు ప్రత్యేకించి ఒక సబ్జెక్టును పొందుపరిస్తే బాగుంటుందని అభిప్రాయ పడ్డారు.నగరంలో సుమారు 350మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాల కోల్పోతున్నారని తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్ తీసికుంటున్నారని ఆయనను అభినందించారు.రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి ఏటా నవంబర్ నెలలోని మూడో ఆదివారం నివాళులు అర్పించేందుకు ఒక పైలాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. నగర కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం చేసి తప్పించుకున్న నిందితుడికి తిరిగి ఇక్కడికి తీసికొచ్చి కేసు బుక్‌చేసే విషయం లో పోలీస్ శాఖ ఎంతో శ్రమించివలసి వస్తుందని అంతేకాకుండా ప్రభుత్వం ధనం కూడా పెద్ద ఎత్తున ఖర్చు చేయవలసి వస్తుందని సిపి అన్నారు. దేశం మొత్తం మీద టెర్రరిజానికి పాల్పడుతున్నా వారు ఏడాదికి 300మంది చనిపోతున్నారని ఇదే నగరంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రెస్ పబ్లిక్ పోలీస్ కలిసికట్టుగా పరిచేయాలని ఆయన సూచించారు. నగర మేయర్ గొలగాని హరివెంట కుమారి మాట్లాడుతూ సెల్ఫోన్ డ్రైవింగ్ ని నివారించేందుకు పోలీసు శాఖ కఠిన నిర్ణయాలు తీసికోవాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డిసిపి 1 శ్రీనివాస్, బలసతీష్‌తో పాటు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అంగవైకల్యంతో బాధపడుతున్నావారు రోడ్డు ప్రమాదంలో కోల్పోయిన బాధితులు ఈ సందర్బింగా మాట్లాడారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మరణించిన వారికి మంత్రి సిపి రవిశంకర్ అయ్యనార్ తదితరులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అలాగే రోడ్డు సేఫ్టీపై ముద్రించిన బ్రోచర్లను విడుదల చేశారు. అలాగే రోడ్డు సేఫ్టీ పై నిరంతరం ప్రచారం చేస్తున్న వారికి ట్రాఫిక్ నియంత్రణలో అత్యుత్తమ సేంలందించిన పోలీసులకు సర్టిఫికేట్లను అందజేశారు.

## ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కు పెద్ద స్క్రీన్లు



విశాఖసిటీ, నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌ను క్రికెట్ ప్రియులు వీక్షించేందుకు పెద్ద స్క్రీన్‌లు బీచ్ రోడ్డులో కాళీమాత ఆలయం ఏదురుగా ఏసిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. దేశంలో క్రికెట్ అభిమానులు అంతా భారత్ టీమ్ గెలవాలని కోరుకుంటున్నా సందర్భంగా రాష్ట్రంలో పలు కూడలిలో ఇటువంటి స్క్రీన్‌లు ఏర్పాటు చేయడంతో క్రికెట్ అభిమానులు వేల సంఖ్యలో ఆ స్క్రీన్‌ల వద్దకు చేరుకొని క్రికెట్‌ను వీక్షించారు. భారత్ బ్యాటింగ్ చేస్తూన్నా సమయంలో, బౌలింగ్ చేసినప్పుడు వికెట్ తీసుకున్న సమయంలో బీచ్‌రోడ్డులో అభిమానులు అరుపులతో హోరెత్తించారు. నగరంలో బీచ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ క్రికెట్ స్క్రీన్ వద్దకు చేరుకున్న అభిమానులకు ఇబ్బందులు కలగకుండా బాతురూమ్‌లు, తినడానికి తినుబండారాలు స్టాల్‌ను కూడా ఏర్పాటు చేసారు. ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. జిల్లావారీగా స్క్రీన్‌లు విశాఖపట్నంలో ఆర్‌కె బీచ్, కాళీమాత ఆలయం ఎదురుగా, అనతపురంలో పోలీసు ట్రైనింగ్ కాలేజీ ,ఏలూరులో ఇండోర్ స్టేడియం గ్రౌండ్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా, గుంటూరులో మాజేటి గురవయ్య హైస్కూల్ గ్రౌండ్,కడపలో ఆర్ట్స్ కాలేజీగ్రౌండ్, కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజీ గ్రౌండ్, ఒంగోలులో జెడ్పి మినీ స్టేడియం, శ్రీకా కుళంలో ఎంహెచ్ స్కూల్ గ్రౌండ్ ఏడ్డురోడ్ కూడలిలో, తిరుపతిలో కెవిఎస్ స్పోర్ట్స్ పార్క్ తుమ్మలకుంట గ్రౌండ్, విజయనగరంలో ఐస్ ఫ్యాక్టరీ కూడలి భాష్యం స్కూల్ వెనుక, విజయవాడలో ఎంజిరోడ్ ఇందిర గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసినట్లు ఎసిఎ కార్యదర్శి ఎస్ఆర్.గోపీనాధ్ రెడ్డి తెలియజేశారు.



## వైభవంగా మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం

గాజువాక, నవంబర్ 19, ప్రభాతవార్త:

శ్రీశ్రీశ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సమేత శ్రీ విశ్వేశ్వర దేవాలయములో శ్రీ శోభకృత్ నామ సంవత్సరం కార్తీక మాస ప్రత్యేక పూజలు సంధర్భంగా మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. జీవీయంసీ 86వ వార్డు కూర్మన్నపాలెం మాతృశ్రీనగర్ లో పూజ్యగురువులు ఆశీస్సులతో వేద పండితుల మంత్రోచ్ఛరణతో ఆదివారం శ్రవణా నక్షత్రం రోజున నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశాఖజిల్లా వైకాపా ఉపాధ్యక్షులు, 86వ వార్డు వైకాపా ఇంచార్జ్, ఆలయ ధర్మకర్తలు దామాసుబ్బారావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు దామా సుబ్బారావు దంపతులు ఆర్ధిక సహాయంతో ఘనంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆలయ ధర్మకర్తలు దామా సుబ్బారావు మాట్లాడుతూ ఈ నెల 14 మంగళవారం కార్తీక శుద్ధ పాడ్యమి నుంచి వచ్చేనెల డిసెంబర్ 13 బుధవారం పాడ్యమి వరకు పూజ్య గురువుల ఆశీస్సులతో మాతృశ్రీ నగర్ లోని శ్రీశ్రీశ్రీ కాశీ అన్నపూర్ణ దేవి సమేత శ్రీ విశ్వేశ్వర దేవాలయములో కార్తీకమాసం సంధర్భంగా ప్రతీ రోజూ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతీ సోమవారం ఉదయం 4గం.నుంచి స్వామివారికి అభిషేకాలు, అలాగే ప్రతీరోజు ప్రత్యేకపూజలు,అభిషేకాలు,సాయంత్రం ఆకాశదీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీన మోదటి కార్తీక సోమవారం రోజున జ్యోతిర్లింగార్చన జరగనున్నదని తెలిపారు. వచ్చే నెల డిసెంబర్ 13వ తేదీ బుధవారం పోలిస్వర్గం కార్యక్రమం, 18వ తేదీన వల్లీదేవసేన, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమానికి భక్తులందరూ విచ్చేసి, భక్తి శ్రద్ధలతో పూజాకార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు మర్డర్ కేసుగా నమోదు

యలమంచిలి, నవంబర్ 19 ప్రభాతవార్త

భర్తను భార్య పథకం ప్రకారం హత్య చేయించిన భార్యతో పాటు ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. తొలుత మిస్సింగ్‌గా నమోదైన ఈకేసు ఎట్టకేలకు మర్డర్‌కేసుగా యలమంచిలిరూరల్ స్టేషన్ పోలీసులు నమోదుచేసారు. పోలీసుల అందించిన వివరాల ప్రకారం తాడేల ఉమ తనభర్త కొండలరావు 7వతేదీనుండి కనిపించడం లేదంటూ ఈనెల 12వతేదీన యలమంచిలి రూరల్‌పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వీరికి పెళ్ళై 20సంవత్సరాలు అయినట్లు వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నట్లు ఉమ ఇచ్చిన పిర్యాదుమేరకు పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదుచేసి దర్యాప్తు వేగవంతం చేసారు. పోలీసులు తమదైన శైలిలో అనేక కోణాలలో చేపట్టిన దర్యాప్తులో వాస్తవాలు వెలుగుచూసాయి. తాడేల ఉమకు కాకినాడ జిల్లా తుని మండలం సూరవరం గ్రామానికి చెందిన ప్రగడ చిరంజీవితో గత మూడేళ్ళుగా అక్రమ సంబంధం ఉండటంతో ఈవిషయం తెలుసుకున్న ఉమ భర్త కొండలరావు ఉమతో పాటుగా ప్రగడ చిరంజీవిని తరచూ వేదిస్తుండటంతో కొండలరావును కడతేర్చాలన్న పథకం వేసారు. ఈపథకంలో భాగంగా ఉమఅలాగే ఉమతో అక్రమ సంభందం పెట్టుకున్న ప్రగడ చిరంజీవి అతని స్నేహితుడు నానబోలు సాయిదుర్గ ఈముగ్గురు కలసి వేసుకున్న పథకం ప్రకారం ఉమభర్త కొండలరావుతో బైట తిరుగుదామని మాయ మాటలు చెప్పి ఈనెల 7వతేదీ ఉదయం బలవంతంగా కారులో ఎక్కించుకుని విశాఖపట్నం తిప్పి అక్కడ నుంచి అదేరోజు సాయంత్రం యలమంచిలి తిరిగి వచ్చి కాకినాడలో కొండలరావుకు షుగర్‌వ్యాదికి చికిత్సచేయిస్థామని పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తులు నమ్మించారు. దీంతో ప్రగడ చిరంజీవి కారు కాకినాడవైపుగా వెళుతూ మార్గమధ్యం తుని మండలం రాజుల కొత్తూరు గ్రామానికి ముందుఎన్‌హెచ్5 రోడ్డువద్ద 7వతేదీ అర్థరాత్రి 3గంటలకు తెల్లవారితే 8వతేదీన ముగ్గురు వ్యక్తులు కొండలరావు కారులోనే గొంతునులిమి చంపేసినట్లు అలాగే మృతుడు కొండలరావు మృతదేహం ఆచూకీ తెలియకుండా వీరు రాజమండ్రి దాటివెళ్ళి రావులపాలెం ప్రాంతం గోదావరినదిలో బ్రిడ్జిపైనుండి కిందకు నీటిలో మృతదేహాన్ని పారవేసినట్లు పోలీసులు దర్యాప్తులో భాగంగా విచారణలో తేటతెల్లమయ్యింది. దీంతో బంధువుల సమక్షంలో పోలీసులు గోదావరినది ఒడ్డున గాలింపు చేపట్టి వెతగ్గా లభ్యమైన మృతదేహాన్ని కొండలరావు మృతదేహంగా బంధువులు గుర్తించడంతో పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని యలమంచిలి రిమాండుకు తరలించినట్లు సిఐ గపూర్ ఈ సందర్భంగా తెలియచేసారు.

## అమల్లోకి ఎపి ల్యాండ్ టైటలింగ్ చట్టం

7వ పేజీ తరువాయి..

ఎత్తున పాల్గొన్నారని అన్నారు. సామాజిక సాధికార నినాదం దద్దరిల్లిందని, ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీఈలు ఉత్సాహంతో కదంతొక్కారని అన్నారు.

**-లోకేష్, భువనేశ్వరి ఏమయ్యారు?**

చంద్రబాబుకు అనారోగ్యం.బెల్ షరతులు సరే..పార్టీలో లోకేష్-భువనేవ్వరి అందరూ ఏమయ్యారని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. ఇక టిడిపి పనైపోయిందని నిర్తారణకు వచ్చారాతెలంగాణ తరహాలోనే టిడిపి జెండా ఆంధ్రాలోకూడా పీకేశారా అన్న అనుమానాలు తలెత్తతున్నాయన్నారు.అలాగే టిడిపి భారమంతా పురంధేశ్వరిపైనే పెట్టినట్టున్నారని అన్నారు. ఆమె సొంత పార్టీ బిజెపిని ముంచడంలో దిట్టకావచ్చేమో కానీ బావ పార్టీ టిడిపిని బతికించడంలో ఎంతమాత్రం కాదన్నారు.

**-2019 ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయిన పురంధేశ్వరి**

బిజెపి అభ్యర్థిగా పురందేశ్వరి 12019లో విశాఖపట్నంలోక్‌సభ స్తానం నుంచి పోటీచేసి సాధించిన ఓట్లు చూస్తే కళ్లు తిరిగి కింద పడిపోవాల్సిందేనని విజయసాయిరెడ్డి అన్నారు. ఆమెకు నోటాకు పడిన ఓట్లుకంటే కొద్దిగా ఎక్కువ వచ్చాయని, 33,892 ఓట్లు మాత్రమే రావడంతో పురందేశ్వరి డిపాజట్‌కూడా కోల్పోయారని గుర్తుచేసారు. ఏమాత్రం ప్రజాబలం లేని వ ్యక్తిని రాష్ట్రపార్టీ అధ్యక్షురాలిగా నియమించి బిజెపి పెద్ద సాహసమే చేసిందన్నారు.

## కమ్యూనిటీ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ

**-పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన విశాఖ రేంజ్ డిఐజి హరికృష్ణ**



కొయ్యూరు, నవంబర్19, ప్రభాతవార్త

కమ్యూనిటి పోలీసింగ్ అలాగే ఫ్రెండ్లీపోలీసింగ్‌లపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలతో మరింత మమేకమవ్వాలని పోలీసు అధికా రులకు, సిబ్బందికి విశాఖ రేంజ్ డిఐజి హరికృష్ణ సూచించారు. ఆదివారం మండలంలోని కొయ్యూరు పోలీసుస్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీచేసారు. చెక్‌పోస్టు ఏర్పాటుగూర్చి తగిన సూచనలు, సలహాలు అందించారు. గంజాయి అరికట్టడానికి వాహన తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని ఆదేశించారు. గంజాయిరవాణాలో ఉన్న వారిని గుర్తించి వారిపై చట్టపరచర్యలు తీసుకోవాలని సూచించారు. రామోయే ఎన్నికలు గూర్చి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనేదానిపైన సూచనలు అందించి, సమస్యాత్మకప్రాంతాలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన తగుసూచనలు అందించారు. అదేవిధంగా మండలంలో మారుమూలగ్రామాలైన బూదరాళ్ల, యు.చీడిపాలెం, మఠంభీమవరం పంచాయితీల్లోగల గిరిజన సమస్యలు గూర్చి ఆరాతీసారు. కార్యక్రమంలో చింతపల్లి అడిషనల్ ఎస్పీ కె.శివప్రతాప్‌కిశోర్, అలాగే కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, కొయ్యూరు,మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమానికి విశేష స్పందన



ఆరిలోవ, నవంబర్ 19, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు పరిధిలో పాత ఆరిలోవలో తెదేపా వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు ఆధ్వర్యంలో ఆదివారం జనసేన, తెలుగుదేశం పార్టీ కలిసి నిర్వహించిన ఓటర్ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరయ్యారు. ఈ శిబిరం వద్ద ఓటర్లు వచ్చి వారు ఓట్లను పరిశీలించుకున్నారు. 18సంIIలు నిండిన వారు 380 మంది వచ్చి కొత్త ఓట్లు నమోదు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జు రాగతి అచ్యుతరావు, వార్డు కార్యదర్శి ఆబోతుల అప్పలనాయుడు, జనసేన పార్టీ నాయకులు పల్లా నాని, బూత్ ఇంచార్జు మూది అప్పారావు, రంగాల మంగరాజు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## పిల్లల నేత్ర సంరక్షణపై అవగాహన వాక్

ఆరిలోవ, నవంబర్ 19, ప్రభాతవార్త



ఈ నెల 13 నుంచి 19 వరకు బాలల నేత్ర సంరక్షణా వారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలలోని వక్రీభవన లోపాలు గురించి సరియైన అవగాహన కలిగించే అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6 గంటలకు బీచ్ రోడ్డు కాళీమాత గుడి వద్ద నుండి విఎంసిఎ వరకు బాలల నేత్ర సంరక్షణపైన అవగాహన కల్పిస్తూ వాక్ నిర్వహించారు. ఈ వాక్‌కు భారీగా స్పందన వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వాక్‌లో వివిధ హాస్పటల్స్‌కు సంబంధించిన వైద్యులతో పాటు ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యులు డాక్టర్ భవిక పంచాల్, డాక్టర్ స్నేహల్ గంత్రా, డాక్టర్ వీరేంద్రసచ్ దేవ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవగాహన వాక్‌లో మాట్లాడుతూ పిల్లల కళ్ళ గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవటం చాలా అవసరమని నేత్ర సంరక్షణ ప్రాముఖ్యతను గురించి వివరించారు.




## చంద్రమోహన్ మరణం చిత్రపరిశ్రమకు తీరని లోటు

జగదాంబ, నవంబర్ 19, ప్రభాతవార్త

పబ్లిక్ లైబ్రరీ సౌజన్యంతో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యదర్శి నరవప్రకాశరావు, డా.వి.సూర్యారావు నిర్వహణలో ఆదివారం ద్వారకానగర్ విశాఖ పౌరగ్రంధాలయం హాల్లో ఇటీవల మరణించిన లెజెండరీ నటుడు చంద్రమోహన్ సంస్మరణ సభ నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి చంద్రమోహన్ అక్క అయిన సన్‌ఫ్లవర్ స్కూలు ప్రిన్సిపాల్ ఎంఎన్ కుమారి, చిన్నాన్న కుమార్తె నగర నివాసి నాగరాజకుమారి..సూర్యారావు..నరవప్రకాశరావు తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూవిశాఖతో చంద్రమోన్‌కు అనుబంధం ఉందన్నారు. ఆయన నగరానికి విచ్చేసినప్పుడు మా ఇంట్లోనే ఉండేవారని, కుటుంబసభ్యులపట్ల ఎంతో ఆత్మీయత అభిమానం, ఆదరణ కలిగిఉండేవారన్నారు. ఆయన 900కు పైగా చిత్రాల్లో తనసహజ నటనతో నవరసాలు పండించి తెలుగు ప్రేక్షకుల మదిలో చెరగని ముద్రవేసుకున్న లెజెండరీ నటుడిగా ముద్రవేసుకున్నారన్నారు.ఆయన మరణం తెలుగు చిత్రపరిశ్రమకు తీరని లోటన్నారు.విశాఖవాసి వంకాయల సత్యనారాయణ,నటించి పలు అవార్డులు పొందిన సీతామహాలోక్ష్మి (1978) తెలుగుసినిమాను ప్రదర్శించారు.చిత్రసమీక్షలో ఈ చిత్రం విడుదలై 45 ఏళ్ల పూర్తియినా ఆణిముత్యం అని అన్నారు. హుస్సేన్..ఛాట్లబాబురావురెడ్డి...డాక్టర్ బాబ్జీ, అనూరాధ, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ప్రెసిడెన్సియల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు




ఆరిలోవ, నవంబర్ 19, ప్రభాతవార్త

ప్రెసిడెన్సియల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు అందరినీ ఆకట్టుకుంది. ఈ వార్షికోత్సవ సదస్సుకు డాక్టర్ హెచ్. ఎస్. దాస్, సైంటిస్ట్ ఎన్ ఎస్ టీ ఎల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి సాకేత్ మైనేని, లాన్ టెన్నీస్ క్రీడాకారులు, అర్జున పురస్కార గ్రహీత అతిది.గాను, విశాఖ వ్యాలీ స్కూల్ డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రెసిడెన్షియల్ స్కూల్ మాస పత్రికను కూడా ఆవిష్కరించారు. వార్షికోత్సవంలో విద్యార్థులు ప్రదర్శించిన అనేక కార్యక్రమాలలో పంచభూత నృత్య నాటకం ప్రకృతిలోని అయిదు మూలకాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రసంసలు పొందారు. మరొక ప్రదర్శన యోగా నాట్యం శాస్త్రీయ నృత్యంతో వైద్య స్పర్శను స్ఫురింప చేసింది. అదే విధంగా మహిళా సాధికారత ఆడపిల్లలు పట్ల సమాజం చూపుతున్న వివక్షను మరియు దానిని ధృడ సంకల్పంతో ఎలా మార్చవచ్చునో వివరిస్తూ సాగిన తీరు అందరినీ ఆకట్టుకుంది. జానపద రీతులలో ప్రదర్శించిన సంగీత, నృత్య ప్రదర్శనలు అన్నీ ప్రేక్షకులకు కనువిందు చేసి, ప్రసంసలు అందుకున్నాయి.


## తామర వ్యాధి ఎందుకు ముప్పుగా మారుతోంది?

**- యాంటీ ఫంగల్, స్టెరాయిడ్ కలిపి తయారు చేసిన మందులను నిషేధించాలి**

విశాఖపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

తామరను చర్మవ్యాధి నిపుణులు రింగ్ వార్మ్ అని పిలుస్తారని చర్మ ఉపరితలానికి సోకిన ఇన్‌ఫెక్షన్ అని చర్మవ్యాధి నిపుణులు హెయిర్ ట్రాన్స ప్లాంట్ సర్జన్ చెప్పారు. ఇది రోగి జుట్టు, గోళ్ళపై- కూడా ప్రభావం చూపుతుందన్నారు.ఇది త్రీవమైన దురదతో కూడి ఉంటుందని ఇది పిల్లలకు కూడా సోకే ప్రమాదం ఉందన్నారు. కొన్ని సార్లు కుక్క, పిల్లి నుంచి మనుషులకు వ్యాప్తి చెందవచ్చు. అయితే రోజురోజుకి దీనికి చికిత్స కష్టమవుతోంది. ఎందుకంటే చాలామంది రోగులు యాంటీఫంగల్ శక్తివంతమైన స్టెరాయిడ్ కలిసియున్న మందులు ఓవర్ ది కౌంటర్ అంటే షాపులలో కొనుక్కొని వాడేస్తున్నారన్నారు. దీని వలన వెంటనే పైపైన ఉన్న వ్యాధి తగినట్లు కనిపించినా తరువాత రింగ్ వార్మ్ రెండవ సారి మరింత తీవ్రమవుతుందన్నారు. ఇప్పటికే చాలా రింగ్ వార్మ్ చికిత్సలు వాటి ప్రభావాన్ని కోల్పోతున్నాయ న్నారు.మందుల షాపులలో చర్మవాధి నిపుణుల సిఫార్సుతోనే మందులను విక్రయించాల్సిన అవసరం ఉందని స్టెరాయిడ్స్ యాంటీ ఫంగల్ కలిసి ఉన్న మందులను నిషేధించవలసిన అవసరం ఉంది ఇలా చేయడింది ఒడిశాలోని రాయగడ జిల్లాలో హెల్_త్ కేర్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఫైలట్ డ్రైవ్ నెట్‌వర్క్ ప్రారంభించింది. ఈ పైలట్ ప్రోగ్రామ్ ఒడిశాలోని రాయగడ జిల్లాలోని ఏకాంత ప్రాంతాలకు ఔషదం , వైద్య పరికరాలను విమానంలో పంపిణీ చేయడానికి రెడ్వింగ్ ఎలక్ట్రిక్ హైబ్రిడ్ డ్రోన్‌ను ఉపయోగిస్తుంది. గిరిజన జిల్లా ఆరోగ్య సంరక్షణ సేవలను పొందడంలో గణనీయమైన సవాళ్ళను ఎదుర్కొంటోంది జిల్లాలోని 3,234 గ్రామాలలో 800కంటే ఎక్కువ గ్రామాలకు చేరుకోవడం కష్టంగా ఉంది. 160కంటే ఎక్కువ సీజనల్ కట్ ఆఫ్లను ఎదుర్కొంటుంది.

## కుసుమహరనాథ ఆశ్రమంలో భక్తిజ్ఞాన సంకీర్తన యజ్ఞం



జగదాంబ, నవంబర్ 19, ప్రభాతవార్త

మహానగర విశాఖలో రాజీవ్ నగర్ కుసుమహ రనాథ ఆశ్రమంలో ఆశ్రమ కమిటి వారి ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక సమారాధన పేరిట భక్తిజ్ఞాన సంకీర్తనయజ ్ఞం జరిగింది.సత్యరాజ్ సంగీతాలయం వ్యవస్తాపకులు,ఎయు సంగీత విభాగానికి చెందిన డాక్టర్ వై.బాలగణేష్ మృందం భక్తిసంకీర్తనలు మధురంగా ఆలపిం చారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ ఆధ్యా త్మిక ప్రసంగం చేసారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగిస్తుభగవన్నామ సంకీర్తనతోనే మానసికంగా ఆధ్యాత్మిక చైత న్యం కల్గుతుందన్నారు. గత జన్మలో చేసుకున్న కర్మను బట్టే ఈ జన్మ నడుస్తుందని కర్మని తొలగించడంలో నామస్మరణకు మించిన తరునోపాయం ఈ సృష్టిలో మరేదిలేద న్నారు. అందువలన ప్రతి ఒక ఆధ్యాత్మిక చింతనతో జీవిస్తూ శాంతి సౌఖ్యాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కమిటి అధ్యక్షులు బివి బాబాజీ, ఆశ్రమ కార్యదర్శి ఆర్వీఎస్ రమేష్, ఆశ్రమ సంయుక్త కార్యదర్శి కె. మంగరాజు, ఆశ్రమ కోశాధి కారి ఎస్ అనా ్నజీరావు, అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు.

## బుద్ధుని మార్గం ప్రపంచ శాంతి శరణ్యాం

**-వెనరలబుల్ ఆయూ పాలబంతేజీ బర్మా (మయన్మార్)బౌద్ధబిక్షుకు**

జగదాంబ, నవంబర్ 19, ప్రభాతవార్త



విశాఖనగరంలో గల సీతమ్మపేట 'ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఎపిబిఎస్ఐ) రాష్ట్ర కార్యాలయంలో బుద్ద వందనం, పూజ ప్రవచనంలు ఆదివారం ఉదయం పది గంలకు రాష్ట్ర కార్యదర్శి వివి దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా బర్మా(మయన్మార్) బౌద్ధ భిక్షువు వెనరబుల్ ఆయూ పాల బంతేజీ బుద్ద వందనం, పూజ, ధమ్మ ప్రవచనంచేసారు. భగవాన్ బుద్ధునిమార్గం ప్రపంచ శాంతికి శరణ్యమన్నారు.

## ఫుట్ బాల్ టీం విజయం: సీతం కాలేజీలో సంబరం

మాధవధార, నవంబర్ 19, ప్రభాతవార్త



నవంబర్ 4,5,6 తేదీలలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో అండర్- 17 బాయ్స్ ఫుట్‌బాల్ స్కూల్స్ గేమ్స్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో విజయనగరం జిల్లా జట్టు రన్నరప్ గా నిలిచింది. టోర్నమెంట్ బెస్ట్ గోల్ కీపర్‌గా బూర్లి జయసూర్య ఎంపిక అయ్యాడు. డిసెంబర్ 4వ వారంలో అండమాన్ నికోబార్ దీవులలో జరగబోయే అండర్ 17 స్కూల్ నేషనల్ టీంకు బూర్లి జయసూర్య, ఆదుర్తి చైతన్య, కేసల ఝూన్సీరాజ్ ఎంపిక అయ్యారు. ఈ టీంలో విజయం సాధించిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ మరిన్ని విజయాలు సాధించాలని కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ కానుకలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ మూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

మాడుగుల,నవంబర్ 19, ప్రభాతవార్త



జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాలు సందర్భంగా మాడుగుల లైబ్రరీలో ఆదివారం గ్రంథాలయ అధికారి వై.వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మన దేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ చిత్రపటానికి సర్పంచ్ వై.కళావతి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి ప్రారంభించారు ఈ కార్యక్రమానికి సర్పంచ్‌తో పాటు గ్రామ వాలెంటిర్లు, వివిధ మహిళా నాయకులు వివిధ స్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. పిదప విద్యార్థులకు దిశా చట్టం గూర్చి వారు వివరించడం జరిగింది. వివిధ మహిళా మూర్తులు, ఇదిరాగాంధీ, సరోజిని నాయుడు, మదర్ థెరిస్సా, జాన్సీ లక్ష్మిబాయి, మొదలగు జాతీయ నాయకులు గూర్చి వివరిచడం జరిగింది. అనంతరం విద్యార్థులు కు గ్రంథాలయం యొక్క అవశ్యకత గూర్చి వ్యాసరచన పోటీలు నిర్వహించడమైనది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై చర్చ నిర్వహించారు.

## చీడికాడలో ఇందిరాగాంధీ జయంతి

మాడుగుల, నవంబర్ 19, ప్రభాతవార్త



చీడికాడ శాఖా గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వార్షికోత్సవాలు సందర్భంగా ఆదివారం గ్రంథాలయ అధికారి ఎంఎస్ఎల్ జోగేశ్వరి స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. జీవిత విశేషాలు మహిళలకు తెలియజేశారు. అనంతరం విద్యార్థినులకు పాటల పోటీ, డాన్స్ పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోబ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పి అనూష, విద్యార్థినులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చాకిపల్లిలో ధర్మశ్రీ ఇష్టా గోష్టి సమావేశం

చోడవరం, నవంబర్ 19, ప్రభాతవాత



చోడవరం మండలం చాకిపల్లి రామజోగిపాలెం గ్రామాలలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ కార్యకర్తలతో ఇష్టా గోష్టి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై చర్చించారు. అలాగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చేపట్టిన కార్యక్రమాలపై కూడా చర్చించారు.

## మాడుగులలో సత్యసాయి జన్మదిన వేడుకలు

మాడుగుల, నవంబర్ 19, ప్రభాతవార్త



98వ జన్మదిన వేడుకలు ఆదివారం మాడుగులలో ప్రారంభించారు. మాడుగుల సాయి సేవ సమితి ఆధ్వర్యంలో నగర సంకీర్తన తో కార్యక్రమాలు ప్రారంభించారు. ఈనెల 23వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మృత్యుంజయ హోమం, పతాక ఆవిష్కరణ సత్యసాయి సహస్రనామ అర్చన, మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తిరువీధి పల్లకి సేవ వడ్డీ వివిధ సేవా కార్యక్రమాలు. ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, పలువురు ప్రతినిధులు స్వామివారిని దర్శించుకున్నారు. సత్య సాయి సేవ సమితి ప్రతినిధులు శ్రీనివాసరావు బలరాం రాజ్ కొండలు పాల్గొన్నారు.

## టిడిపి జనసేన ఆధ్వర్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది పేరుతో నిరసన కార్యక్రమం

పీఎం పాలెం, నవంబర్ 19, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం పరిధిలోని 5వ వార్డో మారికవలస నుండి కాపులుప్పాడ వెళ్లే అధ్వానంగా ఉన్న రోడ్లు దగ్గర టీడీపీ, జనసేన పార్టీలు ఉమ్మడి సారథ్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజక వర్గం టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అధ్వానంగా ఉన్న రోడ్లను వెంటనే బాగుచేయాలని చేయాలని గట్టిగా నినాదించారు. అనంతరం భీమిలి నియోజక వర్గం టీడీపీ ఇంచార్జీ కోరాడ రాజాబాబు జనసేన నాయకుడు బీవీ కృష్ణయ్య మాట్లాడుతూ అధ్వానంగా గుంతలతో ఉన్న రహదారులను చూపిస్తూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు పడుతున్న అవస్థలు ఈ ముఖ్యమంత్రి కళ్ళకు కనిపించదని, ఎందుకంటే ఆయన ఎప్పుడూ హెలికాప్టర్ల మీద మాత్రమే తిరుగుతారని, మనలాగా రోడ్ల మీద తిరుగుతూ ఉంటే మనం పడుతున్న బాధలు ఈ సైకో ముఖ్యమంత్రికు తెలుస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రజలు సొమ్ము దోచుకోవడం మాని రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్లను బాగు చేయాలని, లేకపోతే ప్రజలు తప్పకుండా తగిన బుద్ధి చెప్తారని, టీడీపీ, జనసేన పార్టీ లు నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, నమ్మి శ్రీను, ఈగల రవి కుమార్, నాగోతి శివాజీ, దాసరి శ్రీనివాసరావు, గరే గురునాథ్, నాగోతి శివాజీ,పియ్యల నాయుడు, లోగల జానకిరామ్, లోడగల భవాని, సీనియర్ నాయకులు దొరబాబు, జనసేన నాయకులు శాఖరి శ్రీను బాబు, నాగోతి నరసింహ నాయుడు, సాగర్ బాబు, దేవర శివ, శ్రీకాంత్ రెడ్డి, కాకి ప్రకాష్, ముద్దాడ సంతోష్, శ్రీనివాస్ తమ్మిన అప్పలరాజు,తోటచురుకు అప్పలరాజు, పీకేటి శ్రీను, జగుపల్లి నాని, ఆకుల శివ, సతీష్, టీడీపీ నాయకులు సాడిపిల్లి నారాయణ రావు, పోలిశెట్టి నాగేశ్వర రావు, నల్లా ఆనందరావు, కొర్రాయి మంగరాజు, ఈగల కిరణ్, రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 25న విరాట్ హిందూ సమ్మేళనం

చోడవరం, నవంబర్ 19, ప్రభాతవార్త



స్థానిక ప్రేమ సమాజంలో ఈనెల 25న శనివారం జరిగే విరాట్ హిందూ సమ్మేళనానికి ఏర్పాట్లు నిమిత్తం, సమరసతా డివిజన్ కన్వీనర్ దండుపాటి సన్యాసిరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శ్రీరామ జయరామ జయజయ రామ ఇటోథికరాగ అందరూ జపం చెయ్యాలని చోడవరం అన్ని గ్రామాలలో ఉన్న ప్రతి ఇంటికి ఆహ్వానం పంపాలని సంకల్పం పంపించడం ఆరంభమయిందని వేలాదిగా హిందూ సమాజం, మండలంలోని అన్ని గ్రామాలనుండి పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక వెంకటేశ్వర స్వామీ దేవాలయంకు చేరాలని ఉ.8.30కు అకాశి నుండి శోభాయాత్ర, శ్రీ గౌరీశ్వర ఆలయం వద్ద సభ నిర్వహించబడుతుందని ఈ కార్యక్రమంలో ఆర్మి ప్రసాద్, ప్రసాద్ రాజు, స్వామి, జై శ్రీమన్నారాయణ, సత్యనారాయణ ఉపాధ్యాయులు, సంఘ పెద్దలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## గంజాయి పంట పండిస్తున్న గిరిజనుడి అరెస్టు

పెదబయలు, నవంబర్ 19, ప్రభాతవార్త



మండలంలో పోయిపల్లి పంచాయతీ సల్లంగి పుట్టు గ్రామనికి చెందిన కొర్ర రాంబాబు అను గిరిజనుడు నిషేధిత గంజాయి పంట పండిస్తున్నట్లు వక్కా సమాచారం అందటంతో టాస్క్‌ఫోర్స్ ద్వారా దాడి చేసి పంట పొలంలో పనిచేస్తున్న కొర్ర రాంబాబును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొనడం జరిగిందని గంజాయి పెంచటం అమ్మటం రవాణా చేయటం చట్టరీత్యా నేరమని పెదబయలు ఆపరేషన్ పరివర్తన ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నప్పటికీ వారిలో మార్పు రావడం రావటం లేదని రైతులకు అవగాహన కల్పిస్తున్న మార్పు రావటం లేదన్నారు. రెడ్ హేండెడ్‌గా పట్టుకొన్న కొర్ర రాంబాబును అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ పులి మనోజ్‌కుమార్ తెలిపారు.

## మహిళలు విద్యావంతులు కావాలి

గాజువాక,నవంబర్ 19,ప్రభాతవార్త



మహిళలు విద్యావంతులు,చైతన్యవంతులు కావాలని సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన మహిళా సాధికారత సదస్సులో ముఖ్య అతిథిగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇందిరా గాంధీ వంటి మహిళా నాయకులను అంతా స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె అన్నారు. సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రముఖ ప్రజా వైద్యులు డా.పి.హేమలత మహిళలు-ఆరోగ్యం అనే అంశంపై జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి మహిళలు-సాధికారత అనే అంశంపై జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయాదేవి మహిళా దినోత్సవ ప్రాధాన్యతపై ప్రసంగించారు. కె.సత్యానందం సమాజంలో తల్లుల పాత్రపై ఎస్.చలపతిరావు ఝాన్సీ లక్ష్మీబాయి, సత్తిరాజు సమాజంలో స్త్రీ పాత్రపై, జి.కె.వి.రాజు మహిళలు-చట్టాలు అనే అంశంపై తమ అభిప్రాయాలను తెలిపారు. సదస్సుకు గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం 50సం.ల నుండి విద్యాబోధనలో విశేష కృషి చేస్తున్న సిస్టర్ గెసిల్లాను అంతా ఘనంగా సత్కరించారు. సదస్సులో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు, జాతీయ సేవా పథకం వాలంటీర్లు, ప్రముఖ చిత్రకారులు ద్వారపూడి శ్రీనివాసు మనోహర్, శివ స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమలతను, భాగ్యలక్ష్మిని, అనసూయాదేవిని, డా.గౌతమిని గ్రంథాలయ అధికారులు సన్మానించారు. తొలుత ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## 102 వాసవి సభ్యులచే అమ్మ వాసవి సేవా ట్రస్ట్ ఏర్పాటు

గాజువాక, నవంబర్19, ప్రభాతవార్త



గాజువాక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో 102 మంది వాసవి సభ్యులచే అమ్మ వాసవి సేవా ట్రస్ట్ ఏర్పాటు అయినట్లు ఫౌండర్ కారుమూరి మహేష్ తెలిపారు. అమ్మ వాసవి సేవా ట్రస్ట్ ప్రతినిధులుగా ఫౌండర్ కారుమూరి మహేష్, చైర్మన్ వరదకృష్ణ వైస్ చైర్మన్ వూడ వరహాల శెట్టి, గౌరవ అధ్యక్షులు గుండా శ్రీరాములు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గునిశెట్టి అప్పల సత్యనారాయణ గుప్తా, ముఖ్య సలహాదారులు కులుకూరి మంగరాజు, పబ్బతి సూర్యనారాయణ మూర్తి, కేసరపు శీను రమేష్, ప్రధాన కార్యదర్శి కారుమూరి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీగా వరద కామేశ్వరరావు, కోశాధికారి బెల్లాల పెంట బాబు, ఉప కోశాధికారి ముమ్మిడిశెట్టి ముత్యాల శెట్టి కొనసాగనున్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ ఈ ట్రస్టు ద్వారా పేదలకు అనేక సంక్షేమ సేవా కార్యక్రమాలు చేయడానికి ఏర్పాటైనట్లు తెలిపారు. కాలం చేసిన ఆర్యవైశ్యులకు, అంతిమయాత్ర వ్యాను, అవసరమైన వారికి ఫ్రీజర్ బాక్స్, 50 నుండి 100 వరకు వాటర్ బాటిల్స్ ఉచితంగా పంపిణీ చేయబడునని తెలిపారు. ఈ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాలు, ఉపాధి అవకాశాలు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ వాసవి సేవ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకళా పరిషత్‌కు చెందిన ఇ-మాసపత్రిక విడుదల

గాజువాక, నవంబర్ 19,ప్రభాతవార్త



చిత్రకళా పరిషత్‌కు చెందిన ఇ- మాసపత్రిక ద్వితీయ సంచిక ఆవిష్కరణ ఉత్సవాన్ని ఆదివారం మల్కాపురం గ్రంథాలయంలో నిర్వహించారు. సెయింట్ ఆన్స్ కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ గెసిల్లా దీనిని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిత్ర కళా పరిషత్తుకు చెందిన ఎగ్జిబిషన్లోని 33 చిత్రాలు కళాఖండాలేనని అన్నారు. చిత్రకారులు ద్వారపూడి శ్రీనివాస్ మనోహర్‌ను, శివాను ఆమె అభినందించారు. అనంతరం ఆవిష్కరణ సంచిక ప్రతులను అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు ఎస్.చలపతిరావు, ప్రముఖ కవి కే.సత్తిరాజు, ప్రముఖ న్యాయవాది జి.కె.వి.రాజు, గ్రంథాలయాధికారి అజయ్ కుమార్, జాతీయ సేవా పథకం అధికారులు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, అనసూయా దేవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## షేక్‌కిల్ పాలెంలో తలుపులమ్మ గుడికి శంకుస్థాపన

యలమంచిలి, నవంబర్ 19, ప్రభాతవార్త



యలమంచిలి మండలంలోని షేక్ కిల్‌పాలెం గ్రామంలో తలుపులమ్మ తల్లి గుడికి ఆదివారం ఎంపీపీ గోవింద్ శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహాయం చేస్తాను అని హామీ ఇచ్చారు. తలుపులమ్మ తల్లిగుడి అభివృద్ధి చెందితే షేక్‌కిల్ పాలెం గ్రామం మరింత అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ కిల్ పాలెం సర్పంచ్ తోకల రాజు, మాజీ సర్పంచ్ మరిసా అప్పారావు,గ్రామ పెద్దలు వరహాలు, సత్తిబాబు, జోగారావు, అప్పారావు, కొక్కిరపల్లి మాజీ సర్పంచ్ పోల రౌత్ నర్సింగరావు, తురంగళ పాలెం సర్పంచ్ చందక శంకర్, రిటైర్డ్ విఆర్‌ఓ.సత్యనారాయణ, బీముని అప్పారావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీకి ఘన నివాళి

యలమంచిలి, నవంబర్ 19, ప్రభాతవార్త



యలమంచిలి శాఖా గ్రంథాలయంలో 56వ గ్రంథాలయాల వారోత్సవాలు సందర్భంగా ఆదివారం ఇందిరా గాంధీ జన్మదినం పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు కవిసమ్మేళనం కార్యక్రమంలో షేక్ అబ్దుల్లా. పి.వెంకట్రావు. శరకణం నాగేశ్వరరావు, వై.అప్పారావు, మళ్ళా రామానాయుడు. పాపారావు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి వి.ఆనంద్ అధ్వర్యంలో నిర్వహించారు.

## ఘనంగా శ్రీ తాల్లమ్మ తల్లి అమ్మవారి గుడి ప్రారంభోత్సవం

యలమంచిలి, నవంబర్ 19, ప్రభాతవార్త



యలమంచిలి మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇత్తంశెట్టి సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ తాల్లమ్మ తల్లి అమ్మవారి గుడి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, తెలుగుదేశం పార్టీ యలమంచిలి నియోజక వర్గం ఇంఛార్జి ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, ధూళి రంగనాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరి విజయబాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, రాష్ట్ర అంగన్వాడి సంఘం ఉపాధ్యక్షురాలు రాజాన నారాయణమ్మ, యలమంచిలి మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి రాజు, పట్టణ అధ్యక్షులు గొర్లి నానాజీ, రాంబిల్లి మండల అధ్యక్షులు వసంతవాడ దినబాబు, రాజాన నానాజి, గొన్నాబత్తుల శేషు,కరణం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్లపై టిడిపి, జనాసేన గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమం

వి.ఆర్.పురం, నవంబర్ 19, ప్రభాతవార్త



తెలుగుదేశం, జనసేన నాయకులు మండలంలో గుంతల రోడ్ల పై దృష్టి సారించారు. గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అనే కార్యక్రమంతో వినూత్నరీతిలో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆదివారం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బరకా కన్నారావు, జానసేన మండల అద్యక్షులు ములకాల సాయికృష్ణల ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల రోడ్లను సందర్శించారు. గుంతల రోడ్డును పరిశీలించి, రోడ్లన్నీ ఎంత అద్వానంగా ఉన్నాయో చూడంటు ప్రజలకు చూపించారు. అభివృద్ధి జరగాలంటే, వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి సర్కారుకు చరమగీతం పాడాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో టిడిపి ట్రెజరీ పెందుర్తి సుదర్శన్ రావు, ఆ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి అచ్చిరాజు, జనసేన మండల కార్యదర్శి అంజన్‌రావు, యూత్ నాయకులు దుర్గాప్రసాద్, సాయిబాబు, సంతోష్, వినోద్ కుమార్, బూత్ కన్వీనర్ పాయం సుబ్బారావు, పాయం సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కులకు భంగం కలిగేస్తే శిక్షార్హులౌతారు

### బాలల హక్కుల కమీషన్ ఛైర్‌పర్సన్ కేసలి అప్పరావు

వి.ఆర్.పురం, నవంబర్ 19,ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాల, బాలికలు, చిన్నారుల పరిరక్షణ కోసం అనేక కొత్త చట్టాలను రూపొందించి, పగడ్బందిగా అమలు చేయటం జరుగుతుందని, అట్టి చట్టాలను ఉల్లంఘించి ఎవరైనా, ఎక్కడైనా బాలల హక్కులకు భంగం కల్గిస్తే, అట్టివారు చట్ట పరంగా శిక్షార్హులవుతారాని, బాలల హక్కుల కమీషన్ చైర్పెర్సన్ కేసలి అప్పరావు స్పష్టం చేశారు. ఆదివారం ప్రపంచ బాలలపై వేధింపుల నియంత్రణ దినోత్సవాన్ని, రేఖపల్లి ఎ.ఎస్.డి.ఎస్ కార్యాలయంలో, బాలల హక్కుల మాజీ కమీషన్ సభ్యులు, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాలల హక్కుల కమీషన్ చైర్పెర్సన్ కేసలి అప్పరావు, కమీషన్ సభ్యులు టి.ఆదిలక్ష్మి పాల్గొని మాట్లాడారు. ఉమెన్స్ వరల్డ్ సమ్మీట్ ఫౌండేషన్ సంస్థ 2000 సంవత్సరంలో ప్రతీ ఏడాది నవంబర్ 19న ఈ కార్యక్రమం జరిపేందుకు ప్రపంచంలోని అనేక దేశాలను ఒక వేదికపైకి తెచ్చిందన్నారు. ఫలితంగా నేడు 125 దేశాల్లో ఈ రోజున ప్రపంచ బాలలపై వేధింపుల నియంత్రణ దినోత్సవాన్ని జరుపుకోవటం జరుగుతుందన్నారు. బాలల రక్షణ కోసం ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఈ వేడుకలను ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ అధినేత గాందీబాబు నిర్వహించటం అభినందనేయమన్నారు. ఎంపిపి కారం లక్ష్మి, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజినిలు మాట్లాడారు. బాలల హక్కుల కోసం ఎ.ఎస్.డి.ఎస్ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. తహశీల్దారు శ్రీధర్ మాట్లాడారు. బాలలను ఎవరైనా ఉద్దేశపూర్వకంగా కొట్టినా, వారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా, వారిని తాకరానిచోట తాకినా, ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ ఆఫెన్సెస్ (ఫోక్సో) చట్టం క్రింద కేసులు నమోదుచేసి శిక్షంచటం జరుగుతుందని పేర్కొన్నారు. బాలల హక్కుల మాజీ కమీషన్ సభ్యులు, ఎ.ఎస్.డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ వి.గాంధీబాబు మాట్లాడారు. తమ సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం నిర్వీరామంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్ వెంకటరావు, వి.ఆర్.పురం, కూనవరం, చింతూరు మండలాల శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, మూడు మండలాల కె.జి.బి.వి సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు, ప్రోగ్రాం మేనేజర్ టి.ఎస్.ఎస్ సుబ్రహ్మణ్యం, కోఆర్డినేటర్ పి.మీనా, వికలాంగుల కోఆర్డినేటర్ రవి, ఎ.ఎస్.డి.ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లాగిసపల్లి, కిండంగిలో విస్తృతంగా పథకాలపై అవగాహనకై ప్రచారం

పాడేరు, నవంబర్19,ప్రభాతవార్త



వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలీ, రంపచోడవరం, పాడేరు మండలాల్లో ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అరకువేలీ మండలం మాదాల పంచాయతిలో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో వ్యవసాయాధికారులు డ్రోన్ ద్వారా ఎరువుల పంపిణీ, మందుల పిచకారిపై అవగాహన కల్పించారు. వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలను, ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగు నీరును పొందుటకు, ఆయుష్మాన్ భారత్‌బీ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజనబీ దీనదయాళ్ అంత్యోదయ యోజన -జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ బీ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ)బీ పిఎం ఉజ్వల యోజన, పిఎం విశ్వకర్మ, పిఎం కిసాన్ సమాన్ , కిసాన్ క్రెడిట్ కార్డ్, పిఎం పోషన్ అభియాన్‌బీ హర్ ఘర్ జల్ -జల్ జీవన్ మిషన్ కార్యక్రమాలపై ప్రజలకు సమాచారాన్ని అందించారు. గిరిజన ప్రాంతాలకు సంబంధించిన నిర్దిష్ట పథకాలుబీ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్లో విద్యార్థుల భర్తీ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఉండి ఇంకా నమోదు కాకపోతే వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్రలో వెంటనే నమోదు చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. పాడేరు మండలంలోని లాగిసపల్లి, కిండంగిలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. లాగిసపల్లి అంగన్‌వాడి కేంద్రం వద్ద వైద్య శిబిరం నిర్వహించి, ప్రజలకు వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు సిహెచ్ సాయి ప్రకాశ్, కొట్టంగి అమృతదుర్గ, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో రైతులకు డ్రోన్ ద్వారా వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. రంపచోడవరం మండలంలోని వాడపల్లి, బొలగొండ గ్రామపంచాయతీలలో ఎంపిడిఒ హరికృష్ణ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. బొలగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి, గ్రామస్తులకు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామస్తుల చేత వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలపై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అధనపు డిఎం అండ్ హెచ్ఒ ప్రకాశం, ఐటిడిఎ పిఐఒ డాక్టర్ మానవ్, వైద్యాధికారి షర్మిలా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, సర్పంచ్ శ్రీలక్ష్మి, విశ్వనాథం, పంచాయతి సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాడేరు శాఖాగ్రంథాలయంలో మహిళా దినోత్సవం

పాడేరు,నవంబర్19,ప్రభాతవార్త



56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పాడేరు గ్రంథాలయంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శ్రీకృష్ణపురం హెచ్ఎం ఎం.మంజుల హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కిజ్, ముగ్గులపోట, డాన్స్ పోటీలు నిర్వహించారు. వారోత్సవాల్లో పాడేరు గ్రంథాలయ అధికారిణి సత్యవతి అధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలుగు టీచర్ ఎస్.లక్ష్మి వసంత విద్యార్థులు పాఠకులు గ్రంథాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అరకులోయలో అటవీ శాఖ పైనరి ప్రారంభం

అరకులోయ, నవంబర్ 19, ప్రభాతవార్త



అరకులోయలో ఆదివారం అరకు పైనరిని అటవీ శాఖకు చెందిన ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అండ్ హెడ్ ఆఫ్ ది ఫారెస్ట్ ఫోర్స్ వై మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. పర్యాటకులకు స్వర్గధామమైన ఆంధ్ర ఊటీ అరకులోయలో ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ పాడేరు డివిజన్ అరకు రేంజ్ ఆధ్వర్యంలో అరకు శాంతినగర్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన అరకు(అంజోడా) పైనరినీ మధుసూదన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు వేలి పరిసర ప్రాంతాలలో ఎక్కడా లేని విధంగా పైన్ వృక్షాలు కలిగిన ఈ ప్రదేశాన్ని ఏపీ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అరకు రేంజ్ ఆధ్వర్యంలో పర్యాటకులకు అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందన్నారు. కాగా అరకులోయ అటవీశాఖ కార్యాలయం నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఎకోపార్క్‌ని కూడా ఆయన ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అటవీ శాఖ రేంజర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## 22న ప్రభుత్వ ఆర్ఐటిఐలో జాబ్ మేళా

అరకులోయ, నవంబర్ 19, ప్రభాతవార్త

అరకులోయ ఆర్ఐటిఐ, నిర్మాణ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 22న ఆర్ఐటిఐ ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 22న ఉదయం 9 గంటలకు స్థానిక ప్రభుత్వ ఆర్ఐటిఐ నందు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన దెక్కన్ ఫైన్ కెమికల్, నవత ట్రాన్స్ పోర్ట్, పిఎస్‌బి ఇండస్ట్రీస్ తదితర ఎనిమిది ప్రముఖ కంపెనీలు రావటం జరుగుతుందని చెప్పారు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ ఆపై విద్యార్వాత గల అభ్యర్దులు ఈ జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు. వయస్సు 18 నుండి 35 ఏళ్ళ లోపు ఉండాలన్నారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన వారికీ నెలకు 10 వేల నుంచి 25 వేల రూపాయలు వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అర్హులైన యువతీ యువకులు రిజిస్ట్రేషన్ లింక్ హెచ్‌టిటిపిఎస్:ఫార్మ్స్.ఆఫీస్.కవమ్/ఆర్/ 8క్యూఎంఆర్జీఎస్పీఎన్ఎఎ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని, అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో జాబ్ మేళాకు హాజరు కావాలన్నారు.

## ఆడుదాం ఆంధ్ర 522 సచివాలయాల్లోని వాలంటీర్లకు శిక్షణ

### జి.ఎస్.డబ్ల్యూ.ఎస్.ప్రత్యేక అధికారి మంజుల వాణి

అనకాపల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ నిర్వహణలో భాగంగా జిల్లాలో 522 గ్రామ, వార్డు సచివాలయాలలోని వాలంటీర్లకు ఆటల నిర్వహణలో శిక్షణ ఇవ్వడం జరిగిందని జి.ఎస్.డబ్ల్యూ.ఎస్.ప్రత్యేక అధికారి మంజుల వాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల పరిధిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో నిర్వహించే కబడ్డీ క్రికెట్ బ్యాడ్మింటన్ వాలీబాల్ ఖోఖో క్రీడల పోటీలు నిర్వహణకు విధి విధానాలు అంపైరింగ్ మొదలైన విషయాలపై వ్యాయామ ఉపాధ్యాయులైన పీడీలు, పిఈటిలు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

## రోడ్ల గుంతలపై నిరసన



రామభద్రపురం, నవంబర్ 19, ప్రభాతవార్త

మండల కేంద్రంలో జాతీయ రహదారి గుంతలు మయమైంది. దీనికి నిరసనగా తెలుగుదేశంపార్టీ, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గిరడ అప్పలస్వామి నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో రామభద్రపురం ప్రధాన కాలువ కూడా రహదారి పనులు కూడా ఎక్కడకక్కడే నిలిచిపోయేవి అప్పటలో తెలుగుదేశంపార్టీలో చేసిన రహదారి పనులు చేసినవే కానీ ఇప్పటికి స్థానిక ఎమ్మెల్యే ఉన్న అభివృద్ధికి నోచుకోలేదు. అలా అని ఎవరైనా అడిగితే వారిపై కక్షపూరితంగా కేసులు నమోదు చేస్తున్నారు. ఎక్కడైనా పనులు శంకుస్థాపన చేయడమే గానీగుత్తేదారులు రావడానికి రివర్స్ టెండరింగ్ చేయడం వల్ల భయపడుతున్నారని ఇంకా ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పే రోజులు దగ్గరగా ఉన్నాయన్నారు.

## మంత్రి బొత్స ఆరోగ్యం కోసం పాదయాత్ర



గజపతినగరం నవంబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలిసిందే. ఆయన ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావాలని, మునుపటిలాగే రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని గజపతినగరం నియోజకవర్గంలో వైకాపా నాయకులు ఇప్పటి వరకు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేయడం చూశాం. అయితే గంట్యాడ మండలంలోని జగ్గాపురం గ్రామానికి చెందిన వైకాపా నేత బొత్స అప్పలనాయుడు ఆదివారం పాదయాత్రకు సిద్ధమయ్యారు. విజయనగరం పైడితల్లమ్మ గుడి నుంచి సింహాచలం సింహాద్రప్పన్న గుడి వరకు పాదయాత్రగా వెళ్ళి పూజలు చేయనున్నట్లు అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు ఆదివారం విజయనగరం పైడితల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పాదయాత్రగా సింహాచలం బయలుదేరారు. ఆయన వెంట జగ్గాపురం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల భవిష్యత్‌కు టీడీపీ గ్యారంటీ



గజపతినగరం, నవంబర్ 19, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు తెలుగుదేశంపార్టీ గ్యారంటీగా నిలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు. శనివారం సాయంత్రం గజపతినగరం పట్టణంలో ఆయన బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి తమ పార్టీ ముందుస్తు మేనిఫెస్టోలోని గ్యారంటీలను ప్రజలకు వివరించారు. పార్టీ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల బంగారు భవిష్యత్‌కు తాము రూపొందించిన గ్యారంటీలు ఎంతో మేలు చేస్తాయన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు విజ్ఞప్తి విజ్ఞతతో ఆలోచించి ఓటేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజ సర్పంచ్ సర్పంచ్ లెంక చిన్నంనాయుడు, లెంక సత్యనారాయణ, మాజీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనాయుడు, మిడతన మహేష్, తర్లాడ శంకరరావు, ఎఎంసి మాజీ డైరెక్టర్ కస్తూరి సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారుల దుస్థితి చూసి సిగ్గుపడాలి



గరివిడి, నవంబర్ 19, ప్రభాతవార్త

రహదారుల దుస్థితి చూసి వైకాపా ప్రభుత్వ పెద్దలు సిగ్గుపడాలని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆరోపించారు. టీడీపీ, జనసేనల ఆధ్వర్యంలో ఆదివారం చీపురుపల్లి నియోజకవర్గం వెదుళ్ళవలస గ్రామంలో నెలకొన్న రహదారి దుస్థితిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలు చేసి తమ వ్యతిరేకత చాటుకున్నారు. ఈ రహదారి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ ఈ మార్గంలో ప్రయాణం నరకంగా మారిందని స్థానికులు దేశం, జనసేన నాయకులు వివరించారు. స్థానిక ప్రజాప్రతినిధులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని, తరచూ రహదారి ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రజానీకం నేతలు దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ అధ్వాన్న రహదారుల వల్ల ప్రజల ప్రాణాలు పోతున్నా వైకాపా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదన్నారు. ప్రతి నెల వేల కోట్ల రూపాయలను అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని నడిపిస్తున్న జగన్ ప్రభుత్వం అందులో మౌళిక సదుపాయాలకు కనీసం కేటాయింపులు చేయకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పైల బలరాం, రౌతు కామునాయుడు, వెన్నె సన్యాసినాయుడు, దన్నాన రామచంద్రుడు, సారిపాక సురేష్‌కుమార్, జనసేన చీపురుపల్లి నియోజకవర్గ సమన్వయకర్త విసినిగిరి శ్రీనివాసరావు, తుమ్మగంటి సూరినాయుడు, రౌతు కృష్ణవేణి, పెద్ది వెంకటేష్, శిగ తవిటినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## చినుకు పడితే గ్రామస్తులు ఎటు వెళ్లాలి...?



మెంటాడ, నవంబర్ 19, ప్రభాతవార్త

మండలంలో జగన్నాథపురం పంచాయతీ ఆనుకుని ఉన్న చంపావతి నది పొర్లిగడ్డ చినుకు పడితే ఎటు వెళ్లలేని దుస్థితి ఏర్పడుతుంది. గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు ఆసుపత్రికైనా, స్కూల్‌కైనా, కళాశాలకైనా వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందని కష్ట సుఖాలకైనా ఈ చంపావతి నది పొర్లిగడ్డ దాటి వెళ్ళాలి. అయితే పంచాయతీ ప్రజలు ఈ నది ప్రమాదకరస్థాయిలో అప్పుడప్పుడు ప్రవహిస్తుంది. ఇక్కడ ఒక గ్రామం ఉదని పట్టించుకోరా అని మరి చినుకుపడితే ఏటు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడుతుంది కనీసం ఆర్అండ్‌బి నుంచి జగన్నాథపురం ఊర్లో వరకు కనీసం గ్రావెల్ రోడ్డు అయినా వేస్తారని ఆశిస్తున్నారని గతంలో గ్రామానికి వచ్చిన పాలకపక్ష నేతలు చూసిచూడనట్లు వెళుతున్నారని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళామంటున్నారు గ్రామస్తులు. మరి ఈ పంచాయతీకి ఆనుకొని ఉన గ్రామాలలో పాకివలస, మూలపాడ, పుల్లేటివలస, గజం గుడ్డు వలస తదితర గ్రామ ప్రజలు ఈ నది దాటే వెళ్ళవలసి ఉందని ఇప్పటికైనా సంబందిత అధికారులు జగన్నాథపురం ఆర్అండ్‌బి రోడ్డు నుంచి గ్రామం వరకు కనీసం గ్రావెల రోడ్డు అయినా ఏర్పాటు చేసి గుంతలో గొయ్యిలు కప్పుతారని ఆయా గ్రామ ప్రజలు ఆశపడుతున్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



విజయనగరం అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త

భారతదేశ మొదటి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 106వ జయంతి వేడుకలను పట్టణంలో గల 2వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరగడ రమేష్‌కుమార్ మాట్లాడుతూ భారతజాతి ముద్దుబిడ్డ, ఉక్కుమనిషి, అంతర్జాతీయ వేదికలపై భారతదేశ గొప్పతనాన్ని చాటిచెప్పిన దిశాలి. అఖండి భారతదేశాన్ని సమర్థవంతంగా పాలించిన వీరవనిత ఇందిరాగాంధీ అని అన్నారు. దేశ మహిళా ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేశారని అన్నారు. అంతేకాక రిజర్వేషన్లు అమలు చేసి బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని తెలిపారు. నేటి మహిళలకు ఇందిరాగాంధీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.శ్రీనివాసరావు, బీసీసెల్ చైర్మన్ సి.హెచ్ శ్రీనివాస్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలో మూడు కొత్త భవనాల పనులు

పాచిపెంట, నవంబర్ 19, ప్రభాతవార్త



విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవాటు చేసుకోవాలని, సమాజంలో నలుగురు కంటే ముందు మంచిగా నడవాలని ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి ఆకాక్షించారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ఆదివారం ఆమె పాచిపెంటలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆమె నెహ్రూ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాల్లో ఉన్న పోటీ పరీక్షలకు సరిపడ పుస్తకాలను వినియోగించుకోవాలని విద్యార్థులకు కోరారు. నెహ్రూ కుటుంబాన్ని గురించి ఆమె వివరించారు. దేశంలో ధనవంతుడు అయినప్పటికీ ఆయన నాడు సాతంత్ర్య పోరాటంలో జైలు పాలై దేశం కోసం కష్టాలు పడి స్వాతంత్ర్యాన్ని సాధించారని ఆమె గుర్తు చేశారు. దేశభక్తుల గురించి ఆమె పిల్లలకు వివరించారు. పిల్లలు వేసి డ్రాయింగ్ పుస్తకాలను ఆమె పరిశీలించారు. వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పిల్లలకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. మీ భవిష్యత్ కోసం పుస్తక పఠనం చాలా అవసరమని చరవాణీలు, టీవీలకు స్వస్తి పకాలని తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని కోరారు. అన్ని రకాల పుస్తకాలను చదవాలని గుర్తు చేశారు. జిల్లాలో పుస్తకాల కొరత లేదని తెలిపారు. ఇటీవల పది లక్షల రూపాయలతో పుస్తకాలు కొనుగోలు చేశామని, మరో ఐదు లక్షల రూపాయలతో పుస్తకాలు కొనుగోలు ప్రతిపాదనలు పంపించామన్నారు. ఆమెతో పాటు గ్రంథాలయ టీచర్ ఉదయబాస్కర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు మన్మథరావు, పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేది !

విజయనగరం అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త



గుంతల ఆంధ్రప్రదేశ్‌కి దారేదిలో భాగంగా ఆదివారం డెంకాడ మండలం అక్కివరం గ్రామం నుంచి గంట్లాం గ్రామం రోడ్డుమీద టీడీపీ, జనసేన పార్టీల ఉమ్మడి సారథ్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు హాజరయ్యారు. నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, జనసేనపార్టీ ఇన్‌చార్జి లోకం మాధవి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అభివృద్ధిపై దృష్టిపెట్టకుండా కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా రోడ్లన్నీ గుంతలమయంగా ఉన్నాయని వాటిని పట్టించుకునేందుకు ఆయనకు టైము లేకపోవడం అత్యంత బాధకరమని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలను ఏ విధంగా జైలుకు పంపాలనే దృష్టితో ఉన్నారు తప్ప రాష్ట్రంలో ప్రజలు ఏ విధమైన కష్టాలు పడుతున్నారో ఆయనకు అవసరం లేదని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్, భోగాపురం మండల పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, డెంకాడ మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షులు పల్లె బాస్కరరావు, నెల్లిమర్ల మండల తెలుగుదేశంపార్టీ అద్యక్షులు కడగల ఆనందకుమార్, పూసపాటిరేగ మండల పార్టీ అధ్యక్షుడు మహంతి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల ఆంధ్ర రాష్ట్రానికి దారేదీ...?



విజయనగరం అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త

జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మర్రాపు సురేష్, గజపతినగరం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ కె.ఎ.నాయుడు ఆధ్వర్యంలో గజపతినగరం నియోజకవర్గంలో గల గంట్యాడ మండలం కోటారుబిల్లి జంక్షన్,బుడతనాపల్లి రోడ్డు రహదారి దుస్థితిపై ఇరుపార్టీల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవతన్సరాల్లో రాష్ట్రంలో ఉన్న రహదారులు మరమ్మతులకు నోచుకోలేదన్నారు. రహదారులు అన్నీ గోతులమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. కొన్ని గ్రామాల్లో అయితే వేసిన రోడ్లు నాణ్యత లోపంగా కనిపిస్తుందని సంవత్సర కాలం గడవక ముందే పాడైపోయే దుస్థితి నెలకొంటుందన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ ఇప్పుడు హడావుడిగా రోడ్లు మరమ్మతులకు నిధులు కేటాయించామని చెప్పడం, కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేస్తున్నారంటే ఓట్లు కోసం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ పిఎసిఎస్ మెంబరు గంట్యాడ మండల టీడీపీ అధ్యక్షుడు కొండపల్లి బాస్కరనాయుడు, పడాల అరుణ, మాజీ బొండపల్లి జడ్పీటీసీ బండారు బాలాజీ తదితరుల పాల్గొన్నారు.

## గురుదేవ హాస్పిటల్ సేవలు ప్రశంసనీయం : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల



విజయనగరం అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త

గురుదేవ చారిటబుల్‌ట్రస్టు, గురుదేవ హాస్పటల్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ సేవా కార్యక్రమాలు ఈ సంస్థతో మంచి పేరుప్రఖ్యాతలు తెచ్చి పెడుతున్నాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఆదివారం 25వ వార్షికోత్సవంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ట్రస్టు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం ట్రస్టు చేస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గురుదేవ చారిటబుల్‌ట్రస్టుకు లక్ష రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ట్రస్టు సభ్యులు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నెక్కలి నాయుడుబాబు, ఆసుపత్రి యాజమాన్యం స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## ఒక్కసారి ఈ రోడ్లు చూడుసామి...



విజయనగరం అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త

వైకాపా ప్రతినిధులకు రోడ్ల దుస్థితి కనిపించకపోవడం సిగ్గు చేటు అని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి ఎలా ఉందో ఎమ్మెల్యేకు కనిపించడం లేదా అని నిలదీశారు. గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారిది పేరిట తలపెట్టిన కార్యక్రమంలో రెండో రోజు ఎస్‌బిటి మార్కెట్ జంక్షన్, కంటోన్మెంట్ పోస్టాఫీసు జంక్షన్, అయ్యన్నపేట జంక్షన్ రోడ్లపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ విజయనగరం నియోజకవర్గంలో చాలా రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. గుంతల రోడ్లపై ప్రయాణించలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం కూటమి గెలిచి అదికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రోడ్లు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేత మురళీ శంకరరావు, జనసేన నేతలు కాటం అశ్విని, పితాల లక్ష్మి, దుప్పాడ జ్యోతి, పి.రామకృష్ణ, రాజేష్, ఎల్.రవితేజ, అబిలాష్, అడబాల వెంకటేష్, ఎం.పవన్‌కుమార్, పృధ్వీబార్గవ్, కె.సాయి, కంది సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఎత్తున తరలివచ్చిన క్రికెట్ అభిమానులు



విజయనగరం, నవంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి

భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య అహమ్మదాబాద్‌లో జరుగుతున్న వన్డే ప్రపంచ కప్‌ఫైనల్ మ్యాచ్ వీక్షించ ందుకు వీలుగా నగరంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ చేసిన ఏర్పాట్లను డిప్యూటీ కోలగట్ల వీరభద్రస్వామి అభినందించారు. ఎన్నో సంవత్సరాల తరువాత మన జట్టు ఫైనల్‌కు చేరిన దృష్ట్యా క్రికెట్ అభిమానులు తుది పోరును బిగ్‌స్క్రీన్స్‌పై తిలకించేందుకు ప్రత్యక్షంగా మ్యాచ్ చూసిన అనుభూతి కలిగించడంలో ఈ ఏర్పాట్లు దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ కప్ పోరులో వరుసగా పది మ్యాచ్‌లలో విజయం సాధించిన భారత్‌జట్టు ఈ మ్యాచ్‌లో గెలుస్తుందని ఆశాబావం వ్యక్తం చేశారు. నగరంలోని ఐస్‌ఫ్యాక్టరీ జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన క్రికెట్ మ్యాచ్ ప్రదర్శనను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ తరపున నారాయణమూర్తి రాజు తదితరులు పాల్గొన్నారు. మ్యాచ్ ఆదిత్యం యువత భారత జాతీయ పతకాలను చేతబూని మనజట్టు విజయాన్ని కాంక్షిస్తూ నినాదాలు చేశారు.

## బాధితులను పరామర్శించిన జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



విజయనగరం, నవంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలోని ఎల్.కోట మండలంలో గ్యాస్‌సిలండర్ పేలి ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆదివారం ఉదయం గవరవీధిలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ఇద్దరు మహిళలు, ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో పాటు సంఘటనలో ఇల్లు కూడా ధ్వంసమైంది. క్షతగాత్రులను హుటాహుటీన ఆసుపత్రికి తరలించారు. కాగా విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పరామర్శించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



నెల్లిమర్ల, నవంబర్ 19, ప్రభాతవార్త

నగర పంచాయితీలోని జరజాపుపేట న గ్రామీణ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లోన భాగంగా విద్యార్దులకు ఆదివారం వకృత్వ (డిబేట్) పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు గ్రంథాలయ నిర్వాహకురాలు జీనపాటి నారాయణ ఆధ్వరన్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్దుల నుంచి మంచి స్పందన లభించింది. పోటీల నిర్వహణలో జిల్లా గ్రంథాలయ సేవా సంఘం ఉపాధ్యక్షుడు కడలి ప్రకాశరావు, రిటైర్డు ఉపాధ్యాయుడు సుంకర వాసుదేవరావు, సత్య కాన్సెప్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయశ్రీ,గౌరీశంకర్ తదితరులు సహకరించారు

## పాఠశాలలు, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి



నెల్లిమర్ల, నవంబర్ 19, ప్రభాతవార్త

పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఉపాధ్యాయులు, అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సిహెచ్ రామకృష్ణ డిమాండ్ చేశారు. విద్యార్దుల సమస్యలు పరిష్కారం చేయాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్‌చేస్తూ విజయనగరంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిరాహార దీక్షలుచేస్తున్నా అధికారులు కనీస స్థాయిలో కూడా పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. నిరాహార దీక్ష లకు మద్దతుగా నెల్లిమర్లలో ఆదివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన వివరించారు.ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకుడు దుర్గా ప్రసాద్ విద్యార్దులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## పోలమాంబ అమ్మవారి జాతర తేదీ ఖరారు

మక్కువ, నవంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని శంబర గ్రామంలో ఉన్న ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్యదేవత పోలమాంబ అమ్మవారి జాతతర 2024 సంవత్సరం జాతర మహోత్సవాలు సిరిమాను పండుగుల తేదీలను ఆదివారం నిర్ణయించారు. పోలమాంబ అమ్మవారి చదురుగుడి మండపం నందు గ్రామ పెద్దలతో ఆలయ కార్యనిర్వాహక అధికారి సమావేశం ఏర్పాటు చేశారు. పోలమాంబ అమ్మవారి ప్రదాన జాతర ఉత్సవాలు జనవరి 22వ తేదీ తొలేళ్ళ ఉత్సవం, 23న సిరిమాను సంబరం, 24 అనుపోత్స వంగా నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి వి.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ప్రముఖ గిరిజన ఆరాధ్య దైవతగా పేరు ప్రఖ్యాతలు పొంది, ఆంధ్రరాష్ట్ర గిరిజన దేవతగా ర్యా పండుగగా గుర్తింపు పొందిన పోలమాంబ అమ్మవారి జాతర ఉత్సవాలు ఈ సంవత్సరం అత్యంత వైభవోపేతంగా ఘనంగా నిర్వహించుటకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు సేవకులు అందరూ కూడా సంపూర్ణ సహాయ సహకారం అందించి మాకు తోడ్పాటున ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ దర్మకర్తల మండలి చైర్మన్ పూడి దాలినాయుడు, దర్మకర్తలు అల్లు తిరుపతి నాయుడు, ఎంపిటిసి తీళ్ళ పోలినాయుడు, ఉప సర్పంచ్ అల్లు వెంకటరమణ, మాజీ చైర్మన్లు గంజి కాలినా యుడు, వసంతల బాస్కరరావు, తీళ్ళ శ్రీరాములు, గ్రామ పెద్దలు, సేవకులు ఆలయ ఆశాదీలు పాల్గొన్నారు.

## క్రికెట్ మ్యాచ్ ఉచితంగా ప్రదర్శన



మక్కువ, నవంబర్ 1, ప్రభాతవార్త

మక్కువలో మండల వైఎస్సార్ సిపి అధ్యక్షుడు మావుడి రంగునాయుడు ఆధ్వర్యంలో పద్మశ్రీ థియేటర్‌లో ఇండియాకు ఆస్ట్రేలియాకు జరిగిన వరల్డ్‌కప్ క్రికెట్ మ్యాచ్‌ను ఉచితంగా ప్రదర్శించారు. వరల్డ్‌కప్ మ్యాచ్‌ను తిలకించేందుకు క్రీడా ప్రేమికులు పద్మశ్రీ థియేటర్‌కు చేరుకుని మ్యాచ్‌ను తిలకించారు.

## బీజేపీ విస్తృత ప్రచారం



గజపతినగరం, నవంబర్ 1, ప్రభాతవార్త

నియోజకవర్గ బీజేపీ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షుడు దేవర ఈశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీ నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టారు. లోగిశ, గంగచోళ్ళపెంట, చిట్టాయివలస, కొత్తబగ్గాం గ్రామాల్లో పర్యటించి నరేంద్రమోడీ తొమ్మిదేళ్ళ పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే పార్టీ రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ కుల వృత్తిదారులను కళాకారులను కలిసి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆరిశెట్టి ఏడుకొండలు, ఎస్సీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు పోకిరి గౌరి, భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకుడు అయ్యగారి కామేష్, మహిళా నాయకురాలు కల్యాణి, మిత్తిరెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సేవా భగవంతుడు ఇచ్చిన వరం



శృంగవరపుకోట, నవంబర్ 1, ప్రభాతవార్త

పేదలకు సేవ చేయడం నాకు భగవంతుడు ఇచ్చిన వరం లాంటిదని ఎస్.కోటకు చెందిన అమ్మ సహయం సేవా చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు పి.శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఎస్.కోటలోని అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆసుపత్రిలో నిరుపేదలైన వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న 25 మంది రోగులకు ఉచితంగా ఆపరేషన్‌లు నిర్వహించారు. అలాగే ఉచితంగా భోజనం, వసి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అమ్మ ఆసుపనత్రి నిర్వాహకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ఎస్.కోట నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో అమ్మ చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో అనిల్ నీరుకొండ, ఎస్ఆర్ఐ ఆసుపత్రుల ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించామని తెలిపారు. అలాగే ఎస్.కోటలో మా అమ్మ చారిటబుల్‌ట్రస్టు ఆసుపత్రిలో కూడా పేదలకు ప్రత్యేకంగా వైద్య చికిత్సలను అందిస్తున్నామని అవసరమైతే ఉచితంగా ఆపరేషన్, మందులు పంపిణీతో పాటు భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. మొత్తం మీద అమ్మ చారిటబుల్ ట్రస్టు ద్వారా నిరుపేదలకు ఉచిత వైద్య సహకరాలు అందించడం విశేషం.

## వివాహానికి హాజరైన వైసీపీ నాయకులు

దత్తిరాజేరు, నవంబర్ 1, ప్రభాతవార్త



నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొటుపు రెడ్డి నారాయణ మూర్తి కుమార్తె మెట్రో కన్వెన్షన్‌లో జరిగే వివాహానికి మండల అధ్యక్షుడు సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ ఫణేంద్ర, జిల్లా టెలికం బోర్డు మెంబర్ దత్తి చిరంజీవి సోషల్ మీడియా కో కన్వీనర్లు రాకేష్ ఉమా మహేష్ శంకర్ వివాహానికి హాజరై నూతన దంపతులను నిండు నూరేళ్ళు కలకాలం ఆయురోగ్యాలతో జీవితం బాగుండాలని ఆశీర్వదించారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



శృంగవరపుకోట, నవంబర్ 1, ప్రభాతవార్త

దివంగత నేత మాజీ ప్రదానమంత్రి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఎస్.కోటలోని సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు గడి బంగారునాయుడు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం అభివృద్ధికి ఇందిరాగాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశాభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పూడి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ సభ్యుడు అప్పారావు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలి

శృంగవరపుకోట, నవంబర్ 1, ప్రభాతవార్త

తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు దృష్టి సారించాలని మండల వైఎస్ ఎంపిపి ఇందుకూరి రఘురాజు తెలిపారు. ఆదివారం మండలంలోని తిమిడి గ్రామ పరిధిలో మెట్టవాని కళ్ళాలు వద్ద 15వ ఆర్థిక సంఘం నిధులు కింద 1.50 లక్షల రూపాయలు అంచనా విలువతో బోరుబావి నిర్మాణానికి సంబంధించి వైఎస్ ఎంపిపి సుధారాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత పదేళ్ళుగా తాగునీటి కోసం మెట్టవాని కళ్ళాలు ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని అందువల్ల బోరుబావిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, సర్పంచ్ వబ్బిన త్రినాథమ్మ, ఉప సర్పంచ్ బర్ల స్వామినాయుడు, నాయకులు రమేష్, గంగేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

empty file:Layout 1 1/1/02 5:58 AM Page 1



## 'కోట బొమ్మాళి పిఎస్' సెన్సార్ కంప్లీట్: 24న గ్రాండ్‌గా రిలీజ్

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో తేజ మార్ని దర్శకత్వంలో తెరకెక్కినచిత్రం కోటబొమ్మాళి పిఎస్.. శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రల్లో నటించారు. ఈచిత్రాన్ని గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది.



నవం బర్24న గ్రాండ్‌గా రిలీజ్‌కు ముస్తాబైంది.. ఈసినిమాకు సెన్సార్ యుబైఎ సర్టిఫికెట్ అందించింది.. ఉత్కంఠ కలిగించే కథనంతో వస్తున్న ఈసినిమాను తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నందుకు యూనిట్‌ను అభినందించారు. ఇప్పటి వరకు ఈసినిమాకు సంబం ధించి విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీగా అంచనాలను పెంచేసింది.. సెన్సార్ అధికారులు కూడా సినిమాపై ప్రశంసలు కురిపించటంతో యూనిట్ సినిమా సక్సెస్‌పై ధీమాగా ఉంది.. ఎన్నికల సీజన్ నడుస్తుండటం, ఇందులో అందుకు సంబంధించిన పాయింట్ ఉండటం సినిమాకు మరింత ప్లస్ అవుతుందని యూనిట్ భావిస్తోంది.. టీజర్, పాటలు కూడ అదే నిరూపించాయి.. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈచిత్రాన్ని నవంబర్ 24న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నామని. ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను ఈసినిమా ఇస్తుందని మేకర్స్ తెలిపారు.






## 'స్పార్క్' సక్సెస్‌లో భాగమైన ప్రతిఒక్కరికీ థాంక్స్: హీరో విక్రాంత్

విక్రాంత్, మెహరీన్, రుక్సర్ థిల్లాన్ హీరో, హీరోయిన్లుగా రూపొందిన చిత్రం స్పార్క్ లైఫ్.. విక్రాంత్ హీరోగా నటిసూనత దర్శకత్వం వహించటమే కాకుండా ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందించారు. గురు సోమసుందరం ఈచిత్రంలో విలన్‌గా నటించారు. ఇంకా ఈ మూవీలో నాజర్. సుహాసిని మణిరత్నం, వెన్నెల కిశోర్, సత్య, బ్రహ్మాజీ, శ్రీకాంత్ అయ్యగార్ , అన్నపూర్ణమ్మ, చమ్మక్ చంద్ర, రాజా రవీంద్ర తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నవంబర్17న స్పార్క్ మూవీ విడుదలైంది. ఈసందర్భంగా హీరో విక్రాంత్ మాట్లాడుతూ, మా మూవీ థియేటర్లలో విడుదలైందని, మంచి స్పందన వస్తోందన్నారు.. సంధ్య థియేటర్‌లో ఆడియెన్స్‌తో కలిసి సినిమాను చూశానని తెలిపారు. సినిమాలో సాంగ్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్, పెర్ఫామెన్స్‌లు ,యాక్షన్ సీక్వెన్సులు అన్నీ నచ్చుతున్నాయని తెలిపారు. సినిమా చూసిన వాందరూ పాజిటివ్‌గా స్పందిస్తున్నారని, యూనిట్‌ను అభినందిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా సెకండాఫ్‌లో చివరి 20 నిముషాలకు మంచి స్పందన వస్తోందని వెల్లడించారు..సుహాసిని గారు , గురు సోమసుందరం గార క్యారెక్టర్లలో ఉండే ట్విస్టులను ఊహించలేకపోతున్నారని, కంప్లీట్ ఎంటర్‌టైనర్ అన్నారు అన్ని ఎలిమెంట్స్‌తో కంప్లీట్‌గా మూవీగా స్పార్క్ మెప్పిస్తుందని తెలిపారు.



హేషం వండర్‌ఫుల్ సంగీతం బిజిఎం ఇచ్చారన్నారు.. వీటిపై ఆడియెన్స్ పాజిటివ్‌గా రియాక్ట్ అవుతున్నారని వెల్లడించారు. మా స్పార్క్ మూవీ సక్సెస్‌లో భాగమైన ప్రతిఒక్కరికీ థాంక్స్ అని అన్నారు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ మాట్లాడుతూ,హీరో విక్రాంత్‌కు అభినందనలు అని అన్నారు. ఇదొక మంచి ఎక్స్‌పెరిమెంట్ మూవీ అన్నారు. ఆయన హీరోగా నటిస్తూనే సినిమాను డైరెక్టు చేశారన్నారు. ఆయన ఈ రోల్స్‌ను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు.

## 'అన్వేషణ' గుర్తొచ్చింది: 'మంగళవారం' సక్సెస్‌మీట్‌లో దిల్‌రాజు



యువ దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన సినిమా మంగళవారం.. పాయల్‌రాజ్‌పుత్ ప్రధాన పాత్రలో నటించారు. ఈచిత్రానికి అజయ్ భూపతి ఎ క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ కలిసి నిర్మించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్‌ఘోష్, శ్రీతేజ్, శ్రవణ్‌రెడ్డి సినిమాలోప్రధాన తారాగణం. నవంబర్ 17న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలైంది.. సినిమాకు బ్లాక్‌బస్టర్ టాక్ లభించింది. మంచి వసూళ్లు వస్తున్నాయి. ఈనేపథ్యంలో తాజాగా సక్సెస్‌మీట్ నిర్వహించారు.. అగ్ర నిర్మాత చిత్రాన్ని నైజాంలో పంపిణీ చేసిన దిల్‌రాజుమాట్లాడుతూ, ఆర్‌ఎక్స్ 100 చూసినపుడు అజయ్ భూపతి భలేచేశాడని అన్పించిందన్నారు.. అపుడు కొత్త వాళ్లతో ఒక అద్భుతమైన సక్సెస్ అందుకున్నాడని అన్నారు. ఆర్‌ఎక్స్ 100తోపేరు తెచ్చుకున్నాడని అన్నారు. రెండోసినిమా మహాసముద్రం, మూడో సినిమా మంగళవారం సినిమాచేశాడన్నారు.. నాకు ఆసక్తిగా అన్పించిందని తెలిపారు. మొదట్లో ఈకథ వినగానే వంశీగారి అన్వేషణ గుర్తొచ్చిందన్నారు. కథ నచ్చటంతో నైజాం పంపిణీకి తీసుకున్నా నని తెలిపారు. సెకండాఫ్ ఫస్ట్ 20 నిముషాలు వావ్ అన్పించాడని అన్నారు. ఈసినిమా సక్సెస్ క్రెడిట్‌నుదర్శకుడికి ఇవ్వాలన్నారు.. కొత్తవాళ్లతో, కొత్త నిరానమతలతో సినిమా చేయటం అంత ఈజీ కాదన్నారు.. కథ విన్నపుడు సినిమా చూసినపుడు ఏం ఫీల్ అయ్యానో, ఇపుడు ప్రేక్షకులు చెప్పినపుడు కూడ అంతే ఫీలయ్యా నని అన్నారు. తొలిసినిమాతో సక్సెస్ అందుకున్న నిర్మాత స్వాతిగారికి కంగ్రాట్స్‌అంటూ పేర్కొన్నారు. ఈసినిమా ఇంకా పెద్ద సినిమా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడ అజయ్‌భూపతి, నిర్మాత స్వాతిరెడ్డి గునుపాటి, నిర్మాత ఎం. సురేష్ వర్మ, పాయల్ రాజ్‌పుత్, సినిమాటోగ్రాఫర్ దాశరథి శివేంద్ర తదితరులు మాట్లాడారు. నటుడు లక్ష్మణ్, శ్రీతేజ్, శ్రవణ్‌రెడ్డి, చైతన్య కృష్ణతోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## కార్తీక్ రాజు 'హస్తినాపురం' ప్రారంభం

యంగ్ హీరో కార్తీక్ రాజు ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.. అధర్వ రిలీజ్‌కు సిద్ధంగా ఉండగానే, మరో చిత్రాన్ని పట్టాలెక్కించారు.. అధర్వ ప్రమోషన్స్ చేస్తూకొత్త ప్రాజెక్టులతో బిజీ అవుతున్నారు.. కాసు క్రియేషన్స్ బ్యానర్‌పై కాసు రమేష్ నిర్మిస్తున్న హస్తినాపురం అనేచిత్రంలో కార్తీక్ రాజు నటిస్తున్నారు.. ఈ చిత్రానికి రాజా గండ్రోతు దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీ తాజాగా పూజాకార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంబమైంది.. ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో ఈ మూవీని ప్రారంభించారు. తొలి సన్నివేశానికి భీమనేని శ్రీనివాసరావు క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ నిర్మాత వంశీ నందిపాటి కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు వివిఎన్ ఆదితన స్క్రిప్టును అందించారు.. ఈమూవీ ప్రారంభోత్సవంలో దర్శక, నిర్మాతలు హీరో మాట్లాడారు.. తమ ఆనందాన్ని పంచుకున్నారు.. నిర్మాత కాసు మహేష్ మాట్లాడుతూ, కార్తీక్‌రాజు వద్ద మేకప్ మేన్, మేనేజర్‌గా ఉండేవాడినని, ఆయన నన్నునిర్మాతగా చేశారన్నారు.. మా డైరెక్టర్ రాజు వివి వినాయక్ వద్ద అసిస్టెంట్‌గా పనిచేశారన్నారు. కథలో దమ్ముంది కాబట్టి నిర్మిస్తున్నామని




తెలిపారు.. మా చిత్రాన్ని ఆదరించాలని కోరుతున్నానని అన్నారు.. దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ,. కార్తీక్‌రాజు , నిషా హీరోహీరోయిన్లు అన్నారు. రాజా అనే వ్యక్తి దర్శకుడిగా పరిచయంకాబోతున్నారని తెలిపారు. వివి వినాయక్ వద్ద రాజా అసిస్టెంట్‌గా పనిచేశారని, మా కౌసల్యా కృష్ణమూర్తితో కార్తీక్ రాజుకు మంచి పేరు వచ్చిందన్నారు. అధర్వ కూడ బాగుంటుందని తెలిపారు. ఈచిత్రం కూడా పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని తెలిపారు. వివిఎన్ ఆదిత్య మాట్లాడుతూ, కౌసల్యా కృష్ణమూర్తి చూసి కార్తీక్‌రాజుతో ఓ లవ్‌స్టోరీని చేశానని, అది నెక్స్ వాలెంటైన్స్‌డేకు రాబోతోందని తెలిపారు. అధర్వతో కార్తీక్‌రాజు ఇమేజ్ మారబోతోందని తెలిపారు ఈమూవీ కూడా పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరో కార్తీక్ రాజు మాట్లాడుతూ హస్తినాపురం కొత్త పాయింట్‌తో రాబోతోందని తెలిపారు. రెగ్యులర్ చిత్రంగా ఉండదని తెలిపారు. మా డైరెక్టర్ అద్భుతంగా కథ రాసుకున్నారని పేర్కొన్నారు. మా చిత్రాన్ని అందరూ ఆదరిస్తారని కోరుకుంటున్నామని తెలిపారు. .సంగీత దర్శకుడు అనుదీప్, రాజా గండ్రోతు, హీరోయిన్ నిషాతదితరులు మాట్లాడారు.

## శ్రీవిష్ణుచే 'ది ట్రయల్' ట్రైలర్ లాంచ్



స్పందన పల్లి, యుగ్‌రామ్, వంశీ కోటు లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం ది ట్రయల్.. ఈ సినిమాను ఎస్ఎస్ ఫిలింస్, కామన్ మ్యాన్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తు న్నాయి.. ది ట్రయల్ చిత్రాన్నిటాలీవుడ్ ఫస్ట్ ఇంటరాగేటివ్‌ఫిల్మ్‌గా దర్శకుడు రామ్ గన్ని రూపొం దించారు.. స్మృతి సాగి, శ్రీనివాస నాయుడు కిల్లాడ నిర్మించారు. సుదర్శన్‌రెడ్డి కోప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు.. ఇప్పటి దాకా తెలుగు తెరపై చూడని కంప్లీట్ ఇంటరాగేటివ్ కథతో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్న ది ట్రయల్ సినిమాను ఈనెల 24న థియేటర్ల ద్వారా గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు. తాజాగా ట్రైలర్‌ను హీరో శ్రీవిష్ణు విడుదల చేశారు.. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడారు.. ది ట్రయల్ మూవీ ట్రైలర్‌నుచూశానని, చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. ఎంగేజింగ్‌గా ఉందన్నారు. థ్రిల్లర్ జానర్



సినిమా అన్నారు.. డైరెక్టర్ రామ్ బాగా కథను డీల్ చేశారని ట్రైలర్‌తో తెలుస్తోందని తెలిపారు. ఈనెల 24న థియేటర్లలోకి వస్తోందని, ది ట్రయల్ మీ అందరికీ తప్పకుండా నచ్చుతుందని ఆశిస్తున్నాని అన్నారు.. టీంకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానని తెలిపారు. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తి కల్గించింది. అంతేకాదు దీంతో ఏర్పడిన క్యూరియాసిటీ థియేటర్స్‌కు ప్రేక్షకుల్ని రప్పిస్తుందని టీం ఆశిస్తోంది.

**ఫుల్ మాస్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్ 1గా రూపొందిన చిత్రం సొండ్ పార్టీ. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు. జయశంకర్ సమర్పణలో,సంజయ్ శేరి దర్శకత్వం వహించారు. రవి పోలిశెట్టి, మహేంద్ర గజేంద్ర, శ్రీ శ్యామ్ గజేంద్ర నిర్మాతలు. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్ అంచనాలు పెంచిన ఈచిత్రం వరల్డ్‌వైడ్‌గా ఈనెల 24న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర హీరోయిన్ హ్రితిక శ్రీనివాస్ మీడియాతో మాట్లాడింది.. ఆమె మాటల్లోనే...**

సీనియర్ నటి ఆమని మా అత్త కావటంతో చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి ఉండేది.. చైల్డ్ ఆర్టిస్టుగా కొన్ని సినిమాల్లో కూడ నటించాను. హీరోయిన్‌గా తెలుగులో నాకు ఇది రెండో సినిమా... అల్లంత దూరాన సినిమా తర్వాత నటించిన చిత్రమిది.. సంజయ్‌గారు కథ చెప్పినపుడు ఎక్సయిటింగ్‌గా ఫీలయ్యాను. ఇది ఒక కంప్లీట్ ఫన్ ఎంటర్‌టైనర్... కామెడీతోపాటు కంటెంట్ కూడ ఉంది.. ప్రేక్షకులు కచ్చితంగా ఎంటర్‌టైన్ అవుతారని నమ్మకం ఉంది.. ఇందులో నేను సిరి అనే పాత్రలో



### నా పాత్ర క్రికెట్ టీంలో ధోనీ లా ఉంటుంది

నటించాను. సిరి చాలా తెలివైన అమ్మాయి.. నా పాత్ర సినిమాలో చాలా ఇంపార్టెంట్‌గా ఉంటుంది.. క్రికెట్ టీంలో ధోనీలా నా పాత్ర ఉంటుందని డైరెక్టర్ అం టుంటారు.. సినిమా క్లైమాక్స్ లో ఎవరూ ఊహించని ట్విస్ట్ ఇస్తాను.. లాస్ట్‌లో వచ్చి ధోనీ ఎలా సిక్స్‌లు కొడతారో, అలా నా పాత్ర ఉంటుందని, అలా అంటారు.. సీరియస్ క్యారెక్టర్ అయినా సిచ్యువేషన్ మాత్రం చాలా కామెడీగా ఉంటుంది,. నారియల్ లైఫ్‌కి రిలేటబుల్‌గా ఈ పాత్ర ఉంటుంది.. అమాయకులైన తండ్రి కొడుకులు ఈజీ మనీ కోసం ఎలాంటి పనులు చేస్తారనేది ఈసినిమా మెయిన్ కాన్సెప్ట్.. ఈ పాయింట్‌నే చాలా ఫన్నీగా దర్శకులు చూపించారు.. ఇందులో బిట్ కాయిన్ గురించి కూడ ఉంటుంది.. అది చాలా ఇంపార్టెంట్ రోల్ ప్లే చేస్తుంది.. బిట్ కాయిన్ వాల్యూని చూపించారు.. సన్నీకి టెలివిజన్‌లో చాలా ఎక్స్‌పీరియన్స్ ఉంది.. బిగ్‌బాస్‌లో ప్రేక్షకులు తనని ఎలా చూశారో సెట్‌లోనూ ఆయన అలాగే ఉంటారు. చాలా జెన్యూన్‌గా ఓపెన్‌గా ఉంటారు. సొండ్‌పార్టీ టైటిల్‌కు కరెక్ట్ ఎగ్జాంపుల్‌గా నటించారు.. సెట్‌లో సన్నీ చాలా సపోర్ట్ చేశారు. తెలుగులో మాట్లాడేటపుడు కొన్నిపదాలు రాకపోతే ఆయనే నేర్పించారు.. ఇందులో సిచ్యువేషన్‌కి తగ్గట్టుగా వచ్చే రెండు పాటలు మాత్రమే ఉంటాయి. ఈ బ్యానర్‌లో వర్క్‌చేయటం చాలా హ్యాపీగా ఉంది.. ఇక ఎక్స్‌పెరిమెంట్స్ సినిమాలు చేయాలని ఉంది.. తెలుగులోనాకు నచ్చిన హీరోయిన్ సాయిపల్లవి.. ఆమె చేసే రోల్స్ లాంటివి చేయాలని ఉంటుంది.. హీరోల విషయంలో నాని అంటే నాకిష్టం.

## 'యానిమల్' నుంచి 'అర్జన్ వైలీ' గీతం

రణ్‌బీర్‌కపూర్, సందీప్‌రెడ్డి వంగా మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ 'యానిమల్'.. చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌తో సెన్సేషన్ సృష్టిస్తోంది. ఇప్పటికే విడుదలైన అమ్మాయి.., నే వేరే... నాన్న నువ్వు నా ప్రాణం. . పాటలు నేషనల్‌వైడ్‌గా ట్రెండ్ అవుతూ ప్రశంసలు అందుకున్నాయి.. తాజాగా యానిమల్ చిత్రం నుంచి అర్జన్ వైలీ.. ట్రాక్‌ను విడుదల చేశారు.. ఈ పాట హీరో రోల్‌కి సంబంధించిన జర్నీని ఒక ఇంటెన్స్ గ్లింప్స్‌గా ప్రజెంట్ చేస్తూ అంచనాలు మరింతగా పెంచింది.. భూపిందర్ బబ్బల్ కమాండింగ్ వాయిస్, లిరిక్స్ మనన్ భరద్వాజ్ అద్భుతమైన కంపో జిషన్‌తో వెర్సటైల్ యాక్టర్ రణబీర్ కపూర్ పాత్ర జర్నీలో ఈట్రాక్ చాలా కీలకంగా ఉంది.. అర్జన్ వైలీ రణబీర్ కపూర్ పాత్ర కాంప్లెక్స్ లేయర్స్‌ను ప్రతిబింబించేలా పవర్‌ఫుల్ లిరికల్ జర్నీ. ఈ ట్రాక్ యానిమల్ సారాంశాన్ని తెలియజేస్తోంది.. ఇది రణబీర్ కపూర్‌కు లైఫ్‌టైమ్‌రోల్‌గా ప్రామిస్ చేస్తోంది ఈ లేటెస్ట్ ట్రాక్ సినిమాపై ప్రేక్షకుల్లో మరింత ఆసక్తి పెంచింది.. రణబీర్ కపూర్‌తోపాటు బాబీడియోల్, రష్మిక మందన్న, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.. భూషణ్ కుమార్, కృష్ణ కుమార్, టి-సిరీస్, మురాద్ ఖేతాని సినీ1 స్టూడియోస్, ప్రణయ్‌రెడ్డి, వంగా భద్రకాళి పిక్చర్స్ యానిమల్ చిత్రాన్ని నిర్మించాయి.. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించారు. ప్రేక్షకులకు గొప్ప థ్రిల్ రైడ్‌ను అందించే ఈక్రైమ్ డ్రామా డిసెంబర్ 1న గ్రాండ్‌గా విడుదల కాబోతోంది.



## ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి :యుటిఎఫ్ డిమాండ్

కొత్తూరు, అర్బన్, నవంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని మహార్తాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన యుటిఎఫ్ కొత్తూరు మండల కౌన్సిల్ సమావేశానికి మండల అధ్యక్షులు కె.విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ఎన్నికలకు సిద్ధమవుతుందని దీనికి తగిన విధంగా బుద్ధి చెబుతామని ఆయన తెలిపారు. సిపిఎస్ రద్దు చేయకపోగా జిపిఎస్ విధానం తీసుకు రావడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పిఎఫ్, ఎపిజిఎల్ లోన్లు మంజూరు చేయడంలో సంవత్సరాల కొద్ది జాప్యాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అనంతరం జరిగిన మండల యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నికల్లో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నికలకు జిల్లా కార్యదర్శిగా జి.మాధవరావు ఎన్నికల అధికారిగా, జిల్లా అధ్యక్షులు పి.అప్పారావు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. నూతన కమిటీలో అధ్యక్షులుగా ఎం.వరదరాజు, అధ్యక్షులుగా ఎ.శోభన్‌బాబు, సహాధ్యక్షులుగా బడి స్వర్ణలత, ఎ.మోహన్‌దాస్, ప్రధాన కార్యదర్శిగా కె.విజయ్‌కుమార్, కోశాధికారిగా బి.వీరభద్రయ్య, కార్యదర్శులుగా బి.గణేష్, డి.దినేష్, జి.కృష్ణారావు, కె.రాంబాబు, బి.రోజా, బి.అన్నపూర్ణ, ఎన్.సంగమేష్, బి.తిరుపతిరావు, వై.శివప్రసాద్, బి.కొండయ్య, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా బాలకృష్ణ, అకడమిక్ కమిటీ కన్వీనర్ ఎం.ఉమామహేష్, సిపిఎస్ కన్వీనర్ వి.మధు, సిపిఎస్ కోకన్వీనర్‌గా ఎన్.ప్రసాద్, జిల్లా కౌన్సిలర్లు దండు ప్రకాశరావు, బోడ శ్రీను, ఆర్ఆర్ఎం కొండలరావు, బి.సంతోష్, టి.సురేష్, టి.గణపతిరావు, బి.నాగయ్య, ఎ.శోభన్‌బాబు, కె.విజయ్‌కుమార్ తదితరులు ఎన్నుకున్నారు.

## అంతరించిపోతున్న కళల పరిరక్షణకు చేస్తున్న కృషి మరువరానిది : సిరిపురం

కొత్తూరు, నవంబర్ 19, ప్రభాతవార్త



అంతరించిపోతున్న కళలను పరిరక్షిస్తూ భావి తరాలకుమన కళా సంస్కృతిక వారసత్వ సంపదను అందించేందుకు చేస్తున్న కృషి మరువ రానిదని పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నేత, ప్రముఖ విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన కొత్తూరులో ఆదివారం జరిగిన శ్రీసూర్యక ళా రంగస్థల జానపద కళాకారుల సంక్షేమ సేవా సమాఖ్య సంఘం 5వ వార్షికోత్సవ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు మాట్లాడుతూ కళల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి కళాకారుడు అభినందనీయుడేనని ఆయన అన్నారు. కళల పరిరక్షణ ద్వారా సామాజిక చైతన్యానికి వారు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని ఆయన పేర్కొన్నారు. కళలు, కళాకారులకు ప్రభుత్వాలు, పాలకులు నుంచి ఆదరణ కొరవడటం శోచనీయమని అన్నారు. కళలను, కళాకారులను గౌరవించడం అంటే మనల్ని మన సమాజాన్ని మనం గౌరవించుకోవడమేనని అన్నారు. తనవంతు బాధ్యతగా కళలకు, కళాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సూర్య కళా సంఘం ప్రతినిధులు సిరిపురం తేజేశ్వరరావును సత్కరించారు.

## మిత్రుల ఉదారత గొప్పది ... క్షతగాత్రునికి ఆర్థిక సహాయం

బూర్జ, నవంబర్ 19, ప్రభాతవార్త



మండలంలోని అన్నంపేట గ్రామానికి చెందిన ఆచంట ఉమామహేశ్వరరావుకు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడికాలు విరిగిపోయింది. దీంతో ఆయన ఏ పని చేయలేక ఇంటికి పరిమితమై ఇబ్బందులకు గురవుతున్న ఈ తరుణంలో అదే గ్రామానికి చెందిన స్నేహితులందరూ ఒక్కటై కాలుపోయి బాధ పడుతున్న క్షతగాత్రుడు ఉమామహేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆదివారం పరామర్శించారు. నీకు మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. రూ.11,700లు ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. కష్టకాలంలో రక్త సంబంధీకులు, కుటుంబ సభ్యులు కూడా మనకెందుకులే అని తప్పించుకునే ప్రస్తుత సమాజంలో కలిసి చదువుకున్న మిత్రులు సాయం అందించి ఆదుకునే ఉదార స్వభావం గొప్పదని స్థానికులు వారిని అభినందించారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

ఆముదాలవలస, నవంబర్ 19, ప్రభాతవార్త



ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమదాలవలస పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆముదాలవలస నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొడ్డేపల్లి సత్యవతి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిన్న వయస్సులోనే తండ్రి స్వతంత్ర పోరాటంలో తల్లి అనారోగ్యంతో బాధ పడుతున్న సమయంలో ఆగర్భ శ్రీమంతులైన ఇందిరాగాంధీ క్రమశిక్షణగా పెరిగి స్వాతంత్ర్య పోరాట విలువలను తండ్రి జైలు నుంచి పంపించిన ఉత్తరాలను ఆదర్శంగా తీసుకుని దేశ శ్రేయస్సు కోసం దేశాభివృద్ధి కోసం విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచాది దేశ నేతలచే ఇందిరా అంటే ఇండియా, ఇండియా అంటే ఇందిరా అని కీర్తి పొందిన మహనీయులు ఇందిరాగాంధీ జీవితం చాలా మంది మహిళలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. నేటి ప్రజలు అప్పుడు ఎలా ఉండేది మన రాష్ట్రం, మన దేశం. ఇప్పుడు ఎలా మారాయి మన రాష్ట్రం, మన దేశం అని ఒక్కసారి ఆలోచించాలని ఈ దేశంలో చేసిన ప్రతి అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ పుణ్యమే అని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు మాట్లాడుతూ ఇందిరాగాంధీ తాను చేపట్టిన ప్రతి పదవికి సరికొత్త వన్నె తెచ్చారని ఆమె తీసుకునే నిర్ణయాలు దేశ దిశా దశను మార్చాయని అటువంటి గొప్ప మహనీయులైన ఇందిరాగాంధీని మనందరం స్మరించుకోవడం ఆవిడ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆమదాలవలస మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డేపల్లి గోవింద గోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లఖినేని నారాయణరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బసవ షన్ముఖరావు చింతాడ మాజీ కౌన్సిలర్ కూన సుందరరావు, ఆముదాలవలస నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లఖినేని సాయిరాం, సనపల వాసుదేవరావు, గురుబెల్లి కృష్ణమూర్తి, దాలయ్య, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## సరుబుజ్జిలిలో రోడ్ల దుస్థితిపై జనసేన, టీడీపీల ఉమ్మడి నిరసన

ఆముదాలవలస, నవంబర్ 19, ప్రభాతవార్త



ఆముదాలవలస నియోజకవర్గంలో సరుబుజ్జిలి జంక్షన్ వద్ద ఆదివారం జనసేన, తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది పేరుతో పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఆముదాలవలస నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా పేడాడ రామ్మోహన్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా సభాపతి సీతారాం సొంత నియోజకవర్గంలో అక్రమ ఇసుక రవాణాను ప్రోత్సహిస్తూ ప్రధాన రహదారులన్నీ పూర్తిగా ధ్వంసం కావడంలో కీలకపాత్ర పోషించారని ఆరోపించారు. పాడైన రోడ్లను మరమ్మతులు చేపట్టేందుకు ప్రభుత్వం నేటికి చర్యలు తీసుకోకపోవడం అత్యంత దయనీయమని వాపోయారు. భవిష్యత్తులో టీడీపీ జనసేన పార్టీల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ సరికొత్త ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. మండల అధ్యక్షులు పైడి మురళీమోహన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శివాల సూర్యం, మండల అధ్యక్షులు అంబల్ల రాంబాబు, నాయకులు నందివాడ గోవింద, తోట సునీత పాల్గొన్నారు.

## సంచరిస్తున్న పులి... ప్రజలకు హెచ్చరికలు జారీ

పాతపట్నం, నవంబర్ 19, ప్రభాతవార్త

పాతపట్నం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పులి సంచారం గుబులు రేపుతుంది. రైతులు ఆందోళనకు గురౌతున్నారు. అటవి ప్రాంతంలోని పంట పొలాల వైపు వెళ్లాలంటేనే వణికిపోతున్నారు. తాజాగా చిన్నమల్లిపురం పంచాయతీలోని చీడిపేట గ్రామ తోటల్లో పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు ధృవీకరించడంతో ఆ భయం మరింత రెట్టింపు అయ్యింది. పులి సంచార గ్రామాల్లో అటవీ శాఖ అధికారులు ఊరూరా డప్పు చాటింపు వేస్తూ ప్రజలను అలర్ట్ చేస్తున్నారు. శనివారం టెక్కలి సబ్ ఫారెస్ట్ డిఎఫ్ఓ, పాతపట్నం రేంజర్, సెక్షన్ ఆఫీసర్లు, గార్డులు చీడిపేట గ్రామ తోటల్లో పులి పాదముద్రలను పరిశీలించారు. ఆదివారం పెద్దపులి యొక్క అడుగులను అనుసరించి మండలం కొరసవాడ దరి శివరాంపురం గ్రామ సమీపంలో పెద్దపులి ఉన్నట్లు బూరగాం కొండవైపు ఉన్నట్లు గుర్తించారు.

## నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ



బూర్జ, నవంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని పాలవలస క్రీస్తు మందిరంలో (విచారణ యందు) విన్ సెండిపాల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ పేదల దినోత్సవం సందర్భంగా 20 మంది నిరుపేదలకు ఆదివారం వస్త్రాలను పంపిణీ చేశారు. సొసైటీ ప్రెసిడెంట్ జి.ప్రసాద్‌నాయుడు మాట్లాడుతూ సమాజంలో పేద, ధనిక అనే బేధం లేకుండా అన్ని వర్గాల వారు సమానంగా ఉండాలని, పేదరికం అనేది నిర్మూలన చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. సన్మార్గంలో నడిచిన ప్రతి ఒక్కరూ ధనికులేనన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ జి.ప్రసాద్‌నాయుడు విచారణ కర్తలు మహేంద్ర, నిర్మల దాసి అమ్మ మరికొంత మంది సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన టెక్ ఫెస్ట్ ఐథాన్ -2023

శ్రీకాకుళం, నవంబర్ 19, ప్రభాతవార్త




స్థానిక ఆర్ట్స్ కాలేజీ రోడ్‌లో గల కాకినాడ శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ డిపార్ట్‌మెంట్ ఆదివారం టెక్ ఫెస్ట్ ఐథాన్ 2023 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్శిటీ కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ డి.విక్రమ్, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశలో వివిధ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం కంప్యూటర్ రంగంలో అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ మరియు డాటా సైన్స్ అంశాలలో శ్రద్ధ వహించాలని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ జి.రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ కీలకమైనదని విద్యార్థులు ప్రోగ్రామింగ్, కోడింగ్ వంటి అంశాలలో నైపుణ్యత సాధించడంతో పాటు మంచి జీత భత్యాలతో అత్యుత్తమ ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులకు పోస్టర్ ప్రెజెంటేషన్, సెమినార్, క్విజ్ ప్రోగ్రాంలలో పోటీలను నిర్వహించి ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి జి.జి.వి.సుబ్రహ్మణ్యం, అధ్యాపక బృందం ఎస్.రాజు, బి.డి.ఎస్.కిశోర్, టి.ప్రశాంతి సహాయ సహకరాలు అందజేశారు.

## రాజశేఖర్ రెడ్డి విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ

సంతబొమ్మాళి, నవంబర్ 19, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహ ప్రతిష్ట కోసం ఎంపీపీ మేరుగు రాజేశ్వరి, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి ఆదివారం టెంకాయ కొట్టి భూమిపూజ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు కోసం వైసీపీ నాయకులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు మండల కేడర్ ఆధ్వర్యంలో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు పెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్ అని అన్నారు. అటువంటి నేత మనముందు లేకపోయినా ఆయన ఆశయాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు, వైస్ ఎంపీపీ నక్క భీమారావు, మండల పార్టీ అధ్యక్షులు జీరు బాబూరావు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షిరిడీ సాయి బాబా ఆలయానికి సొసైటీ అధ్యక్షుల విరాళం

సంతబొమ్మాళి, నవంబర్ 19, ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి బీసీ కాలనీలో నిర్మిస్తున్న సాయిబాబా ఆలయ నిర్మాణానికి సంతబొమ్మాళి మండలం పిఎసిఎస్ అధ్యక్షుడు కిల్లి జగన్నాయకులు (గోవింద్) ఆదివారం అందించారు. మధ్యలో నిలిచిపోయిన ఆలయం నిర్మాణం కోసం తన వంతు సాయంగా రూ.10వేలు నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గోవింద్‌కు సంతబొమ్మాళి సాయిబాబా ఆలయ కమిటీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా పలువురు దాతలు ఆలయ నిర్మాణానికి ముందుకు రావాలని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.

## గ్రంథాలయాల్లో ఇందిరాగాంధీ జయంతి

సంతబొమ్మాళి, నవంబర్ 19, ప్రభాతవార్త



సంతబొమ్మాళి గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా భారతదేశ మొదటి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. లైబ్రేరియన్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి స్థానిక సర్పంచ్ లక్ష్మి అప్పారావు జ్యోతి వెలిగించి పూలమాలలతో నివాళులు అర్పించారు. అలాగే నౌపడ గ్రంథాలయంలో లైబ్రేరియన్ రూపావతి ఆధ్వర్యంలో ఇందిరమ్మ జయంతి వేడుకలు జరిగాయి. అనంతరం విద్యార్థినిలకు రంగవల్లి పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీడర్స్ పాపారావు, ఉమామహేష్, నారాయణ, బాబూరావు పాల్గొన్నారు.

## భాస్కరరావు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

సంతకవిటి, నవంబర్ 19, ప్రభాతవార్త



మండలంలో ఎస్.రంగరాయపురం గ్రామంలో విఆర్వో ఇనుముల భాస్కరరావు ఇటీవల గుండెపోటుతో చనిపోయారు. తెలుగుదేశంపార్టీ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కమిటీ కళా వెంకటరావు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన పార్టీకి ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. వారి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కోల్పోవడం మాకు ఎంతో బాధగా ఉందని చెప్పడం జరిగింది.

## మండపల్లిలో తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికలు

ఇచ్ఛాపురం నవంబర్ 19, ప్రభాతవార్త



మండపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీలో భారీగా చేరారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరినీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నల్ల అనిల్‌కుమార్‌సాహు, నల్ల చామంతి, చత్రపతిరెడ్డి, భాస్కర్ బెహరా, చంద్రాబెహరా తదితరులు పార్టీలో చేరారు. అంతకు ముందు బాలకృష్ణాపురం పంచాయతీలో ఎంపీ ల్యాడ్స్ నిధులు 5లక్షల రూపాయలతో చేపట్టిన సామాజిక భవనాన్ని ప్రారంభించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, జనసేన నాయకులు దాసరి రాజు, జిల్లా యువత అధ్యక్షులు మెండ దాసునాయుడు, సీపాన వెంకటరమణ, సదానంద రౌళో, పొందల కృష్ణారావు, మణిచంద్ర ప్రకాష్, సూరాడ చంద్రమోహన్, ఆశి లీలారాణి, నందికి జాని, కాళ్ల జయదేవ్, పాతిర్ల చంద్రశేఖర్‌రెడ్డి, మేరుగు నారాయణ, సాడి సహదేవరెడ్డి, బచ్చు మోహన్, బాసుదేవ్ రౌళో, లోపింటి పద్మనాభం, కొండ శంకర్‌రెడ్డి, బోరుభద్ర లోహిదాసు, బదకల గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా రంగవల్లిక పోటీలు



ఇచ్ఛాపురం, నవంబర్ 19, ప్రభాతవార్త

స్థానిక శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రంగవల్లిక పోటీలు నిర్వహించారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా లీలాలక్ష్మి, విజయలక్ష్మి పాల్గొన్నారు. లైబ్రేరియన్ పూర్ణచంద్రబెహరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్వర్ణభారతి హెచ్‌ఎం ఆశి గౌరీశంకర్‌రెడ్డి, రవిశంకర్ మహాపాత్రో తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ బీసీ యువజన అధ్యక్షునిగా ఢిల్లేసు

ఇచ్ఛాపురం, నవంబర్ 19, ప్రభాతవార్త



నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షునిగా గోరు ఢిల్లేసు నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు పిట్ట చంద్రపతి ఆధ్వర్యంలో ఉత్తర్వులు అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగలరావు చేతుల మీదుగా జిల్లా యువజన అధ్యక్షులు పులారి దుర్యోధన సమక్షంలో చేరారు. ఈ మేరకు జిల్లా కేంద్రం ఎన్‌జిఓ హోంలో నియామకం జరిగింది. తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.

## రోటరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఇచ్ఛాపురం, నవంబర్ 19, ప్రభాతవార్త



స్థానిక రోటరీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వాసంతి నర్సింగ్ హోం సౌజన్యంతో 123 మందికి పరీక్షలు నిర్వహించారు. బిపి మరియు షుగర్‌పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సప్పటి రోహిత్, మాచర్ల రాజ్‌కుమార్, వల్లంపాటి సురేష్, దక్కత త్రినాధరెడ్డి, దేవరాపల్లి కృష్ణ, దక్కత కృష్ణమూర్తిరెడ్డి, మాటూరి నవీన్‌కుమార్, నవీన్ చౌదరి, దేవరాపల్లి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.




## 23న సామూహిక సత్యన్నారాయణ వ్రతములు

ఇచ్ఛాపురం, నవంబర్ 19, ప్రభాతవార్త

ఈ నెల 23 గురువారం కార్తీక ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యన్నారాయణ వ్రతములు నిర్వహిస్తున్నట్లు తెన్నేటి తేజేశ్వరశర్మ చెప్పారు. గిలాయి వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వ్రతాలకు పాల్గొనేవారు ఈ నెల 21లోగా పేర్లు నమోదు చేసుకోవాలని 500రూపాయలు చెల్లించాలని చెప్పారు. సాయంత్రం దీపారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే 25 శనివారం నీలకంఠేశ్వరాలయంలో సహస్ర లింగార్చన, కుంకుమార్చన, గ్రహారాధన, మహామృత్యుంజయహోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రోడ్లకు మోక్షం ఎప్పుడో..?

మెళియాపుట్టి, నవంబర్ 19, ప్రభాతవార్త



జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా పాతపట్నం నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితిపై డిజిటల్ కాంపైనింగ్ నిర్వహించడం జరిగింది. మెళియాపుట్టి మండలంలో మర్రిపాడు నుంచి పాతపట్నం వెళ్లే మార్గం పరిశీలించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న దుక్క బాలరాజు మాట్లాడుతూ రహదారుల అధ్వాన్న పరిస్థితి గురించి దుయ్యబట్టారు. మెళియాపుట్టి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా రోడ్లంతా గుంతలమయం, రోడ్లపైన సామాన్యులు ప్రయాణించడానికి భయపడుతున్నారని అన్నారు. గాలిలో తిరిగే ముఖ్యమంత్రికి రోడ్లపైన నడిచే సామాన్యుల బాధలు పట్టడం లేదని అన్నారు. పూర్తిగా ధ్వంసమైన రోడ్లకు కనీసం మరమ్మతులు కూడా ఈ వైసీపీ ప్రభుత్వం చేయడం లేదని జ్రలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని తెలిపారు. గత తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు మంజూరు చేసిన కొన్ని రోడ్లు మాత్రమే చేయగలిగారని మిగతా రోడ్లు అసంపూర్తిగా వదిలేశారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఈ వైసీపీ ప్రభుత్వంనకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ దుక్క బాలరాజు, చింతల ప్రశాంత్, చంటి, హరిక/ష్ణ, కిరణ్, రామ్మూర్తి, రాకేష్, శ్రీను, టీడీపీ భాస్కర్ గౌడ్, వాసంతి, శ్రీధర్, గణపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పథకాలపై విస్తృత ప్రచారం

కోటబొమ్మాళి, నవంబర్ 19, ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గురించి ఆ పార్టీ శ్రేణులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ విజయం సాధించిన వెంటనే పథకాలన్నీ అమలులోకి వస్తాయని ప్రజలకు హామీ ఇస్తున్నారు. ఈ మేరకు ఆదివారం హరిశ్చంద్రపురం బూత్ నెంబర్ 292లో సీనియర్ కార్యకర్తలు హనుమంతు అప్పలరాజు, లింగిబేరి రామప్పడు పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు అందజేశారు. మహాసాహెబ్‌పేట పంచాయతీ పరిధి కమలనాభపురం గ్రామంలో పైడి అప్పారావు, పూజారి కాంతారావు తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. దుప్పలపాడు బూత్ నెంబరు 281లో ఎండ నర్సింహమూర్తి, చింతాడ బాలమురళీకృష్ణ, పేడాడ మోహనరావు, ఎండ సూర్యనారాయణ, మామిడి ప్రసాదరావు, లండ అప్పారావు తదితరుల ఆధ్వర్యంలో పథకాలు గురించి వివరించి ప్రమాణపత్రాలు ప్రజలకు అందజేశారు.

## విద్యుత్ అలంకరణలో ముస్తాబైన శ్రీమల్లేశ్వరస్వామి వారి ఆలయం

కోటబొమ్మాళి, నవంబర్ 19, ప్రభాతవార్త



కార్తీకమాసం నేడు మొదటి సోమవారం కావడంతో మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న శివాలయాలు ముస్తాబయ్యాయి. దేవాదాయ,ధర్మదాయ శాఖ పరిధిలోని కోటబొమ్మాళి గ్రామంలో ఉన్న శ్రీమల్లేశ్వర స్వామి వారి ఆలయం విద్యుత్ అలంకరణలతో ముస్తాబైంది. అలాగే దంత, కొత్తపల్లి, సరియాపల్లి, కురుడు, కొత్తపేట, జర్జంగి, సుబ్బారావుపేట, రేగులపాడు, తదితర గ్రామాల్లోని శివాలయాలు భక్తులకు దర్శనం ఇవ్వనున్నాయి.

## గిరిజన మంత్రి ఇలాకాలో సరైన రోడ్డు లేక గిరిజనుల పాట్లు

సాలూరు, నవంబర్ 19, ప్రభాతవార్త



రాష్ట్రంలో నాలుగున్నర సంవత్సరాల జగన్‌పాలనలో నేటికీ రోడ్లు వేయలేదు సరికదా కనీసం గుంతలు కూడా పూడ్చలేని దౌర్భాగ్య పరిస్థితిలో వైకాపా ప్రభుత్వం ఉందంటే, వీళ్ల పరిపాలన ఎంత అధ్వాన్నంగా ఉందో ప్రజలంతా గమనిస్తున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి విమర్శించారు. ఆదివారం ఉదయం ఆమె చరవాణి వాట్సాప్ ద్వారా విలేకర్లకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. సాలూరు నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం రాజన్నదొర ఎనికల ముందు గిరిజనులకు రహదారి సౌకర్యం కల్పిస్తానని మాట ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తరువాత జగన్ మాదిరిగానే మాట తప్పారని ఆమె వివమర్శించారు. అరకరడ గిరిజనులు తమ సొంత నిధులతో రోడ్డు మార్గాన్ని వేసుకున్నారనే విషయాన్ని గుర్తు చేశారు. రోడ్లపై ప్రయాణం సుఖంగా సాగాలన్నా మన రాష్ట్ర పరిపాలన మళ్ళీ సాఫీగా కొనసాగాలన్నా అది చంద్రబాబునాయుడుకే సాధ్యమని స్పష్టం చేశారు.

## గ్రంథాలయం కేర్‌టేకర్‌కు సన్మానం

గరుగుబిల్లి, నవంబర్ 19, ప్రభాతవార్త



40 సంవత్సరాల క్రితం తోటపల్లిలో నెలకొల్పిన జ్ఞానజ్యోతి గ్రంథాలయాన్ని 13 సంవత్సరాల నుంచి జీత భత్యాలు లేకుండా కేర్ టేకర్‌గా పని చేస్తున్న డి.సింహచలంనాయుడు గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నూతన వస్త్రాలు, ఐదు వేల రూపాయలు నగదు పురస్కారంతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయం సంఘం అధ్యక్షుడు టి.శివ కేశవరావు మాట్లాడుతూ గ్రంథాలయంలో సేవ చేయడం దేవుని సేవ కంటే గొప్పదని, ఏ స్వలాభం ఆశించకుండా దీర్ఘకాలం పాటు వాలంటీర్‌గా పని చేసిన సింహాచలం నాయుడు జీవితం ధన్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ డి.పారినాయుడు, తోటపల్లి గ్రామ పెద్దలు, రచియతలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంటకోత ప్రయోగం

బలిజిపేట, నవంబర్ 19, ప్రభాతవార్త

మండలంలోని మిర్తివలస గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న గుణపర్తి గోవిందరావు రైతు సాంబమసూరి వరి పొలంలో ఎంఎఓ శ్రావణ్‌కుమార్, గ్రామ పెద్దలు రైతులు సమక్షంలో ఎంసిఆర్‌పి లక్ష్మి పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఈ ప్రయోగంలో ఎకరాకు 29 బస్తాలు వచ్చినట్లు ఎంఎఒ శ్రవణ్‌కుమార్ నిర్ధారిస్తూ వర్షాధారం కాకుండా పూర్తిగా నీటి సదుపాయం ఉన్నట్లయితే ఇంకో రెండు మూడు బస్తాలు పెరిగేవని రైతులకు వివరించారు. అలాగే రైతు దమ్ముకు ముదు పిచ్చి రొట్ట ఎరువులు వేసి దమ్ములో కలియదున్నడం వల్ల ఎరువులు వాడకం లేకపోయినప్పటికీ రసాయన రైతులతో పాటు సమానంగా దిగుబడి వచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఎబి చైర్మన్ గుడుపూరు గంగయ్య, సర్పంచ్ దూడు బాస్కరరావు, విఎఎ ప్రశాంతి, ఐసిఆర్‌పి తిరుపతిరావు రైతులు పాల్గొన్నారు.



20-11Pg10:Layout 1 1/1/02 6:15 AM Page 1






# వరల్డ్‌కప్ ఆసీస్‌దే

## 6 వికెట్ల తేడాతో భారత్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం

## ఉత్కంఠ పోరులో ఆరోసారి కప్ కైవసం

## తక్కువ స్కోర్లకే ఔటయిన భారత్ స్టార్ బ్యాట్స్‌మన్

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** విశ్వకప్ విజేతగా ఆస్ట్రేలియా నిలిచింది. భారత్‌పై 6 వికెట్ల తేడాతో వరల్డ్ కప్ ఫైనల్ సమరంలో 4 వికెట్లు కోల్పోయి 43 ఓవర్లలో భారత్ నిర్దేశించిన 241 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో ఆసిస్ చేతిలో భారత్ క్రికెట్ జట్టుకు మరోసారి ఘోర పరాభవం తప్పలేదు. ప్రపంచ కప్‌ను సాధించడంలో కోట్లాది మంది భారతీయుల ఆశలపై రోహిత్ సేన నీళ్లు చిమ్మింది. వన్డే వరల్డ్ కప్ మెగా టోర్నీ మొత్తం అద్భుతమైన బౌలింగ్, బ్యాటింగ్‌తో ఇరగదీసిన భారత్ జట్టు ఫైనల్‌లో మాత్రం చతికిలపడిపోయింది. బ్యాటింగ్ వైఫల్యానికి తోడు, నాసిరకమైన బౌలింగ్‌తో భారత్ జట్టుకు ఓటమి ఎదురైంది. ఇదే సమయంలో అటు ఔటింగ్‌లో, ఇటు బ్యాటింగ్‌లో రాణించిన ఆస్ట్రేలియా 6వ సారి వరల్డ్ కప్ టైటిల్‌ను దక్కించుకుంది. ట్రావిస్ హెడ్ 120 బంతుల్లో 137 పరుగులు, 15 ఫోర్లు, 4 సిక్సర్లు, సెంచరీతో చెలరేగగా, మార్నస్ లబూషేన్ 110 బంతుల్లో 58 పరుగులు, 4 ఫోర్లతో నాటౌట్‌గా రాణించి ఆసిస్‌కు వరల్డ్ కప్ ట్రోఫీని అందించారు. అయితే స్వల్ప లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియాకు వరుసగా షాక్‌లు తాకాయి. రెండో ఓవర్లోనే షమీ 7 పరుగులు చేసిన డేవిడ్ వార్నర్‌ను ఔట్ చేయగా, మిచెల్ మార్ష్‌ను 15 పరుగులకే బుమ్రా ఐదో ఓవర్లో ఔట్ చేశాడు. తన మరుసటి ఓవర్లోనే బుమ్రా 4 పరుగులు చేసిన స్మిత్‌ను కూడా ఔట్ చేశాడు. 47 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయిన దశలో ట్రావిస్ హెడ్ మరోసారి ఆస్ట్రేలియా జట్టుకు ఆపద్బాంధవుడి పాత్రను పోషించాడు. భారత్ బౌలర్లు కట్టడి చేసినప్పుడు సంయమనంతో ఆడిన హెడ్ ఆ తర్వాత క్రీజులో కుదురుకున్నాక బ్యాట్‌కు పని చెప్పాడు. లబూషేన్ కూడా అతడికి తోడ్పాడునందించడంతో హెడ్ వీరవిహారం చేశాడు. అర్థ సెంచరీ తర్వాత మరింత దూకుడు పెంచిన హెడ్ 95 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేవాడు. ఈ విధంగా హెడ్, లబూషేన్‌లు క్రీజులో పాతుకుపోవడంతో భారత్‌కు వికెట్ల రాకే గగనమైంది. ఈ ఇద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు 192 పరుగులు జోడించి ఆసిస్‌కు తిరుగులేని విజయాన్ని అందించారు. కాగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న వరల్డ్ కప్ ఫైనల్‌లో భారత్ జట్టు తొలి నుండి వైఫల్యం చెందుతూ వచ్చింది. టోర్నీ అసాంతం పరుగుల వరద పారించిన భారత స్టార్ ఆటగాళ్లు ఫైనల్‌లో మాత్రం పేలవంగా ఆడారు. బ్యాంటిగ్, బౌలింగ్‌లోనూ ఏ మాత్రం రాణించ లేకపోయారు. నిర్ణీత 44.5 ఓవర్లలో 241 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా అవలీలగా అధిగమించింది. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం జరిగిన ప్రపంచ కప్ టైటిల్ పోరులో భారత్ తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. అయితే మొదటి నుండి రోహిత్ సేన తడబడుతూ వచ్చింది. దీంతో భారత్ వికెట్లు వరుసగా కూలాయి. ఆసిస్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడమే గాక, మిడిల్ ఓవర్స్‌లో పరుగుల కట్టడి చేసి భారత్‌ను పరుగులు చేయకుండా నిలువరించారు. ఓపెనర్ శుభమన్ గిల్ 7 బంతుల్లో 4 పరుగులకే ఔట్ అయ్యాడు. స్టార్క్ బౌలింగ్‌లో 4.2 ఓవర్లకు ఆడమ్ జంపా చేతికి క్యాచ్ ఇచ్చాడు. దీంతో 30 పరుగుల వద్ద భారత్ తొలి వికెట్‌ను నష్టపోయింది. తర్వాత బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ 4 పరుగులకే ఔట్ అయ్యాడు. కిమిన్స్ బౌలింగ్‌లో షాట్ ఆడటానికి ప్రయత్నించి జోష్ ఇంగ్లిస్‌కు క్యాచ్ ఇచ్చాడు. మరో ఓపెనర్ రోహిత్ శర్మ 31 బంతుల్లో 47 పరుగులు, 4 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ అయ్యాడు. అయితే కొద్ది సేపు రోహిత్‌తో విరాట్ కోహ్లీ బ్యాట్‌ను ఝుళిపించి 63 బంతులకు 54 పరుగులు చేసి స్కోరు బోర్డును మరింతగా పెంచాడు. ఆ తర్వాత వచ్చిన కేఎల్ రాహుల్ 66 పరుగులు, 4 ఫోర్లతో క్రీజులో నిలకడగా ఆడి భారత్ స్కోరును పరుగెత్తించాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన రవీంద్ర జడేజా 22 బంతుల్లో 9 పరుగులు, సూర్యకుమార్ యాదవ్ 28 బంతుల్లో 18 పరుగులు, ఒక ఫోరు చేసి పెవిలియన్ చేరాడు. ఇక శ్రేయస్ అయ్యర్ 3 బంతుల్లో 4 పరుగులు, ఒక ఫోర్ చేయగా, మొహమ్మద్ షమీ 10 బంతుల్లో 6 పరుగులు, ఒక ఫోరు, జస్‌ప్రీత్ బుమ్రా 3 బంతుల్లో ఒక పరుగు, కులదీప్ యదవ్ 18 బంతుల్లో 10 పరుగులు, మహ్మద్ సిరాజ్ 8 బంతుల్లో9 పరుగులు, ఒక ఫోర్ చేసి తేలిపోయారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మిచెల్ స్టార్క్ ఒక దాని వెంబడి మరొకటిగా 3 వికెట్లు తీయగా, జోష్ హాజెల్‌వుడ్ 2 వికెట్లు, పాట్ కమ్మిన్స్ 2 వికెట్లు, గ్లైన్ మాక్స్‌వెల్ ఒక వికెట్, ఆడమ్ జంపా మరోక వికెట్‌ను పడగొట్టాడు.

## భారత్ జట్టుకు కొత్త కెప్టెన్

### టీ-20 మ్యాచ్‌లకు సారథిగా సూర్యకుమార్!

### 23 నుండి విశాఖ వేదికగా తొలి మ్యాచ్



**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** వరల్డ్‌కప్ మెగా టోర్నీ ముగిసిన తర్వాత భారత్ క్రికెట్ జట్టుకు కొత్త కెప్టెన్ రాబోతున్నాడు. భారత్ జట్టుకు సారథిగా సూర్యకుమార్ యాదవ్‌ను నియమించే అవకాశాలు ఉన్నాయి. వరల్డ్ కప్ ఫైనల్‌లో తన ప్రత్యర్థి ఆస్ట్రేలియాను ఢీ కొట్టిన భారత్ మళ్లీ అదే జట్టుతో టీ-20లో తలపడబోతోంది. ఈ నెల 23వ తేదీ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ విశాఖ వేదిక కాగా జరగబోతోంది. టీ-20 సిరీస్‌లో మ్యాచ్‌లన్నీ రాత్రి 7.30 గంటలకు ప్రారభం కానున్నాయి. వరల్డ్ కప్ మెగా టోర్నీ ముగిసిన తర్వాత ఆస్ట్రేలియాతో టీ-20 సిరీస్‌లో 5 మ్యాచ్‌లను భారత్ జట్టు ఆడాల్సి ఉంది. ఈ నేపధ్యంలో టీ-20 సిరీస్ కోసం భారత్ జట్టుకు కొత్త కెప్టెన్‌ను నియమించేందుకు కసరత్తు జరుగుతోంది. రెగ్యులర్ టీ-20 కెప్టెన్ పాండ్య గాయపడటంతో అతని స్థానంలో కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేయాలని బోర్డ్ ఆఫ్ క్రంట్రోల్ ఫర్ కికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) నిర్ణయించినట్లు తెలియవచ్చింది. వరల్డ్ కప్ టోర్నమెంట్ ముగిసిన తర్వాత కొత్త కెప్టెన్ పేరును భారత్ క్రికెట్ బోర్డు ప్రకటించనుంది. ఈ టీ-20 సిరీస్ నుండి స్టార్ ఆటగాళ్లు విశ్రాంతి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, మహ్మద్ షమీ, శుహ్మన్ గిల్, రవీంద్ర జడేజా, కేఎల్ రాహుల్, జస్‌ప్రతీ బుమ్రా వంటి ఆటగాళ్లకు సెలక్టర్లు టీ-20 నుండి రెస్ట్ ఇవ్వనున్నారు. దీంతో యువ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహించనున్నారు. కాగా ప్రపంచ కప్ టోర్నీ పూర్తియిన తర్వాత భారత్ జట్టును సెలక్టర్లు ప్రకటించనున్నారు. ఈ టీ-20 సిరీస్‌కు భారత్ జట్టులో రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, రింకూ సింగ్, ఇషాక్ కిషన్, సంజు శాంసన్, రాహుల్ త్రిపాఠి, అర్షదీప్ సింగ్, దీపక్ చాహర్, శార్దూల్ ఠాకూర్, ముఖేష్ కుమార్ వంటి యువ ఆటగాళ్లకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

## కోహ్లీతో హగ్ కోసం బిగ్ రిస్క్

### జెండా, టీ షర్ట్‌తో గ్రౌండ్‌లోకి యువకుడు



**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వరల్డ్ కప్ తుది పోరులో ఓ అనూహ్యమైన సంఘటన జరిగింది. స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ హగ్ కోసం విదేశీయుడొకరు పెద్ద రిస్క్ చేసి చిక్కుల్లో పడ్డాడు. అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం భారత్, ఆసిస్ మధ్య వరల్డ్ కప్ ఫైనల్‌లో హోరాహోరీగా తలపడుతున్న సమయంలో మైదానంలోకి అనుకోకుండా విదేశీ యువకుడు ప్రవేశించాడు. తెల్ల టీషర్టు, ఎర్ర షార్టు వేసుకున్న ఒక యువకుడు బ్యాటింగ్ చేస్తున్న కోహ్లీ వద్దకు దూసుకొచ్చాడు. కోహ్లీ వద్దకు వచ్చి అతడి భుజంపై చేయి వేసి హగ్ ఇచ్చాడు. ఇది గమనించిన సెక్యూరిటీ సిబ్బంది వేగంగా ఆ యువకుని అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో వారిని చూసి ఆ యువకుడు తప్పించుకోబోయినా సెక్యూరిటీ సిబ్బందికి పట్టుకున్నారు. వారు అతడిని మైదానం వెలుపలికి పంపించారు. అయితే ఆ యువకుడి ముఖానికి పాలస్తీనా జెండా రంగులతో మాస్క్ ఉంది. అంతే కాకుండా టీ షర్టు ముందు భాగంలో స్టాప్ బాంబింగ్ పాలస్తీనా అని రాసి ఉంది. ఈ షర్టు వెనుక భాగంలో పాలస్తీనా జెండాతో ఫ్రీ పాలస్తీనా అని ఉంది. దీంతో పాటు, యువకుడి చేతిలో ఎల్‌జీబీటీ క్యూ హక్కుల జెండా ఉండటం గమనార్హం. అయితే ఈ ఘటనపై అహ్మదాబాద్‌లో పోలీసులు వెంటనే స్పందించారు. ఆ యువకుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ యువకుడిని విచారించగా తన పేరు జాన్ అని, ఆస్ట్రేలియా నుండి వచ్చినట్లు తెలిపాడు. అంతేకాకుండా తాను పాలస్తీనాకు సపోర్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు.

## డోప్ టెస్టులో భారత్ స్టార్ అథ్లెట్ నీరజ్ ఫెయిల్



**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** భారత సనఖటర్ పారా అథ్లెట్ నీరజ్ యాదవ్ డోప్ టెస్టులో పట్టుబడ్డాడు. ఏషియన్ పారా గేమ్స్‌కు ముందు నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా) నిర్వహించిన డోప్ టెస్టులో నీరజ్ పాజిటివ్‌గా తేలాడు. నిషేధిత అనబాలిక్ స్టెరాయిడ్‌ను వాడినట్లు పరీక్షలో తేలింది. ఈ విషయాన్ని తాజాగా పారాలింపిక్స్ కమిటీ ఆఫ్ ఇండియా (పీసీఐ) ధృవీకరించింది. అయితే గత మూడు సందర్భాల్లో నిర్వహించిన టెస్టుల్లో అతను నెగిటివ్‌గా తేలాడని, నాలుగోసారి మాత్రం పాజిటివ్‌గా వచ్చిందని తెలిపింది. ఈ క్రమంలోనే అతనికి నోటీసు జారీ చేసినట్లు తెలిపింది. అయితే నాడా యాంటీ డోపింగ్ డిసిప్లినరీ ప్యానెల్ ముందు నీరస్ తన నిర్ధోషిత్వాన్ని నిరూపించుకునేందుకు అవకాశం ఉంది. కాగా గత నెలలో చైనాలో జరిగిన ఏషియన్ పారా గేమ్స్‌లో నీరజ్, జాబెలిన్, డిస్కస్ త్రో ఈవెంట్లలో గోల్డ్ మెడల్ సాధించాడు. కానీ డోప్ టెస్టులో విఫలం కావడంతో అతను పథకాలను వెనక్కి ఇవ్వాల్సి ఉంటుంది.

# మల్టీక్యాప్ ఫండ్స్‌తో లాభాలెక్కువే..

**ముంబై, నవంబరు 19:** ఈ మధ్య మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెరిగాయి. అయితే మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేసే ముందు ఫండ్ వర్గం, స్థూల ఆర్థిక అంశాలు, ఫండ్ మేనేజర్ పనితీరు బేరీజు వేసుకోవడం




తప్పనిసరిగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. మీరు మల్టీక్యాప్ మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలని ప్లాన్ చేస్తున్నట్లయితే గత ఐదేళ్లుగా స్థిరంగా మంచి రాబడిని అందించిన వాటిని పరిగణనలోకి తీసుకోవాలి. మల్టీక్యాప్ మ్యూచువల్ ఫండ్‌లు మార్కెట్లోని వివిధ రంగాలు, విభాగాల స్టాక్‌లలో పెట్టుబడితో ఈక్విటీ, ఈక్విటీ-సంబంధిత సాధనాలలో కనీసం 65శాతం ఆస్తులను పెట్బుడి పెడతాయి. వాటిని డైవర్సిఫైడ్ ఈక్విటీ ఫండ్స్ అని కూడా పిలుస్తారు. డైవర్సిఫికేషన్ కొన్ని స్టాక్‌లు, సెక్టార్‌లు, సెగ్మెంట్‌లకు ఎక్కువ ఎక్స్‌పోజర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. సెప్టెంబరు 30, 2023 నాటికి నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు రూ.93.756 కోట్లతో ఈ వర్గంలో 22 పథకాలు ఉన్నాయి. ఇది ఒక సంవత్సరం క్రితం సెప్టెంబర్ 30, 2023 నాటికి మొత్తం రూ.62,435 ఎయుఎంలతో ఉన్న 14 పథకాల కంటే చాలా ఎక్కువ. ఇక్కడ గత ఐదేళ్లలో బెంచ్‌మార్క్ ఇండెక్స్ రాబడిని అధిగమించగలిగిన కొన్ని మ్యూచువల్ ఫండ్స్ ఉన్నాయి. క్వాంట్ యాక్టివ్ ఫండ్‌ను ఫిబ్రవరి 12, 2001న ప్రారంభించారు. అప్పటి నుంచి 19శాతం రాబడిని అందించింది. కీలకమైన స్టాక్‌లు ట్రెప్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఆర్ఐఎల్, అరబిందో ఫార్మా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో పెట్టుబడి పెట్టింది. దీని ఎయుఎం విలువ రూ.503 కోట్లుగా ఉంది. మహీంద్రా మాన్యులైఫ్ మల్టీ క్యాప్ ఫండ్‌ను మే11,2017న ప్రారంభించారు. ప్రారంభం నుంచి 15.42శాతం వార్షిక రాబడిని అందించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఆర్ఐఎల్, టెక్ మహీంద్రా, టిటాగర్‌రైల్ సిస్టమ్స్, బిర్లాసాఫ్ట్‌లో ఎక్కువగా పెట్టుబడి పెట్టింది. దీని ఎయుఎమ్ విలువ మొత్తం రూ.2,120కోట్లుగా ఉంది. నిప్పాన్ ఇండియా మల్టీక్యాప్ ఫండ్‌ను మార్చి 28,2005న ప్రారంభించారు. ప్రారంభమైనప్పటి నుంచి 17.80శాతం వార్షిక రాబడిని అందించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, లిండేఇండియా, ఐఐహెచ్, యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంకులో ఎక్కువగా పెట్టుబడి పెట్టింది. ఈ ఫండ్ ఎయుఎమ్ విలువ రూ.20.192 కోట్లుగా ఉంది.

## ఫేక్ వాట్సాప్ మెసేజ్‌లతో జాగ్రత్త..

**ముంబై, నవంబరు 19:** స్మార్ట్‌ఫోన్ల వాడకం, ఇంటర్నెట్ సర్వీసుల పరిధి పెరిగినప్పటి నుంచి డిజిటల్ స్కామ్ కూడా పెరిగి పోతున్నాయి. ప్రజలను మోసం చేసేందుకు స్కామర్లు ఎప్పటికప్పుడు కొత్త యాప్‌లను వాడుతున్నారు. డిజిటల్ లిటరసీపై పెద్దగా అవగాహన లేని సామాన్యులతో పాటు బాగా చదువుకున్న వారు కూడా ఈరకం మోసాలకు బలవుతూ డబ్బు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా ఫోన్లకు కొన్ని ఫేక్ మెసేజ్‌లు, వాట్సాప్ మెసేజ్‌లను నమ్మినవారు మోసపోతున్నారని ఒక నివేదిక తెలిపింది. మెకాఫీ అనే సెక్యూరిటీ కంపెనీ ఇటీ వల విడుదల చేసిన గ్లోబల్ స్కామ్ మెసేజ్ స్టడీలో ఆశ్యర్యకర విషయాలు వెల్లడించింది. ప్రతి ఇండియన్ కు ప్రతిరోజూ వివిధ మార్గాల నుంచి 12 ఫేస్ మెసేజ్‌లు వస్తున్నట్లు నివేదిక పేర్కొంది. అలాగే స్మార్ట్‌ఫోన్లను హ్యాక్ చేయడానికి లేదా ప్రజల డబ్బును దొంగిలించడానికి స్కామర్లు ఎస్ఎం వాట్సాప్‌లో స్కామర్లు పంపే 7 ప్రమాదకరమైన, ఫేక్ మెసేజ్‌లను మెకాఫీ స్టడీ రిలీజ్ చేసింది. ఇటీవల ఒటిటి ప్లాట్‌ఫామ్స్‌కు ఆదరణ పెరగడంతో స్కామర్లు నెట్‌ఫ్లిక్స్ లేదా ఇతర ఒటిటి సబ్‌స్క్రిప్షన్ ఆఫర్ అంటూ ఫేక్ మెసేజ్‌లు పంపుతున్నారు. సబ్‌స్క్రిప్షన్ టైమ్ అయి పోతోందని, ఈ లింక్ క్లిక్ చేస్తే ఉచితంగా సబ్‌స్క్రిప్షన్ వస్తుందని స్కామర్లు ఊరిస్తుంటారు. జాబ్ పోర్టల్స్‌లో మాత్రమే ఉద్యోగాలకు సంబంధించిన వివరాలు తెలుసు కోవాలి. సోషల్ మీడియాలో లేదా మీ వాట్సాప్‌కు వచ్చే జాబ్ ఆఫర్ మెసేజ్‌లు, ఫేక్ ఎస్ఎంఎస్‌లను నమ్మ కూడదు. అసలు కంపెనీలు మెసేజ్‌ల ద్వారా ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవు. 'మీకు ఒక ప్రైజ్ వచ్చింది', భారీగా డబ్బు గెలుచుకున్నారు అనే మెసేజ్‌లు అందరి ఫోన్లకు ఏదో ఒక సమయంలో వచ్చే ఉంటాయి. ఇది స్కామ్ చేయడానికి, ప్రజలను బురిడీ కొట్టించడానికి స్కామర్లు పంపే మెసేజ్. వీటిపై క్లిక్ చేస్తే రిసీవర్ల వ్యక్తిగత వివరాలు లేదా డబ్బు ను మోసగాళ్లు దొంగిలించడానికి 99శాతంఅవకాశముంది. కెవైసి ఫ్రాడ్స్ చేసే వారు యూజర్లు పంపే మెసేజ్‌లో ఫేక్ లింక్ సెండ్ చేస్తారు. ఈ యుఆర్ఎల్ లింక్ ద్వారా కెవైసిని పూర్తి చేయమని హెచ్చరిస్తారు. బ్యాంకు నుంచి ఈ మెసేజ్ వచ్చినట్లు నమ్మిస్తారు. ప్రజల డబ్బును దొంగిలించడమే ఈ ఫేక్ లింక్స్ టార్గెట్.



## జెన్సోల్ ఇంజినీరింగ్ ఇన్వెస్టర్లకు లాభాల పంట

**ముంబై, నవంబరు 19:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ వినియోగం తారాస్థాయికి చేరుతోంది. ఇదే క్రమంలో అనేక దేశాలు శిలాజ ఇంధనాల నుంచి రెన్యూవబుల్ ఎనర్జీ వైపు తమ ప్రయాణాన్ని మార్చాయి. ఈ క్రమంలో కొన్ని కంపెనీల షేర్లు దిగ్గజ ఇన్వెస్టర్లను ఆకర్షిస్తున్నాయి. సోలార్ ఇండస్ట్రీకి చెందిన జెన్సోల్ ఇంజినీరింగ్ కంపెనీ షేర్లు భారీగా పెరిగి ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చాయి. గడయిన రెండేళ్ల కాలాన్ని పరిశీలిస్తే, స్టాక్ ధర రూ.19 నుంచి రూ.750కి పెరిగాయి. ఈ క్రమంలో జెన్సోల్ స్టాక్ 3900 శాతం కంటే ఎక్కువ రాబడిని ఇన్వెస్టర్లకు అందించింది. ఈ కంపెనీ షేర్లపై ప్రముఖ ఇన్వెస్టర్ ముకుల్ అగర్వాల్ కూడా భారీగా పందెం వేస్తూ ఏకంగా 2 లక్షల షేర్లను కొనుగోలు చేశారు. ఎవరైనా ఇన్వెస్టర్ రెండేళ్ల కిందట రూ. లక్ష పెట్టుబడిగా పెట్టినట్లయితే రూ.40.45 లక్షలుగా మార్చేసింది. డిసెంబర్ 22, 2021న జెన్సోల్ ఇంజినీరింగ్ షేర్ ధర రూ.19.67 వద్ద ఉంది. అయితే తాజాగా నవంబరు 17, 2023న ఒక్కో షేరు ధర ర.795.80కి చేరుకుంది. అంటే ఈ కాలంలో ఇన్వెస్టర్లు ఏకంగా 3,945శాతం రాబడిని అందుకున్నారు. దీంతో దీర్ఘకాలం పాటు కంపెనీలో తమ పెట్టుబడులను కొనసాగించిన పెట్టుబడిదారుల సంపద అనేక రెట్లు పెరిగింది. ప్రముఖ ఇన్వెస్టర్ ముకుల్ అగర్వాల్ కంపెనీలో 1.64శాతం వాటాను కలిగి ఉన్నారు. సెప్టెంబర్ త్రైమాసికంలో జెన్‌సోల్ ఇంజినీరింగ్ షేర్‌హోల్డింగ్ పరిశీలిస్తే, ఆయన 2 లక్షల షేర్లను కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. దీనికి ముందు జూన్ త్రైమాసికంలో ఇన్వెస్టర్ల జాబితాలో ఆయన పేరు లేదు. అంటే సెప్టెంబర్ త్రైమాసికంలోనే ప్రముఖ పెట్టుబడిదారు ముకుల్ అగర్వాల్ జెన్సోల్ ఇంజినీరింగ్‌పై పందెం కాశారు. పైగా కంపెనీ ఇటీవల తన పెట్టుబడిదారులకు 2:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇన్వెస్టర్లకు అందించింది.



## వాణిజ్యం

## రెండు ఎన్‌బిఎఫ్‌సిల రిజిస్ట్రేషన్స్ రద్దు: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, నవంబరు 19:** దేశంలోని ఆర్థిక సంస్థలను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నియంత్రిస్తూ ఉంటుంది. నిబంధనలు పాటించని, ఆర్థిక క్రమశిక్షణ లోపించిన వివిధ ఎంటిటిలను ఆంక్షలు, జరిమానాల ద్వారా దారిలో పెడుతుంటారు. తాజాగా ఆర్‌బిఐ రెండు ఆర్థిక సంస్థలపై కన్నెర్రజేసింది. రెండు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్‌ను రద్దుచేస్తూ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. వాటిలో ఒకటి టుడేస్ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కాగా మరొకటి ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఈ మేరకు ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీచేసింది. మరో ప్రత్యేక నోటిఫికేషన్‌లో హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్‌తో సహా 4 ఎన్‌బిఎఫ్‌సిలు మరియు 2 హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు లైసెన్సులను సరెండర్ చేసినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. ఫోర్డ్ క్రెడిట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎకౌస్టిక్ కమర్షియల్ ప్రైవేట్ లిమిటెడ్, వివిఎస్‌జి ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు సెంట్రల్ మైక్రో క్రెడిట్ లిమిటెడ్‌లు లైసెన్స్‌ను వదులుకున్నాయి. తమ అనుబంధ బ్యాంకులో హెచ్‌డిఎఫ్‌సి విలీనం కావడంతో అది తన లైసెన్స్ సరెండర్ చేసింది. ఏప్రిల్ 4, 2022న రెండు సంస్థలూ ఈ నిర్ణయాన్ని ప్రకటించాయి. కాగా లైసెన్స్ సరెండర్ చేసిన మరో హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ నేషనల్ ట్రస్ట్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఆర్‌బిఐ పేర్కొంది.



## సైబర్ స్కిల్స్ ఉన్న ఎంప్లాయీస్‌కు డిమాండ్!

**ముంబై, నవంబరు 19:** ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టెక్కీలు అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అయితే కొన్ని ప్రత్యేక స్కిల్స్ ఉండే టెక్కీలకు మాత్రం డిమాండ్ రోజురోజుకూ పెరిగిపోతోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఒక వార్త మాత్రం టెక్కీల్లో కొత్త ఆశలను చిగురింపచేస్తోంది. అదేంటంటే సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన స్కిల్స్ ఉన్న నిపుణులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ రోజురోజుకూ పెరిగిపోతోంది. డిజిటలైజేషన్ పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ స్కిల్స్ కలిగిన ఉద్యోగుల లభ్యత తగ్గుతూ అంతరం పెరుగుతోంది. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలు కలిగిన నిపుణుల డిమాండ్ దాదాపు 30 లక్షలకుపైగా ఉన్నట్లు వెల్లడైంది. సైబర్-సెక్యూరిటీ సంస్థ ఫోర్టినెట్ నివేదిక ప్రకారం 2022లో దాదాపు 92శాతం భారతీయ సంస్థలు సైబర్ ఉల్లంఘనలను ఎదుర్కొన్నాయని వెల్లడైంది. 2023 గ్లోబల్ సైబర్‌సెక్యూరిటీ స్కిల్స్ గ్యాప్ రిపోర్ట్‌లో 24 శాతం భారతీయ సంస్థలు ఐదు లేదా అంత కంటే ఎక్కువ ఉల్లంఘనలను ఎదుర్కొన్నాయని కనుగొంది. పెరుగుతున్న సైబర్ ముప్పు ల్యాండ్‌స్కేప్‌లో ముందుండడానికి, సంస్థలు సైబర్ సెక్యూరిటీ శిక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా అవసరమని ఫోర్టినెట్ ప్రతినిధి విశాక్ రామన్ పేర్కొన్నారు. ప్రస్తుతం కంపెనీలు తక్కువ మంది సైబర్ సెక్యూరి టీ టీమ్‌లను కలిగి ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం సైబర్ నిపుణుల కొరతగా తెలుస్తోంది. సైగా సైబర్ అటాక్స్ వల్ల కంపెనీలు భారీగా డబ్బును వెచ్చించాల్సి వస్తోందని నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం 69శాతం భారతీయ సంస్థలు రాబోయే 12నెలలో సైబర్‌టాక్‌ల సంఖ్య పెరుగుతాయని భావిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రస్తుతం సైబర్ సెక్యూరిటీ స్కిల్స్ ఉన్న టెక్కీలకు బంగారం భవిష్యత్తు ముందుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.